ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(తొమ్మిదవ సమావేశము : పదవ రోజు)

---

సోమవారము, 1 మార్చి, 1993.

---

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

**న్యాయ వైద్య శాస్త్ర ప్రయోగశాలలలో అభివృద్ధి చెందిన పద్ధతులను ప్రవేశపెట్టుట**

91-

*7981- సర్వశ్రీ జి. ముకుందరెడ్డి (పెద్దపల్లి), జె. రత్నాకరరావు (బుగ్గారం):- హోంశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని న్యాయ వైద్య శాస్త్ర ప్రయోగశాలలలో, నేరపు సవాలుల నెదుర్కొనుటకు అభివృద్ధి చెందిన పద్ధతులను ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నదా;

(ఆ) అయినచో, ప్రవేశ పెట్టదలచిన చర్యలేవి; అందుకు ఎంత ఖర్చు అవుతుంది;

(ఇ) ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్ని న్యాయ వైద్య శాస్త్ర ప్రయోగశాలలు పని చేస్తున్నాయి; అవి ఎచ్చటెచ్చట వున్నాయి?

హోంశాఖా మంత్రి (డా. ఎం.వి. మైసూరారెడ్డి):- (అ), (ఆ) అవునండీ. న్యాయ వైద్య శాస్త్ర ప్రయోగశాల కోసం న్యాయ వైద్య మనస్తత్వశాస్త్రం, ఇంజనీరింగు మత్తు పదార్థాల రంగాలలో - కొత్తగా మూడు ప్రత్యేక విభాగాలను మంజూరు చేయడ మయింది. డి.ఎన్.ఎ., విశ్లేషణ, బాంబుల నిరుపయోగీకరణ మొదలయిన విభాగాలను

*An asterisk before the name indicates confirmation by the Member.

ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. 1993–94లో మత్తు పదార్థాల నియంత్రణ బ్యూరో నుండి పరికరాల రూపంలోను, పోలీసుల ఆధునీకరణ పథకం క్రింద రూ. 30.00 లక్షల మొత్తాన్ని నగదు రూపంలోను సహాయంగా అందచేయడమవుతుంది.

(ఇ) ప్రస్తుతానికి న్యాయ వైద్య శాస్త్ర ప్రయోగశాల హైదరాబాదులో పని చేస్తున్నది. అనంతపురం, విజయవాడ, విశాఖపట్టణాల వద్ద ఇప్పటికే 3 ప్రాంతీయ న్యాయ వైద్య శాస్త్ర ప్రయోగశాల యూనిట్లను మంజూరు చేయడమయింది. అవి 1993–94లో పనిచేయడం ప్రారంభించగలవని ఆశిస్తున్నాం.

శ్రీ జి. ముకుందరెడ్డి:– అధ్యక్షా, ప్రభుత్వం ఇదివరకే మంజూరు చేసిన వివిధ ప్రయోగశాలలు ఎప్పటి నుండి పనిచేస్తాయి? వీటిలో సరైన ప్రావీణ్యం గల సిబ్బందిని నియమించి, అవసరమైన ఎక్విప్‌మెంట్ సమకూర్చారా లేదా అన్నది మొదటి ప్రశ్న. ఈ ప్రయోగశాలల్లో నిర్వహించే పరీక్షలు తరచుగా మార్పులు జరుగుతున్నట్లు ఒక అపప్రథ ఉన్న విషయం వాస్తవమా? అదేవిధంగా వీటిలో పనిచేసే చాలామంది ఉద్యోగస్తులు, వారి పనికి తగిన పారితోషికం లభించని కారణంగా కొంతమంది వెళ్లిపోయినట్లుగా సమాచారం ఉంది. అది ఎంత వరకు నిజం?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– సార్, నేను మొదటే చెప్పాను – అనంతపురం, విజయవాడ మరియు విశాఖపట్టణంలలో మూడు ప్రాంతీయ ప్రయోగశాలలు 1993–94లో పని చేయడం ప్రారంభిస్తాయి. ఈ మూడు రీజనల్ లాబరేటరీస్‌కు కావలసిన సిబ్బంది నియామకానికి ఆదేశాలు జారీ చేయడమయింది. త్వరలోనే రిక్రూట్‌మెంట్ జరుగుతుంది. తరువాత, తగిన వేతనాలు ఇవ్వలేదని చెప్పి, కొందరు వెళ్లిపోయారనడం నిజం కాదు.

శ్రీ కె. రత్నాకరరావు:– అధ్యక్షా, అనంతపురం, విజయవాడ, విశఖపట్టణంలో ప్రాంతీయ ప్రయోగశాలలు ఏర్పాటు చేశామన్నారు. మరి తెలంగాణా ప్రాంతంలో ప్రయోగశాలను ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– హైదరాబాదులో ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీ ప్రస్తుతం పనిచేస్తున్నది. పని ఒత్తిడిని ఆధారంగా చేసుకొని, రీజనల్ లాబరేటరీస్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. పైన చెప్పిన మూడు ప్రాంతీయ ప్రయోగశాలలు పనిచేయడం ప్రారంభిస్తే, హైదరాబాద్‌లోని ప్రయోగశాల మీద ఒత్తిడి తక్కువగా ఉంటుంది. ఇట్ విల్ క్యాటర్ టు ది నీడ్స్ ఆఫ్ ది స్టేట్.

**CLOSURE OF "QULI QUTUB SHAH TOMBS" FOR TOURISTS**

92-

*7908-Q.- Sri K.R. Suresh Reddy:- Will the Minister for Tourism be pleased to state:

(a) whether it is a fact that many historical monuments like 'Falaknuma palace and 'Quli Qutub Shah Tombs' are closed for Tourists;

(b) if so, the reasons therefor and the steps taken to open them for public;

(c) whether it is also a fact that no proper facilities exist for tourists at Golconda Fort and Charminar; and

(d) if so, the steps taken in this regard?

Minister for Tourism (Dr. J.Geetha Reddy):-(a) & (b) Quli Qutub Shahi Tombs are open for Tourists. Since Falaknuma Palace is a private property under the control of 'Nizam's Private Estate', it is not open for Tourists.

(c) & (d) Golconda Fort and Charminar are protected monuments under the control of Archaeological Survey of India. Drinking water and toilet facilities are available at Golconda Fort.

Sri K.R. Suresh Reddy:- Sir, Tourism Department is one of the most neglected Department. But fortunately, we have an able Minister who is not only enterprising but also charming.

Mr. Speaker:- But it does not pertains to the Tourism Department.

Sri K.R. Suresh Reddy:- Hyderabad City is celebrating 400 years, but how the Tourism Department is neglected. The tourists facilities like drinking water, toilets etc., are the basic needs. I would like to know from the Minister, in view of the 400 years celebrations, what are the Government's plans to promote tourism, what is its programme in the coming two years, what is the quantum of funds allocated and the means to attract more tourists?

Mr. Speaker:- This question does not pertain to this Minister.

Sri K.R. Suresh Reddy:- The bare minimum facilities for the tourists are drinking water and toilets which are not provided by the Tourism Department. What is the Government doing to attract more tourists? The facilities presently available are the bare minimum.

Mr. Speaker:- I will postpone this question and post it to the Minister for Education.

Sri K.R. Suresh Reddy:- What are the plans of the Government to attract more tourists?

Dr. J. Geetha Reddy:- Musiums do not come under me. They come under Higher Education. Just because, I do not want to postpone the question. Please put a separate question.

Sri Mohd. Virasat Rasool Khan (Charminar):- Why separate question? This question relates to Tourism.

Mr. Speaker:- Please put a separate question.

Sri Mohd. Virasat Rasool Khan:- We are asking about the facilities that are provided by the Tourism Department.

ٹورزم کے بارے میں پوچھنا چاہتا ہوں ۔

Mr. Speaker:- I will postpone it for tomorrow.

Sri Mohd. Virasat Rasool Khan:- What is the reason Sir?

ایجوکیشن ڈپارٹمنٹ کا سوال تیسرا ہے - دوسرا سوال ڈالنے تک یہ سیشن ختم ہوجاتا ہے ۔

జాతీయ రహదారులమీద ట్రాఫిక్ ప్రతిష్టంభన

93–

*2972– శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):– హోం శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) జాతీయ రహదారుల మీద ట్రాఫిక్‌ను క్రమబద్ధము చేయనందున, ట్రాఫిక్ ప్రతిష్టంభన జరుగుట వలన ప్రజలకు అసౌకర్యం కలుగుచున్న విషయము ప్రభుత్వము నకు విదితమేనా;

(ఆ) అయినచో, అందుపై తీసుకొన్న చర్యలేమి?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– (అ), (ఆ) ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోవడంతో, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి జాతీయ రహదారిపైన ఏర్పడే ట్రాఫిక్ స్థంభనలను క్రమబద్ధం చేసి, రాకపోకలను సులభతరం చేయడం కోసం ప్రత్యేక పోలీసు దళాలను నియమించడం జరిగింది. జంటనగరాలలో ప్రతిపాదించిన లైట్‌రైల్ ట్రాన్సిట్ వ్యవస్థ పూర్తి అయిన పిదప, ట్రాఫిక్ స్థంభనల మూలంగా ప్రజలకు కలుగుతున్న ఇబ్బంది పూర్తిగా తగ్గిపోగలదని ఆశిస్తున్నాం.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):– సార్, నేషనల్ హైవేస్ మీద తరచు ట్రాఫిక్ జామ్ అవుతున్నది, వాటి నిర్మూలన కోసం స్పెషల్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేశామని మంత్రి గారు చెప్పారు. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారి మీద పెద్ద అంబర్‌పేట దగ్గర లారీలకు అడ్డ పెట్టారు. అంతేగాక అక్కడ ఉన్న చెక్‌పోస్ట్ మీద ఎవరి కంట్రోలు లేదు. దానివల్ల కూడ ట్రాఫిక్ జామ్ అయిపోతున్నది. ఆ కారణంగా యాక్సిడెంట్లు కూడ పెరిగి పోతున్నాయి. స్పెషల్ స్క్వాడ్స్‌ను నియమించినట్లు పేపర్లలో నామమాత్రంగానే ఉంది కాని నేను ఎక్కడ చూడలేదు. మానిటరింగ్ చేస్తున్నట్లు లేదు. స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేసి ఉండ వచ్చుకాని, అవి పని చేయడం లేదు. అదేవిధంగా బాంబే రూట్‌లో కూడ ఇదే పరిస్థితి ఉన్నది. కాబట్టి, ఈ స్క్వాడ్స్‌ను బలోపేతం చేసి, లారీల ట్రాఫిక్ జామ్ ముఖ్యంగా

చెక్‌పోస్టుల దగ్గర జామ్ కాకుండా చూడటానికి చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా జాతీయ రహదారుల మీద చిన్న, చిన్న హోటళ్లు నడపడం వల్ల కూడ లారీ డ్రైవర్లు, ఇతర వాహనాల డ్రైవర్లు నడిరోడ్డులోనే వాహనాలు ఆపి, హోటళ్లకు పోతున్నారు. కాబట్టి వీటి అన్నిటిని నిర్వహించడానికి స్పెషల్ స్క్వాడ్‌ను స్ట్రెన్తెన్ చేస్తారా? లైట్ రైలీ అన్నారు. 8.40 హైదరాబాదులో ప్రాబ్లం ఉండదు - అవుటర్ రింగురోడ్డు నిర్మించడానికి. ఇన్నర్, ఉ. అవుటర్ లింకు రోడ్లు డెవలప్ అయితే ట్రాఫిక్ కండిషన్లు మెరుగవుతాయి. దీనికి సత్వర చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఏం చేస్తోంది? ముఖ్యమంత్రిగారు కూడా వున్నారు. ఎప్పుడు కంప్లీట్ అవుతుంది?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- మామూలుగా నేషనల్ హైవేస్‌లో ట్రాఫిక్ జామ్ కావడానికి వారు చెప్పింది ఒక కారణం. రైల్వే క్రాసింగ్సు వున్నచోట, రోడ్డు కన్‌స్ట్రక్షను బాగా లేనిచోట్ల ట్రాఫిక్ కంజెక్షన్సు అవుతాయి. ఈ నేషనల్ హైవేస్‌లో మోటల్సు ఉండటం వాస్తవమే. ఈ మోటల్సు వద్ద వెహికిల్సు రోడ్ల మీద పెట్టడం వల్ల ట్రాఫిక్‌కు కూడ యిబ్బంది కలుగుతున్న మాట వాస్తవం. అందుకోసం ట్రాఫిక్ బైలేన్ చేస్తున్నారు. మిగతాచోట్ల యిటువంటి ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు మాత్రం ప్రభుత్వం ఈ ట్రాఫిక్ క్లియర్ చేసే దానికోసం ప్రతి నేషనల్ హైవే మీద యిద్దరు ఎస్.ఐ.లను, 5 హెచ్.సి.సి.లను, 30 పి.సి.లను, 4 హోంగార్డులను ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా నేషనల్ హైవేస్‌లో ప్రతి పట్టణంలో అడిషనల్‌గా క్రైమ్సుని అరికట్టడం కోసం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను స్ట్రెంగ్తెన్ చేయడం జరిగింది. అటువంటివి నెల్లూరు, వరంగల్, కర్నూలులో ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా వాటిని జరగకుండా చూడడానికి ట్రాఫిక్ బైలేన్ ఏర్పాటు చేయడం అవసరం వుంది. వాటి ఏర్పాటుకు ప్రయత్నిస్తోంది ప్రభుత్వం.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ఈ చెక్‌పోస్టుల దగ్గర హైదరాబాద్ సబర్బన్ అని పెట్టారు. మంత్రిగారు ట్రైముంటే స్కోరన్ కారులో కాకుండా, ప్రైవేటు కారులో మా వెంట నల్గొండ వస్తే యిబ్బందులు అర్థం అవుతాయి. హైదరాబాదు యిన్నర్, అవుటర్ రింగ్ రోడ్డు పని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేసింది యిప్పుడు పూర్తిగా బందు చేశారు. దానిని ఎప్పుడు చేస్తారు?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- రఘుమారెడ్డిగారికి తెలుసు, నేను కూడా వారి మాదిరే ఎక్కడికైనా కారులోనే గాని, విమానంలో ప్రయాణం చేయడం లేదు. ట్రాఫిక్ చెక్ పోస్టులు ఉన్నచోట ట్రాఫిక్ కంజెక్షన్సు లేకుండా ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నాం. అక్కడ ట్రాఫిక్ బైలేన్ ఏర్పాటు చేస్తాం.

శ్రీ ఏ. నరేంద్ర (హిమాయత్‌నగర్):- అధ్యక్షా, నగరంలో 40 లక్షల జనాభా వుంది. మరి 2010 సంవత్సరం నాటికి 100 లక్షల జనాభా అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా, నగరంలో వుండే లింక్ రహదార్లు అన్నీ జామ్ అవుతున్నాయి. బొంబాయి రోడ్డులో ఎర్రగడ్డ ప్రాంతంలోను, విజయవాడ దారిలో దిల్‌షుక్‌నగర్ ప్రాంతంలోను, బెంగుళూరు దారిలో బహదూర్‌పురా ప్రాంతంలోనూ, ఎక్కడ చూసినా ట్రాఫిక్ జామ్

అవుతోంది. దానికి ఏం చర్యలు తీసుకుంటున్నారు? రెండవది, దారులు సరిపోవడం లేదు. వాటిని వెడల్పు చేయడానికి అవకాశం వుందా? లారీలను క్రమబద్ధం చేసి నిలబెట్టడానికి ప్రయత్నిస్తున్నారా? ఆర్టీసీ బస్సులు అన్నీ రోడ్ల మీదనే నిలబడిపోతున్నాయి. స్టేజీలలో ఆగవు. వాటిని క్రమబద్ధం చేయడానికి ఏం చర్యలు తీసుకుంటున్నారు?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- ట్రాఫిక్ కంజెక్షన్సు ఏర్పడుతున్నాయని సంబంధిత అధికారులతో కలిసి లింకు రోడ్లు పరిశీలించడం జరిగింది. అక్కడక్కడ భూసేకరణల వల్ల, యితర ప్రతిబంధకాల వల్ల రింగు రోడ్లు పూర్తి కాలేదు. వాటిని త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులతో, హుడా, ఆర్. అండ్ బి., నేషనల్ హైవే వారితో ఒక సమావేశం 3 - 4 మాసాల క్రితం ఏర్పాటు చేయడం జరిగింది. తొందరలో ఆ పనులు పూర్తి అయితే ట్రాఫిక్ కంజెక్షన్సు సరి అవుతాయి.

Sri Mohd. Virasat Rasool Khan:- Mr. Speaker, Sir, the Government have taken a decision some 20 years back to set up Autonagar. till date, Autonagar has not been completed. I would like to know from the Minister the number of sites identified and the sheds completed.

The second part of my question is that some small booking offices have been opened on the National Highway. The lorries come and dump their material next to the booking office. This is the main reasons for traffic congestion on National Highways. I suggest that they should be given adequate land for keeping their transport material.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- వేరే ప్రశ్నగా అడగమనండి. చెప్పమంటే చెబుతాను.

Sri Mohd. Virasat Rasool Khan:- It is linking with the main question.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- ఈ ప్రశ్నకు, సంవత్సరం క్రింద గతంలో లారీలు సమ్మె చేసినపుడు పూర్తిగా పరిశీలించడం జరిగింది. కాని వారే షిఫ్టు అవడానికి టైము తీసుకుంటున్నారు.

శ్రీ కె. సాయిరెడ్డి (హుజూరాబాద్):- పంజాగుట్ట చౌరస్తా వద్ద, రిడ్జ హోటల్ నుంచి వస్తూంటే జంక్షను వద్ద ట్రాఫిక్ గ్రీన్ సిగ్నల్సుకు టైము తక్కువగా వుంటోంది. అర సెకండులో రెడ్ సిగ్నల్స్ వచ్చేస్తోంది. నేను యిపుడు ఆలస్యంగా వచ్చాను. ట్రాఫిక్ సిగ్నల్సు టైము పెంచాలి.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- పరిశీలిస్తాం సార్.

శ్రీ కె. సాయిరెడ్డి:– ఇంతేకాకుండా, నేషనల్ హైవేస్‌లో దోపిడీలు జరుగుతున్నాయి. నైట్‌లో ప్రయాణం చేస్తేంటే, బెంగుళూరు బస్సు మొత్తం లూటీ చేశారు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– వేరే ప్రశ్న వేయమనండి అధ్యక్షా.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):– నేషనల్ హైవే 5లో చిలకలూరిపేటలో, హనుమాన్ జంక్షన్ల వద్ద పక్క ఉన్న హోటల్సు కారణంగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఈ విషయం సభ దృష్టికి తేవడం జరిగింది, చర్య తీసుకుంటామన్నారు కాని ఈ రోజుకు అదే పరిస్థితి కొనసాగుతోంది. మీద్వారా ముఖ్యమంత్రిగారికి, ఆర్. అండ్ బి. మినిస్టరుగారికి, హోం మినిస్టరుగారికి ఒక సూచన. ఈ మోటల్సుకు, లారీలు రిలాక్సు అవడానికి, మెయింటెనెన్సు కోసం వేరే 75 కి.మీ., 100 కి.మీ. రోడ్డు స్వేడున యార్డు కేటాయించి లీజుకిచ్చి మోటల్సు పెట్టుకోవడానికి అవకాశం కలగజేస్తే, రోడ్ల మీద ట్రాఫిక్ జామ్ లేకుండా వుంటుంది. కొంత యార్డు క్రియేట్ చేయడం వల్ల నేషనల్ హైవేలు క్లియరెన్సు అయ్యే అవకాశం వుంది. చర్య తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– మన రాష్ట్రంలో దాదాపు 6 నేషనల్ హైవేలున్నాయి. నేషనల్ హైవే నెం. 7, 5, 9, 16, 43. దాదాపు 2,283 కిలో మీటర్లు మన రాష్ట్రంలో వున్నాయి. వీటిల్లో చాలా చోట్ల ఈ మోటల్సు ఇర్రెగ్యులర్‌గా పెట్టడం జరిగింది. వీటిని క్రమబద్ధం చేయడానికి ప్రభుత్వం పరిశీలిస్తోంది. అంతేకాకుండా కొన్ని చోట్ల బైలేస్, మోటల్సు ఏర్పాటు చేశాం. రోడ్ల కిరువైపులా యిలాంటి చోట వెహికిల్సు నిలుపుదల చేసుకుని ట్రాఫిక్ కంజెక్షన్సు లేకుండా కొన్ని చోట్ల ఏర్పాటు చేశాం. మిగతా చోట్ల ఈ ఏర్పాటు చేయడానికి ట్రిమింగ్ లెంగ్త్ క్రమబద్ధం చేయించి, ఈ బైలేస్ ఏర్పాటు చేయడానికి నేషనల్ హైవేస్ ఢిల్లీ వారికి పంపిస్తున్నాం.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):– నాకు సాధారణంగా సూపర్ డీలక్స్‌లో ఏలూరు 8.50 నుండి హైదరాబాద్ రావడం అలవాటు. మంత్రిగారి దృష్టికి తెచ్చేది ఏమిటంటే, – హైదరాబాద్, నరసాపురం సూపర్ డీలక్స్ బస్సులో అక్కడ నాలుగు గంటలకు తాడేపల్లి గూడెంలో దిగాలి. రాత్రి 9.00 గంటలకు చేరాము. ఈలోపు మా శ్రీమతి బయలుదేరారని ఫోన్ వచ్చినా ఇంకా రాలేదని, ఇక్కడ హైదరాబాద్‌లో వున్న మా మిత్రులకు ఫోన్ చేశారు. నేను కారులో తీసుకువెళ్లి బస్సు ఎక్కించాను, ఎందుకు చేరలేదని కంట్రోల్‌రూంకు ఫోన్ చేశారు. రాత్రి 8.00 గంటలకు సూపర్ డీలక్స్ బస్సు నరసాపురం చేరుకుంది. అప్పుడు అడిగితే పోలీస్ డిపార్ట్‌మెంట్ మొత్తం, ఈ శివరామరాజు ఎక్కడ కిడ్నాప్ చేశారోనని ఎస్.పి., డి.ఎస్.పి. నరసాపురం మొత్తం అక్కడకు వచ్చారు. కారణం ఏమిటంటే, కంచికచర్ల, నందిగామ మధ్యన వున్న బ్రిడ్జి క్రాస్ చేయడానికి స్థలం చాలక మధ్యకు వచ్చి ఆగిపోయాయి. ఆ లారీ వెనక్కు పోదు. ఈ లారీ వెనక్కుపోదు. దీనితో మూడున్నర గంటలు వేస్ట్ అయింది. మీకు నమస్కారం స్పీకర్‌గారి ద్వారా. లారీలను ఎక్కడ పడితే అక్కడ నిర్లక్ష్యంగా వదిలివేయడం జరుగుతోంది. ఈ విధంగా ఉంటే మేము టైమ్‌కు అసెంబ్లీకి చేరుకోగలమా? అనే సందేహం కలుగుతోంది. కాబట్టి మంత్రిగారు దీనిని సీరియస్‌గా తీసుకొని సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ఈ లారీలను అదుపు

చేయకపోతే ట్రాఫిక్‌జామ్ అయ్యే పరిస్థితి ఉంది. విజయవాడ, హైదరాబాద్ రూట్‌లో వచ్చే లారీల విషయంలో తగు శ్రద్ధ వహించి అదుపులో పెడతారా?

Mr. Speaker:- It is a suggestion.

డా. ఎం. వి. మైసూరారెడ్డి:- కిడ్నాప్ కాకుండా చేరారు అని సభ్యులు చెప్పారు. మా డిపార్ట్‌మెంట్ మీద మంచి సర్టిఫికెట్ యిచ్చారు. చాలా సంతోషం. ప్రమాదం వస్తే, ట్రాఫిక్ జామ్ అయిందని వారే చెబుతున్నారు.

శ్రీ పి. కనకసుందరరావు (తాడేపల్లిగూడెం):- అధ్యక్షా, మీద్వారా హోం మినిస్టరు గారిని అడిగేది ఏమిటంటే, నేషనల్ హైవే మీద ట్రాఫిక్ జామ్ గురించిన ప్రశ్న ఇది. పశ్చిమ గోదావరి జిల్లాలోని, నా నియోజకవర్గం తాడేపల్లి గూడెంలో రోజుకు రెండు మూడుసార్లు కూడా ట్రాఫిక్ జామ్ అవుతోంది. అక్కడ ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పెట్టించాలని రిప్రజెంటేషన్ కూడా యివ్వడం జరిగింది. మంత్రివర్యులు కొన్నిచోట్ల యివ్వడం జరిగింది. తాడేపల్లిగూడానికి యివ్వడం చాలా ముఖ్యం. రోడ్లు కూడా వైడెన్ చేయవలసిన అవసరం ఉంది. అలాగే, త్వరలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ శాంక్షన్ ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- రాజుగారు వెళ్ళేప్పుడు తెలుసుకొని లారీలు ఆపకుండా చూడండి.

(నవ్వులు)

డా. ఎం. వి. మైసూరారెడ్డి:- వారు అడిగిన ప్రశ్నకు సమాధానం ట్రాఫిక్ ఎక్కువగా ఉన్నందు వలన జామ్ ఏర్పడుతోంది. బైపాస్ రోడ్లు వస్తే, ట్రాఫిక్‌జాం తొలగిపోతుంది. ఈ విషయాన్ని ఆర్. అండ్ బి. మినిస్టరుగారి దృష్టికి తేసుకువస్తాను.

## INCOME DERIVED BY RTC FROM PASSENGERS TRAVELLED OVER AND ABOVE THE CAPACITY OF BUSES

94-

*7183-Q.- Sarvasri T. Purushothama Rao (Warangal) and C. Narsi Reddy (Makthal):- Will the Minister for Transport be pleased to state:

(a) whether it is a fact that the fares of the APSRTC are so devised taking into account the over head costs, depreciation on feet and other items and if so, what is the post of over heads and other items that constituted the fares;

(b) whether it is also a fact that while working out the revenue of the Corporation only the permissible strength of passengers in buses is taken into account;

(c) if so, what it is the percentage of passengers travelled in city buses of Hyderabad over and above the permissible strength according to their travel charts and the additional income derived thereby during 1991-92; and

(d) the basis on which the fares in Rajanamsa Service were worked out and how they differ from other services?

Minister for Transport (Sri A. Dharma Rao):- (a) Yes, Sir. The cost of over heads and other items that constitute the fares is 681 ps. per K.M.

(b) No, Sir.

(c) In the twin cities of Hyderabad and Secunderabad the occupancy ratio is about 100% during peak hours and 40% during slack hours. On an average it works out to about 70% in city buses. The income will not be taken seperately for peak hours. Hence the quantum of additional income cannot be assessed.

(d) The fares in Rajahamsa are slightly higher because these services are being operated on selected routes with limited stops to provide quicker transport and with better seating arrangements.

శ్రీ టి· పురుషోత్తంరావు:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం ఇస్తూ, 'డి'కి ఆ సంస్థ యొక్క ఆదాయం లెక్కకు, బస్సు ప్రయాణీకుల సంఖ్య లెక్క పెట్టడం లేదు అన్నారు· ఏ ప్రాతిపదికపైన ఆదాయం లెక్క పెడుతున్నారు? వివరాలు చెప్పాలి· 'డి' రాజహంస పథకం ఎప్పటి నుండి ప్రారంభించారు? ప్రారంభించడానికి గల కారణం ఏమిటి? ఇవి ఎన్ని మార్గాలలో నడుస్తున్నాయి? ఈ మార్గాలను ఏ ప్రాతిపదిక పైన ఎంపిక చేశారు?

శ్రీ ఏ· ధర్మారావు:- అధ్యక్షా, 'బి'కి ఆన్సర్ 'నో సర్' అని చెప్పాను· సభ్యులు వేసిన ప్రశ్న Whether it is also a fact that while working out the

revenue of the Corporation only the permissible strength of passengers in buses is taken into account?ఇందులో యాక్చువల్ అక్యు పెన్సీలను మాత్రమే లెక్కవేయడం జరుగుతుంది.

శ్రీ టి. పురుషోత్తంరావు:– ఏ ప్రాతిపదిక మీద ఆదాయం లెక్క వేస్తున్నారు?

శ్రీ ఏ. ధర్మారావు:– యాక్చువల్ ఆక్యుపెన్సీల స్ట్రెంగ్త్ ఎంత ఉందో దానిని బట్టి తీసుకుంటాము.

శ్రీ టి. పురుషోత్తంరావు:– ఆదాయం లెక్క కట్టేటప్పుడు ఆదాయం వివరాలు ఏమిటి?

శ్రీ ఏ. ధర్మారావు:– కాంపొనెంట్ ఆదాయం చూచి, ఆదాయం లెక్కకట్టి చివరకు, stores lubricants at the rate of 33 paise - cost of repairs- 29 paise; tyres - 58 paise; diesel - 1.25 paise; depreciation- 80 paise; personnel cost 264 paise; motor vehicle tax - 52 paise; miscellaneous expenditure - 17 paise; interest on the capital - 8 paise; interest on borrowing - 16 paise. All this comes to Rs. 6.81 paise per kilometer...

శ్రీ టి. పురుషోత్తంరావు:– 'డి'కి సమాధానం చెప్పలేదు.

శ్రీ ఏ. ధర్మారావు:– రాజహంస బస్సుల గురించి అడిగారు అధ్యక్షా. 12 బస్సులు మాత్రమే నడుపుతున్నాము. కేవలం 4 రూట్లలో మాత్రమే జంటనగరాలలో వీటిని నడుపు తున్నాము.

9.00 ఉ. శ్రీ సి. నర్సిరెడ్డి:– The cost of over heads and other items have added to the price i.e. Rs. 6.81 per km. అని అన్నారు; 'ఎ' ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఈ సందర్భంలో మేము తెలుసుకోదలచుకున్నదేమిటంటే, భారతదేశంలో – మద్రాసులో, పంజాబులో, హర్యానాలో ఈ బస్సులకు కాస్ట్ పెర్ కిలో మీటర్ వర్క్ ఔట్ చేసిన తరువాత మన రాష్ట్రం కంటే కూడా వారివి తక్కువ ఉన్నట్లుగా మాకు తెలిసిన విషయం నిజమేనా? ఒకవేళ తక్కువ ఉన్నట్లయితే, ఆ రాష్ట్రాలలో ఎందుకు తక్కువ ఉంది? మన రాష్ట్రంలో ఎందుకు ఎక్కువ ఉంది? దానికి సమాధానం కావాలి.

ఇంక రెండో విషయం, హైదరాబాదు సిటీలో పీక్ అవర్స్‌లో 100 శాతం, స్లాక్ అవర్స్‌లో 40 శాతం ఓవర్ అండ్ అబవ్ సీటింగ్ కెపాసిటీతో పాసెంజర్స్ ప్రయాణం చేస్తు న్నారు. ఇంత ట్రావెల్ చేసిన తరువాత మరి ఆదాయం కూడా ఎక్కువ రావాలి కదా? మరి ఆదాయం ఎక్కువ వస్తోందా? లేక నష్టంతో నడుస్తోందా?

శ్రీ ఏ. ధర్మారావు:– గౌరవసభ్యులు అడిగిన మొదటి ప్రశ్నకు సమాధానం – పెర్ కిలోమీటర్ ఖర్చు – హర్యానా, పంజాబు కంటే ఎక్కువగా ఉన్నదనేది కరెక్టు కాదు.

మద్రాసు కంటే మాత్రం ఎక్కువ ఉంది. దానికి కారణం, మద్రాసులో ఆయిల్ రేటు ఇక్కడ మనకంటే ఒక రూపాయి తక్కువ.

ఇంక రెండో ప్రశ్నకు సమాధానం - ఈ సిటీ సర్వీసెస్‌లో పీక్ అవర్స్‌లో మాత్రం బాగా నిండుగా పాసెంజర్స్ ఉంటారు. మరి స్లాక్ అవర్స్‌లో చాలా తక్కువగా ఉంటారు. యావరేజ్ మీద సిటీ సర్వీసెస్ విషయంలో లాస్ తప్ప ప్రాఫిట్ లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, పెర్ కిలోమీటరుకు 6.81 పైసా ఖర్చు అవుతుంది అన్నారు. మన రాష్ట్రంలో బస్ అండ్ మెన్ రేషియో ఉండవలసినంతమంది కన్నా చాలా ఎక్కువ మందే ఉన్నారు, అందువల్ల ఓవర్‌హెడ్స్ పెరుగుతున్నాయి అనేది వాస్తవమా?

శ్రీ ఏ. ధర్మారావు:- అది కూడా కరెక్టు కాదు. క్రమక్రమంగా ఈ బస్ అండ్ మెన్ రేషియో తగ్గుతూ వస్తుంది. ప్రస్తుతం ఏడుకు పైచిలుకు మాత్రమే ఉన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే ఇది ఎక్కువ ఏమీ కాదు, తక్కువే.

శ్రీ కె. విద్యాదరరావు:- ఒక సూచన చేస్తాను, ఈనాడు యాన్సిలరీల వ్యయం పెరిగిందని మీరు బస్సు ఫేర్లు పెంచారు. ఇందులో వెహికిల్ యుటిలైజేషన్ అని, వెహికిల్ ఆక్యుపెన్సీ అని రెండు ఉన్నాయి. మీరు 1989తో పోల్చుకుంటే, వెహికిల్ యుటిలైజేషన్ తగ్గిపోయింది. ఆనాడు 294 కి.మీ. తిరిగే బస్సు, ప్రతిరోజు, ఈనాడు 274/275 కి.మీ. మాత్రమే తిరుగుతోంది. అదీ కాక, వెహికిల్ ఆక్యుపెన్సీ అనేది మినిమమ్ 76 శాతం పైచిలుకు ఆక్యుపై అయితేనే మీరు రెయిజ్ చెయ్యవచ్చు. ఆ వెహికిల్ ఆక్యుపెన్సీ పడిపోయింది. దానివల్ల ఈనాడు సివియర్ టారిఫ్ పెంచినా కూడా నష్టాలు వచ్చే ప్రమాదం ఉంది. అందుకు కారణం ఏమిటంటే, బస్సులు అన్నీ ఒక్కసారిగా ప్రయాణం చేయడంవల్ల, మీ డిపో మేనేజర్లు ఎఫిషియంట్‌గా లేని కారణంగా, పైగా వారికి రీ ఓరియంటేషన్ లేకపోవడం వల్ల ఈ బంచింగ్ జరుగుతోంది. ఈ బంచింగ్ లేకుండా వీళ్ల ఆక్యుపెన్సీ ఆర్.టి.సి.యే కాకుండా మీరు కూడా పీరియాడికల్‌గా రెవ్యూ చేసి, దానిమీద అదుపు తీసుకురావడానికి, పెంచడానికి, మీరు ఏమి చర్య తీసుకోబోతున్నారు? ఇది తగ్గిన మాట వాస్తవమా? తిరిగి పెంచడానికి ఏమి చర్య తీసుకోబోతున్నారు?

మిస్టర్ స్పీకర్:- ఇది సజెషన్ కాదు, క్వశ్చన్.

శ్రీ ఏ. ధర్మారావు:- జనవరి మాసంలో ఒక్కసారి తగ్గిన మాట వాస్తవమే. కానీ ఫిబ్రవరి మాసంలో పికప్ చేసింది. అయినా సభ్యులు చేసిన సూచనను దృష్టిలో ఉంచుకుని, వాటిని పరిశీలన చేసి, రెవ్యూ చేయడం, కరెక్టు చేయడం జరుగుతుంది.

Sri Mohd. Virasat Rasool Khan:- Sir, I request the Hon'ble Minister for Transport to introduce Rajahamsa Service in old city also. Not a single Rajahamsa bus is running in the old city area and it is very very important matter, as a

number of new colonies have come up in the old city and around the old city Sir. As such there is every need for the school children for such services and without such Rajahamsa Services, the school students are suffering. I request the Hon'ble Minister for Transport to introduce the said bus services at the earliest.

## TELEPRINTER SERVICE TO NEWS PAPERS

95-

*8076-Q.- Sarvasri B. Venkateswara Rao (Madhira), D. Raja Gopal (Achanta), N. Raghava Reddy (Nakrekal) and P. Ramaiah (Nidumolu):- Will the Minister for Information and Public Relations be pleased to state:

(a) whether it is a fact that the Information Department has provided Teleprinter Service in various Newspaper Offices in Hyderabad for sending their press notes and invitations;

(b) if so, the date since when the said services are provided and the amount spent by the Information Department so far for this purpose; and

(c) whether any complaint has been received by the Commissioner of Information Department stating that it is not functioning properly and if so, the steps taken thereon?

Minister for Information and Public Relations (Sri P. Penchalaiah):- (a) It is a fact that the Information and Public Relations Department has provided Teleprinter linkage to various Newspapers Offices in Hyderabad, Vijayawada and Visakhapatnam and Andhra Pradesh Rural News Service between the Information and Public Relations Department and other News Agencies/News Paper Offices, such as P.T.I., Munsif, Rahnuma-e-Deccan and Visalandhra for despatching Press Notes.

(b) (i) U.N.I. Teleprinter linkage was provided since 1-2-1991.

(ii) Andhra Pradesh Rural News Service linkage was provided as indicated below:-

| | | |
|---|---|---|
| P.T.I. | .. | 1-3-1991 |
| Munsif | .. | 28-2-1991 |
| Rahnuma-e-Deccan | .. | 1-3-1991 |
| Visalandhra | .. | 1-3-1991 |

An amount of Rs. 6,03,000/- has been spent towards payment of subscription to U.N.I. and Andhra Pradesh Rural News Service.

(c) No, Sir.

శ్రీ డి. రాజగోపాల్:– అధ్యక్షా, రాష్ట్రంలో టెలిప్రింటర్ సర్వీసులను ఇంకా ఎక్కడైనా ఏర్పాటు చేయడానికి మీ ప్రభుత్వం ప్రతిపాదించిందా? రెండో విషయం, టెలిప్రింటర్ లింకేజీలను పెట్టారు, కాని అది సరిగా పనిచేయడం లేదు. టెలిప్రింటర్ లింకేజ్‌లు కొన్నిచోట్ల సరిగా పని చేయలేకపోయినప్పటికీ, మీ డిపార్టుమెంటు డైరెక్టరుగారు కొన్ని పత్రికలవారిని అవి సరిగా పనిచేస్తున్నట్లుగా లెటర్ ఇవ్వమని అడిగిన విషయం వాస్తవమా? కాదా? మూడవ విషయం – కొన్ని పత్రికలలో ఈ లింకేజ్ పైన సరిగా పనిచేయడం లేదనే ఫిర్యాదులు వచ్చాయా? లేదా? ఆ ఫిర్యాదు ఏ పత్రికలవారు చేశారు? అది సరిగా పని చేయడానికి, గ్రామీణ వార్తలు పోవడానికి మీరు సరియైన చర్యలు ఎప్పుడు తీసుకుంటారు? ఇది ఎప్పుడు ప్రకటిస్తారు?

శ్రీ పి. పెంచలయ్య:– ఇప్పుడు సభ్యులు అడిగింది లింకేజ్ సర్వీసు వేరే, టెలిప్రింటర్లు వేరే. వారు చెప్పింది, టెలిప్రింటర్లు సరిగా పనిచేయడం లేదని కమీషనర్ గారు చెప్పారని. మరి లింకేజ్ సర్వీసు అనేది న్యూస్ పేపర్లకు డైరెక్టుగా ఇస్తాము. అక్కడ నుంచి ఫిర్యాదులు మాకు ఏమీ రాలేదు. ఈ టెలిప్రింటర్స్ వర్కింగ్ కండీషన్స్ విషయంలో ఇట్ ఈజ్ ఓన్లీ రెంటల్ బేసిస్. గుంటూరు, నెల్లూరు, తిరుపతి – ఈ మూడు ప్రదేశాలలో పని చేయడం లేదు. అది రెక్టిఫై చేయిస్తున్నాము.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):– ఈ టెలిప్రింటర్ లింకేజ్ సమకూర్చడమనేది మంచి ఉద్దేశ్యమే. కాని అది ఇన్‌స్టాల్ చేసిన తరువాత పత్రికా కార్యాలయాలలో – వారం రోజుల తరువాత పని చేయడం లేదని ఫిర్యాదు చేసినా, నెలరోజుల తరువాత వచ్చి, పని చేస్తున్నట్లుగా మీరు సర్టిఫికేట్ ఇవ్వమని ఇన్‌ఫర్‌మేషన్ డిపార్టుమెంటువారు పత్రికల వారిని అడిగారు. ఇది ఏమి పద్ధతి? పని చేయకుండా ఉంటే, నెల రోజుల తరువాత వచ్చి పనిచేస్తున్నట్లు సర్టిఫికేట్ ఇవ్వమని అడిగితే – ఇది ఎక్కడ పద్ధతి? ఆ విధంగా సర్టిఫికేట్ ఎవరు ఇచ్చారో, ఎవరు ఇవ్వలేదో, వారికే తెలుసు. ఆ తరువాత, కొన్ని పత్రికల వారు మీ సిబ్బంది వచ్చి టెలిప్రింటర్లు పని చేయకపోయినా పని చేస్తున్నట్లుగా సర్టిఫికెట్లు ఇవ్వమని అడుగుతున్నారని డైరక్టర్ ఆఫ్ ఇన్‌ఫర్‌మేషన్ వారిని అడిగారు. దీని విషయం

మీరు విచారిస్తారా? విచారణ చేసి, పనిచేసే ఏర్పాటు ఏమైనా చేస్తారా అని డైరక్టర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ వారికి లెటర్ వ్రాసారు. ఇది అవునా? కాదా? అయితే ఏమి చర్యలు తీసుకున్నారనేది చెప్పాలి.

శ్రీ పి. పెంచలయ్య:– ఈ లింకేజ్ సర్వీసు అనేది పత్రికా కార్యాలయాలలో ఏర్పాటు చేస్తారు.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):– పత్రికా కార్యాలయాలలో ఏర్పాటు చేస్తారని మాకు తెలియంది కాదు......

(ప్రతిపక్ష సభ్యులు చాలా మంది లేచి బిగ్గరగా మాట్లాడారు)

మిస్టర్ స్పీకర్:– మీరు కూర్చోండి. మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వకుండా ఉంటే ఎట్లా? ఆయన సమాధానం చెప్పాలి కదా. వద్దని అంటే ఇంటికి వెళ్ళిపోవాలి. మీరు వినరు, చేయరు.

శ్రీ పి. పెంచలయ్య:– వారు ఒక అభియోగం చేశారు. దానికి సమాధానం చెప్ప వలసిన అవసరం ఉంది. మా డిపార్టుమెంటు వారు వెళ్ళి సర్టిఫికేట్ అడుగుతున్నారనడం అబద్ధం. ఎలాంటి ఫిర్యాదు కూడా మాకు రాలేదు. నేను మొత్తం రికార్డులన్నీ కూడా వెరిఫై చేశాను. పత్రికలలో ఏర్పాటు చేసిన టెలిప్రింటర్ లింకేజి పని చేయకపోతే, వారు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తే, వారు వచ్చి తప్పక రిపేర్ చేస్తారు. అటువంటి ఫిర్యాదు మాకు అందలేదు. మీ దగ్గర ఫిర్యాదు కాపీ ఉంటే ఇవ్వండి, ఐ విల్ టేక్ సివియర్ యాక్షన్ ఎగ్నెనెస్ట్ దెం.

(అంతరాయం)

ఆ స్పెసిఫిక్ కంప్లెయింటు మాకు ఒక కాపీ ఇస్తే, ఐ విల్ టేక్ యాక్షన్. I will take severe action against them. Let him give me a copy of the complaint. If he give me a specific complaint, I will take severe action against them.

9.10 ఉ. శ్రీ పి. పెంచలయ్య:– అధ్యక్షా, డైరెక్టర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్కి అందిందా, లేదా?

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:– మినిస్టర్గారే అబద్ధం అన్నారు, సర్వేంది కాదు. నిజం కాదు, చెప్పండి.

శ్రీ పి. పెంచలయ్య:– మాకు తెలియదు, సత్యదూరం.

శ్రీ పి. రామయ్య:– డైరెక్టర్‌గారికి వ్రాశారండి. అయితే అవునా, విచారణ చేసి చెప్పమనండి?

మిస్టర్ స్పీకర్:– విచారణ జరపాలని సజెషన్.

Sri P. Penchalaiah:- I have verified the entire record. There is no such complaint. If he has any copy of the complaint, let him give. I will take appropriate severe action.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఎంక్వయిరీ చేసి విచారించండి. విచారించయినా తెలియజేస్తారా? దయచేసి చెప్పండి.

శ్రీ పి. పెంచలయ్య:– మీరు ఒక కాపీ ఇవ్వండి. తప్పక విచారిస్తాను.

## నిషేధాన్ని ఎత్తివేసిన తరువాత వివిధ ఉద్యోగాలకు రిక్రూట్‌మెంట్

96–

*204– సర్వశ్రీ సిహెచ్. జయరాంబాబు (గుంటూరు), జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు), డి. శివరామరాజు, ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్), డి. చిన మల్లయ్య, సిహెచ్. విద్యాసాగర్‌రావు (మెట్‌పల్లి), వి. జయపాల్ (పర్కాల్), బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్), టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట), టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల), కె. విద్యాధరరావు, కె. గంగాధర్ (బాన్సువాడ), కె. శాయిరెడ్డి, జె. రత్నాకరరావు, జి. ముకుందరెడ్డి, జి. నాగిరెడ్డి (ధర్మవరం), పి. నాగేశ్వరరావు (ఖమ్మం), కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం), జి. ఎస్. ఎస్. శివాజీ (సోంపేట), డి. రాజగోపాల్, బి. వెంకటేశ్వరరావు, ఎన్. రాఘవరెడ్డి, పి. రామయ్య:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రధాన పరిపాలన (సర్వీసులు–ఎ) శాఖ వారి 8–9–1989 తేదీనాటి మెమో నెం. 1582/సర్వీసులు – ఎ/88–2 ద్వారా రిక్రూట్‌మెంట్‌పై నిషేధాన్ని ఎత్తివేయక ముందు వివిధ ప్రభుత్వ శాఖలలో వున్న ఖాళీల సంఖ్య ఎంత; నిషేధాన్ని ఎత్తివేసిన తరువాత ఎన్ని ఖాళీలను భర్తీ చేశారు; ఈ రోజున ఎన్ని ఖాళీలున్నాయి;

(ఆ) రిక్రూట్‌మెంట్ చేయడానికి ప్రస్తుతమున్న ఖాళీలన్నింటిని ఎ. పి. పి. ఎస్. సి. కి యితర రిక్రూటింగ్ ఏజన్సీలకు నోటిఫై చేయుటకు ఏదేని ప్రతిపాదన కలదా;

(ఇ) లేనిచో, సదరు ఖాళీలను భర్తీ చేయుటకు తీసుకొనదలచిన చర్యలేవి?

ముఖ్యమంత్రిగారి తరఫున ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య):–
(అ) మహాశయా! అన్ని శాఖల విషయంలో ఖాళీల పరిస్థితి ఈ క్రింది విధంగా ఉంది:–

| నిషేధాన్ని ఎత్తివేయడానికి పూర్వం ఉన్న ఖాళీల సంఖ్య | నిషేధం ఎత్తివేసిన తరువాత భర్తీచేసిన ఖాళీల సంఖ్య | ప్రస్తుత ఖాళీల సంఖ్య |
|---|---|---|
| 40,648 | 16,278 | 38,547 |

(ఆ) అవునండి. అమలులోవున్న భర్తీ నియమాలు, కార్యవిధానాల ప్రకారంగా వివిధ వర్గాల పదవులను భర్తీ చేయవలసిందిగా 8–9–88 తేదీ, ప్రధాన పరిపాలన శాఖ, నెం. 1582/సర్వీసులు–ఎ/88–2 ప్రభుత్వ మెమోలో అందరు శాఖాధిపతులను, సచివాలయ శాఖలను, భర్తీ ఏజన్సీలను నియామకపు అధికార వర్గాల వారిని కోరడమయింది. 1990, ఏప్రిల్‌లో తిరిగి ఏర్పాటు చేసినటువంటి జిల్లా ఎంపిక సంఘాల ద్వారా భర్తీ చేయవలసిన పదవులకు సంబంధించి, జిల్లా ఎంపిక సంఘాలను తిరిగి ఏర్పాటు చేస్తూ, జారీ చేసిన ఉత్తరువుల అమలును తాత్కాలికంగా నిలిపివేస్తూ, హైకోర్టు ఉత్తరువులు జారీ చేసిన మూలంగా జిల్లా కలెక్టర్లు ఖాళీలను భర్తీచేయలేక పోయినారు. ప్రభుత్వ ఉత్తరువుల చెల్లుబాటును హైకోర్టు ఖాయపరచిన ఫలితంగా, మిగులు సిబ్బందిని, రెవిన్యూ శాఖలో మిగులుగా తయారైన గ్రామ సహాయకులను కూడా విలీనం చేసుకున్న తరువాత ఖాళీలు భర్తీ చేయవలసిందిగా జిల్లా కలెక్టర్లకు 1992, నవంబరులో తిరిగి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కె. రోశయ్య:– ఒక్కమాట చెప్పాలి. ఇది 1990లో వేసిన ప్రశ్న. సమాధానం కూడా అప్పట్లోనే వచ్చింది కానీ మరల అప్‌టుడేట్ చేయడానికి అవకాశం ఉంటుంది అంటే సాధ్యం కాలేదు. ఒక్క డిపార్ట్‌మెంట్ కాదు. రాష్ట్రం మొత్తం మీద వందలాది రిక్రూటింగ్ ఏజెన్సీస్, డిఫరెంట్ డిపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. పొజిషన్ ఏ రోజుకు ఆ రోజు మారే. పరిస్థితి ఉంది. ఉదాహరణకు నిన్న చాలా మంది రిటైర్ అయి ఉంటారు, కాబట్టి ఈ సమాధానం పక్కా అని నేను చెప్పలేను. సుమారుగా ఇచ్చాను సమాధానం, కాబట్టి దయ చేసి సభ్యులు గమనించాలని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:– 1990 ఇన్‌ఫర్‌మేషన్ అన్నారు, యదార్థం చెప్పారు, సంతోషం. అందుకని పూర్తి ఇన్‌ఫర్‌మేషన్‌తో ఒక అరగంట డిస్కస్ చేస్తే, అందులో ఒకవేళ ప్రశ్న వేయవలసివస్తే చాలా డిఫరెన్సెస్ ఉన్నాయి. తప్పుడు సమాచారం ఉంది. వేసిన ప్రశ్న పేరు (అ) 88–2, జి.ఏ.డి., తేదీ: 8–9–1989 అని ఉంది. అదే 1988 అని జవాబులో ఉంది. 1988 లేక 1989 అని చెప్పండి.

శ్రీ కె రోశయ్య:- ఫిగర్స్ మాత్రం యాక్యురేట్‌గా ఈ రోజుకు ఉన్నది చెప్ప లేము· వారికి కావలసిన సమాచారం వారు అనుబంధ ప్రశ్నలో వేస్తే, నేను సంపూర్ణ మయిన సమాధానం ఇస్తాను·

శ్రీ పి· నాగేశ్వరరావు:- అధ్యక్షా, నాకు ఇవాళ ఉన్న సమాచారం కావాలి· మేము ఎప్పుడు వేశాము, వాళ్ళు ఎప్పుడు ఇచ్చారు అన్నది కాదు· ఈ రోజు వరకూ ఉన్న ఎగ్జిస్ టింగ్ వేకెన్సీస్ ఇవ్వడానికి బదులు 1990లో ఉన్నవి ఎగ్జిస్టింగ్ వేకెన్సీస్ ఇచ్చి డిస్కస్ చేయమంటే ఎలా? సప్లిమెంటరీ వేయమంటే ఎలా కుదురుతుంది?

శ్రీ కె రోశయ్య:- నాగేశ్వరరావుగారు తమరు అర్థం చేసుకోండి· అప్‌టుడేట్ ఇన్‌ఫర్‌మేషన్ ఇవ్వడానికి హైదరాబాదు ఇంకా రెండు మూడు సిటీలలో ఉన్న ఇన్‌ఫర్‌మేషన్ కాదు· నిన్న నెలాఖరు· ఎంత మంది రిటైర్ అయి ఉంటారో ఈ రోజు సమాచారం రాదు ఉదాహరణకి ఈ రోజు సాయంత్రం లోపల ఎంతవరకూ ప్రమోషన్స్ వస్తాయి దానివల్ల ఏ ఎ క్యాటగిరీలకు వేకెన్సీస్ వస్తున్నాయి· ఇది ఎప్పటికి ఎంత యాక్యురేట్ ఇన్‌ఫర్‌మేషన్ ఇవ్వాలన్నా కష్టము నేను ఒక్కటి ఒప్పుకుంటాను· ప్రిన్సిపుల్ ఏదైతే ఉందో, బ్యాన్ ఉందాని అడిగారు· లేదు అన్నాను· అంతేగాకుండా ఆ బ్యాన్ ఎప్పుడు పెట్టారు, ఎప్పుడు లిఫ్ట్ చేశారు, డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీలు ఎప్పుడు కాన్‌స్టిట్యూట్ చేశారు, హైకోర్ట్ ఎప్పుడు స్టే చేసింది, ఎప్పుడు వెకేట్ చేసింది· ఇలాంటి సమాచారం ఏదయినా చెప్పగలను, లేదు సుమారుగా యాక్యురేట్‌గా కాకుండా మరల చెప్పాను, కొన్ని కొన్ని ముఖ్యమయిన క్యాటగిరీలలో జరిగిన రిక్రూట్‌మెంట్ అంటే ఈ మధ్య కాలంలో జరిగినది కావాలంటే చెప్ప గలను·

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- నేను పార్టీకి ఒకొక్కళ్ళు అడగండి· అంతకు ఎక్కువ మంది అయితే కాదు· ఇప్పటికే 25 మంది ఉన్నారు· Now, Mr. Jayaram Babu.

Sri K. Vidyadhara Rao:- We have every right to ask for half an hour discussion. There are precedents.

Mr. Speaker:- You have the right, but he is the man who put the question.

శ్రీ పి· నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఈ బ్యాన్ ఎప్పుడు లిఫ్ట్ అయ్యింది, ఎప్పుడు రిక్రూట్ చేశారు, ప్రశ్నలో 1989 అని ఉంది· జవాబులో 1988 అని ఉంది· ఏది కరెక్ట్, ఏది తప్పు, 1988లో బ్యాన్ లిఫ్ట్ చేశారా? 1989లో లిఫ్ట్ చేశారా?

శ్రీ కె· రోశయ్య:- 1988లో మీరే నిన్న చెప్పారు· టెక్నికల్‌గా 'ఎస్, నో' చెప్పండి· ఒకవేళ తారీఖు సరిగ్గా లేకపోతే కరెక్ట్ చేసి చెప్పాలి అన్నారు· 8-9-1988న బ్యాన్ లిఫ్ట్ చేసిన జి·వో·ను తమరు కావాలంటే పంపుతాను·

శ్రీ పి. నాగేశ్వరరావు:- 1989 అని ఉంది, 1988 అని చెప్పండి. 1990 వరకూ సమాచారం ఉంది అన్నారు మీరు ఎలా ఎలా చేస్తారు? మా ర్వటీస్ ప్రొటెక్ట్ చేయరా? ఈ 2 సంవత్సరాలలో రిక్రూట్‌మెంట్ సంబంధించిన సమాచారం ఇవ్వకుండా..... is it possible to discuss? ఈ రోజు వరకూ ఎన్ని వేకెన్సీస్ ఉన్నాయి? వాటిని చెప్ప మనండి.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. జయరాంబాబు:- అధ్యక్షా, దాదాపు 40 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు మంత్రిగారు తెలియజేశారు. ఏ ఏ డిపార్ట్‌మెంట్స్‌కి చెందినవి? రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు ఉన్నారు. వాళ్ళకు వయస్సు దాటి పోతోంది. ఎంప్లాయి మెంట్ ఎక్స్ఛేంజీలలో వీలయినంత త్వరలో కాలపరిమితి నిర్ణయించి భర్తీ చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. రోశయ్య:- వారు ఏ ఏ డిపార్ట్‌మెంట్స్‌లో అని సమాచారం అడిగారు. తమరు అనుమతిస్తే చదివి వినిపిస్తాను.

మిస్టర్ స్పీకర్:- చదివితే ఒక గంట అవుతుంది.

శ్రీ కె. రోశయ్య:- వారు ఒక మాట అడిగారు. మీరు త్వరగా వాటిని భర్తీ చేయ డానికి ప్రయత్నం చేస్తారా అన్నారు. నేను ఇందాకే మనవిచేశాను. డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీ ఏర్పడిన తరువాత కలెక్టరు, జాయింట్ కలెక్టర్, డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ లతో ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిన తరువాత కొందరు హైకోర్ట్‌కి వెళ్ళడం జరిగింది. హైకోర్ట్‌వారు ప్రభుత్వం ఇచ్చిన The High Court has finally upheld the validity of the G.O. 303, General Administration Department, dt. 17.4.1990 and consequently all the District Collectors have been instructed in Government Memo. No.1137/Ser.A/90-11, General Administration Department, dt. 3.11.1992. అలాగే అధ్యక్షా,

9.20 పంచాయితీ రాజ్ శాఖ వారు మండలాలలో కానీయండి, జిల్లా పరిషత్తులలో కానీయండి

ఉ. గ్రామాల్లో కానీయండి వేకెన్సీలు భర్తీ చేయమని 21-12-1992న వారికి ప్రత్యేకంగా వారి శాఖకు ఉత్తర్వులు యివ్వడం జరిగింది. నేను ఓవర్‌ఆల్‌గా మనవి చేయగలిగింది ఇప్పుడు డి.ఎస్.సి.లు ఇవి వ్యాలిడ్. వీటి కాన్స్టిట్యూషన్ సరిగా ఉందని హైకోర్టు చెప్పిన తరువాత పరిస్థితి సుగమం అయ్యింది. వీటి రిక్రూట్‌మెంటు పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. రిక్రూట్‌మెంటుకు సంబంధించినంత వరకూ గత మూడు సంవత్సరాలలో ఉదాహరణకు 1992లో విలేజి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లను వార్షుబ్లిమ్‌గా 13,200 మందిని రిక్రూట్ చేయడం జరిగింది. అలాగే పోలీసులకు సంబంధించి 1990, 91, 92లో మొత్తం కలిపి 19, 983 మందిని వివిధ రకాలైన పోలీసు సర్వీసులలో రిక్రూట్ చేయడం జరిగింది. అలాగే మెడికల్ ఆఫీసర్లు 881 మందిని రిక్రూట్ చేశాము. అలాగే టీచర్లను 1990, 91, 92లో ఇప్పటి వరకూ 6,881 మందిని రిక్రూట్ చేశాము, ఇది ఫైనల్ కాదు, ఇంకా

కంటిన్యువస్‌గా జరుగుతున్నాయి. ఇంకా కొద్ది రిక్రూట్‌మెంటు వివరాలు ఇవ్వడం లేదు. మేజర్‌గా జరిగిన రిక్రూట్‌మెంటు విషయాలు ఇచ్చాను. అధ్యక్షా, సభ్యులకు ఉన్నటువంటి ఆందోళన నాకు తెలుసు. రిక్రూట్‌మెంటు మీద బ్యాన్ ఇంత వరకు ఉంది, బ్యాన్ లిఫ్ట్ చేశారా అని అడిగారు. దానికి ఆ బ్యాన్ లిఫ్ట్ చేశాము, రిక్రూట్‌మెంటు జరుగుతోంది. రిక్రూట్‌మెంటు జరపడానికి డి.ఎస్.సి.లు దాని మీద కూడా హైకోర్టు మధ్యలో దానిని స్టే చేసి మరల వెకేట్ చేశారు. ఇప్పుడు అది అప్‌హెల్డ్ అయ్యింది కాబట్టి, దాని ప్రకారంగా జరుగుతున్నాయి. ఇప్పుడు ఆక్చువల్‌గా అటెండర్ పోస్టులు తప్ప అన్ని రకాలైన రిక్రూట్‌మెంట్‌లు పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ల ద్వారా కానీయండి, రిక్రూటింగ్ ఏజన్సీల ద్వారా కానీయండి, అలాగే డి.ఎస్.సి.ల ద్వారా కానీయండి చేస్తున్నాము. 1991లో అటెండర్లు వద్దని చెప్పాము కానీ అవసరమైన చోట మన దగ్గర ఉన్న సర్ప్లెస్ స్టాఫ్‌ని అడ్జస్టు చేసుకొని నెసెసిటీ ఉన్నచోట చేయండని చెప్పాము.

శ్రీ డి. శివరామరావు:– అధ్యక్షా, ఈ 38,547 ఊరికే ఏదో ఒకటి రెండు డిపార్టుమెంటులలోనే అయి ఉంటాము. గౌరవమంత్రిగారు చెప్పిన సమాధానంలో టీచ వేకెన్సీలు మరి 6,781 రిక్రూట్ చేశామని చెప్పారు. డి.ఎ.ఎస్. క్లియర్‌గా అయినా ఇవ్వ చేయాలి. అసలు ఎన్ని వేల పోస్టులకు 6,781 మీరు రిక్రూట్ చేశారు. జిల్లా పరి షత్తులు, గవర్నమెంటు ఇన్‌స్టిట్యూషన్స్ ఇంక్లూడింగ్ ఎయిడెడ్ ఇన్‌స్టిట్యూషన్‌లు ఈ రోజు వరకూ భర్తీ చేసిన వివరాలు మాకు ఇవ్వండి. 6,700 మందిని రిక్రూట్ చేశామని ఘనంగా చెపుతున్నారు. అసలు ఎన్ని వేకెన్సీలు ఉన్నాయి? ఎన్ని భర్తీ చేశారు. మున్సి పాలిటీస్‌లో, జిల్లా పరిషత్తులలో, ఎయిడెడ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో గవర్నమెంటు ఇన్‌స్టిట్యూ షన్స్ ఈ నాలుగు మేనేజిమెంట్లలో ఉన్న వాటిలో కనీసం పాఠాలు చెప్పడానికి ఉపాధ్యాయులు లేరు. ఇంకా ఎంత మందిని రిక్రూట్ చేయవలసి ఉంది? ఎప్పటికి చేస్తారు? దయచేసి ఈ సభకు హామీ ఇవ్వండి.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటులో, డైరెక్టర్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్ ఎక్స్‌ట్రా 1663 ఉన్నాయి. డైరెక్టర్ ఆఫ్ ఇంటర్‌మీడియట్‌లో 133 ఉన్నాయి. మొత్తం 1796 వేకెన్సీలు ఉన్నాయి. ఇవి 1796 అని అక్యురేట్‌గా చెప్పడానికి అంతే కాదు. దానికి కారణం పదే పదే వివరించాను. దయచేసి మీరు అప్రిషియేట్ చేస్తారు అనుకుంటున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య:– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం ఇచ్చారు. 40 వేల పోస్టులలో 16,278 మందిని అప్పాయింట్ చేసినట్లు, 38,546 మందిని నింప వలసిన అవసరం ఉందని వీరిని ఎప్పటి వరకు భర్తీ చేస్తారు? ఇప్పుడు డి.ఎస్.సి.లు ఉన్నాయి అంటున్నారు. వాటిని ఎప్పటి వరకు నింపుతారు? 16,278లో సార్ మేము పోయి చూశాము, ఎస్.సి., ఎస్.టి., బి.సి.ల యొక్క పోస్టులు ఎన్ని నింపారు? 16,278లో. వాటి విషయం చెప్పలేదు. ఒకవేళ నింపకపోతే వాటిని బ్యాక్‌లాగ్‌గా ఎస్.సి., ఎస్.టి.లకు అవకాశం ఉంది. బి.సి.లకు లేదు. వాళ్లను నింపడానికి మీరు ఏమి చేస్తున్నారు అని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, గౌ. చినమల్లయ్యగారికి తెలుసు. ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారు ఎస్.సి., ఎస్.టి. రిక్రూట్‌మెంటులో బ్యాక్‌లాగ్ వేకెన్సీలను ప్రియారిటీ బేసిస్‌లో భర్తీ చేయమని చెప్పారు, డిలే చేయవద్దని కూడా చెప్పారు. ఆ రకంగానే, ఆ ధోరణితోనే ప్రభుత్వం త్వరలోనే భర్తీ చేస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, బ్యాన్ లిఫ్ట్ చేయకముందు 40,648 వేకెన్సీలు అన్నారు. దానిలో 16,278 మందిని భర్తీ చేశామని చెప్పారు. మళ్లీ 38,547 వేకెన్సీలు ఉన్నాయంటే, దాదాపు 14,177 మంది వేకెన్సీలు క్రియేట్ అయినాయి. అవి రిటైర్‌మెంట్ వల్ల కానీయండి, లేక చనిపోవడం వల్ల కానీయండి, ఈ 14,177 ఖాళీలు ఏ సంవత్సరంలో క్రియేట్ అయినాయి. రెండవది ఈ 38,547 వేకెన్సీలు ఉన్నాయి అన్నారు. ఇవి ఈనాటికి ఉన్నాయా? లేక బ్యాన్ లిఫ్ట్ చేసే నాటికా? మూడవది ఇందులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించలేదని శాసనసభా కమిటీలు నిర్ధారణ చేసిన మాట వాస్తవమేనా? రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఎక్కడా కూడా పాటించలేదు. ఎస్.సి., ఎస్.టి. సందర్భాలలో హక్కులు హరింపజేసి ఎఫ్.సి. వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చినట్టు ఆధారాలు ఉన్నాయి. వాటిని ఏ విధంగా అధిగమిస్తున్నారు అన్నది నాలుగవది. రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు లేవు, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీ కానీ, పబ్లిక్ సర్వీస్ కమీషన్ కానీ లేదు. వాళ్లకు అనుకూలంగా బ్యాన్ లిఫ్ట్ చేసి, సంబంధిత డిపార్టుమెంటు అధికారులతో కుమ్మక్కై మంత్రులు, ముఖ్యమంత్రి, శాసనసభ్యులు యధేచ్ఛగా వేలాదిమందిని వాళ్లకు సంబంధించిన వాళ్లను అప్పాయింటుమెంటు చేసుకున్నారు. దానికి గాను శాసనసభలో ఒక ప్రశ్న ద్వారా పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంటులో 400 మంది వర్క్ ఇన్‌స్పెక్టర్‌లను ఏ విధంగా రిక్రూట్‌మెంట్ ఏజన్సీ లేకుండా డైరెక్టుగా అప్పాయింటు చేస్తే ఆ విషయంపై రే కమీషన్ వేశారు. ఆ ఇన్‌ఫర్‌మేషన్ వచ్చిందా? తప్పులు మీకు తెలిసాయా?

శ్రీ కె. రోశయ్య:– రిక్రూట్‌మెంట్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించలేదు అన్నది జనరల్‌గా అన్నిటిలో కరెక్టు కాదు. కొన్ని కొన్ని సందర్భాలలో స్పెసిఫిక్‌గా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా అప్పాయింటుమెంట్లు జరిగాయి అనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఇప్పుడిప్పుడే ఈ కమిటీ నివేదికల ద్వారా వాటిపైన.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– విద్యాధరరావుగారు మొదలే అన్నారు. ఈ ప్రశ్నకు వారి సమాధానం అసంపూర్ణంగా ఉంది. కాబట్టి ఒక అరగంట డిస్కషన్ ఇస్తే బాగుంటుంది. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అన్నది చాలా సీరియస్ ఇష్యూ. దాని మీద కొన్ని పొరపాట్లు జరిగాయి.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, వారు శాసనసభ్యులు, మంత్రులు వాళ్లకు ఇష్టము అయిన వారిని రిక్రూట్ చేసుకొన్నారు అని చెప్పారు. అది సత్యదూరమైన ఆరోపణ. రిక్రూట్‌మెంట్‌కి ఒక స్పెసిఫిక్ ప్రొసీజర్ ఉంది. డిపార్టుమెంటల్ ప్రమోషన్ అదీ కాకుండా డైరెక్టు రిక్రూట్‌మెంట్ పి.ఎస్.సి. డిస్ట్రిక్టు సెలక్షన్ కమిటీలు, ఎ.పి. కాలేజి సర్వీస్ కమీషన్, పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ఇలాంటి వాటి ద్వారా రిక్రూట్‌మెంటు జరుగుతూ ఉంటుంది. మరొక మాట వారు రే కమీషన్ రిపోర్టు అడిగారు. తమరు కూడా

చెప్పండి. ఈ ప్రశ్న చాలా పెద్ద ప్రశ్న. ఈ ప్రశ్నలో రే కమీషన్ రిపోర్టు చెప్పాలంటే సాధ్యమైన మాట కాదు. అధ్యక్షా, నేను అరమరికలు లేకుండా వాళ్ళు కూడా అప్రిషియేట్ చేస్తారు అన్న భావముతో చెప్పిన ఈ ఆన్సర్ అప్ టు డేట్ది కాదు. అప్ టు డేట్ సాధ్యం కాదు. ఉన్నటువంటి సమాచారం ప్రకారం 1990లో అడ్మిట్ అయినప్పుడు ఈ సమాచారం వచ్చింది. అయితే దాని తరువాత కూడా నా దగ్గరలో దొరికే సమాచారం అందించడానికి ప్రయత్నం చేస్తాను. దానిలో అరమరికలు కానీ, దాచిపెట్టవలసిన అంశం కానీ లేదు. గవర్నమెంట్ ఇంటెన్షన్ ఈస్ క్లియర్. బ్యాన్ లిఫ్ట్ చేశాము. ప్రొసీజరల్గా మనకు అవసరమైనటువంటి రిక్రూట్మెంట్ చేసుకున్నాము. చేసుకొన్నప్పుడే మన దగ్గర ఉన్న సర్ప్లస్ స్టాఫ్ ఎక్కడైనా మిగిలితే అడ్జస్టు చేసుకొని మిగిలిన పోస్టులు ఫిలప్ చేసుకోవాలి, ప్రయత్నిస్తున్నాము. ఎక్కడైనా స్పెసిఫిక్గా ఎవరైనా అడిగినట్లుగా, ఫలానా 9.30 కేటగిరీలో, ఫలానా రిక్రూట్మెంట్ సందర్భంలో రూల్ ఆఫ్ రిజర్వేషను అప్లయి చేయడం లేదని, దానిని డీవియేట్ చేశారని అంటే అలాంటి వాటి విషయంలో తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఒక ప్రశ్న వేస్తే, జవాబు దానికి యిప్పించే పద్ధతి వుంది. నేను ఎంప్లాయిమెంటు ఆఫీసరునూ కాను, మంత్రినీ కాను. మంత్రిగారితో చెపితే నేను అడిగేది వారిని స్పెసిఫిక్గా చెప్పమని. కొన్ని చోట్ల రూల్ ఆఫ్ రిజర్వేషనులో కొంత పొరపాట్లు జరిగాయనీ, వాటిని గురించి వివరించమనీ, మంత్రిగారు వాటి గురించి చెప్పడానికి సిద్ధంగా లేరు. రెండోది రిక్రూట్మెంట్ విషయంలో మంత్రులు, మీరు మీ శాసనసభ్యులు కలిసి ఐయామ్ నాట్ డ్యెల్యూటింగ్ ది కమిటీ. శాసనసభా కమిటీ ప్రభుత్వం వేసి, మేము నిలదీసినా మీరు 400 మందిని అక్రమంగా అప్పాయింట్ చేసుకున్నారు. ఎటువంటి రిక్రూట్మెంట్ ఏజన్సీలతో సంబంధం లేకుండా అప్పాయింట్ చేశారు. దీని గురించి ఒక కమీషన్ వేశారు, దాని రిపోర్టు ఎక్కడ? అది యిక్కడా బయట రాలేదు. నేను దానిని గూర్చి అడుగుతున్నాను. దానికి కూడా మంత్రిగారు తెలియదు అంటే, వారు దానిపై చర్చ చేసి, దీనిని పోస్టుపోను చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– దీనిని పోస్టుపోను చేసే అవసరం లేదు. తమరు కూడా వుండగానే బి.ఎస్.సి.లో మనం కొన్ని టాపిక్స్ తసుకుని డిస్కస్ చేద్దాము అనుకున్నాము. నాగేశ్వరరావుగారు పదే పదే సర్వీసు మాటర్స్ డిస్కస్ చేద్దాము అని కూడా చెప్పారు. పోస్టుపోను అన్నారు. దానికీ, దీనికీ సంబంధం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, యిది హరిజనులు, గిరిజనుల సమస్య. మంత్రిగారితో మనవి చేయాలి మీరు. మమ్ముల్ని మందలించి, మమ్ములను కూర్చోమంటే మేము కూర్చుంటాము. ఇది హౌస్ ప్రాపర్టీ. దీనికి సమాధానం సరిగా యిప్పించవలసి వుంటుంది. ఒకవేళ మంత్రిగారు యివ్వకపోయినా మీరు యిప్పించాలి. లేకపోతే పోస్టుపోను చేయండి.

మిస్టర్ స్పీకర్:– ఆయన చెప్పిన దానిలో స్పెసిఫిక్గానే చెప్పడం జరిగింది. ఆయనను మందలించవలసిన అవసరం లేదు. రూల్ ఆఫ్ రిజర్వేషనును ఆయన పాటిస్తున్నారో లేదో

కానీ, మీరు మాత్రం రూల్ ఆఫ్ బిజినెస్‌ను పాటించడం లేదు. దానిని మీరు మొదలు పాటించండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– రూల్ ఆఫ్ రిజర్వేషను బిజినెస్ కాదు సార్. హరిజనుల, గిరిజనుల యొక్క హక్కులు హరించారని చెప్పారు. ఎంత మంది విషయంలో యిలా జరిగింది. అలా వారి హక్కులు హరించకుండా ఏమి చర్య తీసుకుంటున్నారు. అది సప్లిమెంట్ ప్రశ్న కాదు. వందలాది మందిని యిల్లీగల్‌గా రిక్రూట్ చేశారు. బ్యాన్ లిఫ్ట్ అయిన తరువాత వందలాది మందిని రిక్రూట్ చేశారు. 400 మందిని రిక్రూట్ యిల్లీగల్‌గా చేశారు. దానిపై కమీషను వేశారు. ఆ లెక్కను మీరు చెప్పడం లేదు. రిక్రూట్‌మెంట్ ఏజన్సీల ద్వారానే చేశామని మీరు జవాబిస్తున్నారు. కాదని మేమంటున్నాము. ఎంక్వయిరీ కమీషను వుంది. దాని రిజల్ట్సు అయినా చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:– విద్యాసాగరరావుగారితో చాలా ప్రమాదం ఉంది. వారు చెప్పి నట్లు కొన్నిచోట్ల రూల్ ఆఫ రిజర్వేషను పాటించని మాట వాస్తవమా? యిది వాస్తవం కాదని కమిటీలు రిపోర్టులు యిచ్చాము. నేను నిజం చెపుతున్నాను. కొన్ని చోట్ల యిలాంటి సంఘటనలు జరిగినట్లు నాకు తెలుసు. వీటిమీద ఏమి చర్య తీసుకుంటున్నా రన్నది వారడిగిన ప్రశ్న. అది తీసి వారు మంత్రిగారు చెప్పారు. రూల్ ఆఫ్ రిజర్వేషను పాటించకుండా అంతా అపసవ్యంగా జరిగిందని చెప్పారంటే ఎలా? ఆయన చెప్పిన మాట నాకు ఆపాదించడం జరిగింది. ఆయన చాలా తెలివి గలవాడు. ఒకసారి నేను విద్యాసాగరరావుగారిని ప్రశ్నిస్తే, నేను ప్రశ్న వేయకూడదనే, ఆ ప్రశ్నకు సమాధానం యివ్వడానికి బదులుగా జనరల్ ప్రశ్నలు ఏవైనా కావాలంటే, సీరియస్ మాటర్స్ వుంటే, వాటిమీద డిస్కషన్స్ వుంటే, సలహాలు తీసుకోండన్నారు.

శ్రీ కె. సాయిరెడ్డి:– సర్వీసులో వుండి చనిపోతే వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి వారి కుటుంబంలోని వారికి ఉద్యోగం యివ్వాలి.

మిస్టర్ స్పీకర్:– మీరు పేర్లు యిస్తారు. వాటి ప్రకారం పిలవాలి అన్నారు. అలా పిలిస్తే మాకు యివ్వడంలేదు అంటారు. పార్టీ తరఫు నుంచి మాట్లాడమని అవకాశం యిస్తున్నాను.

శ్రీ కె. సాయిరెడ్డి:– నన్ను అడ్డగించకండి సార్. యిది ముఖ్యమైన సమస్య. సర్వీసులో వుండి చనిపోతే, ఆ వ్యక్తి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం యిచ్చి, వారిని ఆదుకోవాలి. అందుకు సంవత్సరంలోపు దరఖాస్తులు చేసుకోవాలి. కుటుంబ సభ్యులు మైనర్స్ అయి, మేజర్స్ లేకపోతే ప్రభుత్వం కొన్ని ఎక్జంప్షన్స్ యిస్తోంది. దీనిని యివ్వడంలో 20 ఏళ్ళు, 5 ఏళ్ళు యిస్తున్నారు. దీనికి ప్రియారిటీస్ యిస్తున్నారా? మెడికల్ గ్రౌండ్స్‌లో 5 సంవత్సరాల ముందుగా రిటైరు అయినట్లయితే వారి కుటుంబానికి చెందిన ఒక వ్యక్తికి (అతని పిల్లలలో ఒకరికి) వుద్యోగం యివ్వాలి. యిలా చనిపోయిన, రిటైరు అయిన వారి కేసులు ఎన్నో పెండింగులో వున్నాయి. వారికి త్వరలో అవకాశాలు కల్పించమనండి. యిప్పుడు రెడీగా లేకపోతే తరువాత అయినా యివ్వమనండి. మహిళలకు

30 శాతం రిజర్వేషను పాటిస్తున్నారా? అది కొన్నిచోట్ల పాటిస్తున్నారు, కొన్ని చోట్ల, కొన్ని డిపార్టుమెంట్లలో పాటించడం లేదు. కనుక ఆ విషయం వివరించండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వారు అడిగిన ప్రశ్నలో రెండు ప్రధాన భాగాలు వున్నాయి. కంపాసినేట్ గ్రౌండ్స్ మీద ఎవర్నైనా మరణిస్తే, వారి పిల్లలకు ఉద్యోగాలు కల్పించడానికి స్పెసిఫిక్‌గా కొన్ని రూల్స్ వున్నాయి. అయితే, దానికి ఈ టైము లోపల దరఖాస్తు పెట్టుకోవాలి అని టైము వుంది. దానికి మించి ఎక్కడ్నైనా యిండివిడ్యువల్స్ అడిగి వుంటే, ఏద్నైనా చేసి వుంటే చేసి వుండవచ్చు. కానీ జనరల్‌గా రూల్స్ ప్రకారమే యిస్తారు. 5 సంవత్సరాలు సర్వీసు వుండగానే రిటైర్‌మెంట్ తీసుకుంటే అతని సంతానానికి ఉద్యోగం యివ్వాలని రూల్ వుంది. ఇది కేవలం ఉద్యోగం యివ్వాలనే పెట్టుకుంటే, అటువంటి భావనతో చేసే వాటిని గవర్నమెంటు ఎంకరేజ్ చేయదు. ఉద్యోగం కొనసాగించలేని పరిస్థితిలో అనారోగ్యంతో వున్న ఉద్యోగుల విషయంలోనే ఈ ప్రొవిజను వుంది. అది రద్దు చేయలేదు. మహిళలకు, ఎస్.సి., ఎస్.టి.లకూ, రూల్ ఆఫ్ రిజర్వేషను 30 శాతం వుంది.

శ్రీ కె. సాయిరెడ్డి:- అధ్యక్షా, మహిళలకు 30 శాతం రిజర్వేషను వుందా? లేదా?

శ్రీ కె. రోశయ్య:- మహిళలకు 30 శాతం రిజర్వేషను వుంది. అయితే ఎక్కడయినా అలా యివ్వలేదని మీ నోటీసులో వస్తే, డీవియేట్ అయి వుంటే ఏద్నైనా యిన్ఫర్మేషన్ వుంటే, క్రైండ్లీ మా నోటీసుకు తీసుకురండి.

శ్రీ కె. సాయిరెడ్డి:- ఎలక్ట్రిసిటీ బోర్డులో పాటించలేదండీ.

శ్రీ కె. రోశయ్య:- సబ్జెక్టు టు ఫర్‌దర్ వెరిఫికేషన్, ఎలక్ట్రిసిటీ బోర్డు రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోకి రాదండీ. అది ఒక సపరేట్ ఎనాక్ట్‌మెంట్ క్రింద తయార్నైన అటానమస్ బాడీ. అందులో ఏ పద్ధతులు పాటిస్తున్నారన్నది తెలుసుకుని తమకు నేను సెలవిస్తాను.

శ్రీ కె. సాయిరెడ్డి:- వారు దీనిని పాటించకపోతే, పాటించేట్లుగా సూచనలు యివ్వండి.

మిస్టర్ స్పీకర్:- మీరు స్పెసిఫిక్‌గా చెప్పారు. వారు చూస్తామన్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మహిళలకు రిజర్వేషను వుంది అన్నారు. అయితే, అది ఏ చట్ట ప్రకారం, ఏ ఏ డిపార్టుమెంట్స్‌కు వర్తిస్తుంది?

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు మీరు సత్యదూరంగా చెపుతున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మేము సత్యదూరంగా వెళ్ళడం లేదు. దానిలో వున్న పరిస్థితులు మరి కొంచెం వివరంగా చెప్పాలి. ఏ చట్ట ప్రకారం వుంది, ఎంత రిక్రూట్‌మెంటు చేశారు?

9.40

Sri K.Vidyadhara Rao:- Sir, the Electricity Board may be an ఉ.

autonomous and public undertaking. But it is working under the guidance of the Covernment. Therefore, Government rule of reservation has to be followed by the Electricity Board also. ఈ క్వశ్చను 1/2 అవర్ డిస్కషన్‌గా కన్వర్టు చేద్దామని మేము అంతా రిక్వెస్టు చేశాము. ఆయన పట్టుదలకు పోయి, ఆయన క్వశ్చన్ పోస్టుపోన్ అవకూడదనే ఉద్దేశ్యంతో మేము జవాబు చెబుతాము అన్నారు. విద్యుశ్చక్తి బోర్డులో వేరే రూల్సు అక్కడ ఉన్నాయి అనడం సమంజసం కాదు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను చెప్పిన సమాధానం ట్విస్టు చేయడం సబబు కాదండీ. నేను ఏమి చెప్పానో చూడండి. నేను ఏమి అన్నాను విద్యుశ్చక్తి బోర్డు అటానమస్ బాడీ వారి రూలులో వేరియేషన్ ఉందా ఏమిటి కనుక్కొని చెబుతాను అన్నాను. మీరు ఏమి అంటున్నారు. దయచేసి చూడండి. ఉప ప్రశ్న వేసినటువంటి శ్రీ శాయిరెడ్డిగారిని అడగండి.

మిస్టర్ స్పీకర్:- విద్యుచ్ఛక్తి బోర్డు అటానమస్ బాడీ అయినా.....

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఈ రూలు ఆఫ్ రిజర్వేషన్‌లో 30 శాతం మహిళలకు ఈ ప్రభుత్వం ఏ రూలు ప్రకారం ఏ ఆదేశం ప్రకారం ఇచ్చింది? రెండవది ఉంది అన్నారు. మొన్న టీచర్సు రిక్రూటుమెంటు జరిగింది. అందులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించారా? What are the vacancies as far as the Government jobs are concerned as on 31st January, 1993? డిపార్టుమెంటు వైజ్‌గా తమరు చెబుతారా? తరువాత జిల్లా సెలక్షన్ కమిటీలు లేని కారణంగా ఆగిపోయినాయి అన్నారు. జిల్లా సెలక్షన్ కమిటీలకు వర్తింపు అయ్యేది ఏ ఏ కేటగిరీలకు, ఇతర కేటగిరీలకు నిన్న వేకెన్సీలకు వివరణలు ఇచ్చి అవి ఎందుకు ఆగిపోయినాయి చెప్పండి. జనవరి 31, 1993 వరకు...... క్వశ్చన్ 1990 వచ్చింది. ఆరోజు దానికి జవాబు చెబితే, మీరు మా రెస్క్యూకు రావాలి. When the question is put he should have answered it with upto date information.

Sri K. Rosaiah:- In my answer I was very clear and I never tried to mislead the House. నేను ఎప్పుడు తప్పుడు సమాచారం ఇచ్చేదానికి ప్రయత్నం చేయలేదు. ఉన్నటువంటి పరిస్థితి చెప్పి, ఫిబ్రవరి 28వ తారీఖున రాష్ట్రం మొత్తం మీద ఎంతమంది రిటైరు అయింది అనే మాట ఈరోజు చెప్పడం నాకు కాదు, శ్రీ విద్యాధరరావుకు కాదు, ఎవరికి సాధ్యం అవుతుంది?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, అందుకని జనవరి 31వ తేదీ, 1993.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, even for January 31st also. కావలసినటువంటి సమాచారం రాబట్టడానికి రాష్ట్రం మొత్తం మీద ఉన్నటువంటి ఆఫీసెస్ నుంచి సమాచారం తెప్పించవలసిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్:- రాసి తెప్పిస్తామన్న తరువాత కూడా .. తెప్పించకుండా ఎట్లా?

Sri K. Vidyadhara Rao:- Sir, you have to come to the rescue of the Members. This is a question concerning most of the citizens. ఈ ప్రశ్న మీద ఈ రాష్ట్రంలోని ప్రతి పౌరుడు he is looking for that. What the Government is going to do? A number of vacancies are there. Please listen. I agree that this is a new issue having come up today. ప్రస్తుతం మంత్రిగారు పట్టించుకుపోవద్దు. ఈరోజు శాసనసభ ముందు చర్చకు అనుమతి ఇచ్చారు. మీ దృష్టికి తీసుకొనివచ్చినాము. మంత్రిగారు స్వయంగా చెప్పారు. లేటెస్టు సమాచారం ఉన్నదని, డిపార్టుమెంటువైజు సమాధానము లేదని-

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఇది ప్రమాదం, డిపార్టుమెంటువైజు నోట్. చదివి వినిపిస్తాను అంటే స్పీకరుగారు వద్దు అన్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, జనవరి 31, 1993.

Sri K. Rosaiah:- Sir, how can he quote me to say like that? స్పీకర్‌గారిని అడగండి.

మిస్టర్ స్పీకర్:- టేబులు మీద పెట్టడానికి ఎలా చేశాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఇది పద్ధతి కాదు. మీరు బిజినెస్ రూల్సు చూడండి. Let him say the position of vacancies as on 31st January, 1993. Are you satisfied with the answer containing two or three years back information? మూడు సంవత్సరాల క్రితం సమాధానం ఇవాళ ఎందుకు? ఈ ప్రభుత్వానికి ఈనాటి పరిస్థితి ప్రజలకు తెలపడానికి ధైర్యం లేదు.

Mr. Speaker:- He is trying to answer it, but you are not listening. When I asked you to resume your seat, you are not obliging me.

Sri K. Vidyadhara Rao:- Sir, I have got maximum respect for you. When this question is put the Hon'ble Minister is supposed to answer about the position of the vacancies and the decision taken by the Government as on that date. You have to come to our rescue.

Mr. Speaker:- Yes. I am coming to your rescue.

(Interruptions)

Sri K. Rosaiah:- Sir, he is giving lecture during the question hour. These things cannot be allowed to go into the records.

Mr. Speaker:- It does not go on record.

Sri K. Rosaiah:- He cannot make a general speech during the question hour, as if I cannot make a speech. During the question hour, he can put supplementaries, provided, you agree.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, దీనివల్ల ఉత్పన్నమయ్యే సప్లిమెంటరీకే పరిమితం అవుతాను. 1990 వరకే నాదగ్గర సమాచారము ఉన్నదని మంత్రిగారు చెప్పినారు. డిపార్టుమెంటువైజ్ ఇప్పుడు కావలసిన వివరణలు చెప్పినారు. మాకు తెలిసిన సమాచారం ప్రకారం 60 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. 38,547 ఉద్యోగాలు 1990కి, 1992 చివరి వరకు 60 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఇంకో ప్రశ్న ఆంధ్రప్రదేశ్ సర్వీస్ కమీషన్‌కు ఏమీ హైకోర్టు స్టే లేదు. జిల్లా సెలక్షన్ కమిటీలకు స్టే ఉన్నమాట వాస్తవం. మీరు ఆర్డర్సు ఇచ్చినారు. మూడు నెలల్లో లిఫ్టు చేశారు. ఎ.పి.పి.ఎస్.సి. ద్వారా ఎన్ని ఖాళీలు భర్తీకాకుండా ఇంకా ఎన్ని ఉన్నాయి. As on today, how many vacancies are there? There are a number of vacancies. Whether it is correct or not. I am asking through you Sir. I do agree that even any Government cannot do within three months. But, is it a big thing for the Government to have upto date information?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఖాళీలు రావడం, ఖాళీలు భర్తీచేయడం కంటిన్యూయస్ ప్రాసెస్ కరెక్టుగా చెప్పలేను. స్పెసిఫిక్‌గా ఎ.పి.పి.ఎస్.సి. 1992 చివరివరకు ఎన్ని ఖాళీలు - I will get the information and pass it on. మరొకమాట - ప్రభుత్వానికి సంబంధించినంత వరకు వారైనా, నేను అయినా అందరూ ఒకటే. ఖాళీలు భర్తీ మాట 1990లో 38 వేలు అయితే వారి సమాచారం ప్రకారం 60 వేలు, ఆ సమాచారాన్ని నేను తీసుకొంటాను. ఈ అంగీకృత ప్రొసీజరు ప్రకారం సర్‌ప్లస్ స్టాఫ్ ఎక్కడైనా ఉంటే, ఎడ్జెస్టు చేసుకుంటాము. ఏ కేటగిరీలో ఖాళీలు ఉంటే, చేయవలసిన ఏజెన్సీ తిరిగి వారల ఉత్తర్వులు ఇవ్వడానికి ప్రభుత్వానికి అభ్యంతరము లేదని మనవిచేస్తున్నాను. I am not disputing and I take that information.

శ్రీ టి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, గత మూడు సంవత్సరాలుగా సర్వీస్ మ్యాటర్సు తీర్మానం వాయిదా వేస్తూ వచ్చాము ప్రతి సందర్భంలోను· అందుకని నా విజ్ఞప్తి ఏమిటంటే మీరు చెప్పారు ఒక లెక్క మీరు చెప్పారు ఆనాడే 40 వేలు ఖాళీగా ఉద్యోగాలు ఉన్నాయని· 16 వేలు భర్తీ చేస్తే మళ్ళీ 38,547 పెరిగాయని, భూమి గుండ్రంగా అయినది అదే విధంగా హైకోర్టు పెండింగులో ఉందని, టీచర్సు పోస్టులు ఆనాడే విద్యాశాఖ మంత్రిగారు చెప్పారు గత సంవత్సరం 20 వేల దాకా ఖాళీగా ఉన్నాయని· సింగిల్ టీచరుకు ప్రమోషన్ ఇచ్చి ఏకోపాధ్యాయుడు లేని పరిస్థితి ఉంది· మంత్రిగారిని నేను అభినందిస్తున్నాను· సంతోషం నిరుద్యోగులైన యువకులు ఉన్నారు· అందుకని సరైన సమాచారం రావాలి కాబట్టి, దయచేసి దీనిని అర్ధగంట చర్చకు అవకాశం కల్పించాలని మంత్రిగారు అంగీకరించాలని, బి·ఎ సి·లో చర్చించాము తప్పని సరిగా చర్చించాలని, ఆందోళనకరంగా ఉంది మంత్రిగారు ఒప్పుకుంటే అర్ధగంట చర్చకు అనుమతి ఇవ్వండి

శ్రీ కె రోశయ్య.– అధ్యక్షా, మనం కొన్ని ప్రధానమైన సమస్యలు గుర్తించాము బి ఎ సి·లో, తమరు 4గురు టైము పెడితే చర్చించడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు· ఇది చాలా సున్నితమైన ప్రశ్న· వేలాదిమంది నిరుద్యోగులైనవారు ఎందరో ఎదురు చూస్తున్నారు· ఇక్కడ తమరు శ్రీ ఓంకార్‌గారి ఉపన్యాసం విన్నారు ఇప్పటికి మనం ఎస్టాబ్లిష్‌మెంటు మీద ఖర్చు మితిమీరి పోతున్నది అనే విషయం వారు చెప్పారు లోకల్ బోర్డుల్లో అటువంటి పరిస్థితి ఉంది మీరు మరొకరు సూచనలు చేశారు· ఈ సూచనలు పరిశీలించడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు· టైము అన్నది మీ చేతిలో ఉంది·

మిస్టర్ స్పీకర్.– నేను ఎప్పుడో చెప్పినాను టైము ఫిక్సు చేసుకోమని ఇప్పుడు అర్ధగంట తీసుకున్నారు·

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను· 9· చాలా మంది గౌరవ సభ్యులు కూడ చెప్పారు లక్ష మంది ఉన్నారని చెబుతున్నారు· కాని ఉ యీ నిరుద్యోగ సమస్య లక్ష మందితో తీరిపోయేది కాదు· బడ్జెటు మీద మాట్లాడిన సభ్యులందరు నాన్ ప్లాన్ ఎక్స్‌పెండేచర్ ఎక్కువ అవుతుందని చెప్పారు· అపోజిషను లీడర్సు చెప్పినట్లుగా కొన్ని డిపార్టుమెంట్సులో ప్రత్యక్షంగా చూస్తున్నాము, ఖాళీలు వున్నవి, కొన్ని డిపార్టుమెంట్సులో ఎక్సెస్‌గా వున్నారు అందుకని ఏదో ఒక కట్ పాయింటు పెట్టు కొని ఏ డిపార్టుమెంటులో ఎక్సెస్ వుంది, ఏ డిపార్టుమెంటులో అవసరం వుందనే విషయాన్ని, ఆ సమాచారాన్ని ఒక నెల రోజుల్లో – మన సమావేశము నెలాఖరు దాకా వుంటుంది – కాబట్టి – తెప్పించుకొని ఒక నోటును సభలో పెట్టి అరగంటో, రెండు గంటలో డిస్కషన్‌కు పెడితే బాగుంటుంది· రాష్ట్రాభివృద్ధికి తక్కువ ఖర్చుతో ఎక్కువ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరముంది·

మిస్టర్ స్పీకర్:– మీ సజెషన్ వారు చెప్పిందే – టైమ్ ఫిక్స్ చేయమని చెప్పారు

## EXPANSION OF GOVERNMENT PRESSES

97-

*7495-Q.- Sri T. Rajeswar Rao:- Will the Chief Minister be pleased to state:

(a) whether there is any proposal to expand and modernise the Government Presses in the State; if so, the details of the modernisation and expansion proposed;

(b) whether Government work is entrusted to private presses; if so, the expenditure incurred therefor during the last three years; and

(c) whether the cost of printing is comparatively cheap in private presses when compared to Government Press?

Dr. M.V. Mysoora Reddy:- (a) Yes, Sir. Government Regional Press, Kurnool.

(b) Yes, Sir. The expenditure particulars for the last three years is as follows:-

| | Rs.-Ps. |
|---|---|
| 1989-90 | 70,436-45 |
| 1990-91 | 5,49,688-00 |
| 1991-92 | 1,68,574-00 |
| 1992-93 | NIL |

(c) Yes, Sir.

శ్రీ టి. రాజేశ్వరరావు:- అధ్యక్షా, మూడవ ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రభుత్వం కంటే, ప్రైవేటుగా యిస్తేనే డబ్బు ఆదా అవుతుందని మంత్రిగారు చెప్పారు. దానిని ఆధారం చేసుకొని ప్రభుత్వ ముద్రణాలయాలను మూసివేస్తే యింకా ఎక్కువ ఆదాయము వస్తుంది. ఆ విషయం ప్రభుత్వం పరిశీలిస్తుందా? ఒకవేళ అట్లా కాని పక్షములో, ప్రభుత్వము డబ్బును ఆదా చేయడానికి ఏ రకమైనటువంటి చర్యలు చేపడుతుంది అని అడుగుతున్నాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- ప్రభుత్వ ముద్రణాలయాలలో ప్రింటింగ్ ఖర్చు ఎక్కువ అవుతున్నదని చెప్పిన మాట వాస్తవం. ఎందుకంటే 230 పర్సెంటు ఎక్కువ

వుంటుంది· ఓవర్‌హెడ్ ఛార్జెస్ ఎక్కువ అవుతాయి· దానిని తగ్గించడానికి ప్రభుత్వ ప్రెస్సు లన్నింటిని మోడర్నయిజు చేస్తున్నాము· అట్లా చేసినందు వలన సామర్థ్యం పెరిగి, యూనిట్ కాస్ట్ తగ్గిపోతుంది· అప్పుడు ప్రైవేటు ప్రింటింగ్ ప్రెస్‌లో గాని, ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్‌లో గాని ఒకే విధంగా ఖర్చు అవుతుంది· అందుకని వాటిని మోడర్నయిజు చేస్తున్నాము·

**FAMILY PENSION TO FAMILY MEMBERS OF SOLDIERS PARTICIPATED IN SECOND WORLD WAR**

98–

*8079-Q.- Smt. E. Seetharamamma (Kuchinapudi):- Will the Minister for Home be pleased to state:

(a) whether there is any proposal to provide pension to the Family Members of the Soldiers who have participated in the Second World War by the State Government; and

(b) if so, when?

Dr. M.V. Mysoora Reddy:- (a) No.

(b) Does not arise.

శ్రీమతి ఇ· సీతారామమ్మ:- అధ్యక్షా, అ,కు సమాధానం చెబుతూ లేదన్నారు· క్విట్ ఇండియా ఉద్యమములో దేశము కొరకు ఎంతో మంది సైనికులు ప్రాణాలు అర్పించారు· కొంత మంది బ్రతికి వుంటే, వారి బ్రతుకుకు అన్యాయం జరుగుతున్నది· అలాంటి వారికి పెన్షన్ యివ్వాలని అడిగితే లేదని చెబుతున్నారు· రెండవది, క్విట్ ఇండియా ఉద్యమము సమయములో పుట్టని వారు కూడ యీనాడు రాజకీయ బాధితులమని దొంగ సర్టిఫికేట్లు తీసుకొని పెన్షన్స్ పొందుతున్నారు···

డా· ఎం·వి· మైసూరారెడ్డి:- వారు రెండవ ప్రపంచ యుద్ధం గురించి·····

శ్రీమతి ఇ· సీతారామమ్మ:- అది అనబోయి, యిది అన్నాను· రెండవ ప్రపంచ యుద్ధములో ప్రాణాలర్పించిన వారి భార్యలు, యీనాడు ఏ దిక్కు లేకుండా వున్నారు· నా నియోజకవర్గములోని నిజాంపట్నములోనే 400 మంది సైనికులు గాని, వారి భార్యలు గాని వున్నారు· రాష్ట్ర వ్యాపితంగా ఎంత మంది వున్నారనే విషయం నాకు తెలియదు· వారందరికి కూడ పెన్షన్ అవకాశం కల్పించాలని అడుగుతున్నాను· ఇంకొకటి, పంజాబులో గాని, ఢిల్లీలో గాని – కేంద్ర పాలిత ప్రాంతాలు అన్నింటిలో – వారికి పెన్షన్స్ యిస్తు న్నారు· మన రాష్ట్ర ప్రభుత్వం కూడ అలాగే యివ్వాలని కోరుతున్నాను·

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– మన రాష్ట్రములో ఏడు వేల మంది సెకండ్ వరల్డ్ వార్‌కు సంబంధించిన వెటరన్స్ ఉంటే, ప్రపంచ యుద్ధము జరిగిన ఒకటి రెండు సంవత్సరాలలో ఆ సోల్జర్స్ యూనిట్స్‌ను డిస్మ్యాంటల్ చేసి అప్పుడే ఎక్స్‌గ్రేషియో పే చేసి పంపించారు. అందువల్ల వారికి పెన్షన్ రాదు. పెన్షన్ రాకపోయినా ఫైనాన్షియల్ ఎసిస్టెన్స్ యివ్వాలని కేంద్రము రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఏద్నైనా ఫైనాన్షియల్ ఎసిస్టెన్స్ యిస్తే, దానిలో 50 పర్సంటు యివ్వడానికి అంగీకరిస్తూ, గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు ప్రతిపాదించారు. ఇప్పుడు ఆ 50 పర్సంటు మేము యివ్వము, మీరే యిచ్చుకోండి అని చెప్పారు వారు. అది ప్రభుత్వ కన్సిడరేషనులో వుంది. ఇది ఫైనాన్షియల్ అసిస్టెన్స్, నాట్ పెన్షన్. ఎవరయితే యిబ్బందుల్లో వున్నారో, అటువంటి వారికి–ఫ్లాగ్ డే ఫండ్స్ అని వున్నవి–ఆ నిధులనుండి సహాయంచేయడం జరుగుతుంది

### REMOVAL OF EMPLOYEES ABSENT FROM DUTY

99-

*7227-Q.- Sarvasri J. Rathnakar Rao, G. Mukunda Reddy and T. Purushothama Rao:- Will the Minister for Finance and Power be pleased to state:

(a) whether it is a fact that the present rules and regulations for the removal of employees absent from duty for longer periods require to wait for 5 years for effecting removal after completing the formalities;.

(b) whether it is also a fact that several employees are absenting for longer periods taking advantage of the short-comings in the rules and regulations, by undertaking lucrative ventures and joining service at the verge of expiry of 5 years; and

(c) if so, whether the Government consider to amend the rules and regulations for the removal of employees after completing the formalities, without waiting for 5 years, and put up an end to rampant absenteesim.

Sri K. Rosaiah:- (a) No, Sir. There is a misunderstanding that every Government Servant, can remain absent for a period upto 5 years and that no action can be taken against him within the 5 year period. This is not correct. Disciplinary

action under CCA rules can be taken even in cases with lesser period of unauthorised absence without waiting for completion of particular period of absence.

(b) No, Sir. There are no short comings in the rules.

(c) No, Sir. The exisinting rules/instructions enable removal of employees on unauthorised absence without waiting for 5 years.

శ్రీ జి. ముకుందరెడ్డి:– అధ్యక్షా, ఈ రాష్ట్రములో అయిదు సంవత్సరాలపాటు కన్నా ఎక్కువ గ్యైరాజరు అయిన వుద్యోగులు ఎంత మంది వున్నారు? అదే విధంగా, మంత్రిగారు చెప్పినట్లు క్రమశిక్షణ చర్యలు ఎంత మంది మీద తీసుకున్నారు? అట్లాగే అనాథరైజ్డుగా ఆబ్సెన్స్ వున్న వుద్యోగులను అయిదు సంవత్సరాలు వేచి వుండకుండా ఎంత మందిని సర్వీసు నుండి తొలగించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పెసిఫిక్ యిన్స్ట్రక్షన్సు యిచ్చి, అలాంటి వారి మీద చర్య తీసుకుంటుందా? విదేశాలకు వెళ్లిన డాక్టర్సు, యింజనీర్సు, పర్మిషను తీసుకొని వెళ్లిన వారు వున్నారు, పర్మిషను తీసుకోకుండా వెళ్లిన వారు వున్నారు అలాంటి వారిని తిరిగి ఉద్యోగములోకి చేర్చుకునే సందర్భములో వివక్షత పాటించిన సందర్భాలు వున్నవి. వాటిని ప్రభుత్వం సరిచేసే ఆలోచన వుందా? అలాంటి దానికి ప్రభుత్వం ఏదైనా ఫుల్‌స్టాప్ పెడుతుందా అని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఒక మాట వాస్తవం. 5 సంవత్సరాలు దాటి 10.00
పోయిన తరువాత కూడా వారికి ఆథరైజ్డు లీవు లేకుండానే అక్కడక్కడ కొన్ని పొరపాట్ల వల్ల వారు ఎంట్రీ కల్పించుకోగలుగుతున్నారు. వారు వచ్చి జాయినింగు రిపోర్టు ఇవ్వడం, ఆ అధికారి బాధ్యత తీసుకొని పీరియడ్ కాలిక్యులేట్ చేయకుండానే పైకి వ్రాయడం జరుగుతున్నది ఈ మధ్య కాలానికి కంపల్సరీ వెయిట్ అనేది వస్తుంది. కోర్టులో ఇంటర్‌వెన్షను కూడా వస్తుంది. దీనిలో ఒక మాట చెప్పాలి. గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు ఈ మధ్య ఒక డెసిషను తీసుకున్నారు. వారు ఏమి అన్నారంటే – All India Service Leave Rules, 1955. The existing rule 7 shall be renumbered as sub-rule (1) thereof and after sub-rule (1).... the following sub-rule shall be inserted, namely: 'Unless the Central Government, in view of the special circumstances of the case, determines otherwise, a member of the service who remains absent from duty for a continuous period exceeding 5 years other than on foreign service whether with or without leave, shall be deemed to have resigned from the service'.... ఇది లేటెస్టుగా సెప్టెంబరు, 1992లో గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు సర్వీస్ రూల్సును అమెండు చేసి ఒక నిర్ణయం తీసుకున్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిశీలన చేస్తున్నది. 5 సంవత్సరాలు దాటి అన్‌ఆథరైజ్డు ఆబ్జెన్సులో ఉన్నటువంటి వారికి ఇదే రూలు

ప్రకారంగా సర్వీసు నుంచి రిమూవ్ చేయడానికి వీలుంటుందా అనే మాట పరిశీలనలో ఉంది. ఏ ఏ డిపార్టుమెంటులో ఎంత మంది ఉన్నారనే మాట గౌరవ సభ్యులు అడిగారు. I will pass on the information. ఈ కేసులన్నీ ఎక్కువగా మెడికల్ డిపార్టుమెంటులో, ఇంజనీరింగు డిపార్టుమెంటులో ఉన్నాయి. మిగిలినచోట్ల చాలా తక్కువగా ఉన్నాయి. అది నిజం. చాలా మంది డాక్టర్సు ప్రాపర్ లీవు లేకుండా ఒక సంవత్సరం ఏదో లీవు తీసుకొని బైటకు వెళుతున్నటువంటివారు ఉన్నారు. వారి వారి కేసులను డిఫరెంటుగా డీల్ చేయవలసి వస్తున్నది. మధ్యలో కోర్టు ఇంటర్‌ఫియరెన్సు కూడా వస్తున్నది. దీనివల్ల ప్రజలకు అసౌకర్యం కలుగుతున్నది, ప్రభుత్వానికి, ప్రభుత్వ శాఖలకు నష్టదాయకంగా ఉంది. గవర్నమెంటు ఆఫ్ ఇండియా లేటెస్టుగా ఇచ్చిన అమెండెడ్ రూలును దృష్టిలో పెట్టుకొని ఫర్దర్‌గా ఎగ్జామిన్ చేసి త్వరగా టైటనప్ చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

## REVIVAL OF STATE LOTTERY

100-

*3031-Q.- Sarvasri P. Ashoka Gajapathi Raju (Vizianagaram) and K. Vidyadhara Rao:- Will the Minister for Finance and Power be pleased to state:

(a) whether it is a fact that the State Government is thinking of reviving the State Lottery which was discontinued sometime back;

(b) the money spent by the Government since the inception of the scheme alongwith the returns on the scheme yearwise; and

(c) the reasons for considering the revival?

Sri K. Rosaiah:- (a) No, Sir.

(b) Statement is placed on the Table of the House.

(c) Does not arise.

STATEMENT SHOWING THE MONEY SPENT BY THE GOVERNMENT ALONGWITH RETURNS

| Year | Total Receipt | Total Expenditure | Total Profit |
|---|---|---|---|
| 1980-1981 | 1,81,49,700-00 | 1,25,04,962-00 | 56,44,738-00 |
| 1981-1982 | 3,44,86,295-00 | 2,62,69,477-00 | 82,16,818-00 |

| Year | Total Receipt | Total Expenditure | | Total Profit |
|---|---|---|---|---|
| 1982-1983 | 3,23,83,199-00 | 2,73,90,379-00 | | 49,92,820-00 |
| 1983-1984 | 3,10,86,200-00 | 2,46,57,930-00 | | 64,28,270-00 |
| 1984-1985 | 1,70,73,414-00 | 1,86,39,065-00 | (-) | 15,65,651-00 |
| 1985-1986 | 4,28,76,600-00 | 3,90,48,839-00 | | 39,27,761-00 |
| 1986-1987 | 4,57,32,500-00 | 4,34,17,272-00 | | 23,15,228-00 |
| TOTAL: | Rs. 22,18,87,908-00 | 19,19,27,924-00 | | 2,99,59,984-00 |

Sri P. Ashoka Gajapathi Raju:- Mr. Speaker Sir, in the statement the Hon'ble Minister relies that upto 1986-87 the State Government had conducted lotteries and it was discontinued after that. He relies here that in other forms similar to bracket and other illegal forms, certain lotteries are being conducted in the State. Is it a fact that the Government is encouraging them? If it is a fact I request the Government not to do that because this encourages gambling.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ప్రభుత్వం ఎవరికీ తోడ్పాటు ఇవ్వడం కాదే, అటువంటి ఇల్లీగల్ యాక్టివిటీస్ కానీ లేవు. ఒక ఆలోచన ఏమిటంటే, ప్రభుత్వం నడుపుతున్నటువంటి సంస్థల గురించి రాజుగారి ముందు కూడా సమాధానం ఉంది. 1984-1985లో తప్ప మిగిలిన సంవత్సరాలలో కొద్దికొద్ది ప్రాఫిట్స్ వచ్చాయి. కాని మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో మాస్కే వారు చక్కగా నిర్వహించగలుగుతున్నారు. వారు కొంత రాష్ట్ర శ్రేయస్సుకు కావలసినటువంటి నిధులు సమకూర్చుకొంటున్నారు. కాని మన రాష్ట్రంలో అలాగ లేదు. ఒకటి మాత్రం హామీ ఇస్తున్నాను. ప్రభుత్వం ఎటువంటి ఇల్లీగల్ లాటరీస్‌ను కాని, ఇల్లీగల్ యాక్టివిటీస్‌ను కాని బలపరచదు. బలపరచక పోవడమే కాదు, వాటిప్పైన తగు చర్య తీసుకొంటుందనే మాట కూడా మనవిచేస్తున్నాను.

## స్వల్పవ్యవధి ప్రశ్న

### రాజమండ్రి, గోదావరి 'మిల్క్‌షెడ్' పాల సరఫరాదారులకు బకాయీల చెల్లింపు

100-ఎ

8298-(యు)- సర్వశ్రీ కె. విద్యాధరరావు, కె. రామచంద్రరాజు, జి. ముద్దు కృష్ణమనాయుడు, టి. సీతారాం, ఎస్. వేణుగోపాలాచారి, వై. రామకృష్ణుడు:-

గౌరవనీయులైన పశుసంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రిలోగల గోదావరి మిల్క్‌షెడ్ వారు గత మూడు నెలలుగా పాల సరఫరాదార్లకు బకాయిలను చెల్లించని విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ బకాయిల మొత్తం ఎంత; వాటిని ఎప్పుడు చెల్లిస్తారు?

(ఇ) గోదవరి మిల్క్‌షెడ్ నష్టాలతో నడుస్తున్న విషయం వాస్తవమేనా; అయితే, గత మూడు సంవత్సరాలుగా దానికి ఎంత నష్టం వచ్చింది?

(ఈ) నెయ్యిని కిలో రూ· 40/-ల వంతున టోకు ధరకు అమ్ముతున్న మాట వాస్తవమేనా; అయితే, అమ్మిన పరిమాణం ఎంత; తద్వారా చేకూరిన సొమ్ము ఎంత?

(ఉ) పశ్చిమ గోదావరి జిల్లాకు విడిగా ఒక సహకార పాడి పరిశ్రమను నెలకొల్పేందుకు గిరాకీ ఉందా?

పశు సంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి· జగన్నాయక్):- (అ) అవునండీ·

(ఆ) బకాయిలు రూ· 2·70 కోట్లు· గోదావరి యూనియను తమ బకాయిలను తీర్చడానికి చర్యలు తీసుకోవలసి ఉంటుంది·

(ఇ) అవునండీ· గత మూడు సంవత్సరాలుగా వాటిల్లిన నష్టం రూ· 306·24 లక్షలు·

(ఈ) లేదండీ·

(ఉ) ఉందండీ·

గోదావరి యూనియన్ నష్టాలలో ఉన్నమాట వాస్తవమే· సంవత్సరం వారీ లాభ నష్టాలు కూడా చెబుతాను· 1986-87లో 2·70 లక్షలు లాభం వచ్చింది· 1987-88లో 20·02 లక్షలు, 1988-89లో 92·87 లక్షలు, 1989-90లో 81·98 లక్షలు, 1990-91లో 116·92 లక్షలు, 1991-92లో 107·33 లక్షల రూపాయలు నష్టం వచ్చింది·

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, గోదావరి యూనియన్‌కు నష్టం వచ్చిందని ఇప్పుడు వారే చెప్పారు· సంవత్సరం వారీగా వచ్చిన నష్టాలగురించి చెప్పారు· The loss is not Rs. 3 crores as mentioned by the Hon'ble Minister, Sir. ఈనాడు నేషనల్ డెయిరీ డెవలప్‌మెంటు బోర్డుకు గోదావరి యూనియన్ 4 కోట్ల రూపాయలు బకాయి ఉంది· దాదాపు 3 కోట్ల రూపాయలు రైతాంగానికి ఇవ్వాలని ఇప్పుడు మంత్రిగారు చెప్పారు· దాదాపు 10 కోట్ల రూపాయలు నష్టం ఉంది· ఈ నష్టాలతో ఉంటే గోదావరి యూనియనే రైతుకు డబ్బు ఎడ్జెస్టు చేయాలి, ప్రభుత్వానికి సంబంధం లేదని అన్నారు· 10 కోట్లు నష్టం ఉన్నటువంటి గోదావరి యూనియన్ ఈనాడు రైతులకు

3 కోట్లు చెల్లించాలంటే రైతాంగం ఆందోళన చెందే ప్రమాదం ఎంత ఉందో ఒకసారి గమనించారా? నేను మంత్రిగారి దృష్టికి ఒక విషయం తీసుకొని వస్తున్నాను. ఈనాడు గోదావరి యూనియనే కాదు, రాష్ట్రంలోని ఇతర మిల్కు యూనియన్సు అన్నీ నష్టాల ఊబిలో కూరుకొనిపోయి ఉన్నాయి. అన్ని యూనియన్సు రైతులకు 5 కోట్ల నుంచి 3 కోట్ల వరకు బకాయీలు ఉన్నాయి. ఈనాడు రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం వెంటనే ఈ డబ్బు ఎడ్జెస్టు చేసి రికవరీ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? గోదావరి యూనియన్ లాభాలలో ఉన్నటువంటిది ఈనాడు నష్టాలలోకి వచ్చిందని అన్నారు. ఈ గోదావరి యూనియన్ మీద మదర్ డెయిరీ నుంచి ఒక ఎంక్వయిరీ కమిటీ వేసిన మాట వాస్తవమా? ఆ రిపోర్టు టేబులు మీద పెడతారా? 5 సంవత్సరాల ఆడిట్ రిపోర్టు ఈనాడు టేబులు మీద పెడతారా? ఈనాడు ఇక్కడి నుంచి వెళ్లిన ఆడిట్‌వారు జనరల్ మేనేజరు యొక్క అవకతవకల గురించి స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈనాడు రైతుల దగ్గర మీరు టెక్నికల్ ఇన్‌పుట్సు కోసం 3 శాతం రికవరీ చేస్తున్నారు. ఆ 3 శాతం ద్వారా లక్షల కొలది రూపాయల ఆదాయం మీకు వచ్చింది. అందులో నుంచి ఈనాడు రైతాంగానికి గడ్డి కాని, మందులు కాని సప్లయి చేస్తున్నారు. ఆ మందులు అవుట్ డేటెడ్ మెడిసిన్సు కాని, బ్రాంబార్ మెడిసిన్సు కాని ఇస్తున్నారు. వెహికిల్స్‌ను మిస్‌యూజ్ చేస్తున్నారు. పశ్చిమ 10 గోదావరి జిల్లాలో రైతులు పాల సరఫరా ట్రాన్సుపోర్టు ఖర్చులు వారే పెట్టుకోవలసిన ఉ. పరిస్థితులు ఉన్నవి. ఉన్నటువంటి వెహికిల్స్‌ను వారి స్వంతానికి మెయిన్‌టెయిన్ చేసుకోవడం జరుగుతున్నది. వీటి గురించి దొంగ బిల్లులు పెట్టి లక్షల రూపాయలు జి.ఎం. కాజేయడం జరుగుతున్నది. దీనిమీద సమగ్రమైన ఎంక్వయిరీ చేయించినారా? ఎంక్వయిరీ రిపోర్టు వచ్చిందా? వచ్చినట్లయితే దానిమీద మేనేజింగు డైరెక్టరు తీసుకున్నటువంటి చర్యలు ఏమిటి? సమగ్రంగా ఈ విషయాలు అన్నీ దర్యాప్తు చేయించడానికి ఒక హౌస్ కమిటీని వేస్తారా? పశ్చిమ గోదావరి జిల్లాలో యూనియన్ లేదు. పశ్చిమ గోదావరి జిల్లాలో దాదాపు మూడు లక్షల మిల్క్ కాటిల్ ద్వారా మూడు లక్షల లీటర్సు పాలు సరఫరా చేస్తున్నారు. యూనియన్ లేకుండానే — వీరు సరఫరా చేస్తున్న పాల గురించి ట్రాన్సుపోర్టు ఛార్జెస్ పాల ఉత్పత్తిదార్లే పే చేయవలసి వస్తున్నది. ఏలూరులో ప్లానింగు బోర్డు సమావేశములో నిధులు కేటాయించుతామని చెప్పారు. ఆ తరువాత, ఆ నిధులు కేన్సిల్ చేయడం జరిగింది. అక్కడున్నటువంటి మేనేజింగు డైరెక్టరు లంచగొండి. అక్కడ జరిగేది లంచగొండితనము. తమరు ప్రత్యేకంగా పశ్చిమ గోదావరి జిల్లాకు మిల్క్ యూనియన్ ఏర్పాటు చేయడానికి అనుమతిస్తారా?

శ్రీ పి. జగన్నాయక్:— ఎన్.డి.డి.బి. యూనియన్‌లకు కొత్త రూల్సు ప్రకారం 1-4-1992 నుంచి యివ్వడం ఆపుచేసినారు. పాల ఉత్పత్తిదార్లకు చెల్లింపులు జరగడం లేదు. వర్కింగు కేపిటల్ గురించి గవర్నమెంటును కోరుతున్నారు. సామాన్యంగా గవర్నమెంటు వర్కింగు కేపిటల్ యివ్వడం లేదు. పాల ఉత్పత్తిదార్ల సీరియస్‌నెస్‌ను దృష్టిలో పెట్టుకొని 25 పర్సెంటు వరకు యిచ్చేటట్లు ముఖ్యమంత్రిగారు ఆఫ్‌కాబ్‌లో మాట్లాడినారు. ఎంక్వయిరీ 51 క్రింద ఇంపోజ్ చేస్తున్నారు. 2,43,315 రూపాయలు మిస్‌యుటిల్మైజు చేసినట్లుగా రిపోర్టు వచ్చినది. వీరి మీద యాక్షను తీసుకుంటున్నాము.

శ్రీ కె. విద్యాధరరావు:— ఎవరి మీద యాక్షను తీసుకుంటున్నారు? రికవరీ ఎవరి పైన చేయమని మీకు రిపోర్టు వచ్చినది? నేను క్వశ్చను వేసిన తరువాత అయనను ట్రాన్సుఫరు చేసినారు తరువాత డిప్యూటీ డైరక్టరును వేసినారు. అక్కడ సీనియరు ఇంజనీరు ఉండగా, ఆయనకు య్యకుండా వేరిని వేయడం జరిగింది. యిది ఎంత వరకు సమంజసం అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పి. జగన్నాయక్:— నా దగ్గర ఆ పర్టిక్యులర్స్ ఉన్నాయి.

| | | |
|---|---|---|
| శ్రీ పి. చంద్రశేఖర్‌రెడ్డి | .. | రూ. 99,578.00 |
| శ్రీ కె.వి. రామరాజు | .. | రూ. 16,276.00 |
| శ్రీ ఎం. పద్మనాభయ్య మేనేజరు | .. | రూ. 26,520.00 |
| మొత్తం | | 2,43,000 రూపాయలు |

శ్రీ కె. విద్యాధరరావు:— దీనిమీద యాక్షను తీసుకోవడం జరుగుతుందని మంత్రిగారు చెబుతున్నారు. అక్కడ నుంచి యిది వరకు ఉన్న ఆయనను ట్రాన్సుఫరు చేసి, డెప్యూటీ డైరెక్టరును తీసుకొని వచ్చారు. అక్కడ సీనియరు ఇంజనీరు ఒకాయన ఉండగా ఆయనకు వేయకుండా డిప్యూటీ డైరక్టరును వేయడం అనేది ఎంత వరకు సమంజసం?

శ్రీ కె. రామచంద్రరాజు (ఉండి):— మిస్ ఎప్రాప్రియేషను జరిగిందని మంత్రిగారు చెబుతున్నారు. కాని యింత వరకు యాక్షను తీసుకోలేదు. సన్నకారు రైతులు డి.ఆర్.డి.ఎ. లోన్లు తీసుకుని పాలు సప్లయి చేయడం జరిగింది. వారికి పే చేయవలసిన ఎమౌంట్సు పే చెయలేదు. మూడు కోట్ల రూపాయల వరకు దుర్వినియోగం జరిగింది. వీరి మీద యాక్షను తీసుకోవడానికి... హౌస్ కమిటీని వేయండి. విచారించి యాక్షను తీసుకోవడానికి వీలు ఉంటుంది.

శ్రీ పి. జగన్నాయక్:— హౌస్ కమిటీ అక్కర లేదు. 51 క్రింద ఎక్వయిరీ పెడుతున్నాము యాక్షను తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె. రామచంద్రరాజు:— మూడు కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగి ఉంటే రైతులకు ఏ విధంగా డబ్బులు పే చేస్తారు?

శ్రీ పి. జగన్నాయక్:— రైతులకు పే వేయుడం గురించి 25 పర్సంటు ఆప్‌కాబ్ నుంచి లోను యిప్పించడానికి ప్రయత్నం చేస్తున్నారు.....

శ్రీ కె. విద్యాధరరావు:— మూడు మాసాల నుంచి డబ్బులు పే చేయడం లేదు సార్.....

మిస్టర్ స్పీకర్.— దీనిమీద రూలు 304 క్రింద ఉన్నది. ఈరోజు వస్తున్నది. దీనిని కలిపి మాట్లాడమని చెప్పాను యిందాకనే.

శ్రీ కె. రామచంద్రరాజు:— మా పశ్చిమ గోదావరి జిల్లా వారికి అటు కృష్ణా జిల్లాతో ఉన్నప్పుడు అన్యాయం జరిగింది, ఇప్పుడు తూర్పు గోదావరి జిల్లాలో ఉన్నప్పుడు అన్యాయం జరుగుతున్నది. పశ్చిమ గోదావరి జిల్లాలో డైరీ పెట్టడానికి సపరేట్‌గా పెట్టడానికి ఆలోచన చేస్తారా?

శ్రీ పి. జగన్నాయక్:— దీనికి ఎన్.డి.డి.బి. పర్మిషను కావాలి. అది రాగానే పెట్టడానికి అభ్యంతరం లేదు.

శ్రీ కె. విద్యాధరరావు:— వారు పశ్చిమ గోదావరి జిల్లాకు రావడం జరిగింది. యూనియన్ లేదని ఆశ్చర్యపడినారు.

శ్రీ పి. జగన్నాయక్:— వారు ఫిబ్రవరిలో వచ్చారు. వారు మార్చిలో వచ్చి ఫైనలైజు చేస్తారు. రిపోర్టు వచ్చిన తరువాత.....

శ్రీ కె. విద్యాధరరావు:— మీరు ప్రపోజలు పెట్టారా? మీరు ప్రపోజలు పెట్టకుండా ఎట్లా పర్మిషను యిస్తారు?

శ్రీ పి. జగన్నాయక్.— వారు రిపోర్టు యిచ్చిన తరువాత — ఏమైనా చేయవచ్చు.....

శ్రీ కె. విద్యాధరరావు:— పశ్చిమ గోదావరి జిల్లాలో పాల ఉత్పత్తిదార్లు పాలు ఉత్పత్తి చేస్తూ ఉంటే, వారిమీద ట్రాన్సుపోర్టు ఛార్జెస్ వేస్తున్నారు. యిప్పటికైనా పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రత్యేకంగా డైరీ పెట్టడానికి ప్రయత్నం చేస్తారా?

మిస్టర్ స్పీకర్:— అందు గురించి ప్రయిమరీ రిపోర్టు పంపారా అని సభ్యులు అడుగుతున్నారు.

శ్రీ పి. జగన్నాయక్:— అటువంటిది పంపలేదు. పంపిస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— రైతులకు గోదావరి యూనియన్ వారు 2 కోట్ల 70 లక్షల రూపాయలు బకాయీలు ఉన్నట్లుగా మంత్రిగారు తమ సమాధానంలో చెప్పారు. అదే విధంగా మూడు కోట్ల 6 లక్షల రూపాయలు నష్టాలు ఉన్నట్లుగా చెబుతున్నారు. యిటువంటి పరిస్థితులలో రైతుల యొక్క బాకీలు ఎట్లాగు తీరుస్తారు? మంత్రిగారు వారి సమాధానములో రైతులకు ఎట్లాగు పే చేస్తారో చెప్పడం లేదు. రైతులు నష్టపడుతున్నారు. వీరి ఆస్తులకు సంబంధించి — యితర వస్తువులు, క్రీమ్ గానీ, పాలపొడి గానీ, యిటువంటివి ఏమైనా ఉంటే, రైతులకు కిలోల చొప్పున స్వాధీనము చేసుకుని రైతులకు యిప్పించండి. ప్రభుత్వము వీరి బకాయీలు యిప్పించేందుకు ప్రయత్నం చేయాలి.

శ్రీ పి. జగన్నాయక్:— అప్కాబ్ నుంచి లోను యిప్పించే దానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ కె. రామచంద్రరాజు:- పావు వంతు కూడా రాదు..... అంత లోను యిప్పి స్తారా? 2 కోట్ల 70 లక్షల రూపాయలు బకాయీలు రైతులకు యిప్పిస్తారా?

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్.....

(తెలుగుదేశం పార్టీ సభ్యులు చాలా మంది లేచారు)

ఈ అలవాటు మానండి. యింకా ఈ క్వశ్చనే కంటిన్యూ అయితే ఈ సబ్జెక్టు క్రింద ఉన్నటువంటి 304ను ఎలా చేయను. ఈ విధముగా మీరు అడ్డుపడుతూ ఉంటే ఎట్లాగు.... యిది అది కూడా తీసుకోవాలి అంటే ఎట్లాగు..... 304 నేను ఎలా చేయను యింక....

శ్రీ కె. విద్యాధరరావు:- ఎన్.డి.డి.బి. ఆర్థిక సహాయం మాత్రమే చేస్తుంది. ప్రభుత్వం ప్రత్యేకంగా సెపరేట్ యూనియన్ ప్రతిపాదిస్తూ కోరితే వస్తుంది. ఎన్.డి.డి.బి ఆర్థిక సహాయమే చేస్తుంది. పశ్చిమ గోదావరి జిల్లాలో మిల్క్ యూనియన్‌కు అనుమ తిస్తారా?

శ్రీ పి. జగన్నాయక్:- ఎన్.డి.డి.బి. యిచ్చే పక్షములో పెడతాము.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు ప్రపోజలు పంపాలి.

శ్రీ పి. జగన్నాయక్:- మేము అడుగుతాము.... ప్రపోజలు పంపుతాము.

## సభా కార్యక్రమము

శ్రీ జి. నాగిరెడ్డి:- అధ్యక్షా, అనంతపురం జిల్లా రాష్ట్రములో కెల్లా అతి తీవ్రమైన దుర్భిక్ష ప్రాంతమని తెలుసు. అక్కడ పండిస్తున్న పంటల విషయంలో కాలువల ద్వారా వాటరు రెగ్యులరైజేషను విషయంలో ప్రభుత్వం మిజరబుల్‌గా ఫెయిల్యూర్ అయి నందు వలన వేరుశనగ, సూర్యకాంతి, చీనీ పంటలు పాడైపోయినవి, ఎండిపోయినవి, ఈ విషయం తమరందరికి తెలుసు. అది జరిగిన తరువాత – రబీ పంటకు ఎఫ్.సి.ఎల్. ద్వారా 2 టి.ఎం.సి. వాటరు అదనంగా డెలివర్చు చేస్తామని ప్రభుత్వ పరంగా మంత్రి శ్రీ జె.సి. దివాకరరెడ్డిగారు ప్రకటించడం జరిగింది. ఈ ప్రకటన విన్న తరువాత జిల్లా లోని రైతాంగం నిజంగా నీళ్లు వస్తాయని ఆశించినారు. పత్రికల ద్వారా ధన్యవాదాలు
10-20 తెలపడం జరిగింది. మరల దాదాపు లక్ష చిల్లర ఎకరాలలో వేరుశెనగ, ప్రత్తి, సన్
ఉ. ఫ్లవర్, వరి, నిమ్మ, నారింజ తోటలను ప్రభుత్వాన్ని నమ్మి పెట్టడం జరిగింది. ఈ పంట లన్నింటిని పెట్టిన తరువాత, కరీఫు సీజన్‌లో రావలసిన నీరు ఒక విడత పారకం జరిగింది. ఇప్పుడు రెండవ విడత రావలసిన నీరు రాలేదు. ప్రభుత్వము ఇచ్చిన హామీ ప్రకారం 2 టి.ఎం.సి. నీరు అనంతపురం జిల్లాకు హెచ్.ఎల్.సి. సిస్టానికి డెలివర్చ కాలేదు. 60 వేల ఎకరాలు అనంతపురం జిల్లాలో, కడప జిల్లాలో దాదాపు 30 వేల ఎకరాలలో వేరు శెనగ, ప్రత్తి, సన్‌ఫ్లవర్, వరి, నిమ్మ, నారింజ చెట్లు వేయగా, అవి నీరులేక నిలువునా

ఎండిపోతున్నాయి. ఈ పరిస్థితి నుండి, ఈ కరువు పరిస్థితి నుండి రైతులను కాపాడుటకు 2 టి.ఎం.సి. నీరు హెచ్.ఎల్.సి.కి డైవర్ట్ చేయాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి - చేస్తున్నాను.

వ్యవసాయ శాఖామంత్రి (శ్రీ కె. జానారెడ్డి) :- నేను నోట్ చేసుకున్నాను. పరిశీలన చేస్తాను.

శ్రీ డి. చినమల్లయ్య :- అధ్యక్షా, నేను హోమ్ మినిస్టరుగారి దృష్టికి ఒక విషయాన్ని తీసుకొని వస్తున్నాను. న్యాయము చేయాలని మనవిచేస్తున్నాను. ఒక కన్న తల్లి తన కొడుకును హత్య చేశారని కడుపు మండి, బాధతో ఆ తల్లి పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. ఆమె కడప జిల్లా గోపవరం, కాల్వపల్లి హరిజనవాడలో ప్రాథమిక పాఠశాలలో టీచరుగా పనిచేసే అగ్నేశమ్మ అనే ఆమె కుమారుడు మట్టివాగు ప్రసాదు. ఆయన వయస్సు 22 సంవత్సరములు, పోరుమామిళ్ల మండలం, గిరినగర్ కాలనీలో వుంటాడు. ఆయన 1993 ఒకటవ తేదీ, నూతన సంవత్సరంలో చర్చికి వెళ్ళాడు. ఆ తరువాత ఆమె కొడుకు తిరిగి కనపడలేదు. తెల్లవారి 2వ తేదీన పోలీసు ఆయనను, గిరినగర్ కాలనీ నీళ్ల ట్యాంక్ క్రింద శవంగా వున్నాడని తెలిపిన తరువాత, అక్కడకు అతని తల్లి, బంధువులతో వెళ్లి చూచి, పోలీసులకు రిపోర్టు ఇచ్చారు. తన కుమారుడు శవం అవడానికి కారణం ఏమిటని అడిగితే, అక్కడ వుండే పీటర్ అనే అతనికి, లలితమ్మ అనే ఆమెతో సంబంధముందని, ఆమె యొక్క చెల్లెలితో చనిపోయిన వాడు సంబంధము ఏర్పరచుకోవడంవల్ల, నిజంగానే, ఆయనకు, ఈయనకు గిట్టక, ఇదివరకు ఒకసారి కొట్టించడం జరిగింది. కొట్టించినవాడు, ఇప్పుడు ఆయనను చంపించాడని కారణం చెబితే, చెప్పినందుకు, పోలీసులు పరిశోధన చేసే బదులు, ఇప్పుడు ఆ తల్లిపైననే 13వ తేదీ డి.ఎస్.పి ఆమెను పిలిపించి, ఆమెపై నేరము మోపి, నీకు అక్రమ సంబంధముందని అనడం.......

(ఇంటరప్షన్స్)

ఆమే చంపించిందని, పోలీసులు ఆమెను దెబ్బలు కొట్టడం జరిగింది. దీన్ని కాంగ్రెసు ఎం.పి. అయిన రాజశేఖరరెడ్డిగారు ఆమెను బయటికి తెప్పించడం జరిగింది. నేరస్తులపై ఇప్పటి వరకు పరిశోధన జరగలేదు. ఆమెను దెబ్బలు కొట్టి నానా హింసలు పెట్టిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. నరసింహారెడ్డి :- నేను నోట్ చేసుకున్నాను. నేను హోం మినిస్టరు గారికి తెలియజేస్తాను.

---

శ్రీ కుంజా బొజ్జి (భద్రాచలం) :- అధ్యక్షా, ఖమ్మం జిల్లా, భద్రాచలం నియోజకవర్గములో 8 మండలాలున్నాయి. దాన్ని ఆనుకొని మధ్యప్రదేశ్ స్టేట్ వుంది. అక్కడ నుండి కొందరు రాత్రిళ్ళు రాత్రిళ్ళు వచ్చి, మొత్తం మిరప పంట, తోటలు తోటలే కోసుకొని ఎత్తుకొని పోతున్నారు. వాళ్ళు మారణాయుధాలతో, గొడ్డళ్లతో, బరిసెలతో వచ్చి,

అక్కడుండే కాపరులను బెదరించి మొత్తం పంటను ఎత్తుకొని పోతున్నారు. రెండు మూడు సార్లు ఈ విషయం పత్రికలలో కూడా వచ్చింది. అయితే ప్రభుత్వము ఏమి స్పందించ లేదు. వారిపై ఏమి యాక్షన్ తీసుకోలేదు.

యింకో విషయం. నవంబరు 19వ తేదీన మంగంపేట శామాల వెంకటరెడ్డి అతన్ ఇంటిపై 200 మంది నక్సలైట్లు దాడిచేసి, మొత్తం దోచుకొని పెళ్ళారు. డోర్స్ను ధ్వంసము చేసి, మొత్తం ఎత్తుకొని పోయారు. ప్రభుత్వము ఈ విషయంలో ఏమి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికయినా చర్యలు తీసుకుంటుందా? లేకపోతే, అక్కడ గిరిజనులు, గిరిజనేతరులున్నారు. వారిని రక్షించవలసిన అవసరం ఎంతయినా వుంది.

మధ్యప్రదేశ్ నుండి కొందరు వచ్చి, రిజర్వుడు ఫారెస్టులో మొత్తం టేకు చెట్లను నరుక్కొని తీసుకొనిపోతున్నారు. నేను పోయిన సంవత్సరం డిసెంబరులో (1992) ఆర్థిక శాఖా మాత్యులకు ఈ విషయంలో క్లియర్గా చెప్పడం జరిగింది. ఫారెస్టు అధికారులు ఏమీ పట్టించుకోవడం లేదు.

మిస్టర్ స్పీకర్:— పాయింట్స్ను నోట్ చేసుకోండి.

డా. ఆర్. రవీంద్రనాథ్రెడ్డి:— అధ్యక్షా, అవినీతి కుంభకోణాల్లో ఇరుక్కొనిపోని డిపార్టుమెంటు ఏమైనా వుందా అంటే, ఏదీ లేదు. ఇప్పుడు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో జరిగిన కుంభకోణము గురించి చెబుతాను. కుంభకోణాల్లో ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు మునిగిపోయి వుంది. ప్రీ ప్రయిమరీ ఇన్స్టిట్యూషన్స్ వుండడం మంచిదే. ప్రభుత్వము మంచి అభిప్రాయంతో ఎల్.కె.జి., యు.కె.జి. ట్రయినింగ్ కొరకు ఇన్స్టిట్యూట్స్ ఓపెన్ చేయాలని ఒక అభిప్రాయానికి వచ్చి ఒక నిర్ణయం పెట్టింది. ఆ నిర్ణయం ప్రకారం 1991–92లో జి.ఓ. 251 ఇష్యూ చేసింది. ఆ జి.ఓ. 31 పేజీలు కలిగి వుంది. ఇది మద్రాసు, కర్నాటక వారి యొక్క అభిప్రాయాలతో సమానంగా ఆంధ్రప్రదేశ్లో కూడా ట్రయినింగ్ ఇవ్వాలనే నిర్ణయం చేశారు. అయితే దానికి ఒక కమిటీని ఏర్పాటు చేశారు. అప్లికేషన్స్ను డి.ఇ.ఓ. కాల్ఫర్ చేశారు. కమిటీద్వారా స్క్రుటినీ అయిన తరువాత, ప్రభుత్వము పర్మిషన్ ఇవ్వాలని అన్నారు. 3 లక్షలు ఎండోమెంట్ డిపార్టుమెంటులో డిపాజిట్ చేయాలి, లక్ష రూపాయలు ఫిక్సుడు డిపాజిట్ చేయవలసి వుంటుంది. ఇంత వరకు ఆ కమిటీ 138 అప్లికేషన్స్ను రిసీవ్ చేసుకొంది. అయితే స్క్రీనింగ్ కమిటీ 60 అప్లికేషన్స్ను తీసుకొన్నారు. మిగతావి రిజెక్ట్ చేశారు. మరల కమిటీ స్క్రుటినీ చేసి, 28 అప్లికేషన్స్ను తీసుకోవడం దురదృష్టవశాత్తు డిపార్టుమెంటులో కొందరు పెద్దలు 28 అప్లికేషన్స్ను తీసుకొంటూ, మరల రిజెక్ట్ అయిన వాటిల్లో నుండి కూడా కొన్నిటిని తీసు కోవడం జరిగింది. అయితే, వీటికి పర్మిషన్ ఇవ్వడానికి వెనక్కి, ముందుకు ఆడుతున్నారు. అఫీషియల్గా ఇంకా ఏమీ క్లియరెన్స్ రాలేదు. 1991లో జి.ఓ. ఇష్యూ అయింది. వెంటనే ఎఫెక్ట్లోకి రావలసి వుంది. ఇప్పటికే పర్మిషన్ ఇవ్వలేదు. 1992–93 సంవత్సరం వచ్చింది. మరల ఫ్రెష్ అప్లికేషన్స్ స్టార్ట్ అయ్యాయి. 5 లక్షలు ఇస్తేగానీ పర్మిషన్ ఇవ్వరని చెప్పడం జరుగుచున్నది. ఇప్పుడు పర్మిషన్ ఇవ్వడం ఎందుకు ఆపారు? వెంటనే పర్మిషన్ ఇస్తారా, లేదా? సంబంధించిన మంత్రిగారు సమాధానము చెప్పవలసిన అవసరముంది.

ప్రాథమిక, మాధ్యమిక విద్యాశాఖ మంత్రి (డా. వి.వి. రంగారావు):- ఇది జీరో అవర్. కనుక నోట్ చేసుకున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ప్రజా పంపిణీ సిస్టంను గురించి ప్రభుత్వం దృష్టికి కొన్ని ముఖ్య విషయాలను తీసుకురాదలచుకున్నాను. రూరల్ ఏరియాస్‌లో ఫెయిర్ ప్రయిస్ షాప్స్ ఏర్పాటు చేసి, వాటికి డీలర్స్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఆ డీలర్స్ ద్వారా పేద ప్రజానీకానికి ప్రొవిజన్స్‌ను అందిస్తున్న సంగతి అందరికి తెలుసు. అయితే ఇందులో చాలా అవకతవకలు జరుగుచున్నాయి. అసలు ఈ రాష్ట్రములో ఎన్ని ఫెయిర్ ప్రయిస్ షాపులున్నాయి? అందులో దాదాపు 30 శాతం ఫెయిర్ ప్రయిస్ షాపులకు డీలర్సు లేరు. ప్రక్క డీలరుకు ఆ అందించే బాధ్యతను అప్పజెప్పినా స్టార్టింగ్ పాయింట్ నుండి బియ్యం స్టాకును లిఫ్ట్ చేయడం మాత్రం జరుగుచున్నది. కానీ వాటిని పేద ప్రజానీకానికి అందించడంలోనే అవకతవకలు జరుగుచున్నాయి. వాళ్ళకు బియ్యం చేరడం లేదు. 25 కే.జీ.ల నుండి 16 కే.జీ.లకు తగ్గించారు. అవి కూడా ప్రజానీకానికి అందడం లేదు. ఈ రోజు వరకు కూడా డీలర్సు లేక ఖాళీగా వున్న ఫెయిర్ ప్రయిస్ షాపులు అలాగే ఖాళీగా పడివున్నాయి. డీలర్సును భర్తీ చేయడం లేదు. అవి అట్లాగే వున్నాయి. ప్రక్కనున్న డీలర్సుకు అప్పగిస్తే, బియ్యం కోటాను మాత్రం తీసుకొని వచ్చి, ఫెయిర్ ప్రయిస్ షాప్సులో అమ్మటం లేదు. ఎక్కడో బయట బ్లాక్‌లో అమ్ముతున్నాడు. ప్రభుత్వము మీద ఇంటరెస్ట్‌తో, ఈ విషయాన్ని సెటిల్మెంట్ చేయాలనే ఉద్దేశముతో ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. ఇలాంటి అవకతవకలు జరుగుతున్నాయి. ఇది ప్రభుత్వ ఇంటెరెస్ట్‌తో చెపుతున్నాను, నాకు ఏమీ ఇంటెరెస్ట్ లేదు. వారికి చాలా చెడ్డ పేరు వస్తుంది. వారు ఏదైతే బియ్యం ప్రజానీకానికి అందిస్తామంటున్నారో అది అందడం లేదు. మాకు చెడ్డ పేరు వచ్చినా ఫరవాలేదు, మేము దీనికి సమాధానం చెప్పము అని వారు అంటే, మాకేమీ అభ్యంతరం లేదు......

మిస్టర్ స్పీకర్:- ఇది జీరో అవర్......

శ్రీ సి. నర్సిరెడ్డి:- ప్రభుత్వ ఇంటెరెస్ట్ దృష్ట్యా చెపుతున్నాను. ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది, బీదలకు బియ్యం అందడం లేదు. దీని మీద చర్య తీసుకొంటారా?

Sri K. Rosaiah:- I will pass on the information.

شری محمد امان اللہ خان :۔ اس سے پہلے نرسی ریڈی صاحب زیرو آور پر احتجاج کرتے ہوئے نہیں بولے تھے کیونکہ منسٹر کہہ رہے تھے کہ نوٹ کر لیتے ہیں۔ کم سے کم ممبرس کو ان کے جوابات کم از کم ایک ہفتہ یا دو ہفتہ کے اندر متعلقہ ممبر کو تحریر میں دیں ۔ اگر متعلقہ منسٹر جواب نہ بھیجیں تو اس زیرو گھنٹہ کا کیا مقصد رہیگا ۔

مسٹر اسپیکر :۔ منسٹر کو چاہئیے کہ جواب دینے کی کوشش کریں ۔

شری محمد امان اللہ خان :۔ اس ایوان کا ایک گھنٹہ کیوں خراب کرنا چاہئیے ۔

مسٹر اسپیکر :۔ یہ بات آپ بی اے سی میں بھی بولے تھے ۔

Sri Mohd. Virasat Rasool Khan:- Mr. Speaker, Sir, this matter pertains to the Technical Education Department and which portfolio is held by the Hon'ble Chief Minister.

The Government of Andhra Pradesh has issued a G.O.Ms. No. 96, which says that the students who wish to appear for the Entrance Test, EAMCET, should secure 50 per cent of marks in the Intermediate.

Sudden issue of this G.O. stipulating the condition of 50% of marks has put thousands of students in great difficulty. All the students who wish to appear for the said test, especially, the Engineering Students, would have to secure 50% of marks. There are number of students who are to appear for the Intermediate Examination, but the last date for submission of form and fee is over now. My request is that if at all this G.O. has to be implemented this may take effect from the next academic year, otherwise thousands of students would not be able to appear this year for the EAMCET.

I request the Chief Minister to keep the G.O.Ms.No. 96, in abeyance.

Minister for Law and Courts (Sri A. Dharma Rao):- I have noted; the information will be passed on.

Sri Virasat Rasool Khan:- Sir, ask the Chief Minister either to keep the G.O. in abeyance or as an alternative ask the Osmania University to extend time limit for remitting fee etc. The Minister has not followed.

Sri A. Dharma Rao:- I have thoroughly followed. His request will be passedon to the Hon'ble Chief Minister.

ఉన్నత విద్యా శాఖా మంత్రి (శ్రీ పి. రాజం):- నోట్ చేసుకున్నాము.

శ్రీ కె. సాయిరెడ్డి:- అధ్యక్షా, నేను రెండు ప్రధానమైన సమస్యల గురించి ప్రస్తావిస్తున్నాను. మొదటిది ఏమిటంటే కోఆపరేటివ్ సంస్థల ద్వారా, ఇతర బ్యాంకుల ద్వారా రైతులకు క్రాప్ లోన్స్ ఇవ్వడం జరిగింది. అయితే ఆ లోన్స్ వడ్డీపై రిబేటు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కాని గత రెండు సంవత్సరాలుగా వడ్డీ రిబేటును

చెల్లించడంలేదు· దీనివల్ల వేలాది మంది రైతులకు నష్టం జరుగుతోంది· వారికి వెంటనే రిబేటు ఇప్పించవలసిందిగా ఆర్థిక శాఖా మంత్రిగారిని కోరుతున్నాను· రెండవది ఏమిటంటే దిగువ మానేరు డామ్ నుంచి వరంగల్ వరకూ వున్న హుజూరాబాద్, కమలాపూర్, కరీంనగర్, హనుమకొండ నియోజకవర్గాలలో అనావృష్టి పరిస్థితులు నెలకొని ఉన్నాయి· అక్కడ ప్రజలకు మంచినీటి కొరత తీర్చడానికి, పశువులను దృష్టిలో పెట్టుకొని దిగువ మానేరు నుంచి ఒక వారం రోజుల పాటు నీటిని వదలి ఆ నియోజకవర్గాలలో ఉన్న చెరువులు, కుంటలను సగమైనా నింపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను· ఈ రెండు అంశాలపై కూడా సమాధానం చెప్పాలి·

శ్రీ కె· రోశయ్య:— ఈ రెండు అంశాలను కూడా జాగ్రత్తగా విన్నాను· మొదటిది కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్‌కు, రెండవది మేజర్ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించినవి· ఈ రెండు డిపార్ట్‌మెంట్ల ద్వారా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది·

శ్రీ ఎం· ఓంకార్ (నర్సంపేట):— అధ్యక్షా, ఇది ఉన్నత విద్యా శాఖా మంత్రి గారు నోట్ చేసుకోవలసిన విషయం· ప్రభుత్వం ఇంటర్మీడియట్ స్థాయి వరకు విద్యార్థులకు ఒకేషనల్ కోర్సెస్‌ను ప్రవేశపెట్టడం జరిగింది· కానీ ఆ తరువాత విద్యార్థులకు భవిష్యత్తు లేకుండా పోతోంది, అందువల్ల డిగ్రీ స్థాయి వరకూ వొకేషనల్ కోర్సెస్ వుండాలని చాలా కాలంగా విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు· దీని గురించి మంత్రిగారు పునరాలోచన చేయాలి· 1994–95 నాటికి వొకేషనల్ కోర్సెసుగాను 2500 సెక్షన్సును ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు· అయితే తీరా సాంక్షన్ చేసినవి ఎంతో చెప్తాను· 1990–91 సంవత్సరానికి 979 సెక్షన్స్ మంజూరు చేస్తే 1991–92వ సంవత్సరానికి 500 సెక్షన్లు మంజూరు చేశారు అయితే ఇవి మొత్తం ప్రారంభం కాలేదు· 979 సెక్షన్లలో సుమారు 450 సెక్షన్లు మాత్రమే పనిచేస్తున్నాయి, మిగతావి పని చేయడం లేదు· వాటికి కూడా సరైన స్టాఫ్ లేకపోవడం ఒక సమస్యగా ఉంది· ఇక అనుభవం కలిగిన ప్రిన్సిపాల్స్ లేకపోవడం మరొక సమస్యగా ఉంది· వీరు కోర్సెస్‌కు సంబంధించిన పనిముట్లను కూడా సరిగా ఉపయోగింపకపోవడం వల్ల, అవి నిరుపయోగంగా పడి ఉన్నాయి· కాబట్టి నేను కోరేది ఏమిటంటే, సాంక్షన్ చేసిన రెగ్యులర్ పోస్టులను అర్హత కలిగిన పార్ట్ టైం సిబ్బందితో భర్తీ చేయండి; ఈ కోర్సుల అభివృద్ధికి తగిన సదుపాయాలను కల్పించండి; పార్ట్ టైం పోస్టులను రెగ్యులర్ పోస్టులుగా మార్చండి; డిగ్రీ స్థాయిలో కూడా ఒకేషనల్ కోర్సులను ప్రవేశపెట్టండి అని వారు ఇచ్చిన వినతి పత్రాన్ని మీ ద్వారా ఉన్నత విద్యాశాఖా మంత్రిగారికి పంపిస్తున్నాను·

(వినతి పత్రాన్ని సభాపతికి అందజేశారు)

శ్రీ పి· రాజం:— అధ్యక్షా, ఈ విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది·

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య (సిరిసిల్ల):— అధ్యక్షా, నేను ప్రస్తావించదలుచుకొన్న అంశం హోం డిపార్ట్‌మెంట్‌కు సంబంధించింది, కాని ఇప్పుడు హోం మినిస్టరుగారు ఇక్కడ లేరు·····

మిస్టర్ స్పీకర్:— ఆయన లేరు అంటున్నారు కాబట్టి, వచ్చిన తరువాత చెప్పండి...... ఇప్పుడు రాంబాబుగారు మాట్లాడతారు.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:— సార్, ఈ సిటీకి 20 కి.మీ. దూరంలో వున్న రామచంద్రాపూర్‌లో ఒక దారుణమారణ రాక్షస కాండ — తీవ్రమైన ఒక సంఘటన జరిగింది. అది 11.1.1993వ తేదీన జరిగింది. వాణి అని ఆమె లెక్చరరు. ఆమె వయస్సు 23—24; ఆమెను కొంతమంది దుండగులు తీసుకెళ్ళి ఆ రాత్రి ఆమెను గ్యాంగ్ రేప్ చేసి, చంపేసి, తరువాత హుడా కాంప్లెక్సు దగ్గర శవాన్ని పడేశారు. ఇప్పటికి రెండు మాసాలు పూర్తి అవుతున్నది. దీని మీద ఏరకమైన చర్య పోలీసులు తీసుకోలేదు. ఈ కేసును మాఫీ చేయడానికి అనేకరకమైన ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో మినిస్టర్సు యొక్క హస్తాలు వున్నాయి. ఈ విషయం మీద ది. 11.1.1993న జరిగిన దానిమీద చర్య తీసుకోవాలి. 11.1.1993న వాణి అనే ఒక లెక్చరరును రామచంద్రాపూర్‌లో గ్యాంగ్ రేప్ చేసి, చంపేసి ఆ భౌతిక కాయాన్ని రైల్వే ట్రాక్ దగ్గర పడేశారు. ఇప్పటి వరకు పోలీసులు చర్య తీసుకోలేదు. న్యాయం చేయడానికి ఆలోచించండి. లేకపోతే, స్త్రీలు అయినటువంటి శాసనసభ్యుల చేత దీనికి ఒక సభా కమిటీని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. చాలా అన్యాయమండీ. అధ్యక్షా, దీనికి మీ ద్వారా హోం మినిస్టరుగారిని అడుగుతున్నాను. దీనికి వెంటనే సమాధానం చెప్పాలి.

మిస్టర్ స్పీకర్:— నోటెడ్ ది పాయింటు — హి విల్ గివ్ యిట్.....

(ఇంటరప్షన్)

శ్రీ ఏ. రాంబాబు:— గుంటూరు జిల్లాలో అతిసారా వ్యాధి తీవ్రంగా ప్రబలడం వల్ల రేపల్లె తాలూకాలో.....

(శ్రీ ఎన్.వి. కృష్ణయ్య వెల్‌లోకి వచ్చారు)

మిస్టర్ స్పీకర్:— ఇమ్మీడియేట్‌గా సమాధానం రాదు — అంతకంటే ఎక్కువ రాదు.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:— టెక్నికల్‌గా తోసెయ్యడానికి వీలు లేదు సార్.....

మిస్టర్ స్పీకర్:— సీట్ మీదకు పోయి మాట్లాడాలి. ఇక్కడికి వచ్చేది లేదు..... ఐ హావ్ టు నేమ్ — మీరు ఏమంటారు..... ప్లీజ్ — మహిళలకు కాదు — నేను యిచ్చింది, అసెంబ్లీ సాగాలని — అసెంబ్లీలో మన సమయాన్ని వృథా చేసుకున్నట్లు అవుతుంది. మీరు కూర్చోండి — యు గో టు ది సీట్.....

(ఇంటరప్షన్)

శ్రీ టి. వెంకటేశ్వరరావు:— నోట్ చేసుకోమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్:— ఆన్సర్ లేదండి.....

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:— అధ్యక్షా, దీన్ని ఏదో సాంకేతిక కారణాలవల్ల......

శ్రీ బి. వెంకటేశ్వరరావు:— అధ్యక్షా,......

మిస్టర్ స్పీకర్:— ఇప్పుడు ఆన్సర్ కావాలంటే మీరు యిస్తారా?......

శ్రీ టి. సీతారామ్:— అధ్యక్షా,......

మిస్టర్ స్పీకర్:— మీకు తెలియదు సీతారామ్ కూర్చోండి. ఇది పాడు అలవాటు — అయాం ఎలౌయింగు ఎనీతింగ్ — మీరు......

శ్రీ బి. వెంకటేశ్వరరావు:— చెప్పనీయండి......

మిస్టర్ స్పీకర్:— మీరు బి.ఎ.సి.లో మెంబరు అయి కూడా ఇట్లా మాట్లాడతారు ఏమిటి?

(శ్రీ ఎన్.వి. కృష్ణయ్యగారు తమ స్థానం వద్దకు వెళ్ళారు)

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:— కేవలం సాంకేతిక కారణాల మీద తీసెయ్యడానికి వీలు లేదు. దీనికి వెనువెంటనే న్యాయం చేయాలి. అసెంబ్లీలో వుండే, మహిళా శాసనసభ్యుల చేత ఒక హౌసు కమిటీ వేయించాలి......

మిస్టర్ స్పీకర్:— హోం మినిస్టరుగారూ, దాని మీద ఎంక్వయిరీ వేయించండి; జీరో అవర్‌లో నాదే సాగాలని వెల్‌లోకి, యిక్కడికి వచ్చే పద్ధతి తప్పు అవుతుంది; యిది బాగాలేదు; జీరో అవర్‌లో సమాధానం కావాలని వస్తే అది పనికి రాదు.

(ఇంటరప్షన్)

డా. ఎం.వి. మైసూరారెడ్డి:— నేను వినలేదు సార్......

మిస్టర్ స్పీకర్:— ఏక్షన్ తీసుకోండి — జీరో అవర్‌లో సమాధానం కావాలని వెల్‌లోకి వస్తే అది పనికి రాదు అన్నాను.

శ్రీ ఏ. రాంబాబు (రేపల్లె):— అతిసార వ్యాధి గుంటూరు జిల్లాలో ప్రబలడం వల్ల కోసూరు, రేపల్లె ప్రాంతంలో నిన్నటి వరకూ ముగ్గురు వ్యక్తులు చనిపోయారు అని డాక్టర్లు కూడా ఏక్సెప్టు చేస్తున్నారు. దీనివల్ల ముఖ్యంగా, రేపల్లె పట్టణ ప్రజానీకం తీవ్రంగా భయపడుతున్నారు. 200-300 మంది హాస్పిటల్‌లో వున్నారు. యుద్ధ ప్రాతిపదిక మీద దీనిపై తక్షణమే చర్య తీసుకుని ప్రజల్లో వున్న భయాందోళనను తొలగించవలసిందిగా ఆరోగ్యశాఖా మంత్రిగారిని యీ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:— వారు చెప్పిన సమస్యను దృష్టిలో పెట్టుకుని డి.ఎం.హెచ్.వో. గారికి గుంటూరుకు వెంటనే వెళ్ళి తగిన చర్య తీసుకోవలసిందిగా చెపుతాను.

మిస్టర్ స్పీకర్:- 304 - మినిస్టర్ ఫర్ ఎడ్యుకేషన్.....

(ఇంటరప్షన్)

(శ్రీ బి. వెంకటేశ్వరరావు, శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు తదితరులు లేచి నిలబడ్డారు)

జీరో అవర్‌లో ఇంతకన్నా ఎక్కువ రాదు. I request all the Members to co-operate.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పాయింటు ఆఫ్ ఆర్డర్ సర్,.....

Mr. Speaker:- I am not allowing. I am not allowing anything. I will have to name.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మాకు తెలియంది మీ నుంచి తెలుసుకోవాలనుకుంటున్నాము సార్.

మిస్టర్ స్పీకర్:- ఏమైనా వుంటే, ఛాంబర్‌లోకి రండి మాట్లాడతాను.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- 304 - 5 నిముషాలలో ముగిస్తాను..... రెండవది నాకు సంబంధం లేదు.....

(ఇంటరప్షన్)

Sir, Point of Order. "Under Rule 302 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, which says: 302 (1) A point of order shll relate to the interpretition or enforcement of these rules..... and shall raise a question which is within..... Speaker."

మిస్టర్ స్పీకర్:- ఇంపార్టెంటుది రానీయకుండా చేస్తున్నాము.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పాయింటు ఆఫ్ ఆర్డర్ - The rule clearly says "shall raise a question." అన్‌ఫార్చ్యునేట్‌లీ 'షల్'. అనే పదాన్ని ఉపయోగించారు. ఇవాళ బడ్జెట్ మీద చర్చ పూర్తి అయి ముఖ్యమంత్రిగారు రిప్లయి యివ్వాలి. ఆ రిప్లయి యిచ్చే ముందు యీ ప్రభుత్వంలో ఒక ఉన్నతాధికారి ప్లానింగుకు సంబంధించి, మన రాష్ట్ర ప్రజానీక.....

మిస్టర్ స్పీకర్:- అయాం నాట్ గోయింగు టు ఎలౌ దిస్. మళ్లీ లేచి ఇంకొకరిది రాకుండా చేసి దీన్ని హ్యాలీ చేస్తామని. ఎవరు ఏమి చేసినా నేను ఎలౌ చేయడం లేదు..... ప్లీజ్.....

Sri Ch. Vidyasagar Rao:- He says something else, but there is something different which has appeared in the papers. ఏక్షన్ తీసుకుంటామని ఎస్యూరెన్స్ ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్:- తీసుకుంటారు - యిప్పుడు ఏమిటి చెప్పండి?

Sri Ch. Vidyasagar Rao:- The Government still wants to continue him who holds the important portfolio of Planning. అసలు ప్రభుత్వానికి అర్హత లేదు. ప్రభుత్వం రాజీనామా చేయాలి? ప్లానింగుకు సంబంధించిన విషయం-

(ఇంటరప్షన్)

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- 304 నోటీసు యిస్తే తప్పకుండా సమాధానం చెపుతాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నోటీసు కన్నా ముందు ఇవాళ చాలా స్పష్టంగా పేపర్లో వచ్చింది. ఆయన ఫాల్సు డిక్లరేషన్ కూడా యిచ్చారు. 494లో బుక్ చేయలేదు. 494లో బినామీ అఫెన్సు అయితే షోకాజ్ నోటీసు యిచ్చారు. సామాన్యుడు తప్పు చేస్తే వెంటనే చర్య తీసుకుంటారు. ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ - మొత్తం రాష్ట్ర ప్రణాళిక ఆయన మీద ఆధారపడి వుంది. 304 మేము యిచ్చాము. అది వచ్చే వరకు అతను, ఆఫీసర్పై చర్య తీసుకోవడం కాదు; ఇంకో మూడు, నాలుగు వివాహాలు కావచ్చు; సప్తపది వివాహాలు కావచ్చు. యిట్ యీజ్ అన్టాలరబుల్ తింగ్.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- ఏమి ఏక్షన్ తీసుకున్నది; ఏమైంది క్షుణ్ణంగా చెప్పుతాను. వారిని ప్రాపర్ ప్రొసీజర్లో రమ్మనండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఒక హత్య జరిగింది; నేరం జరిగింది అంటే.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- 304 యివ్వండి సమాధానం చెప్పుతారు. 304ను రానివ్వను, బడ్జెట్ను కూడా రానివ్వను అంటే ఎట్లా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- 304 యిది చర్చ జరుగుతుంది. 304కు నాలుగు రోజులు పడుతుంది.

మిస్టర్ స్పీకర్:- అయాం నాట్ ఎలౌయింగ్ ఎనీతింగ్ ఎక్సెప్టు 304.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీరు రూలింగ్ యివ్వండి. అధ్యక్షా, 10.50 ప్లానింగ్కు సంబంధించి బడ్జెట్ పాస్ చేసేటటువంటి, ఉన్నత స్థాయిలో వున్న ఐ.ఏ.ఎస్. ఉ.

అధికారి, ఈ విధంగా ప్రవర్తించినప్పుడు ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటోంది? ఈ విషయంలో స్పందించవలసిందిగా తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన మహిళా శాసన సభ్యురాండ్రను కూడా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- నో పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఇది కేవలం రూల్స్‌కు సంబంధించిన విషయం కాదు.

మిస్టర్ స్పీకర్:- ఇందులో పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేదు. నేను ఈ పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను అనుమతించడం లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పేపర్స్‌లో యింకా కొన్ని విషయాలు కూడా వ్రాయడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ప్రాపర్ ఛాన్‌లో రావాలి. ఈ విధంగా ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేయకూడదు. నేను యిప్పుడు ఎలౌ చేయడం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మేము 304 క్రింద నోటీసు యిచ్చాము. రేపో, ఎల్లుండో వస్తుంది.

మిస్టర్ స్పీకర్:- మీ ఫ్లోర్ లీడర్ నిలబడి మాట్లాడేటప్పుడు మీరందరూ కూర్చోవాలి. మీ సీట్లలో కూర్చోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఇది హౌస్ గౌరవానికి సంబంధించిన విషయం.

మిస్టర్ స్పీకర్:- నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను ఎలౌ చేయడం లేదు. When he is on his legs, you must take your seats. The House is now taking up notice of 304. You are doing very wrong things. How can you come now? Nothing will go to the records please. నలుగురూ ఒకేసారి లేచే అలవాటును వదిలిపెట్టండి. ఈ అలవాటుతో శాసనసభను ఏమి నడుపుకుంటారు? దయచేసి కూర్చోండి. What shall I do? Shall I take action against you? Do you want me to take action against you?

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, 304 వుంది· మీరు వినకుండా మా మీద కోపం తెచ్చుకుంటే ఎలా?

మిస్టర్ స్పీకర్:– ప్రాపర్ నోటీసుతో రండి, ఎలౌ చేస్తాను·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, మేము కూడా నోటీసు యిచ్చాము·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, నేను, బి· వెంకటేశ్వరరావుగారు, సిహెచ్· విఠల్‌రెడ్డిగారు, మేమంతా నోటీసు యిచ్చాము· నోటీసు యిచ్చాము కాబట్టి, అది వచ్చే దాకా అతని మీద చర్య తీసుకోవద్దని అనడం లేదు· He has committed an offence. He must be sacked. What is this?

మిస్టర్ స్పీకర్:– యాక్షన్‌కి, దీనికి సంబంధం లేదు· నేను మీ పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను ఎలౌ చేయడం లేదు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ ఎలౌ చేయండి·

మిస్టర్ స్పీకర్:– 304 రూపంలో సమస్యను సభ ముందుకు తీసుకురమ్మన్నాను· ఆయన చెప్పిన సమాధానం కూడా మనం విన్నాము·

(ఇంటరప్షన్)

304కి దీనికి సంబంధం లేదు· There is no Point of Order in it. I am not allowing anybody. this does not go into the records.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– హోం మినిస్టరుగారు యిదివరకు జవాబు యిచ్చారు· I have already heard that.

మిస్టర్ స్పీకర్:– వారు యిచ్చిన దాన్ని మీరు ఒప్పుకోరు· మీ అలవాటు మీది, మీరు చెప్పినట్లు సాగాలి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, మేము చెప్పింది రికార్డులోకి పోదు· మీరు వినరు· అధ్యక్షా, మంత్రిగారు ఎస్యూరెన్సు యిచ్చిన తరువాత కూడా ఈనాడు పేపర్లలో ఆ అధికారికి షోకాజు నోటీసు యిచ్చినట్లుగా వచ్చింది· ఆ అధికారి నేరం చేసిన తరువాత, యింత మంది మహిళలను మోసము చేసి రిజిస్ట్రార్ కార్యాలయంలో తప్పు డిక్లరేషన్ యిచ్చి రిజిస్టర్ మేరేజ్ చేసుకున్న తరువాత కూడా శిక్షించకపోవడం కాంగ్రెస్ పార్టీ యొక్క స్త్రీ సంక్షేమ కార్యక్రమంలో భాగమా అని అడుగుతున్నాను· ముగ్గురిని పెళ్లి చేసుకొని, ఎంతోమంది మహిళలను మోసం చేసిన వ్యక్తికి కేవలం షోకాజ్ నోటీసు

యివ్వడం ఏమిటి? వెంటనే సస్పెండ్ చేయాలి. He ought to have been suspended. Is the Police not taking cognisance of the offence? What is that the Police is doing Sir? మీరు ప్రభుత్వాన్ని ఆదేశించండి సర్.

మిస్టర్ స్పీకర్:– కూర్చోండి.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– ఒక అవినీతి అధికారిని సమర్థించవలసిన అవసరం మాకు లేదని చెబుతున్నాను. విద్యాసాగరరావుగారు ఫ్లోర్ లీడర్‌గా బి.ఎ.సి.లో పాల్గొంటూ వుంటారు. వారిని నోటీసు యివ్వమనండి. ప్రభుత్వం ఏమి చేస్తుందో ఆ సందర్భంగా, సమగ్రంగా చెప్పగలుగుతాము. కప్పిపుచ్చుకోవలసిన గత్యంతరం మాకు లేదు.

మిస్టర్ స్పీకర్:– మినిస్టర్, ఎడ్యుకేషన్ మాట్లాడతారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా,...... అధ్యక్షా,.....

Mr. Speaker:- Now, I have to take stringent action. I am not allowing this.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఈ అంశం మీద ఏమి యాక్షన్ తీసుకుందీ మంత్రిగారు చెబితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్:– మీరు స్టాల్ చేస్తారా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ప్రభుత్వమే స్టాల్ చేస్తున్నది.

మిస్టర్ స్పీకర్:– నేను నేమ్ చేయవలసి వస్తుంది. రాజేశ్వరరావుగారు, విద్యాసాగరరావుగారు, అడ్డం రావద్దు, ఒక్కసారయినా మాట వినండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఆ అధికారిని సస్పెండ్ చేసే శక్తి ప్రభుత్వానికి లేదు. అవమానంతో తలలు వంచుకునే పరిస్థితి వున్నప్పుడు మమ్మల్ని ఏమి చేస్తారు? వాట్ ఈజ్ దిస్?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– నోటీసు యివ్వమనండి. మా శక్తి సామర్థ్యాలు ఏమిటో, ఏమి చేస్తున్నామో చెబుతాము. బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో ఫ్లోర్ లీడర్‌గా పాల్గొంటూ, ఈ విధంగా ప్రవర్తిస్తూ వుంటే ఏమి చేస్తాము?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, నోటీసు అక్కరలేదు. మా హక్కులను రక్షించాలి సర్.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, some sort of extraordinary indisciplined thing is committed by the Senior Officer గవర్నమెంటు సూమోటోగా స్టేట్‌మెంట్ యివ్వవలసిన అవసరం ఉంది. He cannot take shelter like that.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- సూమోటోగానే యిస్తాము. రూల్ 304 క్రింద కావాలని వారు అడిగారు. He cannot take shelter like that Sir.

మిస్టర్ స్పీకర్:- వారు యాక్షన్ తీసుకుంటారు. అడిగిన దానికి సమాధానం ఇప్పుడే కావాలంటే ఎలా? రూల్ 304 క్రింద రావాలి కదా. I will not hear unless you come through proper notice. I have already said on that matter.

శ్రీ కె. విద్యాధరరావు:- 304 రూల్ క్రింద నోటీసు యిచ్చినప్పటికీ, అన్యాయం జరిగినప్పుడు ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వరా.

మిస్టర్ స్పీకర్:- ఏమి యాక్షన్ తీసుకున్నది తరువాత చెబుతారు. ఇప్పుడే ఎలా చెబుతారు?

శ్రీ కె. విద్యాధరరావు:- మంత్రిగారు ఈరోజు స్టేట్‌మెంట్ చేస్తారా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ సబ్మిషన్. మేము నోటీసు యిచ్చాము. నోటీసు యివ్వమని, తమరు మంత్రులు కూడా అన్నారు. ఈ విషయం పట్ల రాష్ట్రం ఒక విధమైన ఆందోళనతో ఉన్నది. నోటీసు అడ్మిట్‌చేసి, ఫలానా రోజు యిస్తామని చెప్పమనండి. మీరు ఏమీ చెప్పనందున సభ సమయం హరించుకుపోతోంది.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఇదేమిటి? ఆయన నోటీసు ఇవ్వమని షెల్టర్ తీసుకుంటారు. నోటీసు ఇస్తే ఎప్పుడు తీసుకుంటారో చెప్పరు. 11.00 ఉ.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- చెబితే మీరు వినరు. ఎట్లా?

శ్రీ కె. విద్యాధరరావు:- అతడు కరెప్టెడ్ ఫెలో అని ఉంది. అన్ని పత్రికలలో వచ్చింది. He is a corrupted fellow..... he is having more houses.....

మిస్టర్ స్పీకర్:- ముందు ఎజెండా కానివ్వండి. 304 తీసుకోనివ్వండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మేము ఇచ్చిన 304 నోటీసును ఎప్పుడయినా సమయం ఉంటే పోస్ట్ చెయ్యండి. విత్‌డ్రా చేసుకోమన్నా చేసుకుంటాము. ఈ సమస్యకు ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటున్నాము. ఇటువంటివి ప్రభుత్వానికి మంచిది కాదు. ఈ సబ్జెక్ట్ తీసుకుందాము. నేను 304 నోటీసును ఉపసంహరించుకోడానికయినా సిద్ధంగా ఉన్నాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, నియమ నిబంధనల ప్రకారంగా పోవాలి కదా.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారి వద్ద మొత్తం ఫైల్స్ అన్నీ ఉన్నాయి. అన్ని పేపర్లలో వచ్చింది. నాది 304 పోస్ట్ అయి ఉంది. దానిని పోస్ట్‌పోన్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. ఈ ఇష్యూను తీసుకోండి. I am prepared to withdraw my 304 notice.....

మిస్టర్ స్పీకర్:- మీ అడ్వయిజ్ తీసుకునే అవసరం లేదు. మీ అడ్వయిజ్ విని నడపను. బి.ఎ.సి.లో అనుకున్న దాని ప్రకారంగా పోతాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మహిళల మీద అత్యాచారం జరగడం అన్నది ప్రధాన సమస్య కాదా అధ్యక్షా.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- స్టేట్‌మెంట్ ఇస్తామంటే ఒప్పుకోరు. నియమ నిబంధనల ప్రకారం పోవడానికి నేను సిద్ధమే.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. ఒప్పుకుంటాము.

శ్రీ కె. విద్యాధరరావు:- స్టేట్‌మెంట్ ఎవరు వద్దన్నారు?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సమయాన్ని కాపాడడానికి మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తామంటే, మా 304 ఉపసంహరించుకుంటాము.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, మీరు ఏం ఆదేశించినా చెయ్యడానికి నేను సిద్ధంగా ఉన్నాను. 304 నోటీసు తీసుకున్నా సరే. లేదా స్టేట్‌మెంట్ ఇవ్వమంటే ఇస్తాను. మీరు ఏం ఆదేశించినా ఆ ప్రకారంగా నడవడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ప్రభుత్వం వెనక్కి పోదు. అటువంటి వారిని రక్షించే అవసరం ప్రభుత్వానికి లేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మంత్రిగారు అడగవలసింది మీ ఆదేశం కాదు. స్టేట్‌మెంట్ ఇచ్చేందుకు పర్మిషన్ అడగాలి.

Dr. M.V.Mysoora Reddy:- Sir, already they have requested for 304. Please, let me know, whether I can give the statement for that or not Sir.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఈ విషయాన్ని గురించి మొన్న కూడా ప్రస్తావించారు. ఇప్పుడు కూడా ప్రస్తావించారు. దాని మీద మాట్లాడడం లేదు. కరప్టెడ్ ఆఫీసర్‌ను రక్షించాలని ప్రభుత్వానికి లేదు. పొరపాటున - బ్లైండ్ ఇంప్లికేషన్ అర్థం చేసుకున్నారేమో? చర్య తీసుకోవడం ప్రొసీజర్ ప్రకారం పోవాలి. లేకపోతే రేపు విద్యాసాగర రావుగారే నల్లకోటు వేసుకుని వారి తరఫున వాదించే అవకాశం ఉంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను వాదించను.

శ్రీ కె. రోశయ్య:- వారని కాదు. ఎవరో ఒక అడ్వకేటు తీసుకుంటారు. కనుక ప్రొసీజర్ ప్రకారం తీసుకోవాలి వారికెంత కన్‌సర్న్ ఉందో, ప్రభుత్వానికి కూడా అంతే ఉంది. ఏ మహిళ పట్ల కూడా అక్రమంగా కానీ అన్యాక్రాంతంగా కానీ ప్రవర్తించరాదు. మంత్రిగారు చెప్పారు. నిర్ణయించిన ప్రకారం స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. రెండు 304 నోటీసులు పోస్ట్ అయినాయి. మోహనరెడ్డిగారు చాలా ఆందోళనగా ప్రస్తావించారు మొన్న కూడా పోస్ట్‌పోన్ అయితే ఆందోళన చెందారు. విద్యాసాగరరావుగారికి వారి 304ను తీసుకోనక్కరలేదు అని చెప్పే హక్కు ఉంటుంది కానీ, మిగతా 304లను టేకప్ చెయ్యరాదని చెప్పరాదు. వారు కూడా కోఆపరేట్ చేస్తే 304 త్వరగా ముగించి, కావలసిన బిజినెస్‌కు పోవడం మంచిది.

Mr. Speaker:- Yes - we will ask. When the Home Minister would give a statement please?

Dr. M.V. Mysoora Reddy:- Tomorrow Sir.

Mr. Speaker:- Yes, tomorrow.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, నాదొక పిటీషన్ ఉంది.

మిస్టర్ స్పీకర్:- నాకు పంపించండి.

(సభాపతికి పిటీషన్‌ను పంపడం జరిగింది)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ఒక అప్లికేషన్ ఇచ్చాను. దాని మీద ఎప్పుడు చర్య తీసుకుంటారు.

మిస్టర్ స్పీకర్:- నన్ను చూడనివ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. బిజినెస్ రూల్స్‌లో....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– ఏం బిజినెస్ రూల్సండీ?

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, ఎజెండాలో 6వ రోజు బడ్జెట్ మీద చర్చ అని రిప్లయ్ అనే ఇచ్చారు. మధ్యలో ఒకరోజు దురదృష్టవశాత్తు శ్రీనివాసులురెడ్డిగారి మరణం వల్ల చర్చ జరగలేదు. కాబట్టి 5వ రోజు చర్చే అవుతుంది. ఆరవ రోజు కాదు.

మిస్టర్ స్పీకర్:– ప్రిసిడెన్స్ ఉన్నాయి.

శ్రీ కె. విద్యాధరరావు:– అయితే ఒక రోజు చర్చ మేము పోగొట్టుకున్నట్లేనా?

మిస్టర్ స్పీకర్:– బి.ఎ.సి. డెసిషన్ ప్రకారం పోయాము. ప్రిసిడెన్స్ ఉన్నాయి.

శ్రీ కె. విద్యాధరరావు:– ఈ రోజు 6వ రోజు కాదు. 5వ రోజే.

మిస్టర్ స్పీకర్:– ప్రిసిడెన్స్ చూడనివ్వండి.

## రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము

### ఆంధ్రప్రదేశ్ ఆవాస విద్యా సంస్థలలోని ఉపాధ్యాయుల వేతన ప్రమాణాలను గూర్చి

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఉన్నటువంటి టీచర్స్, వారికి గల అవసరాలు దీనిలో ఉన్నాయి. ఈనాడు రాష్ట్రంలో ఈ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఉన్నటువంటి ఇన్స్టిట్యూషన్స్‌లో చక్కటి రిజల్ట్స్ వస్తున్నాయి.

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

రెసిడెన్షియల్ స్కూల్స్‌లో టీచర్స్ కొందరిని ఇల్లీగల్‌గా అప్పాయింట్ చేసినట్లుగా ప్రభుత్వం ఇచ్చిన జవాబులో ఉంది. 32 మంది టీచర్స్‌కు చెందిన సమస్య ఇది. సాధారణంగా ఈ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్‌లో గల టీచర్స్ యొక్క బాధలు రెండవ సమస్య. మూడవది నాన్ టీచింగ్ స్టాఫ్ పనిచేస్తున్నారు. వారికి గల బాధలున్నాయి. వీటిని అన్నిటినీ ఒకే మాదిరిగా చేసి మంత్రిగారు సమాధానం చెప్పారు. వివరాలు లేవు. 32 మంది టీచర్స్‌ను అప్పాయింట్ చేశారు కొందరు ప్రిన్సిపాల్స్. ఏ రూల్స్ ప్రకారంగా వారిని అప్పాయింట్ చేశారో స్పష్టంగా లేదు. ఎన్ని సంవత్సరాలు వెట్టి చాకిరీ చేయాలని తమను పర్మనెంట్ చెయ్యమని టీచర్స్ బాధతో వ్యక్తం చేస్తున్న విషయం ఉంది. ఆ 32 మందినీ ప్రిన్సిపాల్స్ ఏ రూల్స్ ప్రకారం నియామకం చేశారు? ఎన్నిసార్లు పరీక్షలలో అవకాశం ఇచ్చినా వారు పాస్ కావడం లేదు కనుక పర్మనెంట్ చెయ్యడం లేదు అంటున్నారు. డిపార్ట్మెంటల్ టెస్టులో

పాస్ కావడం లేదనే అభియోగం ఉంది. అసలు మినిమం క్వాలిఫికేషన్స్ కూడా లేవు. ఈ 32 మంది ఉపాధ్యాయులకు ఇన్‌స్టిట్యూషన్‌లో పని చేయడానికి మినిమమ్ క్వాలిఫికేషన్ 11.10
లేదని మంత్రిగారు జవాబులో ఇవ్వడం జరిగింది. ఏది ఏమయినప్పటికీ ఇన్ని సంవత్సరాల ఉ. నుంచీ ఎక్స్‌పీరియన్స్ ఉంది. పిల్లలకు చదువు చెబుతున్నారు. ప్రభుత్వమే వాళ్లను సరిగా ఎంపిక చేయడంలో విఫలమయ్యింది. అప్పుడు ఆ ఇన్‌స్టిట్యూషన్స్‌ను ఆదుకోవడానికి మీరు ఇమీడియట్‌గా రిక్రూట్ చేశారు. కాబట్టి వాళ్లను పర్మనెంట్ చేయాలి. రెగ్యులర్‌గా పని చేస్తున్న టీచర్లను ఇక్కడున్న అధికారులు ట్రాన్స్‌ఫర్ చేయడం వల్ల రెగ్యులేషన్ విధానం వేరుగా ఉంది. జనరల్‌గా డి.ఇ.ఓ.తో కానీ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుతో కానీ సంబంధం లేకుండా జరుతుగున్నాయి. వాళ్ళు నానా ఇబ్బందులు పడుతున్నారు. అన్నిటికన్నా ముఖ్యంగా శాలరీస్ విషయం. వాళ్ళు మొట్టమొదట ఇన్‌స్టిట్యూషన్స్‌లో పని చేసేటప్పుడు ఒక్కో టీచర్‌కు డి.ఇ.ఓ. స్థాయి సాలరీ ఉంటుందని చెప్పడం జరిగింది. టీచర్లకు హెచ్.ఎమ్. సాలరీ ఉంటుందనే ఆలోచనలో ఉన్నారు. కానీ ఇంతవరకూ కూడా పే రివిజన్ స్కేల్స్ వచ్చినప్పటికీ కూడా ఆ స్థాయికి తగినట్లుగా ఇవ్వడం లేదు. వాళ్లకు ప్రత్యేకమయిన బాధ్యతలున్నాయి. రోజంతా ఆ ఇన్‌స్టిట్యూట్‌లో ఉండి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు కాబట్టి వాళ్లకు మీరు ప్రత్యేకమయిన సదుపాయాలు కల్పించి ఆ సాలరీస్ ఫిక్సేషన్‌కు వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. ఆ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రారంభమయినప్పుడు ప్రతి ఒక్కరూ టీచర్లకు హెచ్.ఎమ్. శాలరీ, అందులో ఉన్న హెచ్.ఎమ్.లకు డి.ఇ.ఓ. సాలరీ ఇవ్వాలనే ఇంప్రెషన్‌లో ఉన్నారు. దానిని క్రియేట్ చేయాలని కోరుతున్నాను. నాన్ టీచింగ్ స్టాఫ్ విషయం గురించి నాగిరెడ్డిగారు కూడా నోటీసు ఇచ్చారు కాబట్టి వారు చెబుతారు. ఈ రెండు అంశాల మీద సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా, మంత్రిగారి స్టేట్‌మెంట్ చదివాము. ఈ సమస్యలో మీకు కూడా కలిగే సందేహం అనర్హులుగా ఉన్నవాళ్లను పెట్టుకోండని మేము అన్నట్లుగా మంత్రిగారు భావించనక్కరలేదు. మీరు తీసుకున్నారు; వాళ్లతో పాఠాలు చెప్పించడం జరుగుతోంది. ఇన్ని సంవత్సరాల నుంచీ పాఠాలు చెబుతున్నారు. ఇప్పుడు పనికి రారు వాళ్లకు అర్హతలు లేవు అనడంలో అర్థం ఏముంది? అందుకని క్వాలిఫికేషన్ టెస్టు పెట్టండి. వాళ్ళు నేర్పుతున్న తరగతులకు ఆ విధమయిన అర్హత ఉన్నదో లేదో నిర్ణయించండి. అంతేగానీ డిగ్రీలలో వచ్చిన మార్కులు ఆధారం చేసుకుని దాని ప్రకారంగా అర్హతగా తీసుకుని భావించకుండా ఉంటే, ఈ పరిస్థితిలో బాగుంటుందని దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను.

శ్రీ జి. నాగిరెడ్డి:– అన్ని సదుపాయాలు కలిగిన పట్టణ, నగర ప్రాంతాలలో నివసిస్తున్న విద్యార్థులతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న విద్యార్థులకు తక్కువ సదుపాయాలు ఉండడం వల్ల కాంపిటీషన్‌లో నిలబడలేకపోతున్నారన్న సదుద్దేశ్యంతో ఈ పాఠశాలలు పట్టణాలకు, నగరాలకు దూరంగా ఏర్పాటు చేయడం జరిగింది. సాధారణంగా పట్టణాలకు, నగరాలకు దూరంగా ఈ పాఠశాలలు ఉన్నాయంటే అందులో పనిచేసే టీచర్లు, బోధనేతర సిబ్బంది కానీ వారికి తగు మాత్రం సాలరీస్ మిగతా వాళ్లకంటే కూడా, పట్టణ,

నగర ప్రాంతాలలో పనిచేసే వాళ్ళకంటే వాళ్ళకు ఆకర్షణీయమైన వేతనాలు ఇస్తే తప్ప అక్కడ పనిచేయడం కష్టం అవుతుంది. వారికి 24 గంటలూ డ్యూటీ ఉంటుంది. అటువంటి పరిస్థితులలో మొట్టమొదట టీచర్లకు ఆకర్షణీయమైన సాలరీస్ అన్నారు. తరువాత కొంత మందికి మార్కులు సరిగా రాలేదన్న ఉద్దేశ్యంతో కేవలం కన్సాలిడేటెడ్ సాలరీస్ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా వాళ్ళను ఉద్యోగంలో నుంచి కూడా తీసివేయాలనుకుంటున్నారు ఎందుకంటే మార్కులు తక్కువ వచ్చాయంటున్నారు. అందుకని మీ దృష్టికి తీసుకువచ్చేది గ్రామీణ ప్రాంతాలలో చదువుకున్న వాళ్ళకు చాలా వరకు మార్కులు తక్కువ వస్తాయి. అందుకని ప్రక్కనే ఉన్న కర్నాటక ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో చదువుకున్న ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియెట్ విద్యార్థులకు నగర, పట్టణాలలో చదువుకున్న విద్యార్థుల కంటే 15 శాతం ఎక్కువ ఇస్తుంది. అదే విధంగా వీళ్ళకు హ్యూమానిటేరియన్ గ్రౌండ్స్ మీద రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను. అంతేగాకుండా ఈ బోధనేతర సిబ్బంది గురించి నోటీసు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా నేను ఇచ్చిన నోటీసు బోధనేతర సిబ్బంది గురించే కానీ ఆ విషయం ఇక్కడ మెన్షన్ చేయలేదు. దాదాపు 555 మంది బోధనేతర సిబ్బంది ఈ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కేవలం రూ. 800, 700, 600లకే టైపిస్టులుగా, జూనియర్ అసిస్టెంట్స్‌గా, రికార్డు అసిస్టెంట్సుగా, ల్యాబ్ టెక్నీషియన్స్‌గా, వంటపని చేసేవాళ్ళుగా పనిచేస్తున్నారు. వీళ్ళనందరినీ కూడా రెగ్యులరైజ్ చేయమని నెంబరాఫ్ టైమ్స్ ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి చెప్పడం జరిగింది. వాళ్ళను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పడం జరిగింది. కానీ ఇంతవరకు చేయలేదు. ఇప్పుడు వాళ్ళను తీసివేయాలని అనుకుంటున్నారు. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్ కార్డు తీసుకురావాలని అంటున్నారు. లేకపోతే రెగ్యులరైజ్ చేయకుండా తీసివేసే పరిస్థితి ఉంది. ఎంప్లాయ్‌మెంట్ కార్డు రావాలంటే ఒకసారి అపాయింట్ చేసుకున్న తరువాత ఎంప్లాయ్‌మెంట్‌లో వారి పేరు తీసి వేస్తారన్న విషయం ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. రోస్టర్ విధానానికి వ్యతిరేకంగా చేయమని చెప్పడం లేదు. కనుక రోస్టర్ విధానాన్ని పాటిస్తూ బోధనేతర సిబ్బందిని రెగ్యుల రైజ్ చేయాలని తప్పకుండా ఆ హామీని మంత్రిగారు ఇవ్వాలని ప్రభుత్వపరంగా కోరు తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా,.....

ఛైర్మన్:– మంత్రిగారిని రిప్లయి ఇవ్వనివ్వండి. క్లారిఫికేషన్స్‌లో అడగవచ్చు. మీరందరూ చెప్పేది అదే కదా.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మిగతా వాళ్ళు అడగరా క్లారిఫికేషన్స్? మీరు ఇంత పక్షపాత వైఖరితో ఉంటే బాగుండదు. ఎప్పుడూ కూడా మొట్టమొదటి నుంచీ పార్టీకి ఒక్కరన్న పద్ధతి ఉంది. అది అనుసరించండి.

ఛైర్మన్:– చిన్న విషయమే కదా, తరువాత మాట్లాడవచ్చు అన్న దృష్టితో అన్నాను.

విషయము: ఆంధ్రప్రదేశ్ ఆవాస విద్యా సంస్థలలోని
ఉపాధ్యాయుల వేతన ప్రమాణాలను గూర్చి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– నాలుగు రోజుల నుంచీ పోస్టుపోనవుతూ వస్తోంది. సమయం కావాలంటే ఇప్పుడు కూడా వాయిదా వేయండి. కొందరికి ఇవ్వడం, కొందరికి ఇవ్వకపోవడం బాగోలేదు. ఈ రెసిడెన్షియల్ స్కూల్స్ మనం పెట్టిన ఉద్దేశ్యం, ఆ తరువాత జరుగుతున్న తీరు ఏమాత్రం సవ్యంగా లేదని మాత్రం చెప్పాలి. మొదట ఉద్దేశ్యం సత్ సంప్రదాయం కొరకు పెట్టారు. వాటి ద్వారా చక్కని విద్యాబోధన కావాలన్నారు. దానికి అనుగుణంగా మీరు టీచర్లను అపాయింట్ చేశారు. ఇప్పుడు వారు అన్‌క్వాలిఫైడ్ హ్యాండ్స్ అంటున్నారు. అలాంటి వారిని ఎందుకు అపాయింట్ చేశారు? అపాయింట్ చేసిన తరువాత విద్యాస్థాయి కూడా పోయిందా? అది ఎన్నాళ్ళకు కనుగొన్నారు? దీనికి బాధ్యులు ప్రభుత్వం కానీ దాని యొక్క సొసైటీది కానీ కాదా? ఇన్ని సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. వాళ్ళు అక్కడ రేయింబవళ్ళు పిల్లలతోబాటుగా ఉండి, ప్రొద్దుటి నుండీ సాయంత్రం వరకూ చేయించే కార్యక్రమాలున్నాయి. ఆవిధంగా మిగతా స్కూల్సులో లేదు. అలాంటిది వారికి కనీసం ఎల్.టి.సి. సౌకర్యం ఇవ్వడం లేదు. పి.ఇ.టి., ఆర్ట్స్, క్రాఫ్ట్స్, మ్యూజిక్ టీచర్లకు ఏవిధమయిన ప్రత్యేక స్కేల్సు లేవు. గంపలో గింజలు గంపలో ఉండాలి, బిడ్డలు మాత్రం దుడ్డులాగా ఉండాలనేట్లుగా ఉంది. వారు మొత్తం 20 కోర్కెలు మీ ముందు పెట్టారు. ఆ కోర్కెల మీద మీరు ఏమి పరిష్కారం చేశారు? ఏ చర్యలు తీసుకున్నారు? ప్రధానంగా 1972 నాటి స్కేల్స్ వర్తింప చేయమన్నారు. పి.డి., పి.ఇ.టి., ఆర్ట్స్, క్రాఫ్ట్స్, మ్యూజిక్ టీచర్లకు ప్రత్యేకమయిన స్కేల్స్ వర్తింపచేయమన్నారు. ఇంటీరిమ్ రిలీఫ్ సౌకర్యం కలుగజేయమన్నారు. ఎల్.టి.సి. సౌకర్యం కలిగించాలని, అసోసియేషన్ గుర్తింపు కావాలని ఆ సంఘ ప్రెసిడెంటుని బోర్డాఫ్ గవర్నర్లలో మెంబరుగా స్థానం కల్పించాలని పి.ఇ.టి.లకు మిగతా క్యాడర్లకు రెగ్యులరైజేషన్ లిస్టు ఇవ్వమని అన్నారు. జూనియర్ లెక్చరర్లకు ఆటోమ్యాటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ వర్తింప చేయాలన్నారు. జూనియర్ లెక్చరర్లకు, డిగ్రీ కాలేజీ లెక్చరర్లుగా ప్రమోషన్ చేయమన్నారు. అదేవిధంగా డెప్యుటేషన్ లీన్‌పైన ఉన్న ఉపాధ్యాయుల సర్వీసులను అబ్జార్బ్ చేయమన్నారు. డిగ్రీ కళాశాలల్లో పనిచేసే లెక్చరర్ల సీనియారిటీ లిస్టును ప్రకటించమన్నారు. జూనియర్ లెక్చరర్ల కన్‌ఫర్మ్ లిస్టులోని లోపాలను సవరించమన్నారు. అదనపు అర్హతలున్న వారికి అదనపు అర్హతల ఇంక్రిమెంట్లు ఇవ్వమని అన్నారు.

ఛైర్మన్:– అది మినిస్టరు గారికి అందింది. మిగతా విషయాలు ఏమయినా ఉంటే చెప్పండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– వారి డిమాండ్స్ చెబుతున్నాను. జూనియర్ లెక్చరర్ల పోస్టులలో పనిచేసే పి.ఇ.టి.లు, పి.డి., పి.జి.ఎ.లకు సీనియారిటీ ప్రాతిపదికపైన జూనియర్ లెక్చరర్లుగా కన్‌ఫర్మ్ చేయమని కోరారు. అర్హతలున్న వారికి టి.ఇ.టి.టి.లుగా కన్వర్టు చేయమని అడిగారు. వాటర్ మరియు ఎలక్ట్రిసిటీ ఛార్జీలను పెంచారు. వాటిని తగ్గించమని వాహనాలు మరియు గృహ నిర్మాణాలకు లోన్స్‌కు సంబంధించిన కోటాను

వర్తింపు చేయమని, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ల పోస్టులకు వీరిని తీసుకోవాలని ఈ డిమాండ్స్ మీ ముందు పెట్టారు. దీనిని చర్చించారా? పరిష్కరించారా? చర్చించడం కానీ, పరిష్కరించ డానికి గానీ ప్రయత్నం జరగడం లేదు. అదేవిధంగా ఇప్పుడు మీరు కొంత మందిని అర్హులు కారని చెబుతున్నారు. మీరు ఏ రూల్సు ప్రకారం చేసారు? దీనికి జవాబుదారీ ఎవరు? ఎందుకు ఇంత కాలం ఆపారు? ఇప్పుడు వారు అడుగుతుంది, పనికిరాలేదని చెప్పి నట్లుగా ఉంది తప్ప మరేమీ కాదు. ఇటువంటి పరిస్థితి ఎందుకు కలిగింది? ఈ పరిస్థితిలో వీటిని కూడా ఆలోచన చేయడానికి ప్రభుత్వం ఏమి ఆలోచన చేస్తున్నది? దయచేసి మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

డా. పి.వి. రంగారావు:– అధ్యక్షా, రెగ్యులరు ప్రాతిపదికపై నియమించబడి, ఆంధ్రప్రదేశ్ నివాసిక విద్యా సంస్థలలో పనిచేస్తున్న పోస్టు గ్రాడ్యుయేటు అధ్యాపకులు, శిక్షణ పొందిన గ్రాడ్యుయేటు అధ్యాపకులు, వ్యాయామ విద్య/కళలు/క్రాఫ్టు/సంగీతం అధ్యాపకులు అందరికీ ప్రభుత్వం ఆమోదించిన రెగ్యులరు టైము స్కేలు ప్రకారం వేతనం ఇవ్వడం జరుగుతున్నది.

అయినప్పటికీ, అడ్‌హాక్ ప్రాతిపదికపై పనిచేస్తున్న అధ్యాపకులు 32 మంది ఉన్నారు. వీరిలో పాఠ్యాంశాలను బోధించే అధ్యాపకులు 45 నిమిషాల పాటు ఉండే ఒక్కొక్క పీరియడుకు రూ. 15–00 చొప్పున నెలకు గరిష్ఠంగా రూ. 1200/–లకు మించకుండా ప్రతిఫలాన్ని పొందుతున్నారు. ఇతర అధ్యాపకులు నెలకు ఏకమొత్తంగా రూ. 1000/–లు పొందుతున్నారు. అధ్యాపకుల పదవులలో నియామకం కోసం సొసైటీ రూపొందించిన నియమాల ప్రకారం వారిని నియమించలేదు కాబట్టి వారు టైము స్కేలులో వేతనం పొంద డానికి అర్హులు కారు. ఆ పాఠశాలల ప్రిన్సిపాళ్ళు రెగ్యులర్ నియామకం జరిగేంత వరకు పనికి అంతరాయం కలుగకుండా ఉండేందుకు వారిని కేవలం తాత్కాలిక ప్రాతిపదికపై నియ మించారు. వారిలో చాలామంది పరీక్షలలో కనీస శాతం మార్కులు పొందనందున ఈ పద వులకు దరఖాస్తు చేసుకోడానికి కూడా అర్హులు కారు. ఈ అభ్యర్థులు పెక్కుసార్లు అవకాశం లభించినప్పటికీ ఈ సంవత్సరాలలో అర్హత సంపాదించేందుకు ఎటువంటి ప్రయ త్నాలు చేయలేదు. వారిలో కొంత మందికి ఈ పాఠశాలలో కొన్ని సంవత్సరాల బోధనా అనుభవం ఉన్నప్పటికీ, ఎంపిక సమయంలో ఏమాత్రం అనుభవం లేని కొత్త అభ్యర్థులతో పోటీకి నిలబడలేక పోతున్నారు. ఎంపిక సంఘాలు వారిని అనర్హులుగా నిర్ధారిస్తున్నాయి. దానిపై వారు కోర్టుకు వెళ్ళి తదుపరి ఉత్తరువులు అందే వరకు సర్వీసులో కొనసాగించ వలసిందిగా హైకోర్టు నుండి తాత్కాలిక ఉత్తరువులు పొందారు. ఈ విషయం కోర్టు విచారణలో ఉన్నది. అధ్యక్షా, నేను ఇచ్చిన స్టేట్‌మెంట్ కాపీలు గౌరవ సభ్యులకు అందాయనుకుంటున్నాను. మీరు ఆదేశిస్తే మరలా చదువుతాను.

ఛైర్మన్:– నాట్ నెససరీ.

డా. వి.వి. రంగారావు:– ఆశ్రమ పాఠశాలల వ్యవస్థ 1972లో ఈ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థులకు నాణ్యత కల విద్య, ఉన్నత ప్రమాణాలు కల విద్య అందించాలన్న సదుద్దేశ్యంతో ప్రారంభించబడింది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్లో 98 ఆశ్రమ 11.20 పాఠశాలలు పనిచేస్తున్నాయి. ఇవి గాక ఏడు జూనియర్ కళాశాలలు, రెండు డిగ్రీ కళాశాలలు వున్నాయి. ఆంధ్రప్రదేశ్లో వున్న అన్ని జిల్లాలలో ఈ ఆశ్రమ పాఠశాలలు వున్నాయి. ప్రతి సంవత్సరం దాదాపు రూ. 25 కోట్ల బడ్జెటుతో ఈయొక్క రెసిడెన్షియల్ స్కూల్స్ సొసైటీ నడుస్తోంది. 1983–1984 సంవత్సరంలో, అప్పుడున్న పరిపాలకులకు అకస్మాత్తుగా అర్ధరాత్రి ఆలోచన వచ్చి 40 ఆశ్రమ పాఠశాలలను ఒక్క కలం పోటుతో ప్రారంభం చేశారు. ఎందుకు ప్రారంభం చేశారన్నది యిప్పుడు మేము అడగలేము, వారు చెప్పలేరు. ఏది ఏమైనప్పటికీ చక్కటి కార్యక్రమం చేశారు. హర్షించదగిన విషయం. ఉద్యోగం యిచ్చేటప్పుడు కనీస అర్హతలు వున్నాయా, లేదా అనేది చూడవలసిన బాధ్యత ఆయొక్క ప్రిన్సిపాల్ మీద వుంటుంది. ప్రిన్సిపాల్స్కు పూర్తి బాధ్యతలు అప్పచెప్పారు. మీ యిష్టమైన వారిని, అవసరమైన వారిని ఎపాయింట్ చేయండి అని చెప్పడం జరిగింది. ఎపాయింట్ చేసిన తరువాత, సహజంగానే సంవత్సరాల తరబడి పనిచేస్తూ వున్నారు. పరీక్షలు సెలక్షన్ కమిటీ ద్వారా జరిగినప్పుడు, ఈయొక్క అభ్యర్థులు తమ అర్హతలను పెంచుకోవడానికి ఏవిధమైన ప్రయత్నమూ చేయలేదని సెలక్షన్ కమిటీ వారు నిర్ణయం చేశారు. అధ్యక్షా, ప్రతి ప్రిన్సిపాల్కు కొన్ని అర్హతలు, నిర్దిష్టమైన స్కేలు వుంటుంది. ఎంప్లాయ్మెంట్ ద్వారా కానీ, సెలక్షన్ కమిటీ ద్వారా కానీ ఎంప్లాయ్మెంట్ అయితే, నియమ నిబంధనల ద్వారా అపాయింట్ అయినప్పుడు స్కేలు వస్తుంది. 32 మంది కోర్టుకు వెళ్లారు. మాకు అర్హతలు వున్నా, లేకపోయినా, ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తున్నందున రెగ్యులర్జ్ చేయవలసిందిగా వారు కోర్టుకు వెళ్లారు. ఈ మ్యాటర్ కోర్టులో పెండింగ్లో వుంది. కోర్టులో వుంది కాబట్టి వారికేదో అపకారం చేయాలనే వుద్దేశం మాకు లేదు. వారిని తీసివేయాలనే వుద్దేశం మాకు లేదు. On humanaterian grounds, we will consider but we have our limitations. వారికి యిప్పట్లో ఉద్యోగానికి వచ్చే ప్రమాదం ఏమీ లేదు. కానీ కనీసార్హతలను పెంచుకోవలసిన బాధ్యత వారికి వుంది. ఉద్యోగాలు దొరకని ఈ రోజుల్లో, వేలాది మంది, లక్షలాది మంది నిరుద్యోగులుగా వున్న ఈ రోజుల్లో ఉద్యోగం యిచ్చి క్వాలిఫికేషన్ యింప్రూవ్ చేసుకోండి అంటే, వారు అలా చేయకపోవడం బాగాలేదు. టీచర్స్గా ఎపాయింట్ చేసిన తరువాత, ఫ్రెష్ క్యాండిడేట్స్తో పోటీగా వీరు పార్టిసిపేట్ చేయలేకపోతున్నారు. ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారా పంపబడిన ఫ్రెష్ గ్రాడ్యుయేట్స్, పోస్టు గ్రాడ్యుయేట్స్తో The persons in service have not come upto the expectations of the Selection Committee. I do not know how they have gained the experience without the capacity to teach. అందుకే బహుశా సెలక్షన్ కమిటీ వారు సెలెక్టు చేయలేదేమో. అయినప్పటికీ కేసు కోర్టులో వుంది. కోర్టు నిర్ణయం ఏవిధంగా వున్నప్పటికీ, నా అభ్యర్థన ఏమంటే ప్రభుత్వం వారికి వ్యతిరేకంగా లేదు. తమ దగ్గర పని చేసే వారికి వ్యతిరేకంగా వుండేటటువంటి నిర్ణయంతో ప్రభుత్వం వుండదు. వారికి యిచ్చిన

అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్హతలను, విద్యా స్థాయిని, నైపుణ్యం స్థాయిని పెంచుకోవలసిన బాధ్యత వారికి వుంది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, మినిమం క్వాలిఫికేషన్స్ ఏమిటో చెప్ప మనండి·

డా· పి·వి· రంగారావు:– అధ్యక్షా, రిటెన్ టెస్ట్‌లో మినిమం మార్క్స వచ్చిన తరువాత అప్లయ్ చేస్తాము· ప్రిన్సిపాల్‌గా వుండాలంటే పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో ఫస్ట్ ఆర్ హయ్యర్ సెకండ్ క్లాస్ వచ్చి వుండాలి· ఐదు, లేదా పది సంవత్సరాల అనుభవం వుండి వుండాలి· రిటెన్ టెస్ట్‌లో 70 మార్కులు, క్లాస్ రూమ్‌లో డెమాన్‌స్ట్రేషన్ చేసిన దానికి 20 మార్కులు, ఓరల్ యింటర్వ్యూలో 10 మార్కులు రావాలి· మినిమం క్వాలిఫికేషన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ లేకపోయినప్పటికీ ఎపాయింట్ చేయడం జరిగింది· వారికి వ్యతిరే కంగా చేయాలనే ఆలోచన మాకు లేదు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– మినిమం క్వాలిఫికేషన్ లేకుండా ఎపాయింట్ చేయడం, ఏ ప్రభుత్వం చేసినా మంచిది కాదు· అధ్యక్షా, మంత్రిగారు కూర్చుంటే నేను అడుగుతాను·

డా· పి·వి· రంగారావు:– అధ్యక్షా, తమరు కూర్చోమంటే కూర్చుంటాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, మంత్రిగారు మినిమం క్వాలిఫికేషన్ అని అంటున్నారు· నియమ నిబంధనలను మంత్రిగారు సరిగా చెప్పడం లేదు· ఏవిధంగా ప్రిన్సి పాల్స్‌ను ఎపాయింట్ చేసినప్పటికీ, వారిని కంటిన్యూ చేయవలసిందే కదా· It cannot be at the satisfaction of the Principal. ఆ క్వాలిఫికేషన్ వున్న తరువాత, అన్ని అర్హతలు వున్న తరువాత ఎపాయింట్ చేసినట్లు భావించాలి· ఎన్నో సంవత్సరాలుగా వారు వుంటున్నారు· వారి సర్వీసును తీసుకుంటున్నారు· ఒకవైపు ఏమీ రాదంటున్నారు, మరోవైపు వారి సర్వీసును తీసుకుంటున్నారు· వారికి ఎక్స్‌పీరియెన్స్ వుంది· ఉన్నపళంగా మంత్రిగారిని 20 ఎక్కాలు వరుసగా అప్పజెప్పమనండి· చెప్పలేకపోవచ్చు· సబ్జెక్ట్ సమస్య కాదు· ఎలాగూ కంటిన్యూ అవుతున్నారు· వారి జీవితాలు యిందులో ముడిపడి వున్నాయి· ఏజ్ బార్ అయి, పిల్లలతో, బాధ్యతలతో, పెద్ద వయసు వచ్చాక వీరిని యిరకాటంలో పెట్టడం మంచిది కాదు· వీరి సర్వీసులను రెగ్యులరైజ్ చేయండి· రెగ్యుల రైజ్ చేయడానికి నియమనిబంధనలను పెట్టి జీ·ఓ·లను యిష్యూ చేయండి· ఏది ఏమై నప్పటికీ వీరిని రెగ్యులరైజ్ చేయవలసిందిగా కోరుతున్నాను·

11·30 ఉ· డా· పి·వి· రంగారావు:– ఈ అడ్‌హాక్ అపాయింట్‌మెంట్స్ అన్నీ చాలా విచిత్రమైన పరిస్థితులలో జరుగుతున్నాయి· ఇప్పుడు ఒక్క రెసిడెన్షియల్ స్కూళ్లలో మాత్రమే వున్న అడ్‌హాక్ ఎంప్లాయీలను మేము రెగ్యులర్ చేస్తే మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో వున్న అన్ని

ప్రభుత్వ శాఖలలో వున్న అందరు అడ్‌హాక్ ఎంప్లాయీస్‌ను రెగ్యులర్ చేసే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. At the same time we don't want to be heartless. We don't want to be unkind to them.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అందుకనే ఫెయిల్ చేస్తున్నారు.

Dr. P.V. Ranga Rao:- We don't want to be unkind to them- that means, it does not mean we should go out of the way to help them. We have our own limitations. రెండవది, ఉదాహరణకు, టీచర్నుకు ఎం.ఏ. ఫస్టు క్లాసో, సెకండ్ క్లాసో కావాలని పెడితే, అవి లేకుండా ఆ ప్రిన్సిపాల్ గారు ఏ పరిస్థితులలో అపాయింట్ చేశారు? కనీస క్వాలిఫికేషన్ 45 శాతం మార్కులు వచ్చిన వారిని టీచర్నుగా వస్తే ఎట్లా? బి.ఎడ్. లేకుండా అపాయింట్ చేస్తే ఎట్లా? అంతే కాకుండా కనీసం 50 శాతం మార్కులు కూడా లేకుండా అపాయింట్ చేశారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- కొన్ని బ్యాచ్‌లు కూడా వెళ్ళాయి. అలాంటిచోట పిల్లలు విద్యనభ్యసిస్తున్నారు.

డా. పి.వి. రంగారావు:- సినిమా హాలు లోపలికి వెళ్ళే వారిని కాదండీ మనం అభిప్రాయం అడగాల్సింది, బైటకు వచ్చే వారిని అడగాలి. మా రెసిడెన్షియల్ స్కూళ్ళలో వచ్చే రిజల్ట్సే నిదర్శనం. 100 శాతం రిజల్ట్సు వస్తున్నాయి. కావాలంటే లిస్టు యిస్తాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- విద్య చక్కగా చెబుతున్నారనే దానికి అదే నిదర్శనం.

డా. పి.వి. రంగారావు:- వర్షాలు కురిస్తే హాయిగా చిరునవ్వు నవ్వవచ్చు. ఆయన చిరునవ్వు నవ్వుతున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మంత్రిగారు చెప్పారు, ప్రిన్సిపాలే లెక్చరర్నని అపాయింట్ చేశాడని. అపాయింట్ చేసేది బోర్డు. ప్రిన్సిపాల్ చేశాడనేది కరెక్టు కాదు. అర్హతలు లేవని బి.ఇడి. లేని వాళ్ళను మీరు టీచర్నుగా తీసుకోలేదు. రెసిడెన్షియల్ స్కూలులో ఎలా తీసుకున్నారు? అలా చేసినందుకు ఎవరికైా చర్య తీసుకున్నారు? కేవలం యింకో ప్రభుత్వం వచ్చింది కాబట్టి కక్షతో చేస్తున్నారు. బి.ఇడి. పాసైన వాళ్ళను రిటన్ టెస్టు పెడుతున్నారు. పెడితే ఒక సంవత్సరంలో ఒకరు రావచ్చు. శాసనసభ్యులకు మంత్రులకు టెస్టు పెడితే శాసనసభ్యులకే మంచి మార్కులు రావచ్చు. దానిని బట్టి అర్హత చూస్తే ఎలా? రిటన్ టెస్టులో ఒక సంవత్సరం రావచ్చు, రాకపోవచ్చు. అసలు,

వారిని మీరు తీసుకున్నారు, కొంతకాలం పని చేయించుకున్నారు. రెండవది, నేను అడిగేది, మొత్తం వారు 20 కోరికలు అడిగారు. వాటికి మీరు స్పందించి, వాటిని పరిష్కరించడానికి సాధ్యమవుతుందా? కాదా?

డా. పి.వి. రంగారావు:– అధ్యక్షా, ప్రతిపక్షాలందరూ చాలా చక్కగా స్పందిస్తున్నారు. నిర్మాణాత్మకమైన సూచనలిస్తున్నారు. నేను వారికి హృదయపూర్వకమైన వందనాన్ని ప్రకటిస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మీరు స్తంభిస్తున్నారు, మేము స్పందిస్తున్నాము.

డా. పి.వి. రంగారావు:– లేదు, మీరు స్తంభిస్తున్నారు, నేను స్పందిస్తున్నాను. ఇందాకే చెప్పాను, ఆ రోజులలో 40 పాఠశాలల ప్రిన్సిపాల్సుకి అధికారాలిచ్చారు అడ్‌హాక్ అపాయింట్‌మెంట్సు ప్రిన్సిపాల్సు చేయవచ్చుని. రెగ్యులర్ అపాయింట్‌మెంట్సు సొసైటీ చేస్తుందని. రెండవది, వారు కోర్టుకి వెళ్ళకుండా వుంటే బహుశా అప్పటికే చాలా అవకాశాలిచ్చాం. కోర్టుకు వెళ్ళారు. రాఘవరెడ్డిగారు మంచి పాయింటు చెప్పారు. ఎందుకు అపాయింట్ చేశారన్నారు. ఏం చర్య తీసుకుంటారన్నారు. Yes – it was the responsibility of the Principal. I would like to go on Record. We will definitely try to enquire into the matter. I will not go back. ఏ పరిస్థితులలో అర్హత లేకుండా, కనీస బాధ్యత లేకుండా ప్రవర్తించారో అని ప్రిన్సిపాల్ మీద ఎంక్వయిరీ చేయిస్తాను. తప్పకుండా ప్రిన్సిపాల్‌కు టీచర్లకు కావలసిన అర్హతలేవో తెలియదా? అపాయింట్ కాబడిన వారిమీద చర్య తీసుకోవాల్సిన అవసరం లేదు. కాని రూల్ ప్రకారం వెళ్ళాలి. ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి చెయ్యాలి. ఎవరిమీదా ఏవిధమైన కక్షా లేదు. చర్చలు జరుగుతున్నాయి. పోయిన 10వ తేదీన మా విద్యాశాఖ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్ సొసైటీ వైస్ ప్రెసిడెంటుతో చర్చలు జరిపారు. సమస్యను సానుభూతితో పరిష్కారం చేస్తాం. ఎంతవరకూ వీలుంటుందో చూస్తాం. సానుభూతితో పరిశీలించి వీలయినంత వరకూ చేస్తాం. I will not go back.

మిస్టర్ ఛైర్మన్:– సభ పది నిమిషాల పాటు టీ కోసం వాయిదా వేస్తున్నాను.

(సభ ఉదయం 11–38 గం॥లకు వాయిదా పడినది)

సభ తిరిగి ఉదయం 11–50 గంటలకు సమావేశమైనది.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు).

## 1993–94 సంవత్సరానికి బడ్జెట్‌పై సాధారణ చర్చ.

మిస్టర్ స్పీకర్:– నౌ బడ్జెట్, నర్సిరెడ్డిగారూ. అరగంటలో ముగించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:– 1993–94 సంవత్సరానికి ఈ బడ్జెట్‌ను గౌరవనీయ ఆర్థిక శాఖామాత్యులు రోశయ్యగారు ఈ హౌస్‌లో ప్రవేశపెట్టిన సంగతి మనకు తెలుసు. దీనిని ఈ హౌస్ బాగా పరిగణనలోకి తీసుకుని, ఆలోచించి యిందులో ఏమేమి లోపాలున్నా వాటిని చర్చించి మంజూరు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ సందర్భంలో బడ్జెటును గురించి నా అభిప్రాయం మనవిచేస్తాను. మొట్టమొదట రోశయ్యగారికి విజయ వంతంగా అభినందనలు తెలియజేస్తున్నాను. అంటే బడ్జెటు బాగా వుందని కాదు నా అభినందనలు. చాలామంచి బడ్జెటు ప్రవేశపెట్టారని కాదు నా ఉద్దేశం. కాంగ్రెసువారు అధికారంలోకి వచ్చాక 3 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తర్వాత 4వ సారి ఈ బడ్జెటును అందించారు. ఏ ఒక్క సంవత్సరం కూడా సమయానికి బడ్జెటు అందించలేదు. ఓట్ ఆన్ అకౌంటు అని చెప్పి సాంప్రదాయంగా ఈ సభ బడ్జెటు ఆమోదించాలని కాబట్టి పబ్బం గడుపుకునేలా బడ్జెటును ప్రవేశపెట్టడం పొరబాటు. గతంలో చేసిన తప్పులు అర్థం చేసుకుని ఈసారి ప్రభుత్వం వారు పొరబాటు చేశామని భావించి యిప్పుడైనా సక్రమంగా నడిపించుకుందామని ముందుగానే సభ్యులకు తెలియపరుస్తామని కనీసం 3 సంవత్సరాల తరువాత ఒక్కసారైనా బడ్జెటును సక్రమంగా అందించాలని వారనుకున్నందుకు ఈ ప్రభుత్వానికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. పోతే బడ్జెటు ఏ విధంగా ఉంది?

ఈసారి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లోటు గురించి ఆలోచించినట్లయితే 278.3 కోట్లు. వెనుకకు వెళ్లి తిరిగి చూస్తే 10 సంవత్సరాలలో యింత పెద్ద లోటుతో ఎప్పుడూ బడ్జెటు లేదు. రోశయ్యగారు ఆర్థిక విషయాలలో చాలా ఆరితేరినవారు, అనుభవజ్ఞులు. పైగా వైశ్యులు. 10 సంవత్సరాలలో ఎన్నడూలేని లోటును ఈసారి ప్రవేశపెట్టారు. ఎందుకో సమాధానం చెప్పలేదు ఈ లోటును పూడ్చే విధానం కూడా ప్రత్యేకంగా ఎక్కడా చెప్పలేదు. పన్నులు వేయం అని చెప్పారు.

శ్రీ కె. సాయిరెడ్డి:– అధ్యక్షా, 180 మందిలో అధికార పార్టీవారు కనీసం 18 మంది కూడా సభలో లేరు. ఎందుకు సార్? 30 మంది మంత్రులలో కనీసం 10 మంది లేరు.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, దీనిని బట్టి చూస్తే కూడా అర్థం అవుతుంది, క్యాబినేట్ మంత్రులు ఎంత శ్రద్ధ తీసుకున్నారో ఈ బడ్జెటు రూపొందించడానికి. వాళ్లు లేరు. వాస్తవంగా బడ్జెటు రూపొందించడంలో, అంచనాలు తేల్చి చెప్పడంలో కనీసం అందరూ వుంటే సభలో వారి అభిప్రాయాలను విని లోటుపాట్లు, పొరబాట్లు ఎక్కడ ఉన్నాయో

చూసుకుని సరిదిద్దుకునే అవకాశం వుండేది· వారికి ఆసక్తి లేదని వారు లేకపోవడంతో అర్థమవుతోంది· పాపం సాయిరెడ్డిగారు బాధపడుతున్నారు ఇండిపెండెంటుగా వున్నప్పటికీ కాంగ్రెస్ వారిపట్ల మా సోదరులు చెడిపోతున్నారని వారికి బాధవుంది· విచారకరంగా వుంది·

శ్రీ కె· సాయిరెడ్డి:– ప్రతిపక్షనాయకులు కూడా లేరు సార్·

శ్రీ సి· నర్సిరెడ్డి:– ప్రతిపక్షనాయకులు అంతా చీఫ్ మినిస్టరుగారి వద్ద వున్నారు· వారంతా నన్ను ఆదేశించారు వెళ్లి మొదట్లో మాట్లాడమని·

Sri G. Venkat Reddy (Duggirala):- Sir, it is most unwarranted and unwanted. Let him apologise for what he has said about the Congress Members.చెడిపోతున్నారన్న మాటకి అర్థం ఏమిటండి? చెడిపోవడమనేది అన్‌పార్లమెంటరీ·

శ్రీ సి· నర్సిరెడ్డి:– సాయిరెడ్డిగారికి కాంగ్రెసువారితో సంబంధం లేకపోయినట్లైతే నేను పొరబాటన్నట్లు· సాయిరెడ్డిగారు కాంగ్రెసుతో ఎంతో సన్నిహితంగా ఉన్నారు·

ఇప్పుడు ఈ బడ్జెటును ప్రవేశపెడుతూ ఆర్థిక శాఖామంత్రి ఏ పన్నులూ వేయం అని చెప్పారు· ఇప్పుడే కాదు, గతంలో కూడ యిదే విధంగా చెప్పారు బడ్జెటు ప్రవేశపెట్టినపుడు, ఏ భారం కూడా ప్రజలమీద మోపమని ఉపన్యాసాలలో చెప్పిన సందర్భాలున్నాయి· చెప్పి కూడా ఆర్టీసీ, విద్యుచ్ఛక్తి ఛార్జీలు పెంచారు· సామాన్య ప్రజానీకం మీద భారం వేశారు· అది మరువలేము·

శ్రీ కె· రోశయ్య:– నర్సిరెడ్డిగారూ బహుశా నా బడ్జెటు స్పీచ్ విన్నట్లు లేదు· చదివినట్లు కూడా లేదు· నర్సిరెడ్డిగారు నా బడ్జెట్‌ను సంపూర్ణంగా అవగాహన చేసుకో
12·00 లేదనుకుంటాను· చివరి పేజీలో ఒకసారి పరిశీలించండి· పన్నుల రాబడి, తరువాత రాబడి
మ· తీరును పరిశీలించిన మీదట అవసరం అని భావించిన పక్షంలో, అదనంగా వనరులు తీసుకు వస్తామనే ప్రతిపాదన తీసుకువస్తామని చెప్పాను· దయచేసి ఈ పేజి వారు సరిగా చదవ లేరు అనిపిస్తోంది·

శ్రీ సి· నర్సిరెడ్డి:– రోశయ్యగారికి వాక్చాతుర్యం చాలా వుంది· మాటలు తిప్పి తిప్పి చెప్పడంలో అంతకుమించిన వారు కనిపించడం లేదు· ఇక్కడ పన్నులు వేయము అని ఒక మాట చెప్పి వారు చెప్పిన నిర్ణయాన్నే····

మిస్టర్ స్పీకర్:– శాసనసభలో ఇక్కడ చెప్పేది ఒక్కటి, చేసేది ఒకటి అన్నారు· అంతకు మించి ఏమీలేదు·

శ్రీ సి· నర్సిరెడ్డి:– రోశయ్యగారు పన్నులు వేయము అన్నమాట ఎక్కడా చెప్ప లేదు· వారు మరి గత సంవత్సరం కూడా చెప్పి, మరల ఇదేరకంగా చేయడం జరిగింది· ఆర్·టి·సి· రేట్లు పెంచి దానిభారం ప్రజలమీద వేశారు· ఇప్పుడు కూడా పెంచుతారని వినిస్తోంది· 10 సంవత్సరాలలో ఎప్పుడూ లేని లోటు ఈ బడ్జెట్‌లో పెట్టారు కాబట్టి ఈ భారం

తప్పదనే విషయాన్ని మనవిచేస్తున్నాను. ఇదే విషయం మనం ఒకసారి బడ్జెట్లో పెరిగిన అంకెలు పరిగణనలోకి తీసుకుంటే. రెవిన్యూ ఎక్స్పెండిచర్లో చూస్తే 1993–94 లో మరి చాలా పద్దుల్లో అవకతవకలు ఉన్నాయి అందుకే రోశయ్యగారు వాటిని గురించి జవాబు చెబుతారని, వదలరనే భావంతో ప్రస్తావిస్తున్నాను ఇక్కడ హౌసింగ్ కాపిటల్ తీసుకుంటే 1992–93లో 16 కోట్ల రూపాయలు కేటాయించి ఉంటే, ఈ సంవత్సరం 1993–94లో 10 కోట్ల రూపాయలకు తగ్గించారు ఎందుకు తగ్గించాల్సి వచ్చింది? హౌసింగ్ సమస్య తీరిందా? సమస్య తీరిపోయిందనే భావంతో ఇలాంటి ఆలోచన చేశారా? తగ్గించవలసిన అవసరం ఏమిటి? దీనిని ప్రియారిటీ ఎందుకు లేదు? గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 6 కోట్ల రూపాయలు తగ్గించారు ఎందుకు అని అడుగుతున్నాను.

అదేవిధంగా అర్బన్ డెవలప్మెంటుకూ వస్తే గత సంవత్సరం 70 కోట్ల రూపాయలు రెవిన్యూ ఎక్స్పెండిచర్ క్రింద కేటాయించారు. మరి ఈ సంవత్సరం చూస్తే ఈ డబ్బు అర్బన్ డెవలప్మెంటుకు తగ్గించి 58 కోట్లు మాత్రమే దీంట్లో ఏర్పాటు చేశారు. ఎందుకు తగ్గుదల? అర్బన్ డెవలప్మెంట్ తీరిపోయిందా? పట్టణాలను అభివృద్ధి చేయవలసింది లేదా? మురుగుకాల్వలలో నీరు చూస్తున్నాను ఇప్పుడు అది కాలువలలో కాకుండా నేరుగా రోడ్లమీదే ప్రవహిస్తోంది రోడ్లలో గుంటలను చూస్తున్నాను. ప్రయాణం చేయడానికి అడ్డులేకుండా పోవాలంటె ఎన్నో ఆటంకాలు ఉన్నాయి ఏకరకాలుగా ఒక్క రోడ్డు కూడా సరిగా లేదు ప్లానింగ్ సరిగా లేదు అర్బన్ డెవలప్మెంట్ను ప్రభుత్వం సరిగా అవగాహన చేసుకోవడం లేదు ఇటువంటి దానికి ఈరోజు 70 కోట్ల రూపాయలు నుండి 58 కోట్ల రూపాయలకు తగ్గించడంలో ఉద్దేశ్యం ఏమిటని అడుగుతున్నాను

ఇకపోతే, లేబర్ అండ్ లేబర్ వెల్ఫేర్, కూలీలు, వారి సంక్షేమం గురించి ఈ మాట ఎప్పుడూ ఇందిరాగాంధీ ఉన్నకాలం నుండీ చెబుతూనే ఉంది మీ ప్రభుత్వం కూలీలు, అడుగున ఉన్నవాళ్లకు సహాయం చేసే ప్రభుత్వం మాది. వారికొరకే మా ప్రభుత్వం అన్నారు ఇక్కడచూస్తే లేబర్కు గత సంవత్సరంలో 60 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం దీనిని తగ్గించి 55 కోట్ల రూపాయలు చేశారు. ఎందుకు అని అడుగుతున్నాను. మీరు లేబర్ సంక్షేమం కోరుకోవడం లేదా? వాళ్ల బాగోగులు మీరు కోరుకోవడంలేదా? వ్యవసాయ కూలీలు బాగుపడడం మీకు ఇష్టం లేదా అని అడుగుతున్నాను ముఖ్యమైనటువంటి విషయం అగ్రికల్చర్ ఎలయిడ్ యాక్టివిటీస్. ఈ వ్యవసాయ రంగానికి వస్తే ఘోరంగా కనిపిస్తుంది. మన రోశయ్యగారు ఉపన్యాసం చెప్పారు. గత సంవత్సరం ఈ వ్యవసాయ రంగాన్ని చూస్తే గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఉత్పత్తి తక్కువ వచ్చింది. పంట తగ్గితే దానికి కారణం ఏమిటో చెప్పారుగానీ, పంటలు తగ్గినందువలన రైతులు దెబ్బతింటున్నారు. గిట్టుబాటు ధరలు లేవు. గిట్టుబాటు ధరలు లేకపోయినప్పటికీ పురుగుమందులు, విత్తనాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. వ్యవసాయరంగం దెబ్బతింటే, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుందనే విషయాన్ని ఆర్థికమంత్రి గమనించలేదా అని అడుగుతున్నాను అందుకనే ఈ ఫిగర్ గత సంవత్సరంది కోట్ చేస్తున్నాను. రెవిన్యూ ఎక్స్పెండిచర్ క్రింద 443 కోట్ల రూపాయలు గత సంవత్సరం కేటాయించగా, ఈ సంవత్సరం 427 కోట్లకు తగ్గించారు. దీనికి కారణం ఏమిటి? గత సంవత్సరం పంట తగ్గిందని చెబుతున్నారు. నష్టం కూడా వచ్చింది. రైతులు దెబ్బ తింటున్నారు. దీనిని ఆలోచించాల్సింది లేదా?

వ్యవసాయానికి కేటాయించిన డబ్బు 443 నుండి 427కు తగ్గించారు అనే విషయాన్ని ఈ సందర్భంలో ప్రస్తావిస్తున్నాను. అదేవిధంగా ట్రాన్స్‌పోర్టుకు 167 కోట్ల రూపాయలు గత సంవత్సరం కేటాయించి ఈ సంవత్సరం దానిని 155 కోట్ల రూపాయలకు తగ్గించారు. బస్‌ఛార్జీలు పెంచి ఆ భారం ప్రజల మీద మోపారు. ప్రభుత్వం మోయవలసిన పని లేదు. తగ్గించాలనే భావన కూడా ప్రభుత్వంలో కనిపించడం లేదు. తగ్గించాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ముఖ్యమయిన విషయం. రూరల్ డెవలప్‌మెంట్ గురించి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు లేవు. పాఠశాల భవనాలు లేవు. పట్టణాలతో పోల్చి చూస్తే గ్రామాలు ఎంతో వెనుకబడి ఉన్నాయి. ఇటువంటి వాటికి గత సంవత్సరం 708 కోట్ల రూపాయలు ఉంటే, ఈ సంవత్సరం 665 కోట్ల రూపాయలకు తగ్గింది. దాదాపు 45 కోట్ల రూపాయలు తగ్గించినట్లు ఇందులో కనిపిస్తుంది? ఎందుకు? గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి అవసరం లేదా? గ్రామాలను బాగుచేసే కోరిక మీకు లేదా? గ్రామీణ ప్రాంతాలలో ఉండే ప్రజానీకానికి సౌకర్యాలు కల్పించాలనే భావన ఈ ప్రభుత్వానికి లేదని ఈ విషయం చూస్తే తెలుస్తోంది.

ఇక సోషల్ సర్వీస్ క్యాపిటల్‌కు వస్తే గత సంవత్సరం 65.42 కోట్లు కేటాయించారు. అయితే దీనిగురించి ఈ సంవత్సరం కేవలం 50.90 కోట్లు కేటాయించారు. ఎక్కడ వుంది సాంఘిక సంక్షేమం. రూరల్ డెవలప్‌మెంట్ లేదు. సాంఘిక సంక్షేమం లేదు. వ్యవసాయం లేదు. ఏ రంగాన్ని అభివృద్ధి చేస్తారో, ఏ రంగానికి అభివృద్ధి కార్యక్రమాలు కల్పిస్తారో చెప్పవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈ సందర్భంలో ఒక విషయంలో ప్రభుత్వాన్ని అభినందించక తప్పదు. మైనర్ ఇరిగేషన్‌కు 72.2 కోట్ల రూపాయలు ఈ క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ క్రింద కేటాయించి, గతంలో ఎన్నడూలేనంత డబ్బు కేటాయించారు. ఈ సందర్భంలో తప్పకుండా ప్రభుత్వాన్ని అభినందించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఇకపోతే క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్

12.10 రెవిన్యూ రాబడి తీసుకుంటే 7689 కోట్ల రూపాయలు ఉంది. రెవిన్యూ రాబడి రు. 7,689

మ. కోట్లు. ఈ రెవిన్యూ క్రింద క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కేవలం రు. 7,773 కోట్లు మాత్రమే దీనికి కేటాయించారు. పోతే, రు. 6,916 కోట్లు రోజువారి ఖర్చుకు, ఎప్పుడూ జరిగే ఖర్చుకు, జీతభత్యాలు, ఇతరత్రా ఖర్చులకు ఖర్చుపెట్టడమే కాని, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు కనపడడం లేదు. మీరు ఉత్పత్తి లేని కార్యక్రమాలకు కేటాయిస్తున్నట్లుగా ఉంది ఈ బడ్జెట్‌లో. ఇది రాష్ట్ర అభివృద్ధి కోరి కాని, ఉన్నతిని కోరి కాని, మీరు రూపొందించిన బడ్జెట్ కానే కాదని ఈ సందర్భంలో నేను మీద్వారా ప్రభుత్వానికి మనవిచేయ దలచాను.

ఇంక ప్లాన్ రిసోర్సెస్‌నుమనం చూసినట్లయితే, ఈరోజు మనం మొత్తం ప్లాన్‌కు చేపట్టింది రు. 2,075 కోట్లు. అందులో కేంద్రంద్వారా వచ్చే డబ్బు రు. 1063 కోట్లు. కాని మనరాష్ట్రంలో మనం రూపొందించుకున్న రిసోర్సెస్ ఏమిటని అడిగితే, రు. 787 కోట్లు మరి ప్లాన్ లోటు, రు. 225 కోట్లు. ఈ లోటు ఎక్కడ నుంచి తీసుకొస్తారు? మీరు గత సంవత్సరంతో పోల్చుకుని చూసినట్లయితే, గత సంవత్సరం ఈ రాష్ట్ర వనరులు రు.980 కోట్లు అయితే, ఈ సంవత్సరం రు. 787 కోట్లకు తగ్గింది. ఎందుకు

తగ్గింది? గత సంవత్సరం ఉండే వనరులు కూడా ఈ సంవత్సరం మీరు సమకూర్చుకోలేక పోయినారంటే, ఇది అభివృద్ధి నిరోధకానికి ఎలా తోడ్పడుతోందో ఈ సందర్భంలో ఆలోచించవలసిన అవసరం ఉందని మీకు మనవిచేస్తున్నాను.

(బెల్)

కొద్దిగా చెప్పనివ్వండి. నేను ఫిగర్స్ చెబుతున్నాను అధ్యక్షా, అసలు విషయాలు చెప్పడం లేదు. అసలు మీరు వినడం లేదు, దయచేసి వినండి. మీ ఆదేశాన్ని శిరసావహించక తప్పదు. అయినా కొంచం కనికరించాలి అని కోరుతున్నాను.

ఈ రుణ భారాన్ని మనం చూసినట్లయితే, 1989-90 సంవత్సరంలో అంటే తెలుగు దేశం ప్రభుత్వంవారు పరిపాలనలో ఆఖరు సంవత్సరంలో ఉండే అప్పులను మనం తీసు కున్నట్లయితే, అది 5,273 కోట్ల రూ.లు. అయితే ఆనాడు రోశయ్యగారు వ్హైట్ పేపర్ తీసి, తెలుగుదేశం ప్రభుత్వం వారు ఈ రాష్ట్రప్రభుత్వాన్ని దివాళా తీస్తున్నారు, మేము వచ్చి బాగుచేస్తామని అన్నారు కాని, ఈరోజు 3 సంవత్సరాలు దాటిన తరువాత పరిస్థితులు చూస్తే, రుణభారం ఈ రాష్ట్రంపైన ఎంత వచ్చిందో ఆలోచించాలి. అది రు.9,300 కోట్లకు పెరిగింది. రు. 5,273 కోట్లకు బదులుగా రు. 9,300 కోట్లకు పెరిగింది. అంటే దాదాపు ఒకటికి రెండు రెట్లు అయింది. అంటే, ఈరోజు ఈ రాష్ట్రం దివాళా తీస్తోందా? లేక అభివృద్ధి చెందుతోందా అనే విషయాన్ని మనం పరిగణనలోకి తీసుకుంటే అర్థమవుతుంది. రుణభారం పెరుగుతున్న కొద్దీ మన వనరులు కోల్పోతున్నాము. మన సంపాదన కోల్పోతున్నాము. మనం ఆర్థికంగా బలపడడంలేదనే విషయం ఈ సందర్భంలో మనకు అర్థమవుతుంది.

అంతేకాకుండా, ఈ సందర్భంగా నేను మనవి చేసేదేమంటే, మొత్తం మనరాష్ట్రం బడ్జెట్ కంటే రుణభారం ఎక్కువగా ఉంది. మరి ఏ విధంగా దీనిని తీర్చాలి? ఏవిధంగా తీర్చుతారు? ఈ తీర్చడానికి మన రెవిన్యూ అంతా ఇచ్చినా కూడా సరిపోదనే మాట ఈ సందర్భంలో గమనించాల్సిన అవసరం ఉంది. బడ్జెట్ ఈ విధంగా ఉంది. బడ్జెట్‌లో మీరు రూపొందించిన అంకెలు ఏవిధంగానూ మన అభివృద్ధికి తోడ్పడేందుకు వీలుగా లేవు. ఈ అభివృద్ధిని అందుకునే అవకాశం లేనే లేదు.

ఇక విద్యారంగంలో అనేక ఖాళీలు ఉన్నాయి. గ్రామస్థాయిలో పనిచేసే పాఠశాలలు చూస్తే, అక్కడ ఉండే ఉపాధ్యాయులు అసలు పాఠశాలలకు రావడం లేదు. ఉన్నవాళ్ళు అసలు రాకపోతే, లేనిచోట్ల ఖాళీలు ఉండి, అసలు పాఠశాలలు ఓపెన్ కావడం లేదు. చదువు చెప్పడం లేదు. అంతేకాకుండా, పాఠశాలలకు ఈ రోజు టి.వి.లు ఇచ్చారు. కనీసం టి.వి.ల ద్వారా విద్యార్థులకు టి.వి.ల ద్వారా బోధించాలనే ఉద్దేశ్యంతో, గ్రామస్థాయిలో టి.వి.లు ఇచ్చారు. నేను ఈ మధ్యనే నా నియోజకవర్గంలోని పాఠశాలలకు వెళ్ళి ఆ టి.వి.లను గురించి ఉపాధ్యాయులను అడిగితే, ఏ పాఠశాలలో కూడా ఒక్క టి.వి. పని చేయడం లేదు. ఒక వి.సి.ఆర్. కూడ పనిచేయడం లేదు.. ఎవరూ దానివల్ల లాభపడడం లేదు. ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నా కూడా ఎవరూ పట్టించుకునే నాథుడే లేడు. ఎవరూ కూడా అక్కడ పర్యవేక్షించి, అక్కడ జరిగే అన్యాయాన్ని తీర్చడానికి సహకరించడం లేదు.

ఇక పి.హెచ్.సి.లు తీసుకుంటే, డాక్టర్లు లేరు, చాలా ఖాళీలు ఉన్నాయి. మందులు లేవు, ఎలాంటి సౌకర్యాలు లేవు. రూరల్ ఏరియాలలో రోగులు ఎంతో బాధపడుతున్నారు. వారిని పలుకరించే నాధుడే లేడు. ఉస్మానియా ఆసుపత్రిని తీసుకుని చూసినట్లయితే, దాని గతి ఎవరూ పట్టించుకునేవారే లేరు. గతంలో ఇచ్చిన బెడ్ స్ట్రెంగ్త్‌కు సరిపడా డబ్బు ప్రభుత్వం కేటాయించడం లేదు. ఎప్పుడో కేటాయించిన డబ్బు రు.500/- ప్రతి మంచానికి ఇస్తున్నారు. ఈరోజు ఆ మంచాల గతి చూసినట్లయితే, దానికి బెడ్ షీట్లు కానీ, రగ్గులు గానీ, పరుపులు కానీ, ఏవీ సరిగా లేవు. ఇక శానిటరీ కండిషన్స్ చూస్తే చాలా నరకంగా ఉంది. అది బీదలకు ఉపయోగపడే ఆసుపత్రి. ఈరోజు అది ఎవరికి కూడా పనికిరాకుండా పోతోందని ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను.

తెలంగాణా ప్రాంతాన్ని గురించి నేను ఎప్పుడూ ఈ సభలో చెబుతూనే ఉన్నాను. అయ్యా తమరు ఈ వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి, వాటిని అభివృద్ధిపరిచే ప్రయత్నం చేయాలి. ఈ ప్రాంతాలలో ఉండే ప్రజానీకాన్ని ఇతర ప్రాంతాలలో ఉండే వారితో సమానంగా అభివృద్ధి పరిచే ప్రయత్నానికి మీరు పాటుపడాలి అని, ఎన్నోసార్లు ఈ సభలో నేను కోరడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లా ఎప్పుడూ వర్షాలు లేకుండా, కరువు కాటకాలకు గురయ్యే వెనుకబడిన ప్రాంతం. ఆ ప్రాంతంలో ఉండే రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ ప్రాజెక్టు క్రింద దాదాపు 85 వేల ఎకరాలు సాగు క్రిందకు తీసుకురావలసి ఉంటే, ఈనాటికి కనీసం 50 వేల ఎకరాలు కూడా సాగు క్రిందకు తీసుకురాలేదు. ఆ ప్రాజక్టు యొక్క రిపేర్లకు గాని, మెయింటినెన్సుకు గాని కేటాయించిన డబ్బు కేవలం రు.10 లక్షలు. చాలా తక్కువ మోతాదులో కేటాయించారు. దేనికి కూడా ఇది సరిపోదు. అక్కడ ఉండే ఉద్యోగులు జీతభత్యాలకు మాత్రమే సరిపోతుంది. ఇతరత్రా దేనికీ సరిపోదు. భీమా ప్రాజక్టు గురించి మేము ఎపుడూ చెబుతూ వస్తున్నాము. దానికి కూడా కేవలం రు. 10 లక్షలు కేటాయించడంలో ఎలాంటి అర్థం లేదనే విషయాన్ని ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను. ఇకపోతే ఇర్రిగేషన్ స్కీములకువస్తే, ఈ సంవత్సరం మైనర్ ఇరిగేషన్ స్కీములల్లో ఎక్కడెక్కడ ఏ ఏ స్కీములు తీసుకుంటారో బడ్జెట్‌లో చెప్పినారు.. ఆ వివరాలు మీ దృష్టికి తీసుకువస్తున్నాను. నెల్లూరులో 85, అనంతపురంలో 84, కర్నూలులో 91, చిత్తూరులో 85, తెలంగాణాలో మహబూబ్‌నగర్‌కు 65 మాత్రమే తీసుకున్నారు. అది చాలా తక్కువ. అది వేటికి లెక్కకు రాకుండా పోతున్నాయనే విషయం మనవి చేస్తున్నాను.

అదేవిధంగా వెటర్నరీ హాస్పిటల్సు విషయంలో మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో 3,33,00,000 కేటిల్ పాపులేషన్ ఉంటే, ఒక్క తెలంగాణాలోనే కోటిన్నర ఉంది. వెటర్నరీ ఆసుపత్రులను మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో లెక్క తీసుకుంటే, ఇతర ప్రాంతాలలో 262 ఉంటే, తెలంగాణాలో కేవలం 91 మాత్రమే ఉన్నాయని మనవిచేస్తున్నాను.

తెలంగాణాలో ఈ క్రింద తెలిపిన కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు మార్చారు. ప్రభుత్వ అనుమతి లేకుండా, ఆఫీసర్ల ఇష్టానుసారంగా.

**డిపార్టుమెంట్ : ఫారెస్టు డిపార్టుమెంట్.**

| తెలంగాణాలో ఉండే కార్యాలయం | మార్చబడిన ప్రదేశం |
|---|---|
| ఎ.సి.ఎఫ్, విజిలెన్సు, హైదరాబాదు. | ఎసి.ఎఫ్., రాయూర్, కడప జిల్లా. |
| ఎసి.ఎఫ్., వైర్‌లెస్, వరంగల్లు. | ఎసి.ఎఫ్., మదనపల్లి, చిత్తూరు జిల్లా. |

ఎ.సి.ఎఫ్., ఖమ్మం (జిల్లా)    ఎ.పి.ఎఫ్., విజయవాడ.
ఎ.సి.ఎఫ్., స్టాటిస్టిక్స్ సెల్, హైదరాబాదు    తిరుపతి.
లాగింగ్ డివిజన్, నిజామాబాద్    తిరుపతి (మార్చబడిన ప్రదేశం)

ఈ ప్రాంతాలలో ఇంకా ఏదైనా కార్యాలయాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంటే ఇతర ప్రాంతాలకు మార్చడం ఈ ప్రాంతానికి అన్యాయం చేస్తున్నారనే విషయం ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. వెనుకబడిన ప్రాంతాలను గమనించి గుర్తించి, ఆ ప్రాంతాలను అభివృద్ధి చెందిన ఇతర ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేయడానికి ఒక ప్రత్యేకమైన పథకం రూపొందించవలసిన అవసరం ఎంతైనా ఉంది. దాంట్లో ప్రభుత్వం ఎంతైనా విఫలం అయిందనే విషయాన్ని తమద్వారా నేను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ, నాకు న్యాయం చేయాలని తమకు మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– 10 నిముషాలు అడిగి, 25 నిముషాలు తీసుకొని కూడా న్యాయం లేదని అంటారా?

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, గౌరవనీయులు, పూజ్యులు రోశయ్యగారు 1993–94 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు నా పూర్తి మద్దతును తెలియచేస్తూ, కొన్ని విషయాలు మీద్వారా నేను ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. గత శాసనసభలో బడ్జెట్‌లో నేను చెప్పాను మనం ఏదైతే బడ్జెట్‌ను ఇక్కడ ఆమోదిస్తున్నామో, అది తు.చ. తప్పకుండా అమలు చేయకుండా ఉంటే అది శాసనసభ ప్రివిలేజెస్‌కు భంగమని చెప్పాను. మీద్వారా రోశయ్యగారికి ఒక ఉదాహరణ తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్ 22–8–91న నోంపేట తాలూకా హాస్పిటల్‌ను 30 పడుకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ, దానికి స్టాఫ్‌కు, ఎక్విప్‌మెంట్ కొనడానికి, మందుల కొనుగోలు చేయడానికి ఒక జి.ఓ. ఇచ్చినారు. అది ఇంతవరకు ఇంప్లిమెంట్ చేయబడలేదు అంటే, నేను మనవి చేసేదేమంటే, ప్రజలకు ఆశలు పెడు తున్నాము. అసెంబ్లీలో ఆమోదించినవి అన్నీ జరుగుతాయని ప్రజలు అనుకుంటారు. కాని ప్రాక్టికల్‌గా ఫీల్డు లెవెల్‌లో ఏమీ అమలు జరగడం లేదు. కాబట్టి నేను మనవిచేసేది, మనం 100 కార్యక్రమాలు చేసుకుంటామని చెప్పి, 80 కార్యక్రమాలు చేసే బదులు, 80 కార్య క్రమాలు పెట్టి అవి చేసుకుంటే మంచిదని చెప్పి మీద్వారా ప్రభుత్వానికి నేను తెలియ జేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాకు వంశధార ప్రాజక్టు రెండోదశ గురించి గత 40 సంవత్సరాల నుంచి పోరాటాలు జరుగుతున్నాయి. గత ముఖ్యమంత్రిగారు ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రదించి ఒక ఒప్పందానికి వచ్చారు. కేంద్రప్రభుత్వంలో ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్సు, ఫారెస్టు క్లియరెన్సు కూడా దరిదాపులో పూర్తి అవుతున్నాయి. నేను మనవి చేస్తున్నాను. అవి అన్నీ పూర్తి అయితే తప్ప, వంశధార రెండోదశకు మేము నిధులు కేటాయించమని చెప్పి నేను ప్రశ్నిస్తున్నాను. ఈరోజు తెలుగుగంగకు కొన్ని వందల లక్షల 12.20 రూపాయలు ఏవిధంగా కేటాయించారు, మీకు అన్ని క్లియరెన్స్‌లు వచ్చాయా అని రాష్ట్ర మ. ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈరోజు 100కోట్ల రూపాయలు కేటాయించినా సరే వంశధార రెండవదశ క్రింద ఆంధ్రప్రదేశ్ భూభాగంలో మనము కార్యక్రమాలు, పనులు చేయడానికి తగిన సామర్థ్యం ఉంది. మనము అన్ని క్లియరెన్స్‌లు వస్తేనే, వంశధార రెండవ దశకు డబ్బులు కేటాయిస్తాము అన్న ప్రభుత్వం తెలుగుగంగ ప్రాజెక్టుకి ఏ

క్లియరెన్స్ లేకుండా ఏ విధంగా నిధులు కేటాయిస్తున్నారని ప్రశ్నిస్తున్నాను. కాబట్టి ఎప్పటినుంచో చిరకాల సమస్యగా ఉన్న వంశధార రెండవ దశ క్రింద మీరు నిధులు కేటాయించాలి అని మీద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ముఖ్యంగా ఇరిగేషన్ రంగానికి ఎక్కువ డబ్బు కేటాయిస్తున్నందుకు సంతోషిస్తున్నాను. కానీ అందులో 65 శాతం జీతభత్యాలకే సరిపోతుంది. ఉదాహరణకు వంశధార మొదటి దశకు రెండున్నరకోట్ల రూపాయలు కేటాయించారు. మీరు కేటాయించిన రెండున్నర కోట్ల రూపాయలలో దాదాపు కోటి 75 లక్షలు మెయిన్‌టెనెన్స్‌కి పోతుంది. 75 లక్షలు మాత్రమే దానికి ఖర్చుపెడుతున్నారు. అంటే దాదాపు రు. 75 లక్షలు ఖర్చుపెట్టడానికి కోటి 75 లక్షలు ఉద్యోగులకు ఇలా అయితే మనము ప్రగతి ఏవిధంగా సాధించగలము? అపోజిషన్ లీడర్‌కి మనవి చేసేదేమంటే, ఇంతకు ముందు చెన్నారెడ్డిగారు ఉన్నప్పుడు సమావేశం పెట్టారు. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. దానికి అందరూ సమర్థించాలి. ఈ రోజు ప్రతీ ప్రాజెక్ట్‌లో కొన్నివేల మందికి పనిపాటలు లేకుండానే ప్రభుత్వం జీతభత్యాలు ఇస్తోంది. దానిమీద ఉమ్మడిగా ప్రభుత్వానికి మనము సహకరించాలి. దీనిపై కఠినచర్యలు నిర్ణయాలు తీసుకోక పోతే ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కి ఎన్ని కోట్ల రూపాయలు కేటాయించినాసరే, ప్రగతి సాధించలేమని నా అభిప్రాయము. ఈరోజు మనము ఇక్కడ ఒక్కటి మాట్లాడి రేపు అక్కడి సెక్షన్స్ ఎత్తివేసిన తరువాత మళ్ళా మంత్రుల దగ్గరకు వెళ్లి రిప్రజెంటేషన్స్ ఇచ్చినట్లయితే అది భావ్యం కాదు అని చెబుతున్నాను. క్లియరెన్స్ ఇవ్వాలి. ఈరోజు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కి 532 కోట్లు కేటాయించినా సరే, 320 కోట్లు జీతభత్యాలకు పోతోంది. అది మనము ఎరాడికేట్ చేయనంతవరకూ ఈ రాష్ట్రంలో ప్రగతి సాధించలేమని మరొక్కసారి మనవి చేస్తున్నాను. 1972 సంవత్సరం నుంచి నేటివరకూ ఉత్తరాంధ్రలో మూడు జిల్లాలలో సుమారు ఏడు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులకు శంఖుస్థాపన చేశారు. 20 సంవత్సరాలు పూర్తి అయినా కానీ ఇంతవరకూ మనము ఒక్క ప్రాజెక్ట్ పూర్తిచేసి ఒక్క ఎకరానికి నీరు ఇవ్వలేకపోయాము. అంటే దానికి కారణం ఏమిటి? 20 సంవత్సరాల్లో ఒక్క మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తిచేయడానికి ఇన్ని ప్రభుత్వాలు మారినా కూడా ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వకపోవడానికి లోపం ఎక్కడ ఉంది? మేము చెప్పినా సరే, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. ఉత్తరాంధ్రలో 7 ప్రాజెక్టులకు ఏడింటికీ 3 కోట్ల రూపాయల చొప్పున ఖర్చుపెట్టే బదులు 4 ప్రాజెక్టులు పూర్తి చేయండి. మీరు ఇచ్చిన డబ్బులు 4 ప్రాజెక్టులకు కేటాయించి పూర్తి తద్వారా రైతాంగానికి నీరు ఇప్పించండి. 20 సంవత్సరాలు ప్రాజెక్టులకు డబ్బులు కేటాయిస్తున్నప్పటికీ ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వలేకపోతున్నారు అంటే ఈ డబ్బు వృధా అవుతుందా లేదా అనే విషయం మీద్వారా మనవి చేస్తున్నాను. మడ్డువలస ప్రాజెక్టుకి ఆ రోజు శంఖుస్థాపన చేసేప్పుడు 7కోట్లకు పూర్తవుతుందన్న ప్రాజెక్ట్ ఈ రోజుకి అంటే 20 సంవత్సరాలు అయినా సరే ఇంకా పూర్తి కాలేదు. ఇప్పుడు దానిమీద వ్యయం 40 కోట్ల రూపాయలకు పెరిగింది. ఇంకా రు. 30 కోట్లు కావలసి వస్తుంది. సంవత్సరానికి కోటి రూపాయలు ఇస్తున్నారు. ఇదేవిధంగా మన బడ్జెట్‌లో కేటాయిస్తే ఇంకో 30 సంవత్సరాలకు కూడా ఇది పూర్తి కాదు. ఇదేనా ప్రభుత్వ విధానం. ఇదేనా మన శాసనసభలో మనం బడ్జెట్‌లో పాస్ చేసుకుంది అని అడుగుతున్నాను. కాబట్టి కొన్ని కఠిన నిర్ణయాలు, కొన్ని విషయాలలో ప్రభుత్వం తీసుకొని రైతాంగానికి మేలు చేయాలని మనవిచేస్తున్నాను. ఈ సంవత్సరం మైనర్ ఇరిగేషన్ సంవత్సరంగా 100 కోట్ల రూపాయలు ఇచ్చారు. కానీ రు. 200 కోట్లు పెట్టాలి. నేను దానికి అభినందిస్తున్నాను.

దీనివలన సత్వరమయిన ఫలితాలు పొందవచ్చును. ఒక చెరువుకి ఒక లక్ష రూపాయలు పెట్టి గట్టిగా కార్యక్రమాలు చేస్తే, సుమారు 100 ఎకరాలకు మనము స్టెబిలైజ్ చేయవచ్చు. ఆ వంద ఎకరాలు అయినా సరే రైతాంగం బాగుపడతారు. కానీ రెండుకోట్ల రూపాయలు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుకి కేటాయిస్తే, కనీసం 10 సంవత్సరాలు రెండుకోట్లు కేటాయించినా ఒక్క ఎకరానికి నీరు రావడం లేదు? ఇటువంటివి ఒక లక్ష రూపాయలు ఒక చెరువుకి కేటాయిస్తే, 100 ఎకరాలకు సశ్యశ్యామలం చేసే అవకాశం ఉందని మనవిచేస్తున్నాను. ఈరోజు శాసనసభకు గౌరవం ఉండాలి. మనం పాస్ చేసిన బడ్జెట్‌కి గౌరవం ఉండాలి అంటే మాత్రం పెట్టిన ప్రతి ఒక్కటీ కూడా యుద్ధప్రాతిపదికగా కార్యక్రమాలు జరగాలి కానీ, ఈ రోజు బడ్జెట్‌లో ఆ విధంగా జరగడం లేదని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా బి.సి.ల విషయంలో సోషియో ఎకనామిక్ సర్వే జరిపి ఆంధ్ర ప్రదేశ్‌లో 52 శాతం వెనకబడిన తరగతులవారు ఉన్నారని ప్రభుత్వమే క్యాటగారికల్‌గా చెప్పింది. ఈ 52 శాతం జనాభాలో ఉన్న వెనకబడిన తరగతులవారికి బడ్జెట్‌లో ఏమి నిధులు కేటాయించారని మనవిచేస్తున్నాను. ఇంత కొద్దిగా ఇచ్చిన ఈ నిధుల ద్వారా వెనకబడిన తరగతుల సంక్షేమం ఏ విధంగా పొందగలము అని మీద్వారా ప్రశ్నిస్తున్నాను వీరికి ఎప్పుడో ఆరువేల రూపాయలు మార్జిన్‌మనీ నిబంధన పెట్టారు. బి.సి.వారికి ఆదాయం ఆరువేల రూపాయలు ఉంటేనే వారు మార్జిన్ మనీకి ఎలిజబిలిటీ అని చెప్పి ఎప్పుడో 20 సంవత్సరాలకు పెట్టిన నిబంధన ఈ రోజుకు కూడా అదే పెడితే ఈ రోజు బి.సి.లకు ఏ విధంగా న్యాయం చేస్తారనే మనవిచేస్తున్నాను. అలాగే బి.సి.లకు రు. 12 వేల ఆదాయం ఈ రోజు హరిజనులకు, గిరిజనులకు ఉన్న విధానంవల్ల సెంట్రల్ గవర్నమెంట్ రు.24వేల ఆదాయాన్ని పెంచితే, వెనకబడిన తరగతులవారికి వారి అభివృద్ధికి రు. 12 వేల ఆదాయం ఉంటే, వారికి కూడా రు. 24 వేలు సంవత్సరానికి పెంచాలి. రూపాయలు 12 వేల ఆదాయం ఉంటే, వారికి కూడా రు. 24 వేలు సంవత్సరానికి పెంచాలి. రూపాయలు 12 వేల ఆదాయం ఉంటే కనీసం కూలీకి వెళితేనే వారికి సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆదాయం వస్తుంది. ఇటువంటి పరిస్థితిలో ముఖ్యంగా ఏ రాష్ట్రప్రభుత్వమయినా సరే, అధికారంలోకి రావాలంటే వెనకబడిన తరగతులవారి జనాభా బట్టి, కాబట్టి బడ్జెట్ వారికి జనాభా ప్రాతిపదికగా నిధులు కేటాయించాలి. వారి సంక్షేమం చూడాలి. వారిలో కూడా అభాగ్యులూ, నిర్భాగ్యులూ ఉన్నారు. నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే, బి.సి.వారి సంక్షేమం చూడండి. వారి సంక్షేమం అంటే, చేనేత, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి వీరంతా వెనకబడిన తరగతుల క్రిందకు వస్తారు. కాబట్టి వారికి తగిన న్యాయమయిన విధానాలతో బడ్జెట్ నిధులు వారు కూడా పాలుపంచుకోడానికి కార్యక్రమాలు చేయాలనే మనవి చేస్తున్నాను. ఇంతకుముందు అనేకసార్లు ప్రశ్నల రూపంలో తెలియజేసాను వరల్డ్ బ్యాంక్ దాని గురించి. ఈరోజు వరల్డ్ బ్యాంక్‌లో పంచాయతీరాజ్ సెక్టార్‌లో కొన్ని వందల రోడ్లు వేస్తున్నారు. కానీ ఈ రోజు బి.టి.లు వేయడం లేదు. ఇన్ని కోట్లు ఖర్చుపెట్టి మీరు రోడ్లు వేసి అవి తారురోడ్లకు మార్చకపోతే ఆరుమాసాలలో రోడ్లు చెడిపోతాయి. ఇంతకుముందున్న రోడ్లు బాగున్నాయి. ఈరోజు ఇన్ని కోట్లు పెట్టి వేసినా సరే నిరుపయోగం అని చెప్పి ప్రజలు తిట్టుకునే పరిస్థితి వస్తుంది. కాబట్టి, మీరు చేసిన కార్యక్రమాలన్నీ బి.టి. చేయండి. బి.టి. చేయకపోతే వందకోట్ల రూపాయలు నిష్ప్రయోజనం అవుతాయి. కాబట్టి తప్పకుండా వరల్డ్‌బ్యాంక్ ప్రాజెక్టు క్రింద ఎన్నిరోడ్లు ఈ రాష్ట్రంలో చేపడుతున్నారు. దానికి కావలసిన నిధులు సరిపోకపోతే నిధులు కేటాయించి

అన్నీ తారురోడ్లుగా మార్చే ప్రయత్నం చేసినప్పుడే ఆ ప్రాజెక్ట్‌కి ఒక కీర్తి ప్రతిష్ట లేకపోతే రోడ్లు చెడిపోయే పరిస్థితి వస్తుందని మనవిచేస్తున్నాను. ఈ రోజు కరువు ప్రాంతాలయి నటువంటి కరీంనగర్, వరంగల్, నల్గొండ జిల్లాలలో ప్రకటించిన శ్రీరాంసాగర్ ఫ్లడ్ కెనాల్ బడ్జెట్‌లో చూపలేదు. అందరికీ తెలుసు. తెలంగాణా ప్రాంతంలో కొన్ని ముఖ్య మయిన ప్రాంతాలలో, రాయలసీమలో ఉండే ప్రాంతాలకు ఎక్కువ నిధులు కేటాయించ వలసిన అవసరం ఉంది. ఈరోజు రాష్ట్రం మొత్తం సశ్యశ్యామలంగా, ఏ ప్రాంతమూ నష్టపోకుండా కార్యక్రమాలు చూపవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. ముఖ్యంగా ఇరిగేషన్‌కే నేను ప్రాధాన్యత ఇస్తున్నాను. ఈరోజు ఇరిగేషన్‌లో కేటాయించిన దానిలో 70 శాతం జీతభత్యాలకు పోతోంది. అభివృద్ధి శూన్యం. దీనిపై కఠినమయిన నిర్ణయాలు తీసుకోకుండా వ్యవసాయరంగంలో, ఈ సేద్యపు నీటి రంగంలో ఫలితాలు సాధించాలంటే ఎవరు అధికారంలో వున్నా సాధించలేరు, సాధించలేరు అని నా నమ్మకం. ఎక్సెస్ స్టాఫ్ ఎక్కడ ఉన్నా నిర్దాక్షిణ్యంగా వేరే ప్రాంతాలలో వారిని పెట్టండి. అక్కడ డబ్బులు కేటాయించి కార్యక్రమాలు చేయండి. నేను ప్రతిపక్ష నాయకులకు మనవిచేసేదేమంటే, ముఖ్యమంత్రుల సమావేశాలు పెట్టేప్పుడు మంచి నిర్ణయాలు చేస్తున్నారు. ఆ డివిజన్ మళ్లీ ఎత్తివేసినప్పుడు మళ్లీ రిప్రజెంటేషన్ పట్టుకెళ్లి వాళ్లు అక్కడే ఉండాలంటున్నారు. అంటే కాన్‌ఫ్లిక్టింగ్ స్టేట్‌మెంట్స్ వస్తున్నాయి. అందరూ సహకరించి సేద్యపునీటి రంగానికి కేటాయించిన డబ్బును ఈ రాష్ట్ర ప్రయోజనానాకి వినియోగించడానికి మనందరం కలసి కట్టుగా కృషిచేయాలని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. రోశయ్యగారు చెప్పినట్లు మెడికల్‌వారు ఇచ్చిన జీ.వో. ఇంతవరకూ ఇంప్లిమెంట్ కాలేదు. ఇటువంటివి ప్రభుత్వం ఇచ్చిన జీ.వో. ఇంతవరకూ ఇంప్లిమెంట్ కాలేదు. ఇటువంటివి ప్రభుత్వం ఇచ్చిన జీ.వో.లు చాలా ఉన్నాయి. అంటే మనం ప్లాన్ చేసిన బడ్జెట్‌కి మనం ఆమోదం తెల్పినప్పటికీ కార్యక్రమాలు జరగలేదంటే, ఈ లోపాలన్నీ కూడా భవిష్యత్తులో జరగకుండా కాపాడాలని మీద్వారా మనవిచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

12.30 మ. Sri S. Purushotham Reddy (Pulivendula):- Mr. Speaker Sir, I want to utilise this opportunity to bring to the notice of this August House three important issues relating to my Constituency, Pulivendula.

Sir, the first issue is drought situation and scarcity of drinking water. If there is any Constituency worst hit frequently by drought in Andhra Pradesh, I think, it is Pulivendula Constituency. The Government has facts and figures before them and so I request the Government to declare Pulivendula as drought hit area and help farmers to get the benefits of Crop Insurance and other benefits as a short term measure.

Our people are very grateful to our Government under the leadership of our Chief Minister, Sri K. Vijaya Bhaskara Reddy

for declaring 1993 as Minor Irrigation Year and for sanctioning execution of 43 check dams in my Constituency and for sanctioning 3 new bore wells for drinking water in each Mandal. We need atleast ten more borewells in each mandal for drinking water purpose in Pulivendula Constituency. I am sure the Government will help us to getover the drinking water problem.

Sir, the second issue I want to bring to your kind notice is Pulivendula Branch Canal and the need for the execution of the Chitravathi Balancing Reservoir on a war-footing. Pulivendula Branch Canal, a tributary of Tungabhadra High Level Canal, the longest irrigation canal in the world, gets its water from a reservoir 300 to 400Kms. away, i.e., T.B. Dam near Hospet. Pulivendula Branch Canal with very little water has been of very little use to the beneficiaries in ayacut area because sufficient water is not allowed into it or stolen before the water enters our area. So there is an urgent need for areservoir close to us, i.e., Chitravathi Balancing Reservoir. I request the Government to takeup execution of long delayed Chitravathi Balancing Reservoir on a war-footing allotting sufficient funds in the Budget this year to save our areas from drought on a permanent basis.

Sir, the third issue I want to bring to the notice of the Government is that there are only two P.H.Cs. fully developed in our Constituency, situated in rural and remote areas. These P.H.Cs. were serving the public very well before the Mandals and Mandals P.H.Cs. were established. But after the Mandal P.H.Cs. are established the staff including the Medical Officers have opted to serve in the Mandal P.H.Cs. which are situated in Mandal Headquarters with good transport facilities and better living conditions, but with poor Medical facilities in the P.H.Cs. The fully developed two P.H.Cs. in my Constituency are not having any medical officers and other staff for the last one or two years. They are almost closed, I should say. Leaving the rural and remote people without any proper medical and health services is a sad state of affairs and I am sure the same situation exists in other remote rural areas and tribal areas.

I am not against establishment of P.H.Cs. in Mandal Headquarters. What I want is that the P.H.Cs. established in remote areas should function well and on a priority basis. Health services at the Mandal Headquarters should take the second place because private medical services are available in Manal Headquarters.

In order to see that the rural P.H.Cs. are fully staffed and function well, it should either be insisted upon the Medical Officers and other personnel to serve in the rural P.H.Cs. on a compulsory basis or give special incentives for the staff in rural areas. Appointments of temporary medical officers on a contract basis may also be considered but the wages increased from Rs. 50/- to Rs. 100/- per day.

Mr. Speaker Sir, I request the Government to consider my please and help our people in my constituency. Thank you Sir, for giving me this opportunity.

శ్రీ పి. నర్సింహారెడ్డి (జహీరాబాద్):- అధ్యక్షా, ఈ రోజు సమావేశంలో ముఖ్యంగా శ్రీ విజయభాస్కరరెడ్డి, ముఖ్యమంత్రిగారిని అభినందించుచున్నాను. ఒక మంచి బడ్జెటును మన రోశయ్యగారు చాలా చాకచక్యంతో టాక్స్లు లేకుండా ఒక ఊరు షావుకారు తీరుగా సంతృప్తిపరుస్తూ మన శాసనసభను ఎటువంటి టాక్స్ వేయకుండా శాసన సభలో ప్రవేశపెట్టినందుకు అభినందిస్తున్నాను. అధ్యక్షా ముఖ్యమంత్రిగారు....

మిస్టర్ స్పీకర్.- షావుకారు అనగానే ఏద్వైతే మంచం ఎంత ఉంటే కాళ్ళు అంత చాపేందుకు షావుకారు సమర్థుడు అన్న భావనలో రెడ్డిగారు అన్నారు

శ్రీ పి. నర్సింహారెడ్డి:- ముఖ్యంగా చెరకు రైతుల తరఫున రాష్ట్రప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని అభినందిస్తున్నాను. ఈ సంవత్సరం చెరకు ధర ఎంత అధికంగా ఇచ్చారంటే రైతులు ఎప్పుడూ ఆశించే ధరకంటే ఎక్కువ. ఈ సందర్భంగా చక్కెరశాఖ మంత్రి శ్రీ జానీగారిని సెంట్రల్ గవర్నమెంటు వైపునుంచి ధర ఎన్నడూ ఈ రాష్ట్రంలో లేనంత ధర చెరకు పంటకు ఇచ్చారు వారిని చెరకు రైతుల తరఫున ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. దయచేసి రూ.15/- ఏద్వైతే గత సంవత్సరం ఇన్సెన్టివ్ ప్రయిస్ పర్ టన్ ఇచ్చారో అది ఈ సంవత్సరం కూడా ఇవ్వాలని మనవిచేస్తున్నాను. మైనర్ ఇరిగేషన్ విషయంలో ప్రభుత్వం చాలా ఉదారంగా ఈ సంవత్సరాన్ని మైనర్ ఇరిగేషన్ సంవత్సరంగా డిక్లేర్ చేసినందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఎందుదకంటే మనరాష్ట్రంలో ఎన్ని పెద్ద ప్రాజెక్టులు ఉన్న ముఖ్యంగా రాయలసీమలో కానీయండి, తెలంగాణాలో కానీయండి, అప్ల్యాండ్ ఏరియాలో కానీయండి అటువంటి మైనర్ ఇరిగేషన్ చాలా హెల్ప్ ఫుల్గా ఉంటాయి. దానికి వారు నూరు కోట్లు ఎలాట్ చేశారు. గత సంవత్సరం కన్నా ఈ

సంవత్సరం 43 16 కోట్లు ఎక్కువ బడ్జెట్‌తో ఈ శాఖకు కేటాయించినందుకు శ్రీ రోశయ్య
గారిని అభినందిస్తున్నాను. ఇందాకనే మిత్రుడు శ్రీ నాయుడు చెప్పారు 200 కోట్లు కేటా
యించితే బాగుండేదని అది సాధ్యమైతే పెంచాలి. ఇంకా ప్రత్యేకంగా మైనర్ ఇరిగేషన్‌లో
చిన్న చిన్న చెరువులు, కుంటలు రిపేర్ చేయడానికి కాకుండా పెర్క్యులేషన్ ట్యాంకుల స్కీమ్
తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఇందులో ఒక లోపము ఉంది. సర్వేడిపార్ట్‌మెంట్ ఇరిగేషన
డిపార్ట్‌మెంట్‌లో ఏద్వైతేఉందో వాళ్ల సర్వే సంవత్సరాలకొద్దీ చేస్తూఉంటారు రిపోర్టు ఇస్తూ
ఉంటారు రెమ్యునరేటివ్ అని ఇస్తూ ఉంటారు. ఈ రెమ్యునరేటివ్ స్కీమ్స్ ఏదైతే ప్రిపేర్
చేస్తూ ఉంటారో దాంట్లో చాలా వ్యత్యాసం ఉంది రాయలసీమకు ఒక విధానం,
కోస్తాకు ఒక విధానం, తెలంగాణాకు ఒక విధానంగా ఉంది అధ్యక్షా. ఇది రెమ్యునరేషన్
వస్తేనే ప్రాజక్టు తీసుకొంటారు ముఖ్యంగా ఈ సంవత్సరాన్ని మైనర్ ఇరిగేషన్
సంవత్సరం అని డిక్లేర్ చేశారు కాబట్టి ఇవి అన్నీ కొద్దిగా సడలించి, రిలాక్స్ చేస అతి
త్వరగా స్కీమ్ ప్రిపేర్ చేసేట్టు చూసి, మరి ఈ వంద కోట్లు తొందరగా గ్రౌడింగ్ అయ్యేట్టు
స్కీమ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మరి ముఖ్యంగా ఇందులో ఇరిగేషన్
విషయంలో కానీయండి, మెదక్ జిల్లాకు మనరాష్ట్రంలో చాలా అన్యాయం జరిగింది.
ఎందుకంటే ఒకే ఒక మైనర్ ఇరిగేషన్ ప్రాజక్టు మెదక్ జిల్లాలో అండర్ కంప్లీషన్ ఉంది.
అది హల్దీ ప్రాజక్టు. మొత్తం చెరువులు కట్టడం జరిగింది 1.3 క్రోర్స్ గత సంవత్సరం
ఎస్టిమేషన్ తయారుచేసి ఇవ్వవలసి ఉండేది 30 లక్షలు గత సంవత్సరం ఇచ్చారు. కాని
ఈ సంవత్సరం వన్ క్రోర్ ఇస్తే కెనాల్స్ కంప్లీట్ అవుతాయి. నీరు అక్కడ ఉంది కానీ
రైతులు వాడుకొనే పరిస్థితిలో లేరు ఒక కోటి రూపాయలు హల్దీ ప్రాజక్టుకు ఇవ్వాలని
సంబంధిత మంత్రివర్యులకు మనవిచేస్తున్నాను. మా జిల్లాలో సింగూరు ప్రాజక్టు అది
కట్టేటప్పుడు అక్కడ రైతులు ఆందోళన చేశారు. మంజీర నీరు నిజాంసాగర్‌కు ఇస్తూ
ఉంటారు అదేవిధంగా సింగూరు ప్రాజక్టు మొత్తం ఫస్టుఫేజ్, సెకండ్ ఫేజ్ సింగూరు
ప్రాజక్టుకనీ, 3వ ఫేజ్ అండర్ ఎగ్జిక్యూషన్ అనీ ఇది అంతా నీరు హైదరాబాదు సిటీకి
డ్రింకింగ్ వాటర్ పర్పస్‌కి ఇస్తున్నారు అధ్యక్షా ముఖ్యంగా 2 టి ఎమ్.సి. నీరు 40
వేల ఎకరాలకు ఇవ్వాలి. సింగూరు ప్రాజక్టు ఫార్ములేట్ అయ్యేటప్పుడు 1980లో జీ ఓ.
ఇష్యూ చేయడం జరిగింది. ఎస్టిమేట్ వేయడం జరిగింది. 13 క్రోర్స్ బడ్జట్ ఆ
సంవత్సరం అలాట్ చేశారు కెనాల్స్ కంప్లీట్ చేయాలి. కానీ అదృష్టవశాత్తూ, దురదృష్ట
వశాత్తూ రాష్ట్ర ప్రజలది మా డిస్ట్రిక్టు ప్రజలది 1983లో అప్పటి ప్రభుత్వం దీనిని ఆపి 12·40
వేసింది. యింతవరకూ కూడా 40 వేల ఎకరాల్లో 4 వేల ఎకరాలకు కూడా నీరు మ·
అందించడం లేదు కనుక ఆల్‌రెడీ టు ట్మెమ్‌లకు డబ్బు కేటాయించడం జరిగింది. రెండు
తూములు తయారుచేశారు పదమూడు కోట్ల రూపాయలు ఖర్చుచేసి కెనాల్స్ కంప్లీట్
అయ్యేలా వున్నాయి. అది కూడా బడ్జెట్‌లో తక్కువే అవుతుంది. కాబట్టి యిప్పుడు
బడ్జెట్‌లో ఏ లెక్కన ఇచ్చారు. మీరు పట్టణాలకు నీరు అందజేస్తున్నారు. కనీసం యిదీ
కరువు సీజనులో, ఫ్లడ్ సీజనుల వుంటాయి అష్యూర్డ్ వాటర్ సప్లై కొరకు ఈనాడు
పర్మిషను యిచ్చి ట్యాంకులు ఫిలప్ చేయడం కొరకు ఈ వాటర్ వాడుకునేందుకు
ప్రత్యేకంగా చర్యలు తీసుకోవలసిందిగా పెద్దలు, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.
యింకో విషయం హౌసింగు స్కీములో మా ప్రభుత్వం బ్రహ్మాండంగా పనిచేస్తున్నట్లు
3, 4 లక్షల యిళ్లు ఈ సంవత్సరం కట్టబోతున్నారు. అది పోయిన సంవత్సరం,

ఈ సంవత్సరం కలిపి 3, 4 లక్షల ఋణ్ణ ఈ మొత్తం భారతదేశంలో మొదటిదిగా చెప్పవచ్చు మన హౌసింగు మంత్రిగారిని, రాష్ట్రప్రభుత్వాన్ని దీనిని అతి తొందరగా పూర్తి చేయమని మనవిచేస్తున్నాను డ్రింకింగు వాటర్ సప్లయి గూర్చి ఇందులో ప్రత్యేకంగా 41 కోట్లు ఎలాట్ చేయడం జరిగింది ఇది చాలా తక్కువగా ఉంది దీనికి ఒక చిన్న సజెషను యివ్వదల్చుకున్నాను. డ్రింకింగు వాటర్ స్కీమ్స్ చాలా ఉన్నాయి మేము కంప్లీటు చేశాము కాని వాటిని తరువాత మెయింటెయిన్ చేయడానికిగాను ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాటు తీసుకోవలసిందిగా మనవిచేస్తున్నాను. కేరళ ప్రభుత్వం స్కీములు చేసిన తరువాత, వాటిని మెయింటెయిన్ చేయడానికి అక్కడ వాటికి లోకల్ బాడీలకు ఇచ్చారు ఆ విధంగానే మన రాష్ట్రంలో కూడా ... పంచాయతీరాజ్, ఆర్, డబ్ల్యు ఎస్ డిపార్టుమెంట్ ... ఎంప్లాయీస్ పేటిని పెన్షన్ చేస దానికి అతి త్వరగా నేను ... , ఇంకా ఎక్కువ డబ్బు కేటాయించాలని నేను మనవిచేస్తున్నాను ఎమ్ప్లాయీస్ ... రోశయ్యగారు చెప్పినట్లు డి ఎ ... సరిగా ... చేయడం ... కరెక్ట్ గవర్నమెంటు ఆర్డర్స్ కోసం వేట్ చేస్తున్నారు, 700 పోస్టులు ... మెదక్ డిస్ట్రిక్ట్ వోస్ట్. తొందరగా వీటిని ఫిలప్ చేయాలనీ, రిక్రూట్ చేయాలనీ మనవిచేస్తున్నాను ముఖ్యంగా అడ్వర్స్ సీజన్ కండిషన్‌లో 10 75 కోట్ల రూపాయలు మనరాష్ట్ర ప్రభుత్వం అలాట్ చేసినా, యిందుకోసం యింకా డబ్బు పెంచవలసిన అవసరం వుంది ఎందుకంటే డిస్ట్రెస్ కండిషన్లు వున్నాయి. మనం వచ్చేకును ఆదుకోవాలి వచ్చే రెండు మాసాలూ చాలా గడ్డుకాలం. కాబట్టి రాష్ట్రప్రభుత్వం ముందుగా ఎక్కువ డబ్బు అలాట్ చేయాలని చెపుతూ, ముఖ్యమంత్రిగారినీ, శ్రీ రోశయ్య గారినీ అభినందిస్తూ ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రామచంద్రరాజు - అధ్యక్షా, ఈ 1993-94 సంవత్సరపు బడ్జెటు, రోశయ్యగారూ, ముఖ్యమంత్రిగారూ, కాంగ్రెసు ప్రభుత్వం రాగానే చెప్పినదానికీ, రోశయ్యగారు 3 సంవత్సరాలు పూర్తి అయిన తరువాత ప్రవేశపెట్టిన బడ్జెటుకూ ఏవిధమైన పొంతనా లేదు ముఖ్యంగా మనరాష్ట్రంలో ఎక్కువ అందరూ కూడా వ్యవసాయం మీద ఆధారపడినవారే. ఈ పరిస్థితుల్లో ఈ రోజున వ్యవసాయానికి అనుకూలంగా వున్న ప్రాజెక్టులకు నీరు అందించే పరిస్థితులు అలాంటి కేటాయింపులు ఈ బడ్జెట్‌లో చేశారు మనకు భారీ నీటిపారుదల ప్రాజెక్టులు 15 నిర్మాణంలో వున్నాయి. దానిలో 5 కోట్ల రూపాయలు, 10 కోట్ల రూపాయలు కేటాయింపులతో కొన్ని కొన్ని పూర్తి అయి రైతులకు ఎంతో ఉపయోగపడేటటువంటి స్థితిలో అటువంటి కేటాయింపు చేయకుండా మొత్తంమీద అన్నిటికీకూడా ఒంటుకోట్ల రూపాయలు కేటాయించారు. ముఖ్యంగా మధ్యతరహా పథకాలు (ప్రాజెక్టులు) 19 నిర్మాణంలో ఉన్నాయి 19 కూడా 217 కోట్ల రూపాయల సుమారు కేటాయింపుతో పూర్తి అయ్యే అవకాశం ఉంది అయితే వాటికి చాలా తక్కువ కేటాయింపు చేశారు. ముఖ్యంగా వరిపండించే, వరి ఎక్కువ పండించబడే పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాలో మైనరు ఇరిగేషన్ క్రింద చిన్న పంటకాలువలు, మురుగు కాల్వలు పెట్టడానికి ఎటువంటి, ఏవిధమైన నిధులు కేటాయించలేదు గత సంవత్సరం బ్యాన్ పెట్టారు. అది ఈ మురుగు కాల్వలకూ, పంట కాల్వలకూ ఖర్చుపెట్టకూడదని, మరి మీడియం యిరిగేషన్‌లో ఈ చిన్న, మురుగు కాల్వల త్రవ్వకానికీ, మురుగు కాలువల త్రవ్వకానికీ ఏవిధమైన కేటాయింపులు చేయలేదు. కనుక వీటికి మరికొంత కేటాయింపు

చేయవలసిందిగా శ్రీ రోశయ్యగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే ఎకరానికి 40 రూపాయలు మ్యెంటేన్ వేయడం గూర్చి యిచ్చే దానికి కూడా బ్యాన్ పెట్టారు. అది కూడా డెల్టా రైతులకు యిప్పించవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా రాష్ట్రానికి సుమారు 2 వేల కోట్ల రూపాయల ఆదాయం వచ్చే రొయ్యల పెంపకం కోసం ఆ రైతులకు ప్రభుత్వం ఏమీ సౌకర్యాలు కల్పించడం లేదు. ఒరిస్సాలో మన రాష్ట్రంకంటే అతి తక్కువ రొయ్యల పెంపకం ఉంది. అయినా వారి ప్రభుత్వం దీనికై ఒక రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. వారికన్నా పది శాతం ఎక్కువ ఉత్పత్తులు ఉన్న మనరాష్ట్రంలో, రెండువేల కోట్ల రూపాయల ఆదాయం పొందుతున్నా, ఈ రొయ్యల రీసెర్చ్ సెంటర్ లేకపోవడం శోచనీయం. కనుక ప్రభుత్వం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కూడా తమద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను ముఖ్యంగా ఈ రొయ్యలకు కరెంటు అవసరం ఉంటుంది లైటింగు లేకపోతే అవి పని చేయవు. ఈ చిన్న, సన్నకారు రైతులకు కరెంటు అగ్రికల్చరు క్రింద ప్రభుత్వం యిచ్చేట్లు చేయాలనీ, తద్వారా ప్రభుత్వానికి అధిక ఆదాయం రావడానికి అవకాశం వుందనీ తెలియజేస్తున్నాను. ఈ రైసు మిల్లింగ్ యిండస్ట్రీ పూర్తిగా మూతపడి పోతున్నాయి. రైసుమిల్స్ మూత పడితే రైతులకు గిట్టుబాటు ధర వచ్చే పరిస్థితి లేదు. ముఖ్యంగా ఈ రైసు యిండస్ట్రీ వరిపండించే వారికి సహాయం చేయకపోతే స్మాల్ స్కేల్ యిండస్ట్రీ క్రింద ట్రీట్ చేయకపోతే, మొత్తం రాష్ట్రంలోని రైస్ మిల్స్ అన్నీ మూసి వేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కనుక ప్రభుత్వం వారికి సహాయం చేయాలని కోరు తున్నాను. ముఖ్యంగా రెడ్డిగారు చెప్పారు. మా ప్రభుత్వం బ్రహ్మాండమైన హౌస్ ప్రోగ్రామ్ చేస్తోంది అన్నారు. హౌసింగుకు ఎంత యిచ్చారు? మా డెల్టా ప్రాంతాలలో 8 వేల రూపాయలు పునాదులకే రావడం లేదు. వీకర్ సెక్షన్స్‌కు మన ప్రభుత్వం సహాయం చేయాలని, మా ప్రభుత్వం యిచ్చినట్లు ఎవరూ యివ్వలేదనీ చెపుతున్నారు. అసలు యిళ్ళు నిర్మించుకునే స్థితిలో మనం లేము. వీటికి ఇందిరా ఆవాస యోజన పథకం క్రింద సెంట్రల్‌లో 12,500 రూపాయలు మంజూరు చేస్తోంది. మనం 8 వేల రూపాయలు మాత్రమే యిస్తున్నాము. కేటాయింపులే కానీ ప్రాక్టికల్‌గా వాళ్ళు యిల్లు నిర్మించుకునే అవకాశం లేదు కనుక మన ప్రభుత్వం కూడా ఇందిరా ఆవాస యోజన పథకంలో సెంట్రల్ గవర్నమెంట్ యిస్తున్నట్లు 12 వేల రూపాయలు ఇవ్వాలని కోరుతున్నాను. మండల వ్యవస్థ, ఈ వ్యవస్థ వచ్చిన తరువాత మీరు యిక్కడ వున్నటువంటి ప్రజలకు 14, 15 గ్రామాల ప్రజలకు అన్ని పరిపాలనా సౌలభ్యాలు కల్పించడం జరుగుతోంది ప్రజలు అధికారుల దగ్గరకు వెళ్లి పనులు చేయించుకోవడానికి అవకాశం వుంది. తాలూకాలకంటే యిప్పుడు సంక్షేమ కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టబడుతున్నాయి. తాసిల్దారులు నెల, రెండు నెలలకొకసారి ఊళ్లు పర్యటించేవారు. ఈ వేళ మండల సంస్థల వ్యవస్థల ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు, అన్ని డిపార్ట్‌మెంట్లద్వారా అమలు జరగబడుతున్నాయి. అలాగే కెజి బియ్యం 3.50 రూపాయలకు అన్నా కూడా సక్రమంగా అమలు జరగాలి అంటే పరిపాలనా సౌలభ్యంకోసం మండల వ్యవస్థను బలపరచాలి. మీరు నాకీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను

శ్రీమతి ఈటి విజయలక్ష్మి (విశాఖపట్నం-I) అధ్యక్షా, ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డిగారూ, ఆర్థికమంత్రి, శ్రీ రోశయ్యగారూ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఫిబ్రవరి 17వ తారీఖున బడ్జెట్‌లో నీటిపారుదలకు పెద్ద పీటవేయడం జరిగింది. మొత్తం

విద్యుత్ రంగానికి దాదాపు 26 శాతం, నీటిపారుదలకు 25 శాతం కేటాయించడం జరిగింది. ఇది చాలా సంతోషదాయకం. మన ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావుగారు అమలు పరుస్తున్న నూతన ఆర్థికవిధానము సత్ఫలితాలిస్తున్న ఈ తరుణంలో విద్యుత్ రంగానికి చాలా ప్రాధాన్యం వుంది. మన పారిశ్రామికోత్పత్తులు దేశీయ మార్కెటులో పెరుగుతున్న గిరాకీని వివరిస్తూ, ఎగుమతి అవకాశాలు వినియోగించుకొని రాష్ట్రం పారిశ్రామిక ప్రగతి సాధించడంలో విద్యుత్ రంగం యితోధిక ప్రాధాన్యంవహిస్తున్నది. దురదృష్టవశాత్తూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అవగాహనా లోపంతో విద్యుత్ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం, పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా విద్యుత్ పారిశ్రామిక రంగాలు వెనుకబడే పరిస్థితి ఉన్నది. నూతన పరిశ్రమల స్థాపనకు అన్ని సదుపాయాలు ఉండి ఔత్సాహిక పారిశ్రామికులను ఆహ్వానించలేకపోతున్నాము. మనరాష్ట్రంలో విద్యుదీకరణ చాలా జరగాలని, విద్యుత్ సరఫరా లేక మన వ్యవసాయోత్పత్తి చాలా కుంటుపడుతున్నదని ఈ దశలో మనం ప్రతిపాదించిన పెట్టుబడి చాలా సమర్థనీయంగా ఉంది. విద్యుత్ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులతోడు ప్రైవేటు రంగాన్ని కూడా ప్రోత్సహిస్తూ, ఆర్థికమంత్రిగారు సూచించడం సంతోషించతగ్గ విషయం. ఈ ప్రతిపాదనలు అన్నీ త్వరలో కార్యరూపం దాల్చి సత్వరంగా విద్యుత్ అవసరాలకు స్వయం సమృద్ధి సాధించడం, విద్యుత్ వ్యవసాయ పెరుగుదలకు దోహదపడుతుందని, ప్రైవేటు రంగంలో విశాఖపట్టణంలో ప్రతిపాదించిన విద్యుత్ కేంద్ర స్థాపన విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రగతికి దోహదం చేస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. పట్టణ ప్రాంతాలలో ప్రగతిని పారిశ్రామిక ముఖ్యంగా దైనందిన విద్య, వైద్య, ఆరోగ్య సదుపాయాలు కూడా మాయొక్క జిల్లాలో చాలా తక్కువగా ఉన్నాయి. దానికి కొంతవరకు మాకు నిధులు కేటాయించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. మా పట్టణంలో చాలా రంగాల్లో వెనుకబడి మేము ఉన్నాము. ఎల్.బి. నగర్‌లో ముఖ్యమంత్రిగారు ఎవేర్‌సంస్థ యొక్క క్యాన్సర్ చికిత్సా ఆసుపత్రిని ప్రారంభిస్తూ చెప్పిన విధంగా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య విధానంలో ఎక్కువ ఉన్నత వర్గాలకు చెందిన వారిదగ్గర ఫీజులు వసూలు చేసి ఆ ఫీజులతో తక్కిన వాటికి నిధులు కేటాయించి బీద సంస్థలకు కూడా ఉపయోగించే విధంగా సూచన చేశారు. ఆ సూచన ప్రకారంగా మేము అడుగుతున్నాము. వైద్యరంగానికి మాయొక్క మూడు జిల్లాలకు సంబంధించిన ఏరియాలు కొన్ని వెనుకబడి ఉన్నాయి. దానికి ఎక్కువ నిధులు కేటాయించమని అడుగుతున్నాను. విశాఖపట్టణంలో నీటిసరఫరా సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. విశాఖపట్టణం వచ్చే కాల్వలు వెనుకబడి ఉన్నాయి. వాటివిషయంలో మాకు ప్రోత్సహించి కొన్ని అదనపు నిధులు కేటాయించమని అంతేకాకుండా ఎస్.సి. ఎస్.టి. బి.సి.లకు ఏవిధంగా స్టడీ సర్కిల్సు ఉన్నాయో ఆర్థికంగా వారికి కూడా ఆ విధంగా కోచింగ్ ఇచ్చి వాళ్లకు అవకాశం కల్పించ మని ఈ యొక్క సభాముఖంగా కోరుకుంటూ ఈ యొక్క అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ నేరెళ్ల ఆంజనేయులు (ఎల్లారెడ్డి):- అధ్యక్షా, ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆర్థిక మంత్రిగారు వ్యవసాయరంగానికి అన్నదాత అయిన రైతులను కడుపు కొట్టే విధంగా వారియొక్క బడ్జెటు ప్రవేశపెట్టబడింది. చాలా శోచనీయమైన విషయం. ఆహారోత్పత్తి శాతం తగ్గిపోయిందని చెప్పి బడ్జెట్ లోపల పెడుతూ మరి ఉత్పత్తిని పెంచ డానికి ఎలాంటి శేలు కాని, అవకాశాలు కాని రైతులకు సమకూర్చలేదని మనకు

స్పష్టంగా ఏర్పడుతుంది. ఈ ప్రభుత్వం రాష్ట్రంలోని ఎరువులపైన ధరలు పెంచి మరి తక్కువ ధరలకు ఎరువులు ఇస్తున్నాము అన్నమాట నిలబెట్టుకోకుండా ఎరువులన్నీ బ్లాక్ మార్కెట్టుకు పోయి ఇవాళ రైతులు పంటను పండించుకోలేక, మన రాష్ట్రంలోపల ఉత్పత్తిశాతం తగ్గింది మనకు చాలా స్పష్టమైనది. మొన్న వ్యవసాయశాఖా మంత్రిగారు చెప్పినారు నాకు సంబంధంలేదు. సహకారశాఖ, వ్యవసాయశాఖ ఎరువుల కుంభకోణంలో పూర్తిగా విఫలము అయినది. ప్రభుత్వం కళ్ళు తెరచి అవినీతిపరులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఎరువులను సబ్సిడీ ధరలకు ప్రోత్సాహకాలను ఇచ్చినప్పుడు అధికోత్పత్తిని సాధిస్తాము. ఈ సంవత్సరం మైనర్ ఇరిగేషన్ సంవత్సరంగా ప్రకటించగా నిధులు మాత్రం 100 కోట్ల రూపాయలను మాత్రమే ప్రకటించడం జరిగింది. ఇప్పటికి ఇరిగేషన్ శాఖలో సుమారు 300కోట్ల రూపాయలు పేమెంట్లు వచ్చేవి ఉన్నాయి. కాంట్రాక్టర్సు ముందుకు రావడంలేదు చాలావరకు పనులు పూర్తి అయినవి అలాగే ఉన్నాయి. నిజామాబాదు జిల్లాలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పోచారం ప్రాజెక్టు అనేది ఉన్నది. దాని క్రింద 10 వేల ఎకరాలు భూమి ఉంటే సుమారు 18 వేల ఎకరాల భూమి కమాండు ఏరియా క్రింద ఉంది. డ్రైనేజీ సిస్టమ్ బాగాలేకపోవడం చేత పూర్తిగా ఎల్లారెడ్డి ప్రాంతం కరువుకాటకాలకు గురి అయినది. పోచారం ప్రాజెక్టుకు కూడా తిరిగి కెనాల్ సిస్టమ్ ప్రవేశపెడుతూ అలాగే గుజ్జువాగు ప్రాజెక్టు ఉన్నది. 7 సంవత్సరాల క్రితం ప్రారంభించబడింది పూర్తికాలేదు. పోచంపల్లి ప్రాజెక్టు 10 సంవత్సరాల క్రితం పూర్తి అయినది. కెనాల్ లేక నిష్ప్రయోజనంగా ఉంది. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపలేక పోవడం వల్ల జిల్లా ప్రజాపరిషత్తులు నిర్వీర్యం అయి అక్కడ ఉన్న అధికారులు అవినీతి పరులుగా మారి ఈ మధ్యనే ఎలాంటి ఇంటర్వ్యూలు నిర్వహించకుండా జిల్లా ప్రజాపరిషత్తు లోపల ఉపాధ్యాయులకు అపాయింటు చేసుకొంటూ వారిమీద దర్యాప్తు చేయాలని మనవి చేస్తున్నాను. మరి అపాయింటుమెంటు ఇచ్చిన రోజునే ప్రమోషన్ ఇచ్చిన సంఘటన నిజామాబాదు జిల్లాలో జరిగింది. పంచాయతీరాజ్ శాఖవారు స్థానిక సంస్థల పదవీకాలం పోయిన తరువాత డి.డి.ఓ.లు చేసిన అక్రమాలపైన ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఈరోజు గ్రామాలలోపల ఎక్కడ చూసిన మరి టీచర్సును ట్రాన్స్‌ఫర్ చేసి పాఠశాలలో ఉపాధ్యాయులు లేనివి ఉన్నాయి. అక్కడ ఉపాధ్యాయులను భర్తీ చేయమని మనవి చేస్తున్నాను మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ డి. వీరభద్రరావు (అనకాపల్లి):- అధ్యక్షా, గాంధీయవాదులము అని చెప్పుకొనే ఈ కాంగ్రెయుల రాజ్యంలో ఏ బడ్జెటు చరిత్ర చూసినా ఏమీ ఉన్నది గర్వకారణం. ముఖ్యమంత్రుల అవినీతి పురాణం తప్ప 3 సంవత్సరాల నుంచి కూడా ప్రతి సంవత్సరం కూడా బడ్జెట్‌లో ఏదో ఒక ఇన్సిడెంటు జరుగుతుంది. ఒక్కో బడ్జెటుకు ఒక్కో కుంభకోణం బయటకు తీయడం ఒక్కో కుంభకోణానికి ఒక్కో ముఖ్యమంత్రి ఇంటికి వెళ్ళిపోవడం జరుగుతుంది. ఉదాహరణకు ఈ పరిపాలనలో అడుగు అడుగునా అవినీతి పెరిగిపోయింది. ఈవాళ చూచినా కూడా మీది స్థాయినుంచి అవినీతి క్రింది స్థాయివరకు ప్రేరేపించినటువంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆనాడు శ్రీ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రికాలంలో లా అండ్ ప్రాబ్లమ్ లెక్కలేనంతగా సుమారు 350 మంది అసువులు ఆసి ఆయన ముఖ్యమంత్రి పదవి పోగొట్టుకొన్నారు ఆయన. తరువాత 20 మెడికల్ కళాశాలలు 20 ఇంజనీరింగు కళాశాలలు ఇచ్చి ముఖ్యమంత్రి పదవి పోగొట్టుకోవడం జరిగింది శ్రీ జనార్ధనరెడ్డిగారు. ఈ రోజు

1·00 మ· చూస్తే ప్రస్తుత ముఖ్యమంత్రిగారు – మరి నిజాయితీకి నిదర్శనం అనే పరిస్థితులలో, మాకు చక్కటి పరిపాలన అందిస్తారని ప్రజలు ఎదురు చూచే సమయంలో గిన్నిబులరీస్, బ్రేవరీస్ 24 చొప్పున, జనార్ధనరెడ్డిగారు యిచ్చిన సంఖ్య కంటే మించిపోయిన సంఖ్యతో – యిరవై నాల్గింటికి లైసెన్సులు యిచ్చి ఆ రికార్డును అధిగమించారు. ఈ విధంగా చూచినప్పుడు యిక బడ్జెటు గురించి ఏమి చెప్పుకుంటే ఏముంది? ఎలాట్మెంటు ఏదో యథాతథంగా జరుగుతూ ఉంటుంది. అయితే దేనికి ఖర్చు అవుతుందో కొంత తెలియని పరిస్థితి కూడ వుంటుంది. రెవిన్యూలో – వ్యక్తులకు యిచ్చే పరిస్థితి గాని వ్యక్తుల నుండి తేసుకునే పరిస్థితి గాని రికార్డులో ఉండదు. అటువంటి పరిస్థితులలో యీ బడ్జెట్లో నిజమైనటువంటి అంకెలు లేవు కేవలం ప్రభుత్వమునకు వచ్చినవి, ప్రభుత్వం నుండి వెళ్లిన అంకెలు మాత్రమే కనబడుతాయి. ప్రభుత్వం పేరు చెప్పుకొని వచ్చేది గాని పోయేది గాని, ఆ అంకెలు కనబడవు. ఏది ఏమైనప్పటికీ, శ్రమ తీసుకొని ఆర్థిక మంత్రి శ్రీ రోశయ్యగారు – చాలా కష్టపడి – యీ బడ్జెటును తయారు చేశారు. బడ్జెట్లో చాలా ఆశాపూరితమైనటువంటి అంశాలను చేర్చడానికి వారు ఎంతో ప్రయత్నం చేశారు. అయితే ఏ బడ్జెటు పెట్టినప్పటికీ కూడ కుంభకోణాలను బయటకు తీయడానికి మేము సిద్ధంగా వున్నాము. ఈ సభలో యీ విషయాన్ని గురించి చెబుతారా లేదా అని అడిగితే యం.ఎల్.ఏ.లను 50 మంది గాని 60 మంది గాని 70 మంది దాకా వున్నా, అందరినీ సస్పెండు చేసే పరిస్థితి కాంగ్రెస్ పరిపాలనలో చూస్తున్నాము. మొదట వచ్చినవారు కొంతమంది వుంటే, అందరినీ, మొత్తం నిలబడిన వారిని సస్పెండు చేస్తున్నామని చెప్పి వారందరినీ పంపి వేశారు. మిగిలిన వారు కొంతమంది మరునాడు వస్తే వారిని కూడ సస్పెండు చేస్తున్నామని చెప్పి పంపి వేశారు. ఈ విధంగా కాంగ్రెస్ పాలనలో వున్న అవినీతి, యిర్రెగ్యులారిటీస్ గురించి ప్రశ్నించినప్పుడు, శాసన సభ్యులందరినీ ఏ పార్టీకి చెందినా – బయటకు పంపించే కార్యక్రమాలు చాలా ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రజాస్వామ్య పరిస్థితులలో యిది సరైనటువంటి చర్య కాదని, ప్రభుత్వం పునరాలోచన చేసి భవిష్యత్తులో యిటువంటివి జరుగకుండా ప్రజాస్వామ్యములో వున్న సత్సాంప్రదాయాలను పాటించడం మంచిదని, ఆ విధంగా పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే, గురజాడ అప్పారావుగారు చెప్పారు. స్వంతలాభము కొంత మానుకొని పోరుగు వారికి సహాయపడమని – స్వంత లాభము కొంత అయినా మానుకోండి అన్నాము. అసలు స్వంత లాభము ఏమీ మానుకోము అని కాంగ్రెస్ పరిపాలన వుంటే – అంతకంటే చేయగలిగింది ఏమిటి? కొంచము మానుకోండి – మిగతాది స్వంతం చేసుకోండి, కొంత ప్రజలకు అందివ్వండి అంటే కొంత కూడ వీలు లేదు, మొత్తం అంతా మాదే అంటున్నారు యీ ప్రభుత్వంవారు. ప్రజాస్వామ్యములో వున్న యీ ప్రభుత్వం కొంతఅయినా మానుకొని ప్రజలకు సేవచేసే పరిస్థితులను సృష్టిస్తే, మిమ్ములను ఎన్నుకున్నటువంటి వారు, అయిదేండ్లు పరిపాలనలో వుంటారని ఆశలు పెట్టుకొని ఎన్నుకున్న వారికి కొంత అయినా న్యాయం చేసినట్లు అవుతుంది. ఇప్పుడు నేను చెప్పిన విధంగా యీ ఉదాహరణలు అన్నీ చూచుకుంటే, తెలుగుదేశం పార్టీ ప్రధానమైనటువంటి ప్రతిపక్షంగా యీ అవినీతి కుంభకోణాలన్నింటిని మిత్రపక్షాలతో కలిసి యుద్ధం చేసి కొన్నింటిని సాధించడం జరిగింది. గ్రైనైట్స్ కుంభకోణంలో తమ స్వార్థానికి వేసుకున్న జి.ఓ.లను రద్దుచేసే పరిస్థితి తీసుకువచ్చాము. మెడికల్, ఇంజనీరింగు కాలేజీల విషయములో అవినీతికి పాల్పడి, 20 కాలేజీలకు పర్మిషను యిస్తే వాటిని ఆపుచేసే పరిస్థితిని తీసుకురాలేదా? అదేవిధంగా ఎక్సయిజు విషయములో ఆఖరుకు

ఎక్సయిజు మంత్రిగారు రాజీనామాచేసే పరిస్థితి రాలేదా? ఇవి అన్నీ చూస్తే, ప్రతిపక్షాలుగా మా బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించామనే దానికి యింతకంటే ఉదాహరణ ఏమీ ఉండనక్కర లేదు.

ఇక బడ్జెటు విషయం చూస్తే, అన్ని రంగాలలో కూడ ఏ మాత్రము ఆశ కనబడడం లేదు. కష్టపడి పేజీలు ఎక్కువ వ్రాశారు రోశయ్యగారు కాని ఆశాజనకమైనటువంటి పరిస్థితి కనబడడం లేదు. అక్కడక్కడ కొంత వుండవచ్చు బడ్జెట్లో పెరిగే పెద్దపేరు వస్తుందని బడ్జెటు పెట్టకముందే పెంచారు. ఆర్.టి.సి. రేట్లు పెంచారు పవర్ టారిఫ్ పెంచారు ఈవెన్ ఫర్ రెసిడెన్షియల్ హౌసెస్ ఆల్సో - ఇండ్లలో కరంటు వుంచుకోవాలా కిరోసిన్ దీపాలు వెలిగించుకోవాలా అనే పరిస్థితి తీసుకువచ్చి ప్రజలను వంద సంవత్సరాలు వెనక్కు తీసుకుపోయింది యీ ప్రభుత్వం. నిత్యావసర వస్తువుల విషయం చూస్తే అన్ని రకాలైనటువంటి వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి సామాన్య మానవుడు బ్రతకడానికి చాలా బరువైన పరిస్థితులను కల్పించారు మార్కెట్లో చూస్తే మంచి బియ్యం కిలో పది, పన్నెండురూపాయలకు అమ్ముతున్నారు. తమకు తెలుసు - రైస్ను ఫ్రీ సేల్ పద్ధతిలో అమలు పరచడానికి ప్రభుత్వం ఏమాత్రం అవగాహన చేసుకుంది అనేది ఆలోచన చేయాలి. ఇక పులిమీద పుట్ర అన్నట్లుగా కేంద్ర బడ్జెటు చూస్తే, అది దేశంలో వున్న ప్రజలందరి దుంప తెంచింది. గ్యాస్ ధరను విపరీతంగా పెంచింది. పంచదార బొగ్గు ధరలను, రైల్వే ఛార్జీలను పెంచడం జరిగింది. అలాగే కేంద్రప్రభుత్వం పవర్ టారిఫ్ యూనిఫార్మ్గా వుండాలని, అన్ని రాష్ట్రాలలో ఒకే విధంగా వుండాలంటే, ఇంకా పెంచడం జరుగుతుందని కూడ చెప్పడం జరిగింది. అంటే మీరు పెంచింది గాకుండా మరి కొంచెం పెంచడానికి అవకాశాలు వున్నవని కేంద్ర బడ్జెటు చెబుతోంది. ఎరువులమీద సబ్సిడీలను కొన్నింటిని తొలగించడం జరిగింది. దానివల్ల రైతుల బాధలు పెంచారు ఈ విధంగా చూచినప్పుడు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మన్మోహన్ సింగ్ హిప్నటిస్టుగా అక్కడ బడ్జెటును ప్రజెంట్ చేయడం జరిగింది. ఇక్కడ రోశయ్యగారు ఒక మెజీషియన్గా బడ్జెటును ప్రవేశపెట్టడం జరిగింది. ఇద్దరూ, అటు కేంద్రములో హిప్నటిస్టు, యిటు రాష్ట్రములో మెజీషియన్, అటు దేశప్రజల్లో, యిటు రాష్ట్ర ప్రజల్లో మొత్తం అంతా గారడీ చేసి, ఎలక్షన్లు రాబోతున్నాయి ఎదుర్కొండి అనే విధంగా చెప్పారు. నిజంగా వారిని ఒక విధంగా అభినందించాలి. ఏదో విధంగా ఎన్నికలు రాబోతున్నాయి గాబట్టి వాటిని ఆలోచన చేసి దయచేసి మా హస్తాన్ని మరచిపోకండి అని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగారు చెప్పడం జరిగింది ఖచ్చితంగా యీ బడ్జెటు ఎలక్షను బడ్జెటు అని నిర్ధారణ చేసే విషయాలు యీ బడ్జెటులో కనబడుతున్నాయి. కేంద్ర బడ్జెటు ఇంపాక్ట్ చూస్తే - సెంట్రల్ ఎక్సయిజు డ్యూటీలో కన్సెషన్స్ చాలా యివ్వడం జరిగింది. రాష్ట్రాల బడ్జెటులో కలిసే ఎక్సయిజు వాటా డిస్టర్బ్ అయింది. సెంట్రల్ ఎక్సయిజు అనుకున్నంత మేరకు రాలేదు కాలిక్యులేషన్నును బట్టి - ఆర్థిక మంత్రిగారు అనుకున్నట్లుగా - అప్పుడు కొన్ని కన్సెషన్లు ఇవ్వడం జరిగింది. రమారమి 560 కోట్ల రూపాయలు రాష్ట్రాలకు వచ్చేటటువంటి వాటా అక్కడ తగ్గిపోవడం 1·10 జరిగింది. ఎప్పుడైతే రాష్ట్రాలకు వచ్చే ఆదాయం తగ్గిపోయిందో అప్పుడు మన రాష్ట్రానికి మ. వచ్చే ఆదాయం కూడా తగ్గిపోవడానికి అవకాశం ఉంది. తప్పకుండా ఆ ఫిగర్ డిస్టర్బ్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎడ్మినిస్టర్డ్ ప్రయిసెస్ అన్నీ కేంద్ర బడ్జెటులో

పెంచడం జరిగింది. అందులో రాష్ట్ర వాటా లేకపోవడంవల్ల మనకు వచ్చే లాభం ఏమీ కనిపించడం లేదు. అటు కేంద్రప్రభుత్వం తాలూకు బడ్జెటు ప్రభావం రాష్ట్రప్రభుత్వ బడ్జెటుమీద పడే అవకాశాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రతి మనిషి తాలూకు కాస్ట్ ఆఫ్ లివింగు పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆర్థికశాఖామాత్యులుగారు అంగీకరించక తప్పదని మనవిచేస్తున్నాను. సాంఘికసంక్షేమం చూస్తే - సాంఘిక సంక్షేమానికి కేటాయింపులు చాలా తక్కువగా కనిపిస్తున్నాయి. స్వసంక్షేమం తప్ప సాంఘిక సంక్షేమం మాకు అక్కరలేదనే విషయం ఈ బడ్జెటులో చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. మన పని ఏదో మేము చేసుకుంటాము. మా లాభాలు ఏవో మేము గడిస్తాము, మేము బాగుపడతాము తప్ప వీకర్ సెక్షన్సును బాగుచేసే ప్రసక్తే లేదు, దానిని గురించి మేము మాట్లాడం, ఆ సబ్సిడీల గురించి ప్రస్తావన తీసుకొని రావడం అనవసరం అనే పద్ధతిలో ఈ బడ్జెటును ప్రవేశపెట్టడం జరిగింది. రైస గురించి మనవిచేస్తాను. మొట్ట మొదటినుంచే రెండు రూపాయల కిలో బియ్యం పథకం పోయింది. దానిని తీసివేసి - 3-60 పైసలు చేయడం జరిగింది. దానిని మీరు ఎన్నిరోజులు కొనసాగిస్తారో గ్యారంటీ కనిపించడం లేదు. హౌసింగు సమస్యలు చూస్తే - ఉన్నటువంటి హౌసింగు స్కీమునంతా తీసివేసి ఎమ్.ఎల్.ఏ.లకు 50 లక్షల రూపాయలు ఇస్తున్నాము. అందులోనుంచి హౌసింగుకు సగం ఖర్చు చేసుకోండనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గతంలో ఏవిధంగా ఇస్తున్నారో ఆ విధంగానే హౌసింగుకోసం ప్రవేశపెట్టి దానిని ఖర్చు చేయండని అనడంలో ఎందుకు అభ్యంతరం చేస్తున్నారో అర్థం కావడం లేదు అది ఆశ్చర్యకరంగా ఉంది. దీనిని వాటిలో మిక్స్ చేసి చేయవలసిన అవసరం కనిపించడం లేదు. అగ్రికల్చర్ విషయం చూస్తే కేటాయింపులు చాలా తగ్గిపోయాయి. వ్యవసాయం తాలూకు ఉత్పత్తులు తగ్గిపోయాయని మీరే చెబుతున్నారు. గతంతో వ్యవసాయ ఉత్పత్తులు తగ్గిపోయాయని మీరు ఎప్పుడైతే ఒప్పుకొంటున్నారో అప్పుడు ఆ ఉత్పత్తులు పెరగడానికి తగినటువంటి చర్యలు ఏమి తీసు కున్నారో కనిపించడం లేదు. వ్యవసాయానికి కేటాయింపులు తగ్గించి ఆ శాఖకు కొంచెము అన్యాయం చేయడం జరిగింది

గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చే పెన్షన్సును కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చెయడం జరిగింది. వాటిని కొనసాగించడం జరిగింది. ఓల్డు పీపుల్‌కు ఇచ్చే పెన్షన్సును, విడోస్‌కు ఇచ్చే పెన్షన్సును, ప్రెగ్నెంటు లేడీస్‌కు ఇచ్చే పెన్షన్సను, ఫిజికల్లీ హ్యాండీకాప్డ్‌కు ఇచ్చే పెన్షన్సును కొనసాగించడం జరిగింది. వాటికి ఇచ్చే కేటాయింపు పెంచితే బాగుండేది కాని ఏమాత్రం పెంచకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా చేయడం జరిగింది. వాటి తాలూకు డిస్ట్రిబ్యూషను ట్రెజరీస్‌నుంచి తీసివేసి విలేజి ఆఫీసర్స్‌కు అప్పగించడమనేది జరిగింది. వారికి సవాలక్ష పనులు ఉన్నాయి. వారు టాక్సు వసూలు చేయడం దగ్గరనుంచి, రికార్డ్సు మెయిన్‌టెయిన్ చేయడం దగ్గరనుంచి అన్ని పనులు చేస్తూ ఉంటే ఈనాడు ఈ పోస్ట్‌మాన్ పనిని కూడా వారికి అప్పగించి ఇది చేయండి, ఈ పెన్షన్సును పంచి పెట్టండనే పరిస్థితి సృష్టిస్తే ఇచ్చేటటువంటి పెన్షన్సు కూడా వారు ఇవ్వకుండా చేసే అవకాశాలు చాలా కనిపిస్తున్నాయి. ఇవన్నీ వారు గ్రామాలలో చేయలేని పరిస్థితులలో కనిపిస్తున్నారు.

సగం ధరకే చీర, ధోవతులు ఇచ్చే కార్యక్రమాన్ని గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాములో ప్రవేశపెట్టడం జరిగింది. ఈనాడు వాటికి చాలా కోత విధించారు. ఈ

సంవత్సరం మేము ఇంకా ఎక్కువ ప్రొవైడ్ చేస్తున్నామని చెప్పడం జరిగింది కాని చిత్త శుద్ధితో దానిని ఖర్చుపెట్టే పరిస్థితులలో మీరు ఖర్చుపెడితే బాగుంటుంది ఈ వన్నీ మేము ఇస్తున్నామని చెప్పడం తప్ప ఎక్కడా ఇవ్వడం కనిపించడం లేదు. మేము కేసు కొంటున్నామనే వారు ఎక్కడా కనిపించడం లేదు దానిని చెక్‌చేసి, అవి ప్రాపర్‌గా డిస్ట్రిబ్యూట్ అవుతున్నాయా లేదా అనేది చూసి సరైన డిస్ట్రిబ్యూటింగు ఏజన్సీని ఏర్పాటు చేసి సక్రమంగా వినియోగం అయ్యేట్లు చూడవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను ఈనాడు నిండా గుడ్డ కప్పుకోలేని పేద ప్రజలు 70 శాతం ఉన్న సంగతి మీకు తెలుసు. వారందరికీ సహాయం చేయాలనే సానుభూతి మీకు ఏమీ ఉన్నా దానిని సక్రమంగా చేయాలని మనవిచేస్తున్నాను

మీరు గ్రామీణాభివృద్ధికి ఏమి ఖర్చు చేశారు? ఇందులో మీరు గ్రామీణాభివృద్ధికి ఏమాత్రం స్పేర్ చేయలేదు గ్రామాలు మనదేశానికి, రాష్ట్రానికి పట్టుకొమ్మలు అని చెబు తున్నారే? అటువంటి గ్రామీణాభివృద్ధికి మీరు చేసే కార్యక్రమం ఏమిటి? యోజగార్ డబ్బు వస్తుంది కనుక దానిని మీరు ఖర్చు చేస్తారు, మేము ఖర్చు పెట్టము అని చెప్పే పరిస్థితి కనిపిస్తున్నది. గ్రామీణాభివృద్ధికి – ముఖ్యంగా – మంచినీటి అవసరాలకు మీరు ప్రొవైడ్ చేసినది చాలదు. ఎప్పటికప్పుడు ప్రతిసంవత్సరం ఏదో ఒక వర్షం, ఏదో ఒక తుపాను, ఏదోఒక వరద – వాటిలో మొత్తం కమ్యూనికేషన్స్ అన్నీ కొట్టుకొని పోయిన పరిస్థితులు ఉన్నాయి. ఎక్కడా కూడా రహదారులు లేవు, పూర్తిగా పాడైపోయాయి. పాడైపోయిన రహదారులను తిరిగి పునర్నిర్మించవలసిన అవసరం ఉంది దానికి నిధులు ఏమీ కేటాయించడం జరగలేదు. వాటన్నింటికీ సరైన నిధులు కేటాయిస్తే గ్రామీణాభివృద్ధికి కొంత అయినా ఖర్చు చేసేటటువంటి అవకాశం కలుగుతుంది ఎవరికి ఏ అధికారాలు అప్పగించినా వారు ఆ అధికారాలను దుర్వినియోగం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారే తప్ప వాటిని సక్రమంగా అమలు చేయడం లేదు. నిజంగా సాంఘిక సంక్షేమం కోసం కాని సమాజాభివృద్ధి కోసం కాని కొంచెమైనా సమయం కేటాయిస్తే బాగుండేది. దేవాదాయశాఖ గురించి మనవిచేస్తాను ఈవేళ తిరుమల దేవస్థానానికి రెవిన్యూ సెక్రటరీగారిని ఛైర్మన్‌గా వేశారు ఆయనకు అసలు అక్కడ వెంకటేశ్వరస్వామి కనిపించడం లేదట, ఆయన దేవుడికోసం వెదుకుతున్నాడట. గతంలో ఉన్నటువంటి ఛైర్మన్ ఆ దేవుడినే మ్రింగి వేసాడేమో అనే పరిస్థితి ఈనాడు కనిపిస్తు న్నది. ఆయనకు ఆ దేవుడు ఎక్కడా కనిపించ లేదు. ఆ దేవుడు ఎక్కడ అనేదానికి ఒక జుడీషియల్ ఎంక్వయిరీ వేయవలసిన అవసరం ఏర్పడుతుందేమో? ఆనాడు తెలుగుదేశం గవర్నమెంటులో అనేకరకాలైన సదుపాయాలను చేస్తే ఈనాడు లడ్డూలకు కూడా కరువు ఏర్పడే పరిస్థితి తిరుపతిలో సృష్టించారు. ఇంతకన్నా దౌర్భాగ్యపు పరిస్థితి ఏమిటి? ప్రతి విషయాన్నీ ఎవరు చూసుకుంటారు? దీనిని మీరు ఎవరికైతే అప్పగించారో వారు దేవాలయా లకు వెళ్ళేవారు, దైవభక్తి, దైవచింతన కలిగినటువంటివారు అయితే బాగుంటుంది. కనీసం అటువంటి వారిని చూసి ఎన్నిక చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. సి.జి.ఎఫ్. గ్రాంట్సు గురించి మనవిచేస్తాను. రాష్ట్రంలో అనేక దేవాలయాల తరఫున ఆ దేవాలయాలను పునర్నిర్మాణం చేసుకోవడం కోసం వారి తాలూకు కాంట్రిబ్యూషన్ను చెల్లించారు. 4 సంవత్సరాలనుంచి వారి ఫైల్సుయొక్క అతీగతీ ఏమీ కనిపించడం లేదు. వాటిని మంజూరు చేస్తున్నారా, లేదా? మీకు కావలసినటువంటి దేవాలయాలకు ఇచ్చి మిగిలిన వాటిని ప్రక్కకు పెట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయి సి.జి.ఎఫ్.గ్రాంట్సు చాలా

ఉన్నాయి. అందువల్ల వాటన్నింటినీ క్లియర్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. వాటిని క్లియర్ చేయాలని కోరుతున్నాను. 5 సంవత్సరాల నుంచి కళ్యాణమండపాలకు కాంట్రిబ్యూషను కట్టిన గ్రామాలు ఎన్నో ఉన్నాయి. తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపాల గురించి కాంట్రిబ్యూషన్సు కట్టడం జరిగింది. వాటిని పరిశీలన చేసి వాటికన్నింటికీ - గ్రామాలలో, పట్టణాలలో ఆ గ్రాంట్సు రిలీజ్ చేయడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. అవి అందరికీ పనికి వచ్చేవి. ఇందులో పార్టీల తాలూకు ప్రమేయం లేదు. ఆ కళ్యాణ మండపాలు ఎవరు నిర్మించినా వాటిని వాడుకునేవారు ప్రజలందరూ కనుక వాటికి త్వరగా డబ్బు రిలీజు చేయాలని మనవిచేస్తున్నాను.

ఈనాడు ప్రభుత్వంలో అవినీతి పైనుంచి క్రిందివరకు పెరిగిపోయి ఉండటంవల్ల గత 3 రోజులనుంచి పేపర్లు ఘోషిస్తున్నా, ప్రతిపక్షాలు ఘోషిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారి అవినీతికి పాల్పడి అరాచకాలు సృష్టిస్తూ ఉంటే, అవి స్పష్టంగా కనిపిస్తూ ఉంటే ఆయనను పనిష్ చేయడానికి ముందుకు రాలేని దౌర్భాగ్యపు పరిస్థితులలో ఈ ప్రభుత్వం ఉంటే ఈ ప్రభుత్వాన్ని ఏమి అనుకోవాలి? ఈ ప్రభుత్వానికి ఎక్కడ కంట్రోలు ఉందని అనుకోవాలని అడుగుతున్నాను. దానికి ఒక కారణం ఉంది. ఇంకొక ఐ.ఎ.ఎస్. అధికారి అయితే ఆయనను శిక్షించేవారు ఏమో కాని ఈ ఐ.ఎ.ఎస్. అధికారికి ఈ కాంగ్రెస్ పార్టీ చాలా రుణపడి ఉంది. ఎందుకంటే కోఆపరేటివ్ ఎన్నికలలో ఆయన కాంగ్రెస్ కార్యకర్తకన్నా ఎక్కువగా పనిచేసిన విషయం మీకు తెలుసు. ఆయన ఇద్దరు స్త్రీలను నామినేషను చేయాలనే రూలును ప్రవేశపెట్టారు. ప్రవేశపెట్టి చాలా చక్కగా ఉదయం వెళితే మధ్యాహ్నానికి నామినేషన్ పత్రాలు చేతికిచ్చి పంపించినటువంటి ఈ సీనియర్ అధికారి.అందువల్ల ఆయన ఎన్ని అరాచకాలు చేసినా, ఎన్ని ఘోరాలు చేసినా ఆయన తాలూకు ఇంట్రెస్టును కాపాడవలసిన బాధ్యత ఈ కాంగ్రెస్ పార్టీ మీద, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉంది. కనుక ఆయనమీద చర్య తీసుకొనడానికి మీరు ఏ మాత్రం ముందుకు రాలేదనీ స్పష్టం అవుతున్నది. కాని కొంచెమైనా ప్రజలు ఏమి అనుకుంటారోననే భయమైనా లేదు. ఏ అధికారి తప్పు చేసినా వారిని మన్నించే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అది మాటలలో ఉంటే సరిపోదు. ఇంత టైం తీసుకోవలసిన అవసరం లేదు. దానిమీద సరైన చర్య తీసుకుంటే ప్రజలకు ప్రభుత్వంమీద కొంతైనా విశ్వాసం ఉంటుంది. ఇతర అధికారులు ఆ అధికారిని ఫాలో కాకుండా మనం వెళ్తే మనం కూడా ఈ ప్రభుత్వంలో బలి అయిపోతాము అనే భయం ఉంటుంది. ఇతరులు ఇటువంటి అన్యాయాలు చేయకుండా మీరు కాపాడినవారు అవుతారు అని మనవిచేస్తున్నాను.

లా అండ్ ఆర్డరు విషయం మనవిచేస్తాను. విత్ డ్రాయల్ ఆఫ్ కేసెస్ గురించి మనవి చేస్తాను. ఎవరు ముఖ్యమంత్రి అయినా గతంలో పేరుకుపోయిన కేసులన్నీ వెతికి వెతికి మన కార్యకర్తలమీద ఏమి కేసులు ఉన్నాయి, వాటన్నింటినీ తీసి పారవేద్దామనే పరిస్థితులు సృష్టించడం జరిగింది. దానిలో అనేక రకాలైన కేసులు ఉపసంహరించుకొనడం జరిగింది.
1.20 ఈ విధముగా చేయడంవలన దీని తాలూకు ప్రభావం సమాజంలోని యువకులకు క్రిమినల్
మ. మెంటాలిటీకి పోయే పరిస్థితులు కల్పించిన వారవుతున్నారు. వారికి ఏమి చేసినా ఫరవాలేదు అనే ధీమా ఏర్పడుతూంది. ఏదో ఒక పార్టీలో చేరడం ఆ విధముగా రాజకీయాల్లోకి వారు రావడం జరుగుతున్నది. కోర్టుల్లో కేసులు పెట్టినా ఫరవాలేదు, ఏదో ఒక జండా

పట్టుకుని తిరిగినట్లయితే కేసులు తీసి వేస్తారనే ధీమా వారిలో వచ్చింది. వారిలో క్రిమినల్ మెంటాలిటీ ఏర్పడుతోంది. వారు ఏమి చేసినా ఫరవాలేదు అనే ఆశలు కల్పించడం జరుగుతున్నది. వారిలో క్రిమినల్ మెంటాలిటీ పెరగడం వలన లా అండ్ ఆర్డర్ పరిస్థితి క్షీణిస్తూంది. శాంతి లేదు. అశాంతి ఎక్కువ అయినది. యువకులలో 14 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల వరకు వయస్సు కలిగినటువంటి పిల్లలను ఈ విధముగా పాడు చేసినటువంటి క్రెడిట్ కాంగ్రెసు పార్టీకి దక్కుతూంది అని చెప్పడానికి నేను విచారిస్తున్నాను. రాజకీయాల్లోకి పోతే ఏదైనా ఒక తప్పు చేస్తే మనలను ఏమి శిక్షించరు, మనం ఏమి చేసినా నడిచిపోతుందనే ధీమా యువకుల్లో ఉంది. వైడన్‌గా బ్రాడ్ రేంజ్‌తో ఆలోచించడం లేదు. యిది సక్రమమైన పద్ధతి కాదు. దీని గురించి ఆలోచించవలసిన పరిస్థితి ఉన్నది. ఈ రాష్ట్రములో శాంతి భద్రతలను కాపాడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వముపైన ఉంది. ఆర్థిక మంత్రి శ్రీ రోశయ్యగారు 7689 కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అందులో 234 కోట్ల రూపాయలు డెఫిసిట్ అని చూపించారు. మంత్రిగారు వారి బడ్జెట్ ప్రసంగంలో చివరిలో ఈ లోటు భర్తీ చేయడానికి మన రాష్ట్రానికి గల అవకాశాలన్నీ పూర్తిగా వినియోగించుకోవడంలో అన్ని వర్గాల ప్రజల సహకారాన్ని అందుకోవడానికి కృషి చేస్తామని, ఇతర రాబడుల తీరును పరిశీలించిన మీదట – అవసరమని భావించిన పక్షంలో అదనపు వనరుల సమీకరణకు అవసరమైన ప్రతిపాదనలు తీసుకొస్తాం అని చెప్పారు.

ఛైర్మన్:– 234 కోట్ల రూపాయలు కాదు లోటు, 274 కోట్ల రూపాయలు లోటు.....

శ్రీ డి. వీరభద్రరావు:– ....ఈ 278 కోట్ల రూపాయలు లోటు భర్తీ చేయడానికి రకరకాలైన కొత్త పన్నులు సృష్టించకండి. సామాన్య మానవుడి మీద భారము వేయకండి. దీనికి వేరే మార్గాలు చూపినట్లయితే బాగుంటుంది. సెంట్రల్ గవర్నమెంటు నుంచి వచ్చే టాక్సెస్ షేరు తగ్గింది, ఎక్సైజు ఇన్‌కం కూడా తగ్గుతుంది కాబట్టి, ఈ లోటును అంతా సామాన్య మానవుని మీద వేసి సామాన్య మానవునికి బర్డెన్ పెట్టకండి. మనకున్న అప్పుల బాధ చూసినట్లయితే 9300 కోట్ల రూపాయల వరకు మనము అప్పులపాలై ఉన్నాము. యిప్పుడు మన పరిస్థితి ఎట్లాగు ఉందంటే "అప్పు యిచ్చువాడు వైద్యుడు" అన్నట్లుగా ఉంది. విదేశాల వారిని డాక్టర్ల క్రింద తయారు చేసినాము. విదేశాల నుంచి అప్పులు తీసుకుని రావడం ఆ విధముగా రాష్ట్రాలను అప్పులపాలు చేయడంగా కనపడుతోంది. మహాత్మాగాంధీగారు ఏమన్నారు అంటే – గ్రామీణ స్వావలంబన, స్వయం పోషకత్వం కావాలని అన్నారు. కాని అది ఎక్కడా కనిపించడం లేదు. స్వయం పోషకత్వము కనిపించడం లేదు. ప్లానింగ్ కమీషనులో ఏమన్నారు అంటే – నరేన్‌గారు ఛైర్మన్‌గా ఉన్నారు, మన్‌మోహన్‌సింగ్‌గారు సెక్రటరీగా ఉన్నారు. ఆ రిపోర్టులో ఏమి చెప్పినారంటే, విదేశాల నుంచి త్వరితగతిన అప్పులు తీసుకుని రావడం వలన అవి యిప్పటికే 29,251 కోట్ల రూపాయలు బకాయీలుపడి ఉన్నామని చెప్పారు. డెట్ విషయంలో రాష్ట్రంలో చూసినట్లయితే 11,153 కోట్ల రూపాయలు ఉంటే, కేవలం 12.76 శాతం అప్పుల వడ్డీ క్రింద పోతున్నది అంటే, ఎంత శాతము అప్పుల వడ్డీ తీర్చడానికి పోతున్నదనేది ఆలోచించమని కోరుతున్నాను. కెనడియన్ స్కాలర్ శ్రీ చెక్‌డానిస్కీ తాలూకు రిపోర్టులో 74 దేశాలు ప్రపంచ బ్యాంకు

నుంచి అప్పులు తీసుకుని వచ్చి ఆర్థికంగా ఆ 74 దేశాలు బాగా చితికిపోయినవని తన తాలూకు రేసెర్చి రిపోర్టులో తెలపడం జరిగింది. దీనిని బట్టి అప్పుల గురించి పునరాలోచన చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని నేను ఈ సందర్భములో మనవిచేస్తున్నాను. డెవలప్‌మెంట్ ఏక్టివిటీస్ ఏమైనా కనపడుతున్నాయా అంటే, ఏమీ కనిపించడం లేదు. ఈ సంవత్సరము చూసినట్లయితే, 67.90 శాతము డెవలప్‌మెంట్ ఏక్టివిటీస్ గురించి ఎక్స్‌పెండిచరు ఉంది. 1988-89 సంవత్సరములో తెలుగుదేశం ప్రభుత్వము 73.67 పర్సంటు డెవలప్‌మెంటు ఏక్టివిటీస్ గురించి ఖర్చు పెట్టారు. యిప్పుడు డెవలప్‌మెంట్ ఏక్టివిటీస్ గురించి ఎంత శాతము తగ్గిందో ఆలోచించండి. డెవలప్‌మెంట్ ఏక్టివిటీస్ గురించి ఎక్స్‌పెండిచరు తగ్గకుండా చూడాలి, పెంచడానికి ప్రయత్నం చేయాలి. ఎక్స్‌పెండిచరు తగ్గించడానికి ప్రయత్నాలు చేయకూడదని మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వము నడుస్తున్నదా అని చూసినట్లయితే ఆలోచన చేసినట్లయితే ఎక్కడా కూడా నడుస్తున్నటువంటి దాఖలాలు కనపడడం లేదు. పంచాయతీలకు టర్మ్ మార్చిలో అయిపోతున్నది. కాని పంచాయతీలను కొనసాగిస్తారా? సర్పంచులను పదవులలో కొనసాగిస్తారా? ఎన్నికలు పెడతారా? దీని గురించి అయ్యే ఖర్చు గురించి ఎక్కడా కూడా బడ్జెట్‌లో చూపించలేదు. ఎన్నికల విషయం ఎక్కడా కూడా మెన్షను చేయలేదు. దీని గురించి మంత్రిగారు స్పష్టముగా చెప్పినట్లయితే బాగుంటుంది. మండలాలు ఉంటాయా, లేదా? విఠల్‌గారి రిపోర్టులో మండలాలు వైడ్ పెంచమని రికమెండ్ చేశారు. మండలాలను కంటిన్యూ చేస్తున్నారా? వాటి వైడ్‌ను పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారా? వీటికి ఎన్నికలు జరుపవలసిన టైము దాదాపు ఒక సంవత్సరము దాటిపోయింది. జిల్లా పరిషత్తులలో పీపుల్ రిప్రజెంటేటివ్స్ లేరు. మండలాలలో లేరు. మునిసిపాలిటీలలో ప్రజా ప్రతినిధులు లేరు. మునిసిపల్ శాఖామాత్యులు శ్రీ ఎం. నరసింహారెడ్డిగారు మునిసిపల్ ఎన్నికల గురించి డేట్స్ చెబుతున్నారు, కాని అది ఎంత వరకు ముందుకు పోతుందనేది వేచి చూడాలి. రాష్ట్రములో షుగర్ ఫ్యాక్టరీల విషయంలో పూర్తిగా ఎన్నికలు జరుపకుండా నామినేషన్సు మీద ఆధారపడి ఉండవలసిన పరిస్థితులు సృష్టించారు. యం.డి.లు లేరు. ఇన్‌ఛార్జి యం.డి.లు ఉన్నారు. కోట్ల రూపాయలు ఈ ఫ్యాక్టరీలు మీద పెట్టి నడుపుతారు. రైతులు తాలూకు భవిష్యత్తు వీటి మీద ఆధారపడి ఉంటుంది. వాళ్లు అడవి అమ్ముకుని షేర్సు కొనుక్కుంటున్నారు. కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు ఎస్టాబ్లిష్ చేసినారు. ఎన్నికలు పెట్టరు. ఎం.పి.లు, ఎం.ఎల్.ఏ.లు మండలాలలోను, జిల్లా ప్రజాపరిషత్తులలోను, మునిసిపాలిటీలలోను ఎక్స్ అఫీషియో మెంబర్సుగా ఉంటారని చట్ట ప్రకారంగా ఉంది. ఏ లోకల్ బాడీస్ వారు కూడా వీరిని పిలవడం లేదు. కమిటీస్‌గానీ, కౌన్సిల్స్‌గాని ఉన్నట్లయితే ఉంటారు. అక్కడున్నటువంటి నిధులు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి చర్చించే విషయంలో అవకాశాలు వీరికి సర్క్యులర్ ద్వారా యివ్వలేదు. అంతా అధికారులకే అధికారాలు యిచ్చి ప్రజా ప్రతినిదులకు అవకాశం లేకుండా చేశారు. వీరు ఎక్స్ అఫీషియో మెంబర్సుగా ఉండడానికి చట్ట ప్రకారంగా ఉన్నప్పటికీ వీరికి పార్టిసిపేట్ చేయడానికి షేర్ లేకుండా చేస్తున్నారు. దీని విషయంలో కలెక్టర్సు కూడా వ్రాయడం జరిగింది. ప్రజా ప్రతినిధులకు ఈ ప్రభుత్వము ఎందుకు విలువ యివ్వడం లేదు. దీని గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదు ఈ ప్రభుత్వం. దీని గురించి ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మన్‌మోహన్‌సింగ్ బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ చెప్పినాడు - ఒక సృష్టించిన మనిషి - ఆ మనిషికి దేవుడు ప్రత్యక్షమైతే నువ్వు నాకు

ఏమిస్తావనే పరిస్థితులు కనపడుతున్నాయన్నారు..... ఆ దేవుడే, ఈవాళ ఆంధ్రప్రదేశ్‌లో వున్న పరిస్థితి చూస్తే, మన్‌మోహన్‌సింగు గారికి దేవుడు ప్రత్యక్షమైతే, అక్కడ కాదు, 1.30 ఆంధ్రప్రదేశ్‌లో కూడా మీ ప్రభుత్వమే వుంది. అక్కడ వారు సక్రమంగా లేరు కాబట్టి, మ. వారికి ఏమి కావాలో అడగండి, వారు సక్రమంగా ప్రజలను పాలించే పరిస్థితిని తీసుకొని రండని చెపితే, ఇక్కడ మీరు చూస్తే, ఆ దేవుడే వచ్చి, మీలోవున్న ఒకరికి ప్రత్యక్షమయి, అయ్యా, ఏమి కావలెను, మీకు కావలసిన కోరిక ఏమిటో నీవు అడుగు అని అడిగితే మరి యొక్క వర్గము అడుగుతోంది నన్ను. ప్రక్కన వున్నవారున్నారు. అసమ్మతినో, సమ్మతినో ఏదో వుంటుంది. ఇప్పుడు, ఆ ప్రక్కన వున్న వాడిని ఏమి కావాలని అడిగే పరిస్థితులున్నాయి. అసలు ప్రక్కన వున్న వాడిని అడుగుతాడు. నీకు ఏమి కావాలో చెప్ప వయ్యా అని అంటాడు. దానికి అతను, అతను అడిగిన దానికి డబుల్ ఇవ్వండని అడుగుతా నని అన్నాడట. అప్పుడు ప్రక్కన వున్న వాని దగ్గరకు వెళ్ళి, నీకు ఏమి కావాలని ఆయ నను దేవుడు అడిగితే, అతను ఏమి అడిగాడని అంటాడు. అతను నీవు అడిగిన దానికి డబుల్ కావాలని అన్నాడని చెబితే, నాకు ఒక కన్ను తీసివేయాలని అన్నాడు. ఎప్పుడయితే మొదటి వానికి ఒక కన్ను తీసివేశాడో, రెండవ వానికి రెండు కండ్లు పోయాయి; ఈవిధంగా సమ్మతి, అసమ్మతి పేరుతో రాష్ట్రాన్ని పాలించే అవకాశాలు ఏమాత్రం కనిపించడం లేదు. ఎప్పుడూ ఏవిధంగా ఎవరిని కొట్టాలో అవే చెబుతున్నారు. అసలు ప్రజలకు ఏమి కావాలి? మీకు కావలసిన పనులు ఏమి? ఏవిధంగా ప్రభుత్వాన్ని నడపాలి, ఇలాంటి పరిస్థితులు ఏమాత్రం చూపించడం లేదు. కొంత మంది సభ్యులను నక్సలైట్లు ఎత్తుకొని పోతూ వుంటే, కొంత మంది సభ్యులు అసమ్మతి పేరు చెప్పుకొని, నక్సలైట్లలో కలిసిపోయే పరిస్థితులు ఈనాడు ఏర్పడ్డాయి. ఈ ప్రభుత్వము ఎక్కడికి పోతున్నది? దేనికయినా అర్థం వుండాలి. రాష్ట్రాభివృద్ధి కోసము కృషిచేసే విధానం కూడా వుండాలి; కాని ఈ విధంగా వుండడం అన్యాయం.

ఇక్కడ ఎక్సయిజ్ రాష్ట్ర ప్రధానాంశం. ఇందులో 922 కోట్లు కేటాయించడం జరిగింది. అంటే ఈ సంవత్సరం 60 కోట్లు ఎక్కువగా కేటాయించారు. ఎక్సయిజ్ నుండి ఎక్స్‌ట్రా ఏక్సెప్ట్ చేస్తున్నది 7 శాతం. ఒక ప్రక్క రాష్ట్రమంతటా, సారాను నిషేధించాలని, సారా వుండడానికి వీలులేదని మహిళలు ఉద్యమం చేస్తూ వుంటే, ముఖ్యమంత్రిగారు ఏమం టున్నారు? సారాను తప్పనిసరిగా తీసివేయడానికి ప్రయత్నము చేస్తామని అంటున్నారు. కానీ మీకు చిత్తశుద్ధి వుంటే – రోశయ్యగారి అధ్యక్షతన అనేకమంది నుండి సలహాలు తీసుకొన్నారు. ఇంకా ఈ బడ్జెటులో చూపిస్తున్నారు తప్ప, దీన్ని రెడ్యూజ్ చేసే అవకాశం ఎక్కడా కనిపించడం లేదు. త్రాగుడువల్ల ప్రమాదముందని మీరూ, మేమూ అందరం కలిసి చెబుతాము, కానీ సారాను మేము తీయమని చెబుతున్నారు.

సిగరెట్ ఈజ్ ఇంజూరియస్ టు ది హెల్త్. సిగరెట్ ఆరోగ్యానికి హానికరము అని ప్యాకెట్‌మీద వ్రాసి ప్రచారము చేస్తే సరిపోతుందా? ఆవిధంగా అయితే సారా ప్యాకెట్ మీద కూడా వ్రాసి స్టాంపు కొడితే సరిపోతుందా? ప్రచారం చేస్తే సరిపోతుందా? ఏదోవిధంగా తొలగించడానికి ప్రయత్నం చేయాలిగాని, ఏమాత్రం తొలగించడానికి ప్రయత్నం చేయ కుండా, పైపెచ్చు అదనంగా రాబడి ఎక్స్‌పెక్ట్ చేయడం చూస్తే, చాలా ఆశ్చర్యంగా వుంది.

బ్రూవరీస్ వాటి తాలూకు జి.వో.లను అబేయన్స్‌లో పెట్టారు కానీ, కాన్సెల్ చేయలేదు. వాటిని కాన్సెల్ చేయకుండా, దీన్ని ప్రజలు మరచిపోతారని – అప్పటికే ఒక మంత్రిని శాక్ చేశారు. ఒక మంత్రిని పైకి పంపించారు. మొత్తం రాష్ట్ర ప్రజలు జి.ఓ.ల గురించి అడిగారని అనుకొంటున్నారు తప్ప, ముఖ్యమంత్రిగారి తాలూకు ప్రమేయమే లేకుండా, ఏమాత్రం కూడా ఇంత పెద్ద జి.ఓ.లను ఇష్యూ చేయరు అని ప్రజలందరూ భావిస్తున్నారు. ఎవరు చేశారు ఈ పరిస్థితులు? ముఖ్యమంత్రిగారు చేశారా? వారి కొడుకు చేశారా? ఎవరి ప్రోత్సాహముతో చేశారు? గతాన్ని ప్రజలు మరచిపోరు. ఆలోచన చేసి, నీతి నిజాయితీలకు నిలబడిన ప్రభుత్వమయితే, జి.ఓ.లను రద్దు చేయండి. జుడీషియల్ ఎంక్వయిరీ దేని కోసము? ఎవరు ఎంత ఇచ్చారు అని చెప్పడానికా? ఇమ్ముకొన్న వాడు చెబుతాడా? పుచ్చు కొన్నవాడు చెబుతాడా? మీరు సమస్యను పరిష్కరించుకొనదలచుకుంటే, ముందు జి.ఓ. లను రద్దు చేయండి. ముఖ్యమంత్రి గారి తాలూకు ఒక మెన్షన్ సారాను ఏ రీతిలో నిషేధిస్తారనేది ఎక్కడా కనబరచలేదు. సారాను నిషేధించడంలో ప్రజలు సంతోషపడేలాగా వ్యవహరిస్తామనీ, సారా దురలవాట్లు మానుకోమనేలా ఉమ్మడిగా ప్రచారానికి ప్రాధాన్యత ఇవ్వాలని మొన్న గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ ముఖ్యమంత్రిగారు అన్నారు. దాన్ని ఎప్పుడు చేస్తారు? మీకు మంచి పనులకు సమయం చాలడం లేదు. ఇప్పుడు చాలా సమయం వుంది. కాబట్టి చేస్తామని అంటున్నారా? లేదు. ఎప్పుడు చేస్తారు? మీకు ఎంత సమయం కావాలి? ఆఫ్టర్ ఆల్ ఈ పెద్ద జి.ఓ.లు ఇష్యూ చేయ డానికి ఎంత టైం పట్టింది? కనీసం ఈ శాసనసభ సమావేశాలు పూర్తి అయ్యే లోపల నిర్ణయం తీసుకోమని, దీన్ని పునరాలోచన చేయాలని కోరుతున్నాను.

(బెల్)

కమర్షియల్ టాక్స్ రెవిన్యూను పెంచడానికి వుంది. ఏరియర్స్ వసూలు చేయడానికి మీరు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోండి. రాబడి అనుకున్నమేరకు వస్తుంది. హిందుస్థాన్ షిప్‌యార్డ్‌నుండి కొన్ని కోట్లరూపాయలు ఏరియర్స్ రావాలి. దాన్ని ఏమి చేశారు; ఎక్కడ చర్యలు తీసుకున్నారు? చర్యలు తీసుకోనన్ని అధికారులపై ఏమిచర్యలు తీసుకున్నారు? కమర్షియల్ టాక్స్ ఏరియర్స్ వసూలు చేయకుండా, అధికారులు ప్రయివేటు కంపెనీలతో కొల్యూడ్ అయి ప్రభుత్వానికి రెవిన్యూ రాకుండా చేస్తున్నారు. అందులో లీగల్ మ్యాటర్స్ సబ్‌జుడీస్, కోర్టులలో స్టేలు రావడం జరుగుతూ వుంటే, వాటిని వెకేట్ చేయించడానికి మీరు ఏమి ప్రయత్నం చేస్తున్నారు? నిజంగా వాటికి కొంతయినా ప్రయత్నము చేస్తే తప్పనిసరిగా అవి క్లియరయి టాక్స్ రావడానికి అవకాశముంటుంది.

మినరల్స్ కూడా ఇసుకపై గతములో ఆక్షన్ పెడితే ఆదాయం ఎక్కువగా వచ్చేది. కాంగ్రెసు ప్రభుత్వము వచ్చిన తరువాత పాలసీని మార్చారు. మార్చి ఎవరయితే నిరుద్యో గులుగా వున్నారో, వారికి మేము ఇస్తామని అన్నారు. నిజంగా నిరుద్యోగులయిన యువకులు మైన్స్‌లోకి రావడం లేదు. కేవలం కాపిటలిస్టులు బినామీ పేర్లను పెట్టుకొని, కనీసం వారికి ఒక రూపాయి కూడా ఇవ్వకుండా, వాటిని మేము వాడుకొంటున్నామని అనకుండా వాళ్లే వాడేస్తున్నారు. మరి ఈ విధంగా చేసినట్లయితే మీ ప్రభుత్వానికి రాబడి ఎక్కడ నుండి [illegible]? వసూలుచేసిన వారి దగ్గరే పన్నులు వసూలు చేస్తే ఎట్లా?

మినరల్స్ నుండి పన్ను ఎందుకు వసూలు చేయరు? యూత్సిప ఈనాడు ఫ్రస్ట్రేటు అయివున్నారు. కాంగ్రెసు మ్యానిఫెస్టోలో సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. దాని ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో సంవత్సరానికి 5 లక్షల ఉద్యోగాలుమీరు ఇవ్వవలసి ఉంది. మీరు వచ్చిన 3 సంవత్సరాలలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు; 50-60 వేల కంటే ఎక్కువ ఇవ్వలేదు. 30-4-92 సంవత్సరానికి 32.6 లక్షల నిరుద్యోగులుగా ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలలో నిరుద్యోగులుగా రిజిష్టరు చేసుకొని వున్నారు. ఏ.పి.పి.ఎస్. కొన్ని ఉద్యోగాలకు ఇంటర్వ్యూ కండక్ట్ చేశారు. ఫలితాలు రాకుండా నాలుగు సంవత్సరాల నుండి ఇంజనీర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గ్రేడు 2, గ్రేడు 4 కు పరీక్షలు అయిపోయాయి. ఫలితాలు రావడం లేదు. అన్ని పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. టీచర్స్, ప్రిన్సిపాల్స్ పోస్టులు ఖాళీగానే వున్నాయి. ఖర్చే కాలేదు. విద్యార్థులు తాలూకు పరిస్థితులు చూస్తే కొత్త కళాశాలలు ఏర్పాటుచేసే పరిస్థితి కనిపించడం లేదు. మూడు రెసిడెన్షియల్ ఎస్.టి. కాలేజీలు పెట్టారు తప్ప, అందులోకి విద్యార్థులు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని వాళ్ళకు హాస్టళ్ళను కట్టడానికి చర్యలు తీసుకోవలసి వుంది. అది చేయలేదు. వుమెన్ ఎండ్ చైల్డ్ వెల్‌ఫేర్ హాస్టళ్ళ పరిస్థితులు చూస్తే అక్కడ మ్యాట్రన్స్‌ను హెరాస్ చేస్తూ ఉంటే, అది వాళ్ళు భరించలేక స్యూయిసైడ్ చేసుకొనే పరిస్థితులు వచ్చాయి. వాటన్నిటినీ పరిశీలనలోకి తీసుకోవాలని కోరుతున్నాను. ఆంధ్ర యూనివర్సిటీకి చెందవలసిన ఒక పెద్ద స్థలాన్ని ఆర్.టి.సి. బస్సు స్టాండుకు వాడుకొనే పరిస్థితి వచ్చింది. వాటన్నిటినీ ఆలోచన చేసి, వాటిని సెట్‌రైట్ చేయవలసిన అవసరం ఎంతయినా వుందని విజ్ఞప్తి చేస్తున్నాను. వీటన్నింటి గురించి మీరు మరోసారి ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇక రైతుల తాలూకు విషయానికి 1.40 వస్తే వాటర్ సెస్ గురించి చెప్పాలి. అదేవిధంగా వారికి పట్టాదారు పాస్ బుక్స్ ఇవ్వనే లేదు. మ. రైతుల తాలూకు సంక్షేమాన్ని గురించి ఆలోచిస్తే మీరు ఇరిగేషన్ ప్రాధాన్యత ఇవ్వాలి. కాని ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వనేలేదు. ఈ సంవత్సరాన్ని 'మైనర్ ఇరిగేషన్ ఇయర్' అన్నారు. కాని దీనిని 'మైనర్ ఇరిగేషన్ ఇయర్' అనవలసినంతగా మీరు ఎలోకేషన్స్ ఎక్కడ చేశారని అడుగుతున్నాను. మైనర్ ఇరిగేషన్‌కు గత సంవత్సరం కంటే కేవలం 40 లక్షలు హెచ్చుగా కేటాయించారు. ఈరోజు ఎగ్రికల్చరల్ కనెక్షన్స్ చూస్తే పోల్స్ వేయడానికి రైతు 70 వేల రూపాయలు కట్టాలని ఎ.పి.ఎస్.ఇ. బోర్డువారు నోటీసులు ఇస్తున్నారు. రైతులకు ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన రాయితీలను మీరు రద్దు చేయడమే కాకుండా ఈ వేళ రైతుకు అసలు ఏమాత్రం సహాయంచేసే పరిస్థితిలేదు. రైతుల సంక్షేమాన్ని కోరి మార్కెటింగ్ కమిటీలనూ, కర్షకపరిషత్‌నూ ఏర్పాటుచేస్తే కర్షక పరిషత్‌ను ఎట్లాగూ రద్దుచేశారు. కనీసం మార్కెట్ కమిటీలలోనైనారైతులను నియమించ కుండా వ్యాపారస్థులను ఛైర్మన్‌లగావేస్తూ, ఇలా రాజకీయ నాయకులకు పునరావాసం కల్పించడానికి వారిని ఛైర్మన్స్‌గా వేయడం న్యాయమా? మీ కాంగ్రెస్ పార్టీలో రైతులు లేరా? ఇలా వ్యాపారస్థులను మార్కెటింగ్ కమిటీల ఛైర్మన్లుగా నియమిస్తే రైతులకు ఏ మాత్రం న్యాయం జరగదు. పొగాకు రైతుల విషయానికి వస్తే....

ఛైర్మన్:- పొగాకు, చెరకు- వీటన్నింటిపై డిస్కస్ చేశాం. కొత్త పాయింట్స్ చెప్పండి....

శ్రీ డి. వీరభద్రరావు:- రైతుల గురించి చెపుతున్నాను. 1992వ సంవత్సరంలో మార్కెట్ చేసిన 13 వేల టన్నుల టొబాకోను ఎక్స్‌పోర్ట్ చేయడానికి వీలులేదు. ఈవేళ ఇక్కడ స్టాక్ వుండిపోయిందని పార్లమెంట్‌లో ప్రణబ్‌ముఖర్జీగారు చెప్పడం జరిగింది. దీనిపై ఏమి చర్య తీసుకొంటున్నారు. దీనిగురించి రాష్ట్రప్రభుత్వం తగిన చర్య తీసుకొని పర్‌ష్యూ చేయకపోతే టొబాకోనుగాని, మిర్చిని గాని ఎక్స్‌పోర్ట్ చేయలేని పరిస్థితి వస్తుంది ఈనాడు ఇప్పటికే మిర్చి, టొబాకో తాలూకు రేటు చాలా తగ్గిపోయింది అట్లాగే వేరుశనగ రేటు కూడా పూర్తిగా తగ్గిపోయిన పరిస్థితులు ఈనాడు కనపడు తున్నాయి రైతు ఏ మాత్రం లాభం పొందే అవకాశం కనిపించడం లేదు వీటన్నింటిని కూడా మీరు దృష్టిలో పెట్టుకొని రైతుల సంక్షేమం గురించి ఆలోచన చేయవలసిన అవసరం ఉంది

ఇక రెండవది రాష్ట్రంలో స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ విషయానికివస్తే చాలా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ సిక్ అయిపోయాయి.

ఛైర్మన్ – మీకు ఎంతోసేపు అవకాశం ఇచ్చాను మీరు ఛైర్‌తో కోఆపరేట్ చేయాలి

శ్రీ డి. వీరభద్రరావు – నాకు స్పీకర్‌గారు 40 నిముషాల టైం ఇచ్చారు. మీరు 25 నిముషాలనుంచి బెల్ కొడుతున్నారు. 40 నిముషాల టైం ఇచ్చి 25 నిముషాలనుంచి బెల్ కొడుతుంటూ ఎట్లా మాట్లాడగలుగుతాను? నేను లెక్చరర్‌ను కాబట్టి బెల్ కొట్టగానే క్లాసును ఆపుచేసే అలవాటు. ఇక్కడ మీరు 25 నిముషాలనుంచి బెల్‌కొడుతుంటే అర్థం లేకుండా పోతోంది. నాకు కాన్‌సన్‌ట్రేషన్ లేకుండా చేసి మాట్లాడమంటే ఎట్లా మాట్లాడ గలను? కంక్లూడ్ చేస్తున్నాను ఇక సిక్ ఇండస్ట్రీస్ విషయానికి వస్తే ముఖ్యమంత్రిగారు విప్లవాత్మకమైన విధానాలను ప్రవేశపెడతానని చెప్పడం జరిగింది. విప్లవాత్మకమైన విధానాలలో ప్రైవేటీకరణ కూడా ఇక విధానమని ప్రభుత్వం భావించినట్లుగా ఉంది. ఆల్విన్ వంటి ఇండస్ట్రీస్‌ను కూడా ప్రైవేటీకరణ చేయడానికి ఏర్పాటుచేయడం జరుగుతోంది. సిక్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌ను రివైవ్‌చేసేందుకు బడ్జెట్‌లో ఏమాత్రం ప్రొవిజన్ కల్పించలేదు. ఈవేళ చిన్న చిన్న పరిశ్రమలను పెట్టుకొన్న నిరుద్యోగులు దివాళా తీసిన పరిస్థితులు ఉన్నాయి

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు).

ఈవేల గ్రామోదయ స్కీమ్స్‌ను కూడా ఇంప్లిమెంట్ చేయలేని పరిస్థితి. బ్యాంకులవారు ఫైనాన్స్ ఇవ్వడంలేదు బ్యాంకులవారు ఫైనాన్స్ ఇవ్వకపోవడంవల్ల చాలా గ్రామోదయ స్కీమ్స్‌ను శాంక్షన్ చేయకుండా వదలిపెట్టడం జరిగింది. కనీసం ఈ స్కీమ్స్ అయినా అమలు జరిగేట్లు చూడాలని మనవిచేస్తున్నాను ఈ స్కీమ్స్ అయినా అమలుచేసి నిరుద్యోగులైనవారికి రిహేబిలిటేషన్ కల్పించవలసిన అవసరం ఉంది. మొన్న స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ మినిస్టరుగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. అదేమంటే గవర్నమెంట్ విల్ గేవ్ గేరంటీ అన్నారు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కు సంబంధించినంత వరకే ఈ విషయం చెప్పారు కాని సిక్ ఇండస్ట్రీస్ వారికి ప్రభుత్వం ఏవిధమైన గేరంటీ ఇస్తుందో స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను ఇకపోతే ఈనాడు లేబర్ అన్‌రెస్ట్ చాలా

పెరిగిపోయింది. మినిమం వేసెస్‌ను అమలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. ఇక పవర్ విషయానికి వస్తే థర్మల్ పవర్ ప్లాంట్స్‌ను ప్రైవేటీకరణ చేయడం జరిగింది. సంతోషకరం. కాని మీరు నూతనంగా 34 విద్యుత్ పథకాలకు 5 కోట్ల 71 లక్షలు మాత్రమే ఇచ్చారు. గత సంవత్సరం 7 కోట్ల 45 లక్షలు ఇస్తే ఈ సంవత్సరం ఆ మేరకైనా ఇవ్వకుండా ఇంకా తగ్గించడం జరిగింది. దాని తాలూకు వివరాలు కూడా ఇందులో విశదపరచడం జరగలేదని మనవిచేస్తున్నాను.

ఇక స్థానిక స్వపరిపాలన సంస్థల విషయం తీసుకొంటే అవి వాటి కాళ్ళమీద అవి నిలబడేటట్లుగా మీరు నిధులు కేటాయించవలసిన అవసరం ఉంది. కాని ప్రస్తుత పరిస్థితి చూస్తే అసలు అవి నడిచే అవకాశం ఏమాత్రం లేదు. అందువల్ల నేను మనవిచేసేది మైనర్ ఇరిగేషన్ విషయంనైతేనేమి, ఇలాంటి ఇతర విషయాలలోనైతేనేమి బడ్జెట్‌లో సక్రమమైన ఎలోకేషన్స్ చేశామని మీరు భావిస్తూ వుండవచ్చు కాని ఎలోకేషన్స్ సక్రమంగా లేవని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా రైతుల తాలూకు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, యువకుల తాలూకు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, అలాగే మహిళలు, బలహీనవర్గాలవారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఎఫెక్టివ్‌గా పనిచేయవలసిన అవసరం ఉంది. మీరు ఒక రూపాయి ఖర్చుపెట్టినా సరే లేక పది రూపాయలు ఖర్చుపెట్టినా సరే ఖర్చుపెట్టిన డబ్బు సద్వినియోగం అయ్యేవిధంగా, ఆ దిశలో ప్రభుత్వం ప్రయాణం చేయాలని తమద్వారా విజ్ఞప్తిచేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకూ కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. బాలరాజు (చింతపల్లి):- అధ్యక్షా, గత 23 రోజులుగా నేను తీవ్రవాదుల దిగ్బంధంలో వున్నప్పుడు మీరంతా సానుభూతి చూపించి, మీరు చేసిన విజ్ఞప్తుల మేరకు మమ్మల్ని తీవ్రవాదులు ప్రాణాలతో వదలివేయడం, అట్లాగే ప్రభుత్వం తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకొన్నందువల్లా ఈరోజు నేను తమముందు మాట్లాడేందుకు అవకాశం లభించిందని మనవిచేస్తున్నాను. నేను తీవ్రవాదుల నిర్బంధంలో ఉన్నప్పుడు మీరంతా సానుభూతిని చూపించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ నా నియోజకవర్గం లోని సమస్య గురించి మనవిచేస్తున్నాను. నా నియోజకవర్గంలో ప్రస్తుతం అతిసార వ్యాధి ప్రబలి నలుగురు గిరిజనులు చనిపోయినట్లుగా నాకు టెలిగ్రాం వచ్చింది. ఇది చెప్పడానికి ఇది సందర్భం కాకపోయినా ఈ విషయంలో తగిన చర్య తీసుకోవలసిందిగా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. నేను నిర్బంధంలో వున్నప్పుడు సమస్య సామరస్యపూర్వకంగా పరిష్కారం కావడానికి తోడ్పడినవారందరికీ కృతజతలు. అయితే దీనిని రాజకీయం చేసి సమ్మత, అసమ్మతో అని మాట్లాడడం భావ్యం కాదని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్న తాపత్రయంతో పనిచేసింది తప్ప ఇందులో వేరే ఉద్దేశం లేదని తెలియజేస్తూ ఈ అవకాశం కల్పించిన మీ అందరికీ, ముఖ్యంగా మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, 1993-94 బడ్జెట్‌పైన పెద్దలు పి. నాగేశ్వరరావు గారితో ప్రారంభించి శ్రీ బాలరాజుగారివరకూ 20 మంది మాట్లాడడం జరిగింది. నాగేశ్వర రావుగారు పాలడుగు వెంకట్రావుగారు, అశోకగజపతి రాజుగారు, బోడేపూడి వెంకటేశ్వర రావుగారు, గాదె వెంకటరెడ్డిగారు, ఇంద్రసేనారెడ్డిగారు, సజాద్‌గారు, జీవన్‌రెడ్డిగారు, ఓంకార్‌గారు.....

(అంతరాయం)

సారే ఇంద్రసేనారెడ్డిగారు ఎవరూ లేరు. రవీంద్రనాథరెడ్డిగారు మాట్లాడారు. అధ్యక్షా,
జీవన్‌రెడ్డిగారు, ఓంకార్, విఠల్‌రెడ్డి, సుబ్బారాయుడు, నర్సిరెడ్డి, ఎర్రన్నాయుడు,
1.50 పురుషోత్తమరావు, నర్సింహారెడ్డి, రామచంద్రరాజు, శ్రీమతి విజయలక్ష్మి, ఆంజనేయులు,
మ. దాడి వీరభద్రరావు, పి. బాలరాజు మాట్లాడారు. వారందరికీ కూడా కృతజ్ఞతలు తెలియ
పరుస్తున్నాను. మాట్లాడినవారే కాకుండా మాట్లాడే ఉత్సాహం వుండి, సమయాభావంతో
మాట్లాడలేకుండా పోయినవారికి రెండు కృతజ్ఞతలు తెలియపరుస్తున్నాను. మాట్లాడుతూ,
మంచి బడ్జెట్ అన్నారు — ఉన్నటువంటి పరిస్థితుల్లో యింత కంటే మంచి బడ్జెట్ ప్రవేశ
పెట్టడం సాధ్యం కాదని ముఖ్యమంత్రిగారిని, వారికి తోడు నన్ను కూడా అభినందించిన
మిత్రులు వున్నారు — వారికి నా కృతజ్ఞతలు. అలాగే యీ బడ్జెట్ బాగా లేదు. యీ
బడ్జెట్ ప్రజాసంక్షేమానికి ఉద్దేశించి కాదు, ఇంకా ఏమేమో చెప్పిన పెద్దలు కూడా
వున్నారు. వారికి కూడా ధన్యవాదాలు — ఎందుకంటే ఒక్కొక్కరి భావం ఒక్కొక్క రకంగా
ఉంటుంది అధ్యక్షా. ఈ బడ్జెట్‌ను, 1993-94 సంవత్సరానికి సంబంధించిన వార్షిక
బడ్జెట్‌ను రాష్ట్రంలో ఉన్న ఈనాడు వున్న పరిస్థితులను కూలంకషంగా ఆలోచించి
మనకున్న రెవిన్యూ ఎంత? దీన్ని ఏవిధంగా ఏ ఏ శాఖలకు ఎంత యివ్వాలని ఎక్సర్‌సైజ్
చేయడమే బడ్జెట్ అని తమకు తెలుసు. మాట్లాడిన అనేకమంది పెద్దలు యీ డిపార్ట్‌మెంట్‌కు
మీరు యిచ్చినది చాలదు, మీరు దానికవసరమైనంత పెట్టలేదు. ఇది చాలదు. చాలదు అని
చెప్పిన పెద్దలు ఎందరో ఉన్నారు. వారికి సవినయంగా ఒక్కటే మనవిచేస్తున్నాను. టోటల్
రెవెన్యూఎస్టేట్ ఎంతో తెలుసు. పెంచలేము కదా? అది మీరు కూడా అంగీకరిస్తున్నారు.
ఎలొకేషన్ చేసేటప్పుడు ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి తోచిన రీతిలో ప్రజాసంక్షేమాన్ని
దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రగతిని సాధించడానికి కావలసిన కేటాయింపులు చేయడం
జరిగింది. ప్రతిపక్షాలు గాని, ఏ పక్షంలో వున్న మిత్రులు అయినా సరే, యీ కేటా
యింపులు చాలవు అని చెప్పినటువంటివారు ఎక్కడ, ఎంత హెచ్చుగా వున్నదని
భావిస్తున్నారో ఏ కేటాయింపును ఏ మేరకు అయితే తగ్గించి, దాన్ని తీసుకుని ఎక్కడ
పెట్టాలనే మాట ఓవర్ ఆల్ పిక్చర్ యిచ్చినుంటే చాలా సంతోషపడి వుండేవాణ్ని. బహుశ:
వారు అనుకుని వుండవచ్చు, యిది అంతా మన ఎక్సర్‌సైజు కాదు; మాకు సంబంధించింది
కాదు, అనవచ్చు ఇది యింత, ఇది యింత అని చెప్పడం తప్ప మరొకటి కాదనే భావన
మిత్రులకు వుండవచ్చు. అధ్యక్షా, తమకు తెలుసు. 1992-93లో 1660కోట్ల ప్లానింగ్
బడ్జెట్ — పెంచిన బడ్జెట్ గాని అమలుపరిచాము. అంటే, 1996 కోట్లు, ఎన్ని విపత్కర
పరిస్థితులు వచ్చినప్పటికీ కూడా యీ బడ్జెట్‌ను అమలు పర్చడానికి ప్రయత్నం చేశాము.
ఇంకా అమలు చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను. 1993-94కు
సంబంధించినంతవరకు ప్రణాళికా సంఘం ఆమోదించినటువంటి 1851 కోట్లు అంతటితో
తృప్తి పడలేదు. రాష్ట్రప్రభుత్వం కొంత అదనంగా యీ బడ్జెట్‌ను పెంచుకోవాలని, కార్య
క్రమాలు చేపట్టాలనే భావంతో 2075 కోట్ల బడ్జెట్‌ను శాసనసభ ముందుకు తీసుకురావడం
జరిగింది. దీనిలో ఒక మాట పరోక్షంగా చెప్పారు. దాదాపుగా ప్రతిపక్షంలో వున్నవారందరు.
278 కోట్లు డెఫిసిట్ పెట్టారు. యిదిచాలా పెద్ద డెఫిసిట్ అన్నారు దీన్ని ఎట్లా భర్తీ
చేస్తారని ప్రశ్నించారు. వీరందరికీ నేను సవినయంగా మనవి చేస్తున్నాను ఒక్కటే. మీరు
చెప్పండి. 1992 లో బడ్జెట్ ప్రతిపాదనలు మీ ముందుకు తీసుకువచ్చినప్పుడు 239 కోట్లు
వుంటుందని అంచనా వేస్తున్నాము. కాని, అది యిప్పుడున్న లెక్కలప్రకారంగా ఆ లోటు
దాదాపుగా 53 కోట్లకు తగ్గింది. అంటే అదనపు పన్నులు లేకుండానే — కేంద్రప్రభుత్వం

యిచ్చిన అదనపు తోడ్పాటుగానీ, మన వ్యవస్థను సరళీకృతం చేయడం గానీ, వీటిద్వారా తగ్గించుకోగలిగాము. శ్రీ కె. విద్యాధరరావుగారికి లెక్కలు తెలుసు. 140 కోట్లు బడ్జెట్‌లో తప్పు చేశారని, చూపించలేదని అన్నారు. వారు చాలా పొరపాటు అవగాహనలో వున్నారు. ఇప్పటికిప్పుడు రు. 147 కోట్లలలో రు. 73 కోట్లు రిలీజ్ చేశాము. మిగతాది కూడా రిలీజ్ చేస్తాము. దానివల్ల డెఫిసిట్ తగ్గుతుంది దాన్ని మీరు చూపించారు. తగ్గించు కుంటామనే మాట కరెక్టు కాదు. మరొకమాట అంటున్నాను. ఏ రాష్ట్రంలో అయినా సరే, డెఫిసిట్ అనేది పర్సంటేజిలో లెక్కలు వేస్తారు. దయచేసి వారిని ఆలోచించాలని కోరుతున్నాను. ఇదివరలో కాంగ్రెసేతర ప్రభుత్వం పరిపాలనలో చూసినప్పుడు మీరు డెఫిసిట్ చూపించారా లేదా, మీరు చూపించారు, నేను చూపిస్తాను అని నా వాదన కాదు. డెఫిసిట్ ఫైనాన్స్ యీ రోజు దేశంలో కాదు, ప్రపంచంలో కూడా తప్పనిసరి పరిస్థితుల్లో అవుతున్నాయి అని దయచేసి గమనంలో పెట్టుకోవాలి. వీటన్నిటినీ చూస్తే, 'పిండి కొద్దీ రొట్టె' అంతకు మించి అక్కరలేదంటే, ఫలితాలు సాధించుకోలేము. ఆ బాధతోనే మనవి చేస్తున్నాను. మరొక్క అడుగు ముందుకువేసి – ఒక్కమాటలో చెప్పాలంటే, డెఫిసిట్ ఫైనాన్సింగ్ ద్వారా మనం ప్రోగ్రెసివ్ కార్యక్రమాలు చేపట్టడానికి కారణభూతమవుతుందనే మాట అంగీకరిస్తు న్నాము. 1993-94లో మొత్తం టోటల్ ఎక్స్‌పెండిచరు 9217.66 లక్షలు దీనిలో డెఫిసిట్ రు. 278.3 లక్షలు అధ్యక్షా, పర్సంటేజ్‌గా చూస్తే 3.02 అవుతుంది. అలాగే, 1989-90లో కె. విద్యాధరరావుగారు గుర్తుపెట్టుకుని, నోట్ చేసుకుని మళ్ళీ ఏదైనా వుంటే చెప్పాలి? 1989-90 లో 5381 కోట్ల 71 లక్షలు టోటల్ ఎక్స్‌పెండిచరు వుండగా అధ్యక్షా, లోటు ఎంతో తెలుసా? రు. 230 కోట్ల 40 లక్షలు – పర్సెంటు ఎంత లెక్క వేశారంటే, 4.28 అవుతుంది. మీరు ఆ రోజు డెఫిసిట్ చూపించారు కదా, మేము కూడా అలాగే చూపిస్తాము మమ్మల్ని ఎందుకు అంటారనే మొండి వాదన కాదు. దేశం మొత్తం మీద ప్రత్యేకంగా మనరాష్ట్రంలో కూడా యీనాడు వున్న పరిస్థితిలో మనకు అనేకమైన కార్యక్రమాలు చేపట్టాలని ఆలోచిస్తున్నప్పుడు డెఫిసిట్ ఫైనాన్సింగ్ తప్పనిసరి పరిస్థితి అనే మాట మాత్రం నేను మరొక్కసారి మనవిచేస్తున్నాను. డెఫిసిట్ ఫైనాన్సింగ్‌ను దృష్టిలో పెట్టుకుని చేశారు. ఒక ప్రధానమైన సూచన చేశారు. అనేకమంది పెద్దలు చేసిన సూచన ఏమిటంటే, మీరు కలెక్షన్స్ పెంచడం లేదు అన్నారు. – సేల్సు టాక్సుకు సంబంధించి నంతవరకు ఇంకా చాలా వచ్చే అవకాశం వుందని చెప్పారు. నిరంతరంగా పనిచేస్తున్న యీ ప్రభుత్వం సాధ్యమైనంత హెచ్చు మొత్తాన్ని రాబట్టడానికి వున్న అవకాశాలను గురించి ఎప్పుడు కూడా మేము ఆలోచన చేస్తాము. నిర్లక్ష్యం చేయడం లేదనే మాట మనవి చేస్తున్నాను. 1984-85 లో కాస్త కొత్తగా తెలుగుదేశం వచ్చిన రోజుల్లో సేల్సు టాక్సు 607 కోట్లు వచ్చేది. 1989-90లో 1909 కోట్లకు పెరిగింది. ఆ రోజుల్లో పర్సెంట్ ఎంత పెరిగింది? 99.0 పెరిగింది. మేము అధికారంలోకి వచ్చిన తరువాత మూడేళ్ళలో 1900 కోట్ల నుంచి 1994లో 2283 కోట్ల పెరుగుదల అంచనా వేసుకుంటే, 89.0 పర్సెంటు వస్తుంది. మూడు సంవత్సరాలలో రూపాయి వాల్యూ గురించి కూడా చెప్పుతున్నారు. వారు వున్న రోజులలో కూడా సేల్స్‌టాక్స్ కలెక్షన్స్ పెంచడానికి అనేకమైన కారణాలు వున్నాయి. మీకు ఏ కారణాలున్నాయో, మాకు కూడా అవే కారణాలు వున్నాయి. కొత్తగా సేల్సు టాక్సు పెంచకుండానే ఇన్‌ఫ్లేషన్ అనవచ్చు. మరొక్కటి అనవచ్చు. ఈ సందర్భంలో మరొక్క మాట చెప్పవచ్చు. ఇన్‌ఫ్లేషన్ కూడా మీరు చూశారు. కేంద్రప్రభుత్వ ఆర్థిక శాఖామంత్రి ప్రకటించిన బడ్జెట్‌ను 17.00 శాతం నుంచి 7 శాతానికి ఇన్‌ఫ్లేషన్ తగ్గించ

డానికి ప్రయత్నం జరుగుతోంది. కనుక మీరు ఏరకమైన భాషలో చెప్పినా...

(ఇంటరప్షన్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- వారికి (టి.డి.పి. వారిని ఉద్దేశించి) అది ఆఖరి బడ్జెటు. మీకూ ఆఖరు బడ్జెటు అనుకుంటే మీ యిష్టం.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వారందరికీ తెలుసు. కాంగ్రెసు పార్టీకి ఆఖరు అంటూ వుండదు. దేశప్రజలు విశ్వాసం వుంచినంతవరకు ఈ ప్రయాణం యిట్లాగే కొనసాగుతుంది. ఇప్పటికి 108 సంవత్సరాలుగా వున్నాము. మఖలో పుట్టి పుబ్బలో పోయే పార్టీలు కొన్ని వుంటాయి. వాటితో మమ్ములను పోల్చవద్దు. చాలామంది పెద్దలు ఏమి చెప్పారంటే - విదేశీ రుణం పెరుగుతోంది. ప్రపంచబ్యాంకు కానివ్వండి. ఐ.యం.యఫ్. కానివ్వండి. ఎక్కడ అప్పు దొరుకుతే అక్కడ అప్పుతెస్తున్నారు అని చెప్పడం జరిగింది. అప్పులతో డంభాచారం చేయడం బాగా లేదని కూడా చెప్పారు. ఈ సందర్భంగా మరొకమాట మనవిచేయాలి అధ్యక్షా. అప్పు మా కాలంలోనే తెచ్చుకున్నామా అధ్యక్షా. వారికాలంలో తెచ్చుకోలేదా; మొన్న కేంద్రంలో వున్న ఒక నాయకుడు చెప్పారు. ఐ.యం.యఫ్. దగ్గరకు వీరంతా పరుగెడుతున్నారు అని. పేరు చెప్పను. పేరు చెప్పడం ఉచితం కాదు. ఆ నాయకుడే ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు స్వయంగా ఐ.యం.యఫ్. దగ్గరకు వెళ్ళి వచ్చారు. ఆయన వెళ్ళినప్పుడు పరపతి పుట్టలేదు. ఇప్పుడు గౌరవం. పరపతి పెరిగింది కాబట్టి అప్పు పుట్టింది. 1982-83 నుండి 1989-90 వరకు ఈ రాష్ట్రంలో అప్పులు ఎలా పెరిగాయో ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. 1982 వరకు రూ. 2,078 కోట్ల అప్పు వుండగా 1989-90 ఆర్థిక సంవత్సరం చివరకు అది రూ. 5,273 కోట్లకు పెరిగింది. అంటే పర్సంటేజ్ తీసుకుంటే 153.74 శాతానికి పెరిగింది. నాగేశ్వరరావుగారూ, దయచేసి మీరు నోట్ చేసుకోవాలి. అదేవిధంగా గత మూడు సంవత్సరాల్లో రూ. 5,273 కోట్ల నుండి రూ. 8,243 కోట్లకు రుణభారం పెరిగింది. పర్సంటేజ్ తీసుకుంటే వారి కాలంలో 153.74 శాతం పెరుగుతే, మా కాలంలో 56.33 శాతం మాత్రమే పెరిగింది.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- అది ఏడు సంవత్సరాలయితే, ఇది మూడు సంవత్సరాలు, అది కూడా చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఎందుకు ఉలిక్కిపడతారో అర్థం కావడం లేదు. నేను తప్పు చేశారు అని అనలేదు. చేయడం తప్పని అననేలేదు. ఎందుకు రుణం చేశారని అనలేదు. రుణం తీసుకురావడం తప్పుదు. పెద్ద పెద్ద కార్యక్రమాలను చేపట్టినప్పుడు, మన దగ్గర నిధులు తక్కువ వున్నప్పుడు ఎక్కడనుండి అయినా పరపతి తీసుకోవడం తప్పుదు అని చెబుతున్నాను. అంతేతప్ప మరొకటి కాదు. అప్పుడు 153.74 శాతం అయితే, యిప్పుడు 56.33 శాతం మాత్రమే అని చెబుతున్నాను. చంద్రబాబునాయుడుగారు ఏళ్ళ సంగతి ఏదో అంటున్నారు. నేను వారికి విమర్శించడం లేదు. వాస్తవాలను ఎప్రిషియేట్ చేయవలసిందిగా మనవిచేస్తున్నాను. ఏ రుణం తెచ్చుకున్నా సెంటు పూసుకోవడానికో, అత్తరు పన్నీరులకో, సిల్కు చొక్కాలకో, విలాసాలకో, సినిమాలు తీయడానికో, యింకా ఏవయినా యిలాంటి కార్యక్రమాలకో తీసుకురావడం లేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- 150 శాతం ఎక్సెస్ ఎప్పుడూ ఎరగము.

శ్రీ కె. రోశయ్య:- రాజుగారు, వీరభద్రరావు మాట్లాడినప్పుడు నేను యింటరప్ట్ చేయలేదు. నేను పేరు ఎత్తలేదు. మీరు వింటూ వుండగానే ఎంత సత్యదూరమైన మాటలు చెబితే, యిక బయట మా గురించి ఏమి చెబుతారో మహానుభావా, వీరభద్రరావుగారు మా ముఖ్యమంత్రిలను గురించి మాట్లాడిన దానిమీద చివరకు సమాధానం చెబుదామని అట్టి పెట్టాను. తరువాత చెబుతాను. అధ్యక్షా, వారు నిన్న గంటల తరబడి మాట్లాడి, యిప్పుడు నన్ను మాట్లాడనివ్వడం లేదు. ఏ రాష్ట్రం కానివ్వండి, దేశం కానివ్వండి తెచ్చుకునే అప్పులను విలాసాల కోసం ఖర్చుచేస్తే నాశనం అవుతుంది. ప్రజల నెత్తిమీద వున్న రెండు వెండ్రుకలు వూడిపోతాయి. దేశ ప్రయోజనాలకోసం, రాష్ట్ర అభ్యుదయం కోసం, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్రంలో పది కాలాలా పాటు పనికివచ్చే సంక్షేమ కార్యక్రమాల కోసం అప్పు తెస్తే అది తప్పుకాదు. మీరు కూడా చేశారు. 1990 మే 9, 10 తారీఖుల్లో తుఫాను వచ్చి, కోస్తా ప్రాంతంలో నానా భీభత్సం జరిగి, తిరిగి మనం బ్రతికి బట్టకట్టగలమా, వ్యవసాయం చేయగలమా, ఏమి అవుతుంది అని ఆందోళన పడుతున్న రోజు, ఆనాడు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారు ప్రపంచ బ్యాంకుతో మాట్లాడి సహాయం పొందడం జరిగింది. ఇదివరలో ఇది అనవాయితీ కూడా కాదు. భారత దేశంలోని ఎన్నో రాష్ట్రాలలో యింతకంటే పెద్ద ఎత్తున నష్టం జరిగినప్పుడు కూడా ప్రపంచబ్యాంకు సహాయంచేసిన సందర్భం లేదు. ప్రయత్నం చేద్దాం అనే ఉద్దేశంతో ధైర్యం చేసి వారు ప్రపంచ బ్యాంకు నుండి రూ. 713 కోట్లు మనకు రుణ సహాయం తీసుకు వచ్చారు. ఈనాటికి రూపాయి వేల్యూ తగ్గుతూ వచ్చి రు. 947 కోట్లకు రుణం చేరుకుంది. దాదాపు అన్ని పార్టీల పెద్దలు మాట్లాడుతూ తమ తమ నియోజక వర్గాలలో పనులు ఆగిపోయాయని అన్నారు. నా మటుకు నాకు 4 కిలోమీటర్లు నా కాన్స్టిట్యు యెన్సీలో పాడైపోతే, బాగుచేసుకోవాలనే ఆత్రం నాకు ఉంది. అనేక మంది పెద్దలు చెప్పారు. మీరు ప్రపంచ బ్యాంకు నుండి తెచ్చిన సహాయం విషయంలో రాజకీయంగా విమర్శ చేస్తే నేనేమీ చెప్పలేను. మీ గుండె మీద చెయ్యి వేసుకుని లేదా చెయ్యి తీసివేసి నిష్పక్షపాతంగా ఆలోచన చేయండి. ప్రపంచ బ్యాంకు సహాయంతో కృష్ణా, గోదావరి తీర ప్రాంతాలలో సహాయ కార్యక్రమాల క్రింద మంచి క్వాలిటీ వర్కు జరుగుతోందా? లేదా? వరల్డ్ బ్యాంక్‌వారు కూడా క్వాలిటీ ఆఫ్ వర్క్ బ్రహ్మాండంగా జరుగుతోందని చెప్పడం మనకు సంతోషం కాదా అని అడుగుతున్నాను. మన ఉద్యోగస్థుల దగ్గర తప్పువుంటే తప్పని అందాము, దండిద్దాము. చర్య తీసుకుందాము. ఎప్పుడూ ఒకటే వైఖరి వుండ కూడదు. చెడ్డ ప్రవర్తన వున్న అధికారిని వెనకవేసుకురావలసిన అవసరం లేదు. అదేవిధంగా మంచి అధికారులు ఎందరో వున్నారు. ప్రతిష్ఠాకరమైన పనులుచేసే అధికారులు కూడా ఎందరో వున్నారు. మంచి కార్యక్రమాలు అందించే వారు వున్నారు. ప్రగతిశీలమైన ఆలోచనలు చేసేవారు వున్నారు. అందరకు అధికారులను గురించి ఒకే రకంగా మాట్లాడడం మంచిది కాదని సవినయంగా మనవిచేస్తున్నాను. ప్రపంచ బ్యాంకు నుండి తెచ్చిన అప్పుతో చేపట్టిన కార్యక్రమాలను అందరూ మెచ్చికున్నారు. రూ. 947 కోట్లతో ఆపడానికి వీలులేదు. ఇంకా కొంతకాలం కంటిన్యూ చేయాలని కోరారు.

(పర్సంటేజ్ గురించి మాట్లాడండి అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు అన్నారు).

టెండర్స్ పని ముగ్గురు, నలుగురు కంప్లీట్ చేసేది కాదు. మీకు రావలసిన పర్సంటేజ్
తగ్గించండనా మీరనేది? అధ్యక్షా, నేను వివరాలలోకి పోను. పోతే వారు ఈ విధంగా
2.10 కూడా కూర్చోరు. మనం ప్రపంచ బ్యాంకు నుండి కానివ్వండి. మరొక సంస్థ నుండి
మ. తెచ్చుకునే రుణాలు కానివ్వండి. వాటిని వాడుకుని, మనం బాగుపడి, తరువాత రేపే చేస్తే
అది మంచిదే. ఈ పరిస్థితి దేశమంతా ఉంది. మా పార్టీ, ఆ పార్టీ అని చెప్పను. కాంగ్రెసేతర ప్రభుత్వాలు పరిపాలన చేస్తున్న రాష్ట్రాల గురించి వారికే వదిలిపెడుతున్నాను. ఆలోచించమనండి. బి.జె.పి. కానీ, సి.పి.ఎం. వారు కానీ ఎవరయినా సరే. ఈ రకమైన పరిస్థితులున్నాయా లేదా? తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడయినా సరే తీసుకో వచ్చు. మంచిపనుల కోసం తెచ్చారు. ఇప్పుడు ఎందుకు తెచ్చారంటే, మేము ఏ పనీ చెయ్యకుండా ఉంటే బాగుంటుందని వారి భావన. కానీ మా ఉద్దేశం అది కాదు పని చెయ్యాలి. ప్రజలకు సేవ చెయ్యడానికి వచ్చాము. ఈ సంర్భంగా ఒక మాట చెప్పాలి. కేంద్ర ప్రభుత్వంలో ఆర్థికశాఖ మంత్రి మన్మోహన్‌సింగ్‌గారు సమర్పించిన బడ్జెటు గత బడ్జెటుకంటే కూడా 32 శాతం అదనంగా ఉంది. నాకు తెలిసినంతవరకూ – సబ్జెక్టు టు కరెక్షన్ – తప్పుంటే పెద్దలు చెబితే సరిచేసుకుంటాను – స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంత మంచి బడ్జెటు ఎప్పుడూ కూడా ....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, ....

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. పెంచలయ్య:– వచ్చిందా, రాలేదా?

శ్రీ కె. రోశయ్య:– ఈ సందర్భంలో ఒక విషయం చెప్పాలి అధ్యక్షా, చంద్రబాబు నాయుడువంటి ఒకాయన ఉంటే, సముద్రం నీరు ఉప్పుగా ఉంటుందంటే, కాదు తియ్యగా ఉంటుందనే వాదన వచ్చినప్పుడు నేనూ, చంద్రబాబునాయుడు మేవంటి వారిని వెంటబెట్టుకుని కాకినాడ వెళ్ళాము. చంద్రబాబూ, ఈ నీళ్ళు నోట్లో వేసుకుని చూడు, ఉప్పుగా ఉంటాయి అని చెప్పాను. సాక్షిగా మీరున్నారు. కాదు తియ్యగా ఉన్నాయి నీళ్ళు అంటే ఏం చెబుతాము? ప్రపంచమంతా కళ్ళు లేకున్నా, చెవులు లేకపోయినా సముద్రం నీరు ఉప్పుగా ఉంటుందని టేస్టు చెయ్యకుండానే చెబుతుంది. చంద్రబాబునాయుడు వంటివారు సముద్రం నీరు తియ్యగా ఉందంటే ఎవరు ఏం చెబుతారు? ఆయనను మార్చడం కష్టం.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, ....

శ్రీ కె. రోశయ్య:– అన్నీ వ్రాసుకుని గుర్తు పెట్టుకుని చివరకు అడిగితే బాగుంటుంది. చివరకు అడగండి. నేను ప్రవేశపెట్టిన బడ్జెటు, ఎన్ని ఇబ్బందులున్నప్పటికీ జాగ్రత్తగా ఆలోచించి, ఈ రాష్ట్రం పది కాలాలపాటు బాగా అభివృద్ధి కావాలని ప్రాధాన్యతా రంగాలను విస్మరించరాదని భావించడం జరిగింది. కొన్ని ప్రయారిటీ సెక్టార్స్ ఉన్నాయి. మా దృష్టిలో – ఈ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో పనిచేసే ప్రభుత్వానికి ప్రయారిటీ మొదటిగా పవర్, మీకు తెలుసు. మనది వ్యవసాయ రాష్ట్రం కనుక ప్రకృతి ప్రసాదించిన అనేక నదులున్నాయి. ఆ నీటిని వాడుకునేందుకు ఇదివరకు నీటిపారుదలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాము. నీటిపారుదల రంగానికి పెద్దపీట వేసేవారము. గత రెండు,

మూడు సంవత్సరాలుగా మనం చూస్తున్నాము. ప్రియారిటీలు కొంత మార్చాము పేద వారుదల రంగానికి రెండవ ప్రియారిటీ ఇచ్చి, ఫస్ట్ ప్రియారిటీ పవర్‌కు పెట్టాము. పవర్ సెక్టార్‌కు సంబంధించినంత వరకూ 1993-94వ సంవత్సరంలో మొత్తం కలిపితే రు 915 కోట్లు ఖర్చు చెయ్యబోతున్నాము. ఎలక్ట్రిసిటీ బోర్డు రు. 325 కోట్లు. ఎలక్ట్రిసిటీ బోర్డు ఇంటర్నల్ రిసోర్సెస్‌నుంచి రు 212 కోట్లు తీసుకుంటాము. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఎల్.ఐ.సి. తోడ్పాటుతో రు. 378 కోట్లు తీసుకున్నాము. మొత్తం కలిపితే రు.915 కోట్లు అవుతుంది. ఇంత పెద్ద మొత్తాన్ని ఒక్క సంవత్సరంలో ఖర్చు చెయ్యగలరా అని గౌరవ పెద్దలు ఎవరయినా అనవచ్చు గతంలో ఆలోచించినా చెయ్యలేక పోయాము. ఈ రోజున పవర్‌కు ఫస్ట్ ప్రియారిటీ ఇచ్చాము. 1993-94వ సంవత్సరంలో ఎంత పవర్‌ను అదనంగా ఇవ్వగలరు అని అడిగారు. చూసీ చూడక, వినీ వినక కావచ్చు. నేను చెప్పాను. 812 మెగావాట్లు అదనంగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఉత్పాదన చేసుకునే ప్రయత్నం చేస్తున్నాము. పదేపదే చెప్పాను. విద్యుత్ రంగంలో ఒక విప్లవ ధోరణిలో పెద్ద యెత్తున, మనం శక్తిని కూడదీసుకునే ప్రయత్నం చేస్తే తప్ప, భవిష్యత్తులో మన అవసరాలను తీర్చుకోలేము. ఈ సందర్భంలో కేంద్ర ఆర్థికశాఖా మంత్రి మన్మోహన్ సింగ్ గారికి సభద్వారా నేను కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. గత సంవత్సరం కంటె ఈనాడు 1500 కోట్ల రూపాయలు పవర్ సెక్టార్‌కు పెట్టారు కేంద్రంలో పెంచినా మనకు లాభమే ప్రయివేట్ రంగంలో విద్యుత్ ఉత్పాదనకు ముందుకు వచ్చేవారికి టాక్స్ రిలీఫ్ చేశారు. కస్టమ్స్ డ్యూటీ తగ్గించారు. ఇవి చేసినందువల్ల పవర్ సెక్టారులో ఒక పెద్ద ఊపు వస్తుంది. ప్రయివేట్ సెక్టారు దేశంలో రావడంవల్ల మనరాష్ట్రంలో హెచ్చుగా వచ్చే వాతావరణం ఏర్పడుతుంది. ఎక్సైజ్ డ్యూటీ, కస్టమ్స్ డ్యూటీ తగ్గించారు, దీనివల్ల రాష్ట్రప్రభుత్వానికి వచ్చే వాటా దెబ్బతింటుందన్నారు. విద్యాధరరావుగారు చెప్పారు. కస్టమ్స్ డ్యూటీలో మనకు వాటా లేదు ఎక్సైజ్‌లో వాటా వస్తుంది. దీనిలో పర్సంటేజీ తగ్గినప్పటికీ, మార్కెట్‌లో సేల్స్ బాగా పెరిగి, ఇప్పుడు మనం పొందుచున్న సహాయానికి తక్కువ కాకుండా వస్తుందని అంచనాలు చెబుతున్నాయి. విద్యుత్ రంగానికి సంబంధించి ప్రయివేటైజేషన్ తప్పదు. కేంద్రప్రభుత్వం ప్రయివేటైజేషన్ తీర్మానాన్ని ఆమోదించి ప్రకటించిన తరువాత, అన్ని రాష్ట్రాలూ ఉరకలు వేస్తూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నూతన విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులను నిర్మించేందుకు ప్రయత్నం చేశారు. నార్త్‌లో ఉత్పాదన బాగా ఉంది. దక్షిణాదిలో మనం, కేరళ, కర్నాటక, తమిళనాడు నార్త్‌తో పోలిస్తే వెనుకబడి ఉన్నాం. కొరత చాలా వుంది. ఇబ్బందులున్నాయి. 8, 9 తేదీలలో జనవరిలో దేశం మొతతం మీదా విద్యుచ్ఛక్తి శాఖామంత్రుల సమావేశం జరిగినప్పుడు, మన రాష్ట్రం తరఫున నేనూ వెళ్లడం జరిగింది. కేంద్ర మంత్రిగారికి, ప్రధాన మంత్రిగారికి చెప్పాను. 8వ పంచవర్ష ప్రణాళికలో నార్దర్న్ స్టేట్స్‌కు సంబంధించి 8000 మెగావాట్లు ఉత్పాదనకు ప్రణాళికగా పెట్టారు. వాస్తవంగా 6 వేల మెగావాట్లు ఉత్పాదనను సాధించి తీరుతారనే విధంగా ఉంది. దక్షిణాది రాష్ట్రాలు మొత్తం అయిదు రాష్ట్రాలు, పాండిచ్చేరితో కలిపి 1489 మెగావాట్లు లక్ష్యంగా పెట్టుకున్నారు. వారి అంచనాల ప్రకారంగా సాధించేది 1000 మెగావాట్లు అన్నారు. ఒక్క మాట చెప్పాను. మేము కొరతతో సతమతం అవు తున్నాము కనుక కేంద్ర సెక్టారులో జనరేషన్‌లో 8వ ప్రణాళికలో కొంత సృష్టించండి. దక్షిణాది రాష్ట్రాలపట్ల దయ చూపండి అన్నాను.

శ్రీ కె. విద్యాధరరావు - అశోకగజపతి రావుగారు అడిగింది సదరన్ గ్రిడ్‌లో మనకు అన్యాయం జరుగుతోంది కనుక నేషనల్ గ్రిడ్‌లోవాటా కోసం ప్రస్తావించారా?

శ్రీ కె. రోశయ్య:- ఒక తల్లికి ఇద్దరు పిల్లలుంటే ఒకడు కొంచెం వీక్‌గా ఉన్న సందర్భంలో ఆ తల్లి వాడి విషయంలో శ్రద్ధ తీసుకుంటుంది. దాని అర్థం మంచివాడిని నిర్లక్ష్యం చెయ్యడం అని కాదు. ఇదే మాట కేంద్రప్రభుత్వానికి చెప్పాను. నార్త్‌కు సహాయం చెయ్యాలి. కాదనం కానీ దక్షిణాది రాష్ట్రాలలో కొరత బాగా ఉంది కనుక ఆలోచించమనవి అడిగాను. 8వ పంచవర్ష ప్రణాళికలో అదనంగా ప్రాజెక్టులు కావాలని చెప్పాను. అశోకగజపతి రాజుగారు చెప్పారు. రాష్ట్రప్రభుత్వ లక్ష్యం అదే. వారికి ధన్య వాదాలు. ఈ రాష్ట్రంలో కొత్తగూడెం, విజయవాడ, శ్రీశైలంలలో హైడల్ ప్రాజెక్టులు కానీ, థర్మల్ కానీ - విద్యుత్ ఉత్పాదన కేంద్రాలన్నిటి నుంచీ స్టేట్ గ్రిడ్ మాదిరిగా తీసుకోవాలి, కొత్తగూడెంలో ఉంది కనుక అక్కడి వారికి ఇవ్వండి, శ్రీశైలంలో ఉంది కనుక కర్నూలు, ప్రకాశం జిల్లాలకు ఇవ్వండి ఈ విధంగా స్టేట్‌లోని విద్యుత్ ప్రాజెక్టు లెన్ని ఉంటే అన్నీ కూడా స్టేట్ గ్రిడ్‌లో పెట్టుకుని చేస్తే కష్టసుఖాలలో సర్దుకుంటాము, కేంద్రప్రభుత్వంలో ఉన్న పవర్ యూనిట్స్‌ను నేషనల్ గ్రిడ్‌లో ఏర్పాటు చెయ్యండి, నేషనల్ గ్రిడ్ ఏర్పాటు చేసి అన్ని రాష్ట్రాలనూ చూడండి గత రోజులలో మాదిరిగా ఈ రాష్ట్రానికి ఇంత, ఈ రాష్ట్రానికి ఇంత అని కాకుండా ఒక విధానం ఏర్పాటు చెయ్యమని చెప్పాను. ఇది వరకు విధానం ఉంటే ఇప్పుడేమో కానీ ముందు ముందు న్యాయం కాదని అన్నాను. నేషనల్ పాలసీ పెట్టాలనీ, పాలసీని ప్రకటించేటప్పుడు సెంట్రల్ సెక్టారులో పవర్ ప్రాజెక్టులను ఒకటి చేసి, జనరేట్ అయ్యే పవర్ అంతా లెక్క వేసి, జనాభా ప్రాతిపదికనో లేదా పారిశ్రామిక అవసరాలనో క్రైటీరియాగా పెట్టుకుని, రాష్ట్రాలకు కేటాయింపులు చేసే విషయం ఆలోచించాలని అన్నాను. అన్ని రాష్ట్రాలకూ సమానంగా ఇవ్వాలని కోరాము దీనినే ముఖ్య మంత్రిగారు కూడా చెప్పారు నేనూ చెప్పాను. పర్స్యూ చేస్తామని చెబుతున్నాను మరొక మాట చెప్పడం చర్విత చర్వణంగా ఉంటుందేమో కానీ ఈ రాష్ట్రంలో ప్రాజెక్ట్‌లను కంటెమ్‌ప్లేట్ చేస్తున్నాము కోల్ బేస్డ్, గ్యాస్ బేస్డ్ మాత్రమే కాకుండా - ఒక్కమాటలో చెబితే సరి పోతుంది. ఎక్కడయినా అర మెగావాట్ జనరేషన్‌కు అవకాశం ఉన్నప్పటికీ, దానిని కూడా నిర్లక్ష్యం చెయ్యరాదని ఈరోజు ఆలోచిస్తున్నాము బాగా ఆదాయం గల సందర్భాలలో ఏ కుటుంబంలో నయినా చిన్న చిన్న వనరులుంటే వాటిని నిర్లక్ష్యం చేస్తారు ఇబ్బందులుంటే ఏ చిన్న వనరులున్నా జాగ్రత్తపడతారు. రాష్ట్రప్రభుత్వం విద్యుత్ ఉత్పాదనలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. ఎక్కడయినా సరే - ఉదాహరణకు 19 పాయింట్స్‌లో మినీ హైడల్ ప్రాజెక్ట్‌లకు కూడా అవకాశం ఉందని అడ్వర్టయిజ్ చేశాము. రెస్పాన్స్ బాగా ఉంది. త్వరలో ప్రాసెస్ చేసి కంప్లీట్ చేస్తాము.

2.20 అధ్యక్షా, ఇది మాత్రమే కాకుండా మరొక 286 పాయింట్లలో కాలువలు కానీ
మ. వాగులు కానీ నదులమీద కాని డ్రాప్స్ ఉన్నాయి. ప్రిలిమనరీగా చేసిన సర్వేలో ఈ 286 పాయింట్లలో పవర్ జనరేట్ చేసుకోవడానికి అవకాశం ఉంది. ఇది ఫైనల్ కాదు. ప్రాథమికంగా స్థూలంగా చేసిన సర్వేలో తేలింది. ప్రభుత్వ ఎలక్ట్రిసిటీ బోర్డు వారికి చెప్పాము. చాలా వేగంగా డీటెయిల్డ్ ఇన్వెస్టిగేషన్ చేయమన్నాము. వీటిని 50 పాయింట్లలో ఉందని భావిస్తే మిగిలిన 200 పాయింట్లలో ఇన్వెస్టిగేషన్ కోసం ఆగకుండా ఆ 50 ని

ప్రభుత్వానికి వెంటనే అందచేయండి. అంతే కానీ కాలం వృథా కాకుండా అ . . . వే పూర్తి చేద్దాం అనేమాట చెప్పాను. విండ్ మిల్స్ పెట్టుకుని పవర్ జనరేట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. క్యాలిఫోర్నియా కంపెనీవారు వాళ్ళ ఒక మాట చెబుతున్నారు. ప్రా కాలంగా వారు 150 మెగావాట్లు విండ్ ద్వారా పవర్‌ను జనరేట్ చేస్తున్నామన్నారు. అనంత పురం, రామగిరి గ్రామంలో అంత శక్తిగల విండ్ మిల్స్ పెట్టడానికి అవకాశం ఉంది మీరు డిటెయిల్డ్‌గా తయారు చేసుకున్న ఇన్వెస్టిగేషన్, ప్రాజెక్టు రిపోర్టు తీసుకురమ్మని అడిగాము. నిన్న కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లో కూడా చూశాము. సోలార్ . . . వేవ్స్ నుంచి పెట్టడానికి నాన్ కన్వెన్షనల్ సోర్సెస్ ఆఫ్ ఎనర్జీని నిర్లక్ష్యం చేయడానికి వీలులేదని ఇదివరకున్న సబ్సిడీని పెంచడం జరిగింది. దానిని ఆసరాగా తీసుకుని ఈ రాష్ట్రంలో నూతనమయిన పవర్ ప్రాజెక్టుల ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

పవర్ తరువాత ఇరిగేషన్ ముఖ్యమయినది. ఇరిగేషన్ సెక్టార్‌కు సంబంధించినంత వరకూ 1989-90 లో రు 311 కోట్లు అనాడున్న ఆదాయం కానీ పరిస్థితి కానీ వారి అంచనా ప్రకారం ప్రొవైడ్ చేయడం జరిగింది 1993-94 లో రు. 537 కోట్లు ప్రొవైడ్ చేసుకున్నాము. ఇది సరిపోతుందని కాదు. ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు సాగుతాయి ఇబ్బంది లేదని చెప్పడానికి సాహసం చేసి నేను చెప్పలేను అనేకమయిన ప్రాజెక్టులు టేకప్ చేశాము. ఇన్ని ప్రాజెక్టులు టేకప్ చేసి ఏవీ కంప్లీట్ చేయకుండా ఉండేకంటే 3, 4 ప్రాజెక్టులు టేకప్ చేయండని ప్రజలకు త్వరగా ఫలితాన్ని అందజేయమని ఒక గౌరవ సభ్యులు అన్నారు. అది కూడా ఉంది కానీ చాలా ప్రాజెక్టులకు మెల్లమెల్లగా ప్రయత్నం చేస్తే తప్పు లాభం లేదనే మరొక ఆలోచన కూడా ఉంది. ఈ సంవత్సరం రు. 537 కోట్లు బడ్జెట్‌లో పెట్టుకున్నాము. మరొక పెద్ద విశేషం బహుశా ఈ రాష్ట్రంలో ఇదివరలో ఎప్పుడూ కూడా ఎన్నడూ కూడా పెట్టనంత పెద్ద మొత్తం రు. 100 కోట్లు మైనర్ ఇరిగేషన్‌కు పెట్టుకున్నాము. ఈ రు. 100కోట్లు మైనర్ కాదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ రు. 100 కోట్లు ఖర్చులో పెద్ద పెద్ద ప్రాజెక్టులు, మధ్యతరగతి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి కాదు. చాలా కాలువల మరమత్తుకు కానీ మైనర్ ఇరిగేషన్‌కు వెంటనే పనికి వస్తుంది. కొద్దికొద్దిగా కార్యక్రమాలు అవుతాయి. రైతులకు ఉపయోగపడుతుంది. ఈ రాష్ట్రంలో మైనర్ ఇరిగేషన్ అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో రు. 100 కోట్లు చూపించాము. ముఖ్యమంత్రిగారు అవసరం అయితే మరికొంత ఇవ్వడానికి కూడా తయారుగా ఉన్నానని అన్నారు. మిత్రులు అనేక ప్రాజెక్టుల గురించి మెన్షన్ చేశారు. ఇదివరకు బాగా డబ్బు ఇచ్చారన్నారు. అది వారు . . . గానే ఆరోపణగా కానీ కాదు. కానీ సూచనప్రాయంగా చెప్పారు. శ్రీరాంసాగర్ స్టేజ్-1, 1989-90లో రు. 40 కోట్లు ప్రొవైడ్ చేశారు. 1993-94లో రు. 51 కోట్లు ఎస్కలేషన్ ఉంది. ఇన్‌ఫ్లేషన్ ఉంది అని విద్యాధరరావుగారు అనవచ్చు. ఆనాడు ఉన్న పరిస్థితులలో అది పెట్టారు. ఈనాడు ఉన్న పరిస్థితులలో మేము ప్రొవైడ్ చేయగలిగింది ఇది. అనాడు 1989-90 లో శ్రీశైలం లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్‌కు రు. 51 లక్షలు ఈనాడు రు. 51.50 కోట్లు ప్రొవైడ్ చేశాము జూరాలకు 1989-90 లో రు. 15 కోట్లు ఉంటే ఈనాడు రు. 30 కోట్లు. తెలుగుగంగకు 1989-90లో రు. 70 కోట్లు ఈనాడు మన షేర్ తమిళనాడు షేర్ కలిపి రు. 130 కోట్లు అందులో తమిళనాడు షేర్ రు 70 కోట్లు. ఇంకా హెచ్చుగా కేటాయించాలని ఉంది కానీ మనకున్న ఆర్థిక వనరుల ప్రకారంగా

జాగ్రత్తగా చేసుకోవాలి. ఏ సెక్టారును కూడా ఇగ్నోర్ చేయకుండా ఇరిగేషన్‌కు కానీ పవర్‌కు కానీ ఏవిధమైన ప్రాధాన్యత తగ్గకుండా చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి ఇంతకంటె చేయలేకపోయాము.

నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్ క్రింద రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభ్యులు చెప్పారు. నాకు కూడా తెలుసు. బ్రీచెస్ ఆల్‌మోస్ట్ ప్రతి చోటా బ్రీచ్ కావడం పరిపాటి అయిపోయింది. టైలెండ్‌కు నీరు పోవడం లేదు. ప్రతి సంవత్సరం కేకలు పెట్టడం, హా హా కారాలు చేస్తున్నారు. వీటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రిగారు డిటెయిల్డ్ స్టడీచేసి ఈ కాలువలు ప్రతి సంవత్సరం బ్రీచ్ కాకుండా ఉండే రకంగా డిజైన్స్ లోపం ఉంటే సర్దుబాటు చేయడానికి ఒక స్టడీ కమిటీ వేయడానికి ఆలోచన చేశామని ముఖ్యమంత్రిగారు ఈ సభలోనే ఒక సందర్భంలో మనవి చేశారు. ఇరిగేషన్, పవర్ తరువాత మోస్ట్ ఇంపార్టెంట్ సెక్టార్ రోడ్స్ అండ్ కమ్యూనికేషన్స్ అని ఇందాక మిత్రులు చాలా చక్కగా చెప్పారు. రోడ్లు కమ్యూనికేషన్స్‌ను సూచించడమే కాకుండా రోడ్స్ కమ్యూనికేషన్ బాగా ఉన్నప్పుడు రైతులనుంచే రు. 10 కోట్లు అదనంగా వసూలు అవుతాయి. అలా కాకపోతే రైతు నష్టపడడమే కాకుండా రహదారులు సరిగా లేకపోతే ఆయిల్, టైర్స్ వేస్ట్ కావడం వల్ల నేషనల్ వేస్ట్ అవుతుంది. ఒక మనిషికే వచ్చే నష్టం కాక సమాజం, జాతి కూడా నష్టపోయే పరిస్థితి ఉంది. ఈ యాస్పెక్టును దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరం కలిపి రోడ్స్ అండ్ కమ్యూనికేషన్స్ కూడా రు.417లు గతంలో ఎన్నడూ ప్రొవైడ్ చేయని మొత్తాన్ని ప్రొవైడ్ చేశాము. ప్లాన్ క్రింద పంచాయతీ రాజ్ రోడ్స్‌కు రు. 51.67 కోట్లు కేటాయించాము. మెయిన్‌టెనెన్స్ ఆఫ్ పంచాయతీరాజ్ రోడ్స్‌కు రు. 66.66 కోట్లు అలాగే ఆర్ అండ్ బి రోడ్స్ మెయిన్‌టెనెన్సుకు రు.122.07 లు ప్లాన్ క్రింద రు. 103 కోట్లు ఇది కాకుండా ఆర్.టి.సి. ఇతర కమ్యూనికేషన్స్ అభివృద్ధి కోసం మరొక రు. 61.43 కోట్లు ఇవన్నీ కూడా కలిపితే 1993-94లో స్థూలంగా రోడ్లు మరియు కమ్యూనికేషన్స్‌కు కేటాయించినది. పెద్ద బాస్టీ రోడ్లు బాగు చేసుకోవడానికి అవకాశం కలుగుతుందన్న మాట మనవి చేస్తున్నాను.

ఇంకా సభ్యులు రెండు, మూడు ప్రధానమయిన అంశాలు ప్రస్తావన చేశారు. రైతుల సమస్యలను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోతున్నాయని ఎరువుల ధరలు పెరుగుతున్నాయని అన్నారు. నిజమే. కేంద్రప్రభుత్వం ఇదివరలో ఎరువులమీద ఇస్తున్న సబ్సిడీ రద్దుచేసాక కొంచెం బాధ కలిగింది. ఆ బాధ ఈ రాష్ట్రప్రభుత్వం పంచుకున్న మాట ఈ సందర్భంలో గుర్తుచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రిగారితో అయ్యా ఈ పరిస్థితిని పునఃపరిశీలన చేయండని కోరడం జరిగింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఏమయింది?

శ్రీ కె. విద్యాధరరావు:- అది కాదు సర్? 8 నెలలయింది రిజల్యూషన్ పాస్ చేసి పంపించి, ఇంతవరకూ ఏమీ పట్టించుకోలేదు. ఇప్పటికే రు. 67 కోట్లు మీ దగ్గర ఉందని రైతులు మీదగ్గర ఉంది అంటున్నారు. మీరేమయినా చెబుతారేమోనని, మర్చిపోయారేమోనని గుర్తు చేస్తున్నాము.

శ్రీ కె. రోశయ్య:- నన్ను కంప్లీట్ చేయనివ్వకుండా ఆపి మాట్లాడవద్దు. ఏమీ మెన్షన్ చేయవద్దు. ఏం చెబుతానో చివరివరకూ వినకుండా ఏమిటండీ ఇది?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- పారిపోతారేమోనని.

శ్రీ కె. రోశయ్య:- నేను ఇంతకు ముందు కూడా చెప్పాను. 60 ఏళ్ళ వాడిని ఎక్కడికి పరిగెత్తి పోతాను? లేడికి లేచిందే పరుగు అన్నట్లుగా ఎక్కడ ఏది జరిగినా తెల్లారి లేచింది మొదలు జయ్ అని పడి పరుగెత్తుకు పోయే అలవాటు నీకు లాగా నాకు లేదు.

(అంతరాయం)

విద్యాధరరావుగారి తెలివితేటలు నాకు రావు. ఆయన తెలివి ఆయనది. ఎవరికి ఉండే తెలివితేటలు వారికున్నాయి. నాకున్న తెలివితో నేను సర్దుకుంటాను. అధ్యక్షా, ఎరువులకు 2.30 సంబంధించినంతవరకు ధరలు పెరిగిన మాట వాస్తవం. ధరలు పెరిగినందుకు ప్రభుత్వం, మ. ప్రజలు, రైతాంగం కూడా ఫీల్ అయిన మాట నిజం. డి.ఎ.పి.కి. సంబంధించినంతవరకు కేంద్రప్రభుత్వం టన్ను రు. 7,500 లకు అమ్మాలని నిర్ణయించిన విషయం అందరికీ తెలుసు. ఈ రాష్ట్రంలో వ్యవసాయశాఖ కానీ, ప్రభుత్వ అధికారులు కానీ ఆ కంపెనీ వారితో మాట్లాడి రు. 6,500 ల చొప్పున అమ్మించే దానికి మనం ఒక ఒప్పందం చేసుకున్నాం. నేను కంపారిటివ్‌గా డి.ఎ.పి. గురించి మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అది అమలు కాలేదు.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- ఇంకా అమలు కాలేదు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, రఘుమారెడ్డి, రాజేశ్వరరావులాంటి వారిని ఇద్దరినీ పిలిచి 'అమ్మాయికి పెళ్ళి అవుతుంది, 'ఆశీర్వదించండి అన్నారట" కానీ ఆశీర్వదించేటప్పుడయినా సుఖంగా వుండమ్మా అనాలి కానీ అలా అనకుండా 'మా నాయనమ్మ లాగా వుండండి' అంటే ఎలా? కనుక అలాంటి ఆశీర్వాదం వద్దు. ఆశిద్దాం.

(నవ్వులు)

శ్రీ టి. సీతారాం:- ఈ ప్రభుత్వం ఇలా కథలు చెప్పుకునే కాలక్షేపం చేస్తున్నది.

శ్రీ కె. రోశయ్య:- నేను అసలు విషయానికి రాలేదే. కథలు వస్తాయి. వీరభద్రరావుగారు చెప్పారు గదా, దేవుడొస్తే ఏమి అవుతుందని, అన్నిటికు జవాబు చెప్పకుండా పారిపోతే ఎలా? కొంచెము ఓపిక పడితే చెబుతాను. అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో ఒక బ్యాగ్ ఎరువు రు. 344-25 పైసలు. మిగిలిన రాష్ట్రాలను నేను కంపారిటివ్‌గా చెప్పను. ఫిగర్స్ వున్నాయి. అన్ని రాష్ట్రాలలో కంటే కూడా కొంచెము మెరుగ్గా వున్నాము. అయితే ఇది పెద్ద తృప్తి. ఇంతకంటే అక్కరలేదనే మాట నేను చెప్పను. అలాగే కరువు గురించి మెన్షన్ చేశారు. దురదృష్టవశాత్తు ఈ సంవత్సరం కొన్ని ప్రాంతాలలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడడం, మరి కొన్ని ప్రాంతాలలో ఫ్లడ్స్ కూడా రావడం జరిగింది. రెండింటికీ కలిపి రిలీఫ్ వర్క్స్ క్రింద రు. 10 కోట్ల 71 లక్షలు ఇప్పటివరకు రిలీజ్ చేయడం జరిగింది.

శ్రీ ఎం.బి. చౌహాన్ (దేవరకొండ):- ఈ కేటాయింపు ఏడ్చినట్లు వున్నది. రూ.10 కోట్లు భిక్షం మాదిరి వున్నది.

(ప్రతిపక్షం నుంచి నవ్వులు)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఇప్పుడు చౌహాన్‌గారికి ఏదో బాధ కలిగినట్లు వున్నది. వారి బాధ, ఏడుపు ఇక్కడ వద్దు. బయటకు వెళ్లి ఏడిస్తే వాళ్ల వాళ్లు వచ్చి సముదాయిస్తారు. మమ్ములను మధ్యలో ఎందుకు పెడతారు? నేను ఒకటికి నాలుగుసార్లు చెప్పాను. మరల చెబుతున్నాను. ఈ బడ్జెట్ సమతూకం అయి ప్రగతిశీలకమైన కార్య క్రమాలకు డబ్బు కేటాయించడం వారికి చేతనయింది కానీ, ఈ రాష్ట్రంలో వారు ఎప్పుడు అధికారంలోకి రాలేదు. ఇక రారు కూడా. వారికి ఆ ఇబ్బంది లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము అధికారంలోకి వస్తామని ఛాలెంజ్ చేయడం లేదు. కానీ ఆ ఢిల్లీ అధికారం ఎప్పుడు పోతుందో అనేది వారు ఆలోచన చేయడం అవసరం. జాగ్రత్తగా వుండాలి.

శ్రీ కె. రోశయ్య:- నాగేశ్వరరావుగారు, మీరు మాట్లాడితే, నేను మాట్లాడితే అది వేరు. చౌహాన్‌గారు కుర్రవాడు కాబట్టి కొంచెం ఏదో ఏడుపులు, పెడబొబ్బలు అంటూ వుంటే దానికి జవాబు చెప్పాను. ఇక త్రాగు నీటికి సంబంధించినంత వరకు రూ. 25 కోట్ల......

(నవ్వులు)

12 లక్షలు కేటాయించడం జరిగింది. ఫ్లడ్ రిలీఫ్ క్రింద రూ. 13 కోట్ల 78 లక్షలు కేటాయించడం జరిగింది. మొత్తం రూ. 49 కోట్ల 65 లక్షలు కేటాయించాం. ఏదయినా సమస్య వచ్చినప్పుడు ఆ సమస్య పరిష్కారానికి శక్తి కొలది ప్రయత్నం చేస్తున్నామని మనవిచేస్తున్నాను. నాగేశ్వరరావుగారు అనుభవంతో ఒకమాట చెప్పారు. ఇక్కడి సంగతి వదలిపెట్టి ఢిల్లీ సంగతి చూడమన్నారు. ఇవాళ దేశంలోని పరిస్థితులు నాగేశ్వరరావుగారికి కూడా తెలుసు. దేశంలో ఎందరో చిచ్చుపెట్టే దానికి, కల్లోలం చేసే దానికి ప్రయత్నించినా సర్దుబాటు చేయగలిగితే ఒక సమర్థవంతమైన పరిపాలన ఈ రకంగా అయినా యివ్వ గలిగేది కాంగ్రెస్ పార్టీ తప్ప మరొకటి కాదు. మధ్య, మధ్యలో ప్రజలకు ఆగ్రహం కలిగి నప్పుడు ఒక రెండేళ్లు ఒకరు, ఇంకొక రెండేళ్లు నలుగురు, అయిదుగురు కలసి కట్ట కట్టుకుని ఏమేమి చేశారో మనం చూశాము.

(అధికార పక్షం నుంచి నవ్వులు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేస్తారని కాంగ్రెస్ పార్టీ ఎం.పి.లే చెబుతున్నారు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, తమరు అర్థం చేసుకోడానికి ఇదొక్కటే నిదర్శనం చాలు. ఇక వేరే అవసరం లేదు. చంద్రబాబునాయుడుగారు తెలుగుదేశంలో వుండాలా, లేక

కాంగ్రెస్‌లోకి వెళ్లాలా అనేది తెలుసుకోవడానికి నాడిపట్టి చూస్తూ వుంటారు. ఇంక ఇంత కన్నా ఏమి చెప్పాలి. మా ఎం.పి.లతో కూడా మాట్లాడుతున్నారు.

(అధికార పక్షం నుంచి నవ్వులు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– పత్రికలో వస్తున్నది. ఎవరితో మాట్లాడింది అందరికి తెలుస్తున్నది.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నేను ఏమయినా అన్నానా? వారే అన్నారు. ఎం.పి.లు అంటున్నారంటే ట్రెండ్ తెలుసుకోడానికి ప్రయత్నిస్తున్నారని అంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ప్రతిదినం స్టేట్‌మెంట్స్ పత్రికలలో వస్తున్నవి. మంత్రిగారు కూడా చూస్తున్నారు.

శ్రీ కె. రోశయ్య:– పత్రికలలో వచ్చే సంగతులన్నీ కూడా నిజం అయితే మంచిదే. అసలు మనం ఏ చర్య తీసుకోవలసిన అవసరం లేదు. రక, రకాలుగా వస్తూ వుంటాయి. ఇవాళ దేశం రాజకీయాల గురించి ఆవేదనతో ఆలోచన చేస్తే కొన్ని, కొన్ని బాధాకరమైన పరిస్థితులు వస్తున్నాయి. వాటిని సర్దుబాటు చేసే ఆలోచనలో నాగేశ్వరరావుగారికి, వెంకటేశ్వరరావుగారికి ఇంకా ఇలా చేసి వుంటే బాగుండేది అనే భావన వుంటే వుండవచ్చు. కాదనను. కానీ చేసేది చేయగలుగుతున్నాం. ఊరికే వాదన కోసం కాంగ్రెస్ పార్టీ వైదొలుగుతుందని అనుకుంటే ఢిల్లీ ఏమి కావాలి? ఢిల్లీని ఎవరు పరిపాలిస్తారు?

(ప్రతిపక్షం నుంచి నవ్వులు)

శ్రీ టి. సీతారాం:– ఢిల్లీ ఏమీ కాదు. బ్రహ్మాండంగా వుంటుంది.

శ్రీ కె. రోశయ్య:– ఏడుగురు వున్న చంద్రబాబునాయుడుగారు పెత్తనం చేస్తారా, లేకపోతే లెఫ్ట్‌న వున్న బి.జె.పి. కలుస్తుందా? ఎందుకు ఈ విషయాలు ఒక్కటికి రెండు సార్లు చూశాం. వారు ఆశలు పెట్టుకోవలసిందని చెబుతున్నాం. వారు ఇక్కడ వుంటేనే సుఖంగా వుంటుంది. ఢిల్లీ వరకు ఎందుకు ఆశలు పెట్టుకుంటారు? వద్దని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– ఇంక వారి కాలం చెల్లిందని రోశయ్యగారు అంగీకరించారు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– కేంద్రంలో వారే వుండాలని సపోర్ట్ చేయమని ఎవరిని అడుగుతున్నారో ఏమో? ఇక్కడ మాత్రం వారి కాలం చెల్లిందని రోశయ్యగారు అంగీకరించారు. చాలా సంతోషం. రోశయ్యగారి నోటి నుంచి ఆ మాట రావడం శుభసూచకం.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, రఘుమారెడ్డిగారిని నిజం చెప్పమనండి. వారు మాతో వున్నవారే అక్కడకు వెళ్ళారు. పెడితే వెళ్ళారు. నేను ఏమీ కాదనడం లేదు. అక్కడ సుఖంగా వున్నారు. వారు మరల ఇక్కడకు రావాలని పగటి కలలు వద్దు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మా పార్టీ పేరు తెచ్చారు కాబట్టి మాట్లాడవలసిన అవసరం వున్నది. మేము కేంద్రంలో అధికారంలోకి వస్తామనే విశ్వాసం పూర్తిగా మాకు వున్నది. వాళ్ళకు మాత్రం ఆ విశ్వాసం లేదు. కానీ మేము లెఫ్టిన కూర్చున్న వాళ్ళతో కానీ, కలిసి మాత్రం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయము. మా బి.జె.పి. ఒక్క పార్టీగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామనే విశ్వాసం ఈ రోజు కూడా వున్నది. అది రోశయ్యగారు తెలుసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- వారు, వారు మాట్లాడుతూ మమ్ముల్ని ఇన్‌వాల్వ్ చేశారు. దేశంలో మేము కోరిన ప్రభుత్వం వస్తుంది. సామాజిక న్యాయం కూడా వుంటుందని మా అభిప్రాయం కానీ పొరబాటున కూడా మతోన్మాదులతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పరిస్థితికి రానివ్వమని వారికి హామీ ఇస్తున్నాను.

(అధికార పక్షంనుంచి చప్పట్లు)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, రెండు, మూడు ప్రధానమైన విషయాలను వీరభద్రరావుగారు, మిగిలిన మిత్రులు ప్రస్తావించడం జరిగింది. నిషేధం మీద కమిటీ నివేదికలు ఏమిటి? ప్రభుత్వ ఆలోచన ఏమిటని వీరభద్రరావుగారు అడిగారు. నిజమే. ప్రజానీకం, ప్రత్యేకంగా మహిళాలోకం సారా నిషేధం కావాలని కోరుతున్న వాళ్ళ కోరికను అలక్ష్యం చేయడం కానీ, చూడకుండా అర్థం చేసుకోకుండా వుండడం కానీ చేయడం లేదు.
2.40 వాస్తవానికి ఒక ఆందోళన వచ్చింది. సారా నిషేధించమని కోరుతున్నారు. అనేకమైన
మ. సలహాలు కూడ ఉన్నాయి. అవి అన్నీ చర్విత చరణం, అవన్నీ కూడ నేను రిపీట్ చేయను కూడ. కొందరకు సంపూర్ణ మద్యపాన నిషేధం కావాలంటున్నాడు, కొందరు సారాను మాత్రమే నిషేధించమంటున్నారు, కొందరు ఐ.ఎమ్.ఎఫ్.ను పర్మిట్ చేయమంటున్నారు. మరికొంత మంది ఏమి చేయాలనుకొన్నప్పటికీ, ఒక ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి, ప్రజల్లో మనోవికాసం తీసుకురావాలని కొంతమంది పెద్దలు కూడ సలహాలు చెబుతున్నారు. వీటి అన్నింటిని జాగ్రత్తగా, సిద్ధాంత రీత్యా, మద్యపాన నిషేధానికి అనుకూలమైన పార్టీగా ఆలోచన చేస్తున్నాం అంటే ఇంకా ఎంతకాలం అంటే ఎట్లాగా? నేను ఏ వీరభద్రరావుగారిని అనడం కాదు. వారు కూడ బహుశా... ఏదో డిపార్ట్‌మెంట్ నాకు గుర్తులేదు కానీ... మంత్రిగా పనిచేశారు. అధ్యక్షా, వారు ఏడు సంవత్సరాల పరిపాలన చేశారే, మరి సారా గురించి ఈ రాష్ట్రంలో వారు ఏమి చేశారు? అధ్యక్షా, పాత రోజులలో అంటే మేమంతా యువకులుగా ఉండి, పెద్దలందరూ కూడ ముఖ్యమంత్రులుగా ఉన్న రోజులలో, సారా కొన్ని చోట్ల మాత్రమే తయారయ్యేది. లారీలలో పంపిణీ చేయడం కొంచెం ఆలస్యం అయ్యేది. ఎన్టీ రామారావుగారు అధికారంలోకి వచ్చిన తరువాత, ఆయన ఏమన్నాడంటే, "తెల్లవారి ఆరుగంటలకల్లా ఎవడి ఊరిలో వాడికి మాంచి బ్రహ్మాండమైన సారా దొరకాలి..."

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, అధ్యక్షా,.....

శ్రీ కె. రోశయ్య:- ఇదిగో విద్యాధరరావు నీకు ఇది న్యాయం కాదు, న్యాయం కాదు. మీరంతా మాట్లాడుతున్నప్పుడు నేను కూర్చొన్నాను....అధ్యక్షా తరువాత ఇంకొక ఆలోచన వచ్చింది. ఏమన్నాడంటే...విశాఖపట్నం దానికి శ్రీకాకుళంలో పెట్టాలంటే,... ఛీ ఛీ ధన్స్ ఒప్పుకోను. విశాఖపట్నానికి విశాఖపట్నంలోనే ఉండవలసింది. విజయనగరంకు విజయనగరంలోనే ఉండవలసింది అని చెప్పి, వీల్నైతే నేను ప్రతి రెవిన్యూ మండల కేంద్రంలో ఒకటి రెండు మాంచి బాట్లింగ్ యూనిట్స్ పెడతానన్నాడు. అధ్యక్షా, కోట్ల సీసాలు కొన్నారు. ఆ సీసాల మీద ... మీరు చూసే ఉంటారు. మీరు కూడ అప్పుడప్పుడు...

(సభలో నవ్వులు).

అధ్యక్షా, మీరు అప్పుడప్పుడు కూల్‌డ్రింక్స్ తీసుకొంటారు. నా కెందుకు పేర్లు రావడం లేదంటే అసలు నేను జీవితంలో త్రాగి ఎరుగను. నాకు ఆ కూల్‌డ్రింక్స్ కూడ పడదు. కాబట్టి ఆ పేర్లు తెలిసి చావడం లేదు. అధ్యక్షా, థమ్స్ అప్, లిమ్కా, కోకో కోలా, స్ప్రింట్ వంటివి అనేకం వస్తున్నాయి. మీరు ఏ సీసా అయినా చూడండి... ఆయిల్ పెయింట్‌తో ఫలానా "గోల్డ్ స్పాట్", అనో, "స్ప్రింట్" అనో వ్రాసి ఉంటుంది. రామారావుగారు వాటిని చూచి, ఛీ, ఛీ ఈ ఆయిల్ పెయింట్ ఏ నాలుగేళ్ళకో, మూడేళ్ళకో, సంవత్సరానికో పోతాయి. నేను ఒప్పుకోను అన్నాడు. సీసాలు మాన్యుఫాక్చర్ అయ్యేటప్పుడే, సీసాలమీద వారుణ వాహిని అని బాగా ఉబ్బు అక్షరాలతో ఎంబిసింగ్ చేయాలన్నాడు. ఇంకా ఆ మహానుభావుడు ఆయన బొమ్మ వేసుకోలేదు. అక్కడికి సంతోషపడాలి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, అదంతా అయిపోయిందండి....

శ్రీ కె. రోశయ్య:- ఇది న్యాయం కాదు అని ఇందాకే చెప్పాను. అసలు నేను మొదలుపెట్టనే లేదు... కూర్చో. నేను చెప్పిన తరువాత మాట్లాడుదువు.. అది కాదు అధ్యక్షా వారు మాట్లాడవలసిందంతా మాట్లాడుతారా? మమ్మల్ని క్రింద, పైన పడేసి దులిపేస్తారా; నేను జవాబు చెప్పుతూ ఉంటే వినలేరా? నేను రెండు మాటలు చెప్పితే వినలేకపోతే ఎట్లా అధ్యక్షా?

శ్రీ కె. విద్యాధరరావు:- తరువాత నాకు ఒక అవకాశం ఇవ్వాలి.

శ్రీ కె. రోశయ్య:- రైట్ ... రైట్.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, నేను షుగర్‌పేషెంట్‌ని. నా అనారోగ్యంతో ఊపిరి పోయేటట్టుంది.. నేను ఆహారం తీసుకొని రెండు గంటలయింది. మేము గంట గంటకు ఏదో తింటూ ఉండాలి. ఇప్పటికే రెండున్నర దాటింది. ఏదో తేల్చిపారేయండి.

శ్రీ కె. రోశయ్య:- ఓంకార్‌గారూ, అనారోగ్యమైన ఈ ఒక్క రోజు కొంచెం ఓపిక పట్టండి. వారంతా ... దాదాపు 20 మంది తిడితే, నేను జవాబు చెప్పుకోవడానికి ఒక అవకాశం ఇవ్వండి. ....అధ్యక్షా, తరువాత వారు ఏమి చేశారంటే కొన్ని కోట్ల సీసాల మీద "తెలుగు వారుణ వాహిని" అని పేరు పెట్టారు. ఆ కంపెనీ వాడిని "బొమ్మ వేస్తారా" అంటే, బొమ్మ వేయడం కుదరదు అన్నాడండి. అందుకని దానిని వదిలిపెట్టేసాడు. వదలి పెట్టి ....ప్రతి జిల్లాకు ఒక టార్గెట్ పెట్టారు. ఏ ఆఫీసరైనా సరే, "నీ జిల్లాకు ఇచ్చిన

టార్గెట్‌ను నీవు కంప్లీట్ చేయకపోతే, సేల్స్ పెంచకపోతే, డొక్క పగులగొస్తాను" అన్నారు. అధ్యక్షా, మహాత్మాగాంధీ కాలంనుండి కూడ కాంగ్రెస్‌పార్టీ వారందరు " కల్లు మానండి కళ్ళు తెరవండి" అంటే, వాళ్ళందరూ సినిమా పాటలు వ్రాయించి, "కల్లు బాగా త్రాగండి, తన్నుకొని చావండి" అని ప్రచారం చేశారు. అంతటితో ఆగారా! ఒకడో, అరో నాలాంటి వాడున్నాడు, నేను త్రాగను, నా వల్ల కాదంటే, క్రింద పడేసి, పొట్టమీద కాలువేసి త్రొక్కి చంద్రబాబునాయుడు క్రింద దవడ, విద్యాధరరావు పై దవడ పట్టుకొని...అధ్యక్షా, మన ఊర్లలో, పశువులకు గొట్టాల్లో నుండి మందు పోయడం చూచారు కదా! ఆ రకంగా....

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా. అధ్యక్షా....చంద్రబాబునాయుడు, ఎన్టీ రామారావుగారి సంగతేమో నాకు తెలియదండి.. కాని ఈ రోశయ్యగారు ఎన్ని లక్షల లీటర్ల సారా పగలదీసి పోశాడండీ?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నోరు పగులగొట్టి పశువులకు గొట్టాల్లో మందులు పోసినట్లు పోశారు. అంతేనా అధ్యక్షా.... కొంత కాలమైన తరువాత మరొక ఆలోచన వచ్చింది. ఆర్.టి.సి. బస్‌లలో తీసుకొనివెళ్ళడానికి, సినిమా హాల్లో కూర్చొన్నప్పుడు, ఎక్కడికైనా వెళ్ళినపుడు సీసాలు వెంట తీసుకొని త్రాగడం మరీ కష్టంగా ఉంది. ఛీ, ఛీ ఈ సిస్టమ్ బాగోలేదు అని, సీసాలన్నీ లోపల పారేసి, "సాచెట్"లు ఏది... క్రీన్ వక్కపొడి లేకపోతే ఏ సుఫారో, ఫాన్ పరాగ్ వంటివి మంచి అందమైన పాకెట్లో వస్తున్నాయి... ఆ విధంగా జేబులో పెట్టుకొనేటట్లు ప్రవేశపెట్టారు. బస్‌లో వెళ్తున్నప్పుడు కిక్ కావాలనుకొంటే, సాచెట్ కొరకడం - పోసుకోవడం. సినిమా హాల్‌లో కూర్చొన్నప్పుడు మాంచి సీన్ వస్తే "హోయ్" అని పోసుకోవడం... అధ్యక్షా ఈ రకంగా పెట్టి ... పెడితే పెట్టారు.. నేను ఒకటే మాట అంటున్నాను... ప్రజలు సారా అక్కర లేదని కొందరు ఈవేళ అంటున్నారు. గతాన్ని మరచిపోండి. నేను ఏమి చేశానన్నది కాదు. "అయ్యా మీరు మద్యపానాన్ని అమలుచేయండి... ఆచరణ యోగ్యంగా చేయండి" అని అంటే ధన్యవాదాలు చెప్పేవాడిని. నమస్కారం పెట్టేవాడిని. అధ్యక్షా, అట్లా కాదు.. ఆయన అంటాడు.. రోశయ్యగారు ఏమిటి, ఆయన విచారన ఏమిటి అని అంటున్నాడు. ఏ తల్లి దగ్గరికైనా వెళ్ళి, నాకు త్రాగాలని ఉంది అంటే, ఆ తల్లి అనుమతిస్తుందా? ఏ భార్య దగ్గరికైనా వెళ్ళి, నాకు కిక్ కావాలి నేను త్రాగాలిఅంటే, ఆ భార్య అనుమతిస్తుందా? ఏ కూతురి దగ్గరికైనా వెళ్ళి బిడ్డా ! నాకు త్రాగాలి ఉంది అంటే, త్రాగు నాన్న బాగా త్రాగు" అని ఆ కూతురు అంటుందా? ఇదేమి న్యాయం అధ్యక్షా? 1983 నుండి 1990 వరకు ఈ రాష్ట్రంలో భార్యలు లేరా; తల్లులు లేరా, పిల్లలు లేరా? మీరు బాగా త్రాగండి అని అంటూ ఏ తల్లి అయినా, ఏ భార్య అయినా, ఏ పిల్లలు అయినా అనుమతించారా అని నేను మిమ్మల్ని అడుగుతున్నాను. "తల్లా-పెళ్ళామా" అనే సినిమాలో "త్రాగితే తప్పేముంది...." అని రామారావుగారే పాట పాడారు. సరే అది వేరే అధ్యక్షా... నేను ఒక మాట అంటున్నాను... పరిపాలన బాధ్యత కల్గినటువంటి పెద్దగా మీరు ఏడేళ్ళలో ఎందుకు చేయలేదు?

శ్రీ టి. సీతారాం:- మీ స్టాండ్ ఏమిటో చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీ ఎక్సయిజ్ పాలసీ ఏమిటో చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా తమరు చూడాలి అధ్యక్షా,...

శ్రీ టి. సీతారాం:- మీ స్టాండ్ చెప్పండి....

మిస్టర్ స్పీకర్:- మీరు హడావుడి చేయడం తప్ప దేనికి పనికిరాకపోతే ఎట్లా? మీరు అలా మాట్లాడడానికి వీల్లేదు. లొల్లి పెట్టి, హడావుడి చేయడం మానండి.

శ్రీ టి. సీతారాం:- మీరు అధ్యక్ష స్థానములో వుండి మీరు అట్లా మాట్లాడుతా రేమిటండీ? ఐ హావ్ గాట్ ఎవరీ రైట్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రోశయ్యగారు చాలా తెలివి గలవారు. ఏద్వైనా మాట్లాడగల్గుతారు. సమర్థనీయులు. అందుకనే సార్ ఆయన ముగ్గురు ముఖ్యమంత్రులకు అడ్వయిజర్ కాగలిగాడు.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- వాళ్ళు (తెలుగుదేశం పార్టీ సభ్యులను చూపిస్తూ) సారా అమ్ముకున్నారు. వీళ్ళు (కాంగ్రెస్ పార్టీ సభ్యులను చూపిస్తూ) సారా అమ్ముకొన్నారు..

(అధికారపార్టీ సభ్యుల నుండి అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్:- మీరంతా ఒకరు మాట్లాడిన తరువాత ఒకరు మాట్లాడాలి. లేకపోతే రికార్డుల్లోకి పోదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మేము ఆ రోజే చెప్పాము. ఆరున్నర సంవత్సరాల్లో ఎవరూ అడుగలేదు. అడిగి ఉంటే, ఆనాడే ప్రొహిబిషన్ పెడతామని చెప్పాం. ఈరోజు రాష్ట్రంలో స్వచ్ఛందంగా ఆందోళన వచ్చింది. రాష్ట్రంలో మొత్తం మహిళలందరు కూడ "మాకు సారా వద్దు, ప్రొహిబిషన్ పెట్టమని" అంటున్నారు. ఆందోళన చేస్తున్నారు. అయితే నేను ఈ సందర్భంగా మిమ్మల్ని కోరేది... మీరు చేసిన అవకతవకలన్నింటిని సెటిల్ చేయడం కోసం, సాచెట్‌లు, సీసాలు అవి అన్నీ పెట్టడం జరిగింది. దానివల్ల ఆదాయం పెరిగిందే తప్ప నష్టం జరగలేదు. మీ గవర్నమెంట్ జిల్లా జిల్లాకు ఎక్సైజ్‌ను అమ్ముకోవడం జరిగింది. వాటి అన్నింటిని మేము స్ట్రీమ్‌లైన్ చేశాం. దానివల్ల ఆదాయం వచ్చింది. మీరు ముగ్గురు ముఖ్యమంత్రుల్ని మెప్పించగల సమర్థులని మాకూ తెలుసు. ఏ ముఖ్యమంత్రి మారినా మీ ప్లేస మీకుంది. కాని మిమ్మల్ని అడిగేది, ఈరోజు మీరు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎక్సైజ్ వల్ల రాష్ట్రానికి 920కోట్ల రూ.ల ఆదాయం అని క్లియర్‌గా చెప్పారు. అదే మాదిరిగా గవర్నరు అడ్రస్ పెట్టారు. 2.50 మ.

(అంతరాయం)

ఆషామాషీగా కాదు. ఈ ప్రభుత్వానికి సిన్సియారిటీ ఉందా? మీరు ప్రొహిబిషన్ మీద ఏం డెసిషన్ చెబుతారు? క్లియర్‌గా చెప్పండి. ప్రజలే తీర్పు చెబుతారని ఛాలెంజి చేస్తున్నాను. మీకన్నా ఎక్కువ మాట్లాడతాం. వాక్ చాతుర్యం కాదు. ఈ ప్రభుత్వానికి ఒక పోలసీ వుంటే క్లియర్‌గా స్పెల్ అవుట్ చేయండి. తెలుగుదేశం ఎలక్షన్ మానిఫెస్టోలో పెట్టబోతున్నాం.

(అంతరాయం)

శ్రీ ఎస్.వి. కృష్ణయ్య:- ఆర్థిక మంత్రి రోశయ్యగారు లైట్‌గా తీసుకుని ఏవో చెణుకులు చెబితే లాభం లేదు. ప్రజలంతా ఎంతో తీవ్రంగా ఎదురుచూస్తున్నారు. కథలు చెబితే కాదు. వాస్తవంగా లెటజ్ నో వాటీజ్ ది పోలసీ ఆఫ్ ది గవర్నమెంట్.

శ్రీ కె. రోశయ్య:- కృష్ణయ్యగారికి సందేహం వున్నట్లు వుంది. మీకంటే తక్కువ సీరియస్‌గా నేను లేను. నేను జీవితంలో ఆల్కహోల్ తాగలేదు. సిద్ధాంతరీత్యా నాకు అభ్యంతరం లేదు. మీరు మాట్లాడితే వాస్తవాలా? నేను వింటూ కూర్చోవాలా? నేను మాట్లాడితే కృష్ణయ్యగారూ వినలేదు. వాళ్ల స్నేహితులూ వినలేరు. వాళ్లు ఒక మాటన్నారు. మమ్మల్ని ఆ రోజులలో ఎవరూ నిషేధించమని కోరలేదని. శాసనసభ సమక్షంలో శాసనసభా వేదిక నుంచి శీలం సిద్ధారెడ్డిగారు కోరేడా లేదా, రికార్డు పరిశీలించండి అధ్యక్షా. మీరు ఆ రోజు మద్యనిషేధం పెట్టలేదుకాబట్టి అడగడం లేదని కాదు. అడగవచ్చు. నేను మనవి చేసేది, కూర్చుని మనమంతా మాట్లాడుకుందాం. ఆలోచించి చేద్దాం. ఇది ఒక పెద్ద సమస్య. అనేక సందర్భాలలో ఈ రాష్ట్రంలో, యితర రాష్ట్రాలలో, దేశంలోనే కాదు ప్రపంచం మొత్తంమీద ప్రయోగం చేసి విఫలం చెందారు. చాలామంది. కనుక మనం ఎట్లా చేద్దాం, హౌటు మేకిట్ సక్సెస్‌ఫుల్? ఈ ప్రభుత్వం మరొకసారి ప్రవేశపెట్టి మద్యనిషేధం చేయలేకపోయిందని కాదు. 1954 లో నవంబరు 11వ తేదీన ప్రకాశం పంతులుగారు ఆనాడు కర్నూలు రాజధానిగా ప్రభుత్వం నడిపినపుడు కేవలం మద్యనిషేధం పెట్టాడని ఆ ప్రభుత్వాన్ని పడగొట్టినదానిలో ఎందరో భాగస్వాములున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇప్పుడెవర్నైనా అలా కూలగొడతారని భయమా?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, దిస్ ఈజ్ టూ మచ్. నేను యిందాకటినుంచి చూస్తున్నాను; మీరు మాట్లాడితే చూస్తూ వుండాలి. ఎవరిచ్చారు అధికారం? ఉన్న వాస్తవం చెబితే గుండె బేజారయిపోతోంది. ఆయన అంటున్నాడు నేను ముగ్గురు ముఖ్య మంత్రులను ఒప్పించగలిగాననీ, నా స్థానం పదిలం అనీ, ధన్యవాదాలు నాకు సర్టిఫికేట్ యిచ్చినందుకు. నేను ఒక చిన్న సర్టిఫికెట్ యిస్తాను. అంత పెద్దది కాదు. *** నీ శక్తి కంటే నా శక్తి గొప్పదా? నీ శక్తి నీకు వుంది, నా శక్తి నాకు వుంది.

మిస్టర్ స్పీకర్:- పర్సనల్ విషయాలు వద్దు. సబ్జెక్ట్‌కి రండి.

శ్రీ కె. రోశయ్య:- వీరభద్రరావుగారు చక్కగా మాట్లాడుతున్నా, విమర్శ చేసినపుడు కూడ ఓపిగ్గా విన్నాను. మీరు కూడా వినండి. చెబుతున్నాను. సారా గురించి గవర్నరు ప్రసంగంలో చెప్పడం జరిగింది. తగువిధంగా నిర్ణయం చేసి ఈ శాసనసభ సమావేశాలలో తెలియపరచడం జరుగుతుంది. అధ్యక్షా, చివరి మాట. ముగ్గురు ముఖ్యమంత్రులు వెళ్లిపోయారనీ, చాలా ఆరోపణలకు గురయ్యారనీ అన్నారు. మార్పులు వచ్చాయి. ఇది మామూలుగా కాంగ్రెసు పార్టీలో పదిమంది ఆలోచించి చేయడం వుంది. మాకు ఒక హై కమాండు ఉంది. మార్పు కావాలంటే 10 మందిమి చేస్తాం. మరికొన్ని పార్టీలు అలా కాదు. పార్టీ మొత్తం వారే వుంటారు. హైకమాండు, లో కమాండు అంతా వారే, ఎక్కితే ఎక్కడం, పడిపోతే పడిపోవడం తప్ప మళ్లీ మార్పు ఉండదు. అది వేరే విషయం. కాని

*** Expunged as ordered by the Chair.

ఒక్కమాట. వీరభద్రరావుగారు చదువుకున్న లెక్చరరు. వారిని అడుగుతున్నాను. మీరు ఎ.బి.సి. మీద కొన్ని ఆరోపణలు చేశారు. మీకు అధికారం ఉంది. లోపల చేయవచ్చు, బయటా చేయవచ్చు. ఎంక్వయిరీ కమీషను ఉంది. కమీషను తీర్పు రావాలి. రెండింటికీ తేడా ఒక్కటే. జాగ్రత్తగా సవినయంగా మనఃపూర్వకంగా ఆలోచించమని కోరుతున్నాను. రెండు కేసులున్నాయి. ఒకటి, ఒక మనిషి మీద ఆరోపణలు చేశాం. మీరు వుండటానికి వీలు లేదు. వెళ్ళిపొమ్మని. కోర్టులు విచారించి, ఈ రాష్ట్రంలో ఉన్నతమైన న్యాయ స్థానం తీర్పు యిచ్చి, అంతటితో ఆగకుండా సుప్రీంకోర్టుకు వెళ్ళి స్టే యివ్వమంటే స్టే నిరాకరిస్తే, 7 సందర్భాలలో దోషివి, అవినీతికి పాల్పడ్డావు అని భారతదేశంలో ఒక కోర్టు తీర్పు యిస్తే...

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుండి తీవ్ర అభ్యంతరం).

శ్రీ కె. విద్యాధరరావు:- వక్రీకరించి చెప్పడం కాదు సార్.

శ్రీ కె. రోశయ్య:- మీరు మాట్లాడుతున్నప్పుడు నేను కూర్చుని ఉన్నాను. వినే ఓపిక మీకు వుండాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- మిస్‌కోట్ చేసి చెప్పడం కాదు.

శ్రీ కె. రోశయ్య:- ఒక మనిషి పేరు చెప్పకుండా ప్రభుత్వం స్పెనింగ్ మిషన్‌గా వుందటే మేమంతా యింటికి వెళ్ళిపోయాం. ఆరు అడుగుల కర్ర తీసుకుని మిమ్మల్ని నిలువునా వాతలు పెడితే మీకు ఏమీ చుర్రుమనదు. మీకు ఏమీ అవదు. ఏమి తీర్పయ్యా? ఏమి దారుణం; కోర్టు తీర్పు యిచ్చింది. ఒకసారి కాదు రెండు సందర్భాలలో యిచ్చింది కనుక అధ్యక్షా, చూడండి. వాళ్ళు మాట్లాడితే నేను కూర్చోవాలి, నేను మాట్లాడితే ఓపిక లేదు వినడానికి. ప్రజలు తీర్పు యిస్తారు. తగ సమయంలో తీర్పు యిస్తారు. వాళ్ళ తీర్పుకి వేచి వుందాం. బద్ధులం. మరొక మార్గం లేదు. 1983లో బైటకు పొమ్మంటే పోయాం. 1989లో అయ్యా మిమ్ముల్ను 35 ఏళ్ళు భరించాం కాని బాబోయ్, నాయనోయ్ వీరిని 7 ఏళ్ళు కూడా భరించలేమని మిమ్మల్ని పంపించేశారు. కనుక కొంచెం ఓపికపట్టండి. మీరు ఆరోపణలుచేశారు. ప్రజలు వింటున్నారు. ప్రజలకు మేము కూడా చెప్పేహక్కు మాకు వుందా లేదా? అయ్యా వారు ఆరోపణలుచేస్తున్నారు. మేము యిక్కడ కూర్చోకూడదట. వారి మీద కోర్టుతీర్పులు వచ్చినా అవి మాకు చెల్లవని, 6 కోట్ల ప్రజలే తీర్పు యివ్వాలని, దిక్కు మాలిన కోర్టులు ఏమిటి మాకు అని వారంటున్నారు. ఆలోచించండి అని ప్రజలకు చెప్పాలా అక్కరలేదా? మీరు ఆరోపణలు చేసేటప్పుడు కొంచెం ఆలోచించి చేయాలి. మేము కూడా తిరిగి మాట్లాడతాం. మీలాగా ఎటుపడితే అటు ఆరోపణలు చేయడం కాదు. మీరు చేసిన ఆరోపణలకు జవాబు చెప్పాలా? ఒక మాటన్నారు ఈ శాసనసభ నుంచి మూకుమ్మడిగా పంపించేశానని. తమరే అన్నారు. శాసనసభ కార్యక్రమాలు సాగుతుంటే, బడ్జెటు మీద చర్చలు కాదన్నారు, నిబంధనల ప్రకారం చర్చించేదానికి ఉద్యుక్తులైతే ప్రభుత్వ పక్షాన ఎవరైనా అడ్డు వచ్చామా? ఒకటే మాట. ఈ శాసనసభలో మనం చూశాం. మీరు వెకేట్ చేయమన్న తర్వాత చేయకపోవడమే కాక, మార్షల్సు మీద తిరుగుబాటు చేసే పరిస్థితి

చూశాం. అధ్యక్షా, ఇంతకన్న సర్టిఫికెట్ ఏమి కావాలి? అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు గవర్నరు ప్రసంగానికి రిప్లై యిస్తూ ఒక మాటన్నారు. దయచేసి తెలుగుదేశంతో సహా అన్ని పార్టీలు సహకరించండి. అందరం కలిసి మీ సహకారం కోరుతున్నాం అని సభా వేదిక మీద చెప్పినమాట దయచేసి మీరు విన్నారో లేదో. ఈ ప్రభుత్వానికి సంబంధించినంతవరకూ మేము ప్రైవేటు కంపెనీ అనడం లేదు. వాళ్లను అక్కడ కూర్చోమన్నారు. యిక్కడ కూర్చోమన్నారు అని కాదు. అందరం కలిసి ఈ రాష్ట్రాన్ని బాగు చేయడానికి కలిసి పని చేద్దాం. మీరు సలహాలు యివ్వండి. మంచి సలహాలు ఇస్తే పాటిస్తాం. లేదంటే అయ్యా, ఈ సలహా వినలేం నమస్కారం, అంటాం. ఏ ప్రతిపక్షపార్టీతో మాట్లాడమని కాదు. మాట్లాడటానికి మాకు పనికిరాదని కాదు కాబట్టి దయచేసి రాష్ట్రప్రగతిని సాధించేందుకు అమూల్యమైన సలహాలను అనేక సందర్భాలలో యిస్తున్నారు. అప్పుడప్పుడు మీరు విమర్శలు చేసినా మేము ప్రతి విమర్శ చేయడం లేదు. సమాధానం చెప్పడానికి
3.00 ప్రయత్నిస్తున్నాం. మీరు మమ్మల్ని ఎడాపెడా వాయించే పద్ధతి న్యాయం కాదు. ఈ
మ. బడ్జెట్ వున్న పరిస్థితులలో, ఇంతకంటే మంచి బడ్జెట్, ప్రయోజనకరమయిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం సాధ్యం కాదని నా భావన. బహుశా ఆత్మస్తుతి అవుతుందో, పరనింద అవుతుందో, అహంకారం అని అనుకున్నా, వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. ఈ పరిస్థితులలో రాష్ట్రప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఇంతమంచి బడ్జెట్ తయారు చేశామని, దీనికి అనేకమంది అధికారులు, స్నేహితులు సహకరించాలి. వారికందరికీ కృతజ్ఞతలు తెలియపరుస్తూ, దయచేసి ఈ బడ్జెట్‌ను ఆమోదించి. ఇంకా దీనిమీద డిమాండ్స్‌పై చర్చలు వివరంగా ఉంటాయి. మీరుయిచ్చిన వివరాల గురించి ఆలోచిస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, వారు వాకచక్యంగా చాలా ఆవేశంతో సమాధానం చెప్పారు. నేను వేసే రెండు ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ట్విస్ట్‌చేసి మాట్లాడడం రోశయ్యగారికి అలవాటు. నేను ఆ విధంగామాట్లాడలేను కాబట్టి నా వీక్‌నెస్‌ను ఒప్పుకుంటూ సబ్జక్టు మీద ఒకసారి సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ఇక్కడ మేము చాలా నీతిపరులం. మేము ఏది చేసినా అభివృద్ధి కోసమే చేస్తామని చెప్పారు. The very first action of the Chief Minister and the Leader of the House will indicate the attitude of the Government. ఈ వేళ వారి దగ్గర 192 పర్సంట్ ఎక్సెస్‌లో 3వ స్టేజ్ ఎస్.ఆర్.బి.సి. ప్రాజెక్టు పెండింగులో ఉంది. దీనిమీద ఎందుకు పెండింగ్ పెట్టారు? దీనిమీద ప్రభుత్వం నిర్ణయం ఏమిటి? ఇక్కడ కూడా రెండు నాలుకల ధోరణి. ఈ శాసనసభ సమావేశాలు ముగించేలోపల ప్రొహిబిషన్ మీద మా ప్రభుత్వం ఉద్దేశ్యం ఏమిటో చెబుతామన్నారు. గవర్నరుగారి ప్రసంగంలో అతిత్వరలో ప్రభుత్వ నిర్ణయం చెబుతామని చెబుతూ, ఈనాడు బడ్జెట్ ప్రసంగంలో 62 కోట్ల రూపాయలు ఎక్సైస్, 922 కోట్లరూపాయలు ఆదాయంకాక అని చెప్పారు. మీరు చెప్పేదానిమీద బేస్ చేసుకొని బడ్జెట్ మంజూరు పొందితే మళ్లీ ఆలోచించవలసిన అవసరం లేదు. దీనిమీద మీ ఉద్దేశ్యం స్పష్టంగా చెప్పండి. ఇటువంటి స్టేట్‌మెంట్స్ వలన మందిని మోసం చేయడంతప్ప ఇంకొకటి కాదని చెబుతున్నాను. సీసాల మీద ముద్రలు వేశామన్నారు. ప్రజలకు తెలుసు. ఈనాడు శాసనసభలో ఎవరో సభ్యులు

ప్రశ్నించారు. ఆనాటి ప్రజలలో చైతన్యం లేదని. స్పందన లేదని. ఈనాడు మహిళాలోకం స్పందించి ఈనాడు సారావద్దు, నిషేధించాలని చెప్పి ముక్తకంఠంతో రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఇటువంటి సందర్భంలో, అనేక పర్యాయాలు చెప్పారు. మాది గాంధేయ సిద్ధాంతం. సారా నిషేధించడమె మా సిద్ధాంతం అన్నారు. ఒక ప్రక్క చెబుతూ 922 కోట్ల రూపాయలకు ఇంకా 62 కోట్లు గత సంవత్సరం కంటే అదనంగా మీ ప్రభుత్వానికి ఆదాయం రాబోతుంది అని చెబుతున్న ద్వంద వైఖరి ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– ద్వంద వైఖరి లేదు. రెండు గొంతులు లేవు. విద్యాధరరావు గారికి అప్పుడప్పుడూ కోపం వచ్చినప్పుడు ఒక గొంతు, మామూలుగా ఒక గొంతు వస్తుంది. శ్రీశైలం టెండర్స్ గురించి అడిగారు. ప్రభుత్వం కాదు అది నిర్ణయించేది. కమీషనరేట్ ఆఫ్ టెండర్స్ అని ఉంది. అది వారి పరిశీలనలో ఉంటుంది. వారే చెప్పారు. ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదని జాప్యం ఏమిటని, మాకు తెలిసిన విషయం కాదు. టెండర్స్ ఫైనలైజ్ చేసి అక్రమంగా యిస్తే You have got every right to raise questions.

శ్రీ కె. విద్యాధరరావు.– ప్రొహిబిషన్ గురించి చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్య:– ఈనాడు అమలులో ఉన్నవిధానం దృష్టిలో పెట్టుకొని అంచనా వేసి చెప్పాము. ప్రభుత్వం ఏదన్నా నిర్ణయం తీసుకుంటే తరువాత దాని కనుగుణంగా మార్పులు చేస్తాము. ఈ బడ్జెట్‌లో ఎన్నిసార్లు సప్లిమెంటరీ బడ్జట్ పెట్టుకోలేదు. ఈ శాసనసభలో ఈవేళ ఉన్న పరిస్థితిని ఎక్స్‌పెక్ట్ చేసి ఇన్‌కం చెప్పాము. ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే దాని ప్రకారం ఆదాయంలో కానీ, ఖర్చులోకానీ తేడావస్తే We will come up before this House for supplementary demands.

శ్రీ కె. విద్యాధరరావు:– వారి ఉద్దేశ్యం ప్రజలకు స్పష్టంగా అర్థం అయింది. వట్టి మాటలతో దాటుకుపోవడమే

శ్రీ పి. నాగేశ్వరరావు:– ప్రజాస్వామ్యం మీద విశ్వాసం ఉండి చెబుతున్నాను. రోశయ్యగారు నేను అడిగే మూడు సమస్యలకు వివరణ ఇవ్వాలని కోరుతున్నాను. లోకల్ బాడీ ఎలక్షన్స్ Are you going to promise to this House that you are going to conduct the polls in this summer or atleast during this year? రెండవది వైట్ కార్డుహోల్డర్స్‌కు 3.50లకు కిలో రైస్ ఉంది. Are you going to announce it? Will you promise us? మూడవది మా కిచ్చిన కానిస్టిట్యుయెన్సీ డెవలప్‌మెంట్ 50 లక్షలకు సంబంధించింది కాకుండా 93–94లో మీరు బలహీనవర్గాల గృహనిర్మాణ పదకానికి ప్రభుత్వపరంగా ఏమి ఇస్తున్నారు అదనంగా? గత సంవత్సరంది కాదు. కొత్తగా ఏమి ఇస్తున్నారు?

శ్రీ కె. రోశయ్య:– మొదటిప్రశ్న లోకల్‌బాడీ ఎలక్షన్ గురించి అడిగారు. నిన్న బడ్జెట్‌లో ఎవరో మాట్లాడుతూ చెప్పారు. ఏమీ ప్రొవైడ్ చేయలేదు. ఈ ప్రభుత్వాన్ని నమ్మేది ఎట్లా అని, వారు బహుశా చూచి వుండరు. 29 కోట్ల 60 లక్షల రూపాయలు

పంచాయతీ ఎలక్షన్లకోసం ప్రొవైడ్ చేయడం జరిగింది. మునిసిపల్ ఎన్నికలకు సంబంధించినంతవరకు వారికి తెలుసు ఎలక్షన్స్ ఎక్స్‌పెండిచర్ మునిసిపాలిటీలే భరిస్తాయి. బడ్జెట్‌లో ప్రొవైడ్ చేయవలసిన అవసరం లేదు ఎన్నికలు ఎప్పుడు పెడతారు? ఏమిటి? అని ప్రశ్నించారు. వారికి తెలుసు. ఢిల్లీ లెవెల్లో నగరపాలిక బిల్లు ప్రవేశపెట్టారు. చర్చలలో ఉంది. అంతేకాకుండా గవర్నమెంట్ జాగ్రత్తగా ఆలోచించి, ప్రజాస్వామ్యంలో విశ్వాసం ఉందన్నారు. ఆ విశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకొని తగు సమయంలో ఎన్నికలు పెడతామనే మాట మనవి చేస్తున్నాను. రెండవది హౌసింగ్‌కు సంబంధించినంతవరకు, హౌసింగ్‌లో మూడు లక్షల 25 వేల ఇండ్లను ఈ రెండు సంవత్సరాలలో కలిపి...

శ్రీ పి నాగేశ్వరరావు:- కానిస్టిట్యుయెన్సీ డెవలప్‌మెంట్ స్కీమ్ క్రింద యిచ్చిన 50 లక్షలు కాకుండా మీరు 1993-94 లో బలహీనవర్గాల వారికి ఎన్ని ఇళ్లు కేటాయిస్తారని సూటిగా అడిగాను

శ్రీ కె. రోశయ్య:- శాసనసభ్యులకు యిచ్చినదాంట్లో గృహనిర్మాణం కోసం పెట్టిన 25 లక్షలు కాకుండా మరి కొన్ని ఉన్నాయి. ఇక్కడ ఒక మాట మనవి చేస్తున్నాను. నేను చేసినా, వారు చేసినా, పేదవాళ్లకు ఇండ్లు కట్టించే కార్యక్రమమే తప్ప మరొకటి కాదు. మూడవ ప్రశ్న 3.50 కు కిలో బియ్యం ఏమి చేస్తారని అడిగారు. ఇదివరకు ప్రభుత్వం సలహా అడిగినప్పుడు నాగేశ్వరరావుగారు ఏమి సలహా యిచ్చారో నాకు తెలుసు. ఈవేళ ఉన్న పరిస్థితులలో ఈ 3.50 కొనసాగిస్తున్నాము. ఎంత కాలం కొనసాగిస్తాము అనే మాట నేను చెప్పేది కాదు. ఈవేళ ఉన్నాయి. మధ్యలో రివిజన్ వచ్చింది భారం కదా ఎట్లా చేస్తారు ఏమిటి అన్నారు. కేంద్రప్రభుత్వం భరిస్తుందా, రాష్ట్రప్రభుత్వం భరించడమా అనే ఆలోచన ఉంది. మరల ఎప్పుడు రివిజన్ వస్తుందో తెలియదు. ఈవేళ ఉన్న పరిస్థితికి 3.50 కి యిస్తున్నాము. ఇందులో మార్పు లేదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- వారి వాక్చాతుర్యంతో ఆర్థిక శాఖామంత్రిగారు దాటవేయకుండా చెప్పారు. 147 కోట్ల రూపాయల లోటు చూపించి దేనిమీద భారం పడకుండా చేశామన్నారు. ఇందులో పేదరైతులకు కేంద్రప్రభుత్వం తగ్గించిన ధరల బాపతు 67 కోట్ల రూపాయలు మన ఖాతాలో ఉన్నాయి. అది దేనిక్రింద వున్నాయి. ఈ 67 కోట్లు కేంద్ర
3.10 ప్రభుత్వం యిచ్చిందా? అందులో మీ వాటా కలిసి ఉందా? లేదా; (2) అదే విధంగా మీరు
మ. 1992-93 లో గ్రామీణాభివృద్ధికోసం కేటాయించిన రు. 171 కోట్ల నుంచి మళ్లీ సవరించి రు. 160 కోట్ల దాకా చేసినారు. అందులో మిగిలింది ఎంత? ఈ తరువాత వివిధ రంగాలలో ఖర్చుపెట్టకుండా మిగిలింది ఎంత? ఇవి అన్నీ కలుపుకుని మీరు చెప్పారు. అయ్యా, రానున్న కాలంలో మీరు చూపించిన రు. 287 కోట్ల నుంచి ఒక్క పైసా అదనపు పన్ను వేయమని గ్యారంటీ ఇస్తారా? అదే విధంగా ఇళ్ల విషయంలో వారు చెప్పారు. ఈ పెంచిన మూడున్నర రూపాయల యొక్క ధర ఏదైతే ఉందో, తద్వారా మిగిలింది ఆ బలహీనుల నోట్లో దుమ్ము కొట్టి మిగిల్చామన్నారో, ధర పెంచమన్నారో, ఆ బలహీనుల ఉపాధి కల్పన కోసమే దానిని ఇళ్ల క్రింద పెట్టారు. అందులో రు. 25 లక్షలు డబ్బును ఎం.ఎల్.ఏ. నియోజకవర్గం క్రింద ఇచ్చారు. ఏవరికైతే ఉపాధి కల్పిస్తామన్నారో, ఆ డబ్బే ఇచ్చారు. అది కాకుండా మీరు ఇళ్లకోసం అదనంగా కేటాయించేది ఏమైనా ఉందా?

(3) అయ్యా, డి.కె. సమరసింహారెడ్డిగారు వినాలి. మీరు చెప్పారు. మొన్న మా సంస్కరణల గురించి, మేము చదివాము. సిగ్గేస్తుంది. మీరు మరచిపోయారా? దయచేసి ఇప్పటికైనా కలెక్టర్లు తమంతట తాము కాని, ఎవరైనా అప్లికేషన్లు పెట్టుకుంటే కాని తిరిగి విచారించి ఈ బినామీ ట్రాన్సాక్షన్స్ బయటకు లాగే పద్ధతిలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణ్యంగా మీరు చట్టానికి సవరణ చేస్తారా? లేదా? ఈ మూడింటికి సమాధానం చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను నేరుగా ఆర్థిక శాఖామంత్రిగా చెప్పాల్సింది ఏమిటంటే - క్రొత్త పన్నులు వేయనని మీరు హామీ ఇస్తారా? అని వారు అన్నారు. నేను బడ్జెట్ ప్రసంగంలో చెప్పాను. సాధ్యమైనంతవరకు లేకుండా చేస్తాము, లేదా మిత్రులు కొందరు చెప్పారు. మీరు క్రొత్తగా అదనంగా ఏమైనా చెయ్యండని. ఆ సలహా కూడా మనస్సులో పెట్టుకుంటా. (2) కోఆపరేటివ్ లోన్స్ గురించి అడిగారు. నేను కనుక్కొని చెబుతాను. ఎందుకంటే ఇది నాకు టచ్‌లో ఉన్న సబ్జక్టు కాదు. నేను స్ట్రెయిట్ ఎవే చెప్పేది కాదు. (3) భూ సంస్కరణల గురించి ఆయన చెప్పారు. బహుశ స్టాండ్ విండికేటెడ్.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- అధ్యక్షా, చర్చలో పాల్గొంటూ, నక్సలైట్స్ విషయంలో ఏ విధానం అవలంభిస్తారని నేను అడగడం జరిగింది. ఎందుకంటే నక్సలైట్ల విషయంలో విభిన్న విధానాలు చెబుతున్నారు (1) ఇది ఆర్థిక సామాజిక సమస్య అని కొందరు అంటున్నారు.(2) ఇది శాంతి భద్రతల సమస్య అని కొందరు అంటున్నారు. ఒకరేమో కంగ్రాట్యులేషన్స్ చెబుతున్నారు. ఒకరేమో బాధ పడుతున్నారు. అసలు కారణం తెలియడం లేదు. మీ విధానం ఏమిటో స్పష్టంగా ప్రకటించాల్సిన అవసరం ఉంది. ఇది ఏ విధంగా ఉందీ అంటే, నక్సలైట్లు ఎవరినైనా కిడ్నాప్ చేస్తే, ఇక్కడ జైలులో ఉన్న వ్యక్తులను ఎక్స్‌ఛేంజిగా విడిచిపెట్టడం... ఎక్స్‌ఛేంజ్ ఫాలసీయా అనేది ఒకటి, (2) క్రితం బడ్జెట్ సెషన్ జరిగినపుడు, వెనుకబడిన ప్రాంతాలు, తెలంగాణా ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఒక బోర్డు వేస్తామని అప్పటి ముఖ్యమంత్రిగారు జనార్ధన్‌రెడ్డిగారు చెప్పారు. కాని ఈ బడ్జెట్‌లో దాని గురించి ఒక చిన్నమాట కూడా మెన్షన్ చేయలేదు. అసలు అటువంటిది ఏర్పాటు చేయబోతున్నారా? దానికి బడ్జెట్ కేటాయింపులు ఏమిటి? దానికి పవర్స్ ఏమున్నాయి - అసలు ఏ మాత్రం చెప్పలేదు. (3) ఈ ప్రొహిబిషన్ మీద ఒక సబ్ - కమిటీ వేశారు. మంత్రులను అందులో నియమించారు. అందరితో అభిప్రాయాలను సేకరించారు. లెజిస్లేటర్లు పాల్గొన్నారు. గొప్ప గొప్ప వ్యక్తులు పాల్గొన్నారు. ఈ అసెంబ్లీ లోపలే ఒక నిర్ణయం తీసుకుంటారని ఆశించాము. కాని ఇంతవరకు ప్రొహిబిషన్ మీద ఒక మాట కూడా చెప్పలేదు. దాని విషయం ఏమిటి?

శ్రీ కె రోశయ్య:- నేను ప్రొహిబిషన్ మీద పదే పదే చెప్పినాను. It is under consideration of the Government. The Government will come before the House and make a statement at an appropriate stage ఇంక (2) నక్సలైట్ల గురించి ఈ ద్వంద్వ విధానమేమిటని అడిగారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మీకు స్పష్టంగా తెలుసు దాని గురించి అట్టే చర్చకాని, లేక పొడవైన జవాబు కాని చెప్పక్కరలేదు. గవర్నమెంట్స్ పాలసీ ఈజ్ వెరీ క్లియర్. ఆ పాలసీ

లోనే ముందుకు సాగుతున్నాము. అయితే, మధ్యలో కొన్ని సమస్యలు వస్తున్న మాట నిజమే. మీకు కూడా తెలుసు. ఒక సమస్య వచ్చినప్పుడు అనేక సలహాలు, సూచనలు కూడా వస్తూ ఉంటాయి.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- అసలు ప్రశ్న తెలంగాణా ప్రాంత అభివృద్ధి బోర్డు వేస్తామన్నారు....

శ్రీ కె. రోశయ్య:- తెలంగాణా ప్రాంత అభివృద్ధి బోర్డు అన్నారు. నేను దాని గురించి పరిశీలిస్తాను. ఇది స్ట్రెయిట్ ఎవే చెప్పగలిగేది కాదు. I shall look in to it.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు జవాబు చెప్పేటప్పుడు ఈ వెనుకబడిన ప్రాంతాల గురించి ఏమైనా చెబుతారని ఆశించాను. కాని ఒక మాట కూడా చెప్పలేదు. కనీసం ఇప్పుడు అయినా కాని, ఈ వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి వాటిని అభివృద్ధి చెందిన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేయడానికి ఏదైనా ఒక ప్రత్యేక ప్లాన్ గాని, ప్రోగ్రాం కాని ఏర్పాటు చేసి, దానిని చేపట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

ఇక రెండో ప్రశ్న, ఇప్పుడు మహబూబ్‌నగర్ జిల్లాలో ఎప్పుడూ కరువు కాటకాలకు గురి అయ్యే ప్రాంతాలలో ... జూరాల ప్రాజెక్టు ప్రారంభించారు. అది 1981లో ప్రారంభించారు. ఇప్పుడు 1993లో ఉన్నాము దాదాపు 11, 12 సంవత్సరాలు గడచి పోయాయి. గతంలో ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిగారు, అంతకు ముందు చెన్నారెడ్డిగారు ఏమి చెప్పారంటే, మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల ప్రాజెక్టు క్రింద ఉన్న ప్రాంతానికి 1992 జూన్-కల్లా నీరు సేద్యానికి అందిస్తామని చెప్పారు. కాని ఈరోజు వరకు నీరు అందించలేదు. ఇప్పుడు కూడా ఎప్పుడు నీరు అందిస్తామనే విషయం గురించి ఒక్కమాట కూడా చెప్పలేదు. మాకు కూడా అక్కడ ఉండి తెలుసుకోవడానికి కష్టంగా ఉంది. దానికి మీరు సమాధానం ఏమైనా చెప్పిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, జూరాల ప్రాజెక్టుకు సంబంధించినంత వరకు ప్రథమ స్టేజి క్రింద 1993 జూన్‌లో ఇవ్వాలి అని ప్రయత్నం చేస్తున్నాము. ఒకవేళ నాలుగు మాసాలు అటు, ఇటు అయినా తప్పనిసరిగా 1993లో 40వేల ఎకరాలకు సాగు నీరు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాం.

మిస్టర్ స్పీకర్:- రిమోట్ ఏరియా డెవలప్‌మెంట్‌కు సేమెంట్....

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, జూరాల కాని, మరొక ఇరిగేషన్ ప్రాజక్టు కానివ్వండి, మనం కాంటెంప్లేట్ చేసినంత తొందరలో అనుకున్నంత త్వరలో చేయలేక పోతున్న మాట నిజమే. నాగార్జునసాగర్ తీసుకోండి. 1955 లో మొదలు పెట్టినా ఇంకా ఎన్నో స్పిల్ ఓవర్ వర్క్సు ఉన్నాయి. వారు బాక్‌వర్డ్ ఏరియాల డెవలప్‌మెంట్ గురించి ఏమైనా ఆలోచన ఉందా అని అడిగారు. ముఖ్యమంత్రిగారు చెప్పారు. గవర్నర్ ఎడ్రస్‌లో ఉంది. కాబట్టి దాని గురించి ఒక ప్రాజక్టు రిపోర్టు తయారుచేసి, దానికి కావలసిన సహాయం కోసం ప్రయత్నం చేస్తాము.

మిస్టర్ స్పీకర్:– బ్యాక్‌లాగ్స్ యొక్క పేమెంట్స్ ఇదివరకు రిమోట్స్‌లో ఇచ్చారు గదా? అది పేమెంట్స్ జరుగలేదు. ఎల్.ఓ.సి. పెండింగ్ ఉన్నాయి.

శ్రీ కె. రోశయ్య:– ఈ సం. 17 కోట్ల రు.లు కేటాయించడం జరిగింది.

شری سید سجاد :۔ مائنارٹیز کی ترقی کے بارے میں بجٹ میں کوئی ذکر نہیں کیا گیا۔ مائنارٹیز فینانس کارپوریشن کیلئے کتنا بجٹ رکھا گیا ہے یا کتنا بڑھایا گیا ہے اور کتنا کم کیا گیا ہے۔ روشیا صاحب نے اپنی تقریر میں کوئی حوالہ نہیں دیا۔ قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی کیلئے اس سال کتنا بجٹ رکھا گیا ہے اس کا بجٹ میں کوئی ذکر نہیں ہے۔ حیدرآباد میونسپل کارپوریشن کے ایلکشن کا کوئی ذکر نہیں کیا گیا۔ قلی قطب شاہ اتھارٹی کو ۱۹۸۶ء میں ۴ کروڑ روپیئے دیئے گئے تھے اور اس ۱۹۹۳ء میں بھی ۴ کروڑ روپیئے دے رہے ہیں۔ اردو اکیڈیمی کو کتنا فنڈس دینے والے ہیں۔

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, వారి ప్రసంగంలో చెప్పినటువంటి అన్ని సలహాలను నోట్ చేసుకున్నాను. కులీ కుతుబ్‌షా కానివ్వండి. ఉర్దూ అకాడమీయే కానివ్వండి, మైనారిటీస్ కార్పొరేషనే కానివ్వండి. దానిని నేను స్ట్రెయిట్ ఎవే చెప్పగలిగేది కాదు. మీరు చెప్పిన మాటలు అన్నీనోట్ చేసుకున్నాను. ప్రభుత్వం దీనిని గురించి ఆలోచిస్తుంది. నిన్ననే మహ్మద్ జానీగారు మైనారిటీస్ ప్రాబ్లమ్స్ గురించి కూడా ముఖ్యమంత్రిగారితో మాట్లాడడం జరిగింది.

శ్రీ కె. సాయిరెడ్డి:– అధ్యక్షా, నియోజకవర్గాల అభివృద్ధికి ఈ సంవత్సరం ప్రకటించిన రు. 50 లక్షల కార్యక్రమాన్ని 1993–94 లో కూడా కొనసాగిస్తారా? లేదా? వడ్డీ రిబేటు రైతులకు ఇవ్వవలసింది సహకార బ్యాంకుల ద్వారా ఇవ్వవలసింది 2 సంవత్సరాలనుంచి ఇవ్వలేదు. అది ఈ సంవత్సరం ఇస్తారా? ఇక తరువాత శ్రీరాంసాగర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ ఎత్తిపోతల పథకం గత సంవత్సరం బడ్జెట్‌లో ఇన్‌క్లూడ్ చేసినారు. ఈ సంవత్సరం తక్కువ నిధులు కేటాయించారు. ఈ సంవత్సరం ఎక్కువ చేసే ఆలోచన ఉందా?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, శాసనసభ్యులకు ఇచ్చే రు. 50 లక్షల స్కీముకు సంబంధించినంతవరకు హౌసింగ్ ప్రాజక్టు ఈ సంవత్సరంలో టైం లేదు కాబట్టి వచ్చే సంవత్సరం కూడా కెరీ చేసుకోవచ్చని చెప్పాను. శ్రీరాంసాగర్ ఫ్లడ్ ఫ్లో ప్రాజక్టుకు సంబంధించినంతవరకు.....

(అంతరాయం)

శ్రీ కె. సాయిరెడ్డి:– అధ్యక్షా, ఎస్.ఆర్.ఎస్.పి.ఫ్లడ్ కెనాల్‌కి సంబందించినంత వరకూ చెప్పండి. 3-20 మ.

శ్రీ కె. రోశయ్య:– ఆయన అడిగారు. నాకు తెలుసు.

(అంతరాయం)

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– బలహీనవర్గాల వారికి శాశ్వత గృహ నిర్మాణం క్రింద ఇచ్చే రు. 8,000/–లు ఏ రకంగా వారికి చాలదని తెలుసు. అది ఎప్పుడో నిర్ణయించారు. ప్రస్తుతం రు. 20,000/–లు అన్నదానికి ప్రభుత్వం ....

శ్రీ కె. రోశయ్య:- ఇక్కడికిక్కడ అంగీకరించేందుకు సాధ్యం కాదు. ఇలాంటి సూచనలు ప్రభుత్వంవద్ద ఉన్నాయి. Government is looking into them. ఇక సాయిండ్లిగారు అడిగిన దానికి శ్రీరాంసాగర్ ఫ్లడ్‌కెనాల్‌కి ఈ వార్షిక ప్రణాళికలో రు. 20 లక్షలు పెట్టడం జరిగింది. We shall try to increase it.

Mr. Speaker:- The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjourned at 3.22 p.m. to meet again at 8.30 a.m. on Tuesday, the 2nd March, 1993).